శ్రీరస్తు.

శ్రీమన్మార్తాండాయనమః

జ్యోతిషవిద్యాప్రకాశిక

నామ

జ్యోతిషగ్రంథః

శ్రీమత్పరాశరాది మహర్షిప్రణీత బృహత్పారాశరహోరా
ద్యనేక సద్గ్రంథపరిశీలన నిపుణేన, శ్రీవాసిష్ఠా తటస్థిత
గోపాలపుర రాజధానీ వాస్తవ్యేన, శ్రీమద్దండిభట్ల
వేంకటకృష్ణశాస్త్రిణః ప్రియశిష్యేణ,
శ్రీమదాకెళ్ళ సోమనాథసిద్ధాంతినః పుత్రేణ, వేంకట
శాస్త్రిదైవజ్ఞేన
కృతః

రాజా ప్రెస్, రాజమండ్రి.

1928

 పతన్మూల్యం రు 2—0—0

లముల ననుసరించి వానికి తగినట్లుపయోగించుకొనవలెను. ముందుగా మహాదశానాథుని బలమును, అటుపిమ్మట అంతర్దశానాథుని బలమును గమనించి దానికితగినట్లు ఫలములను జూచుకొనవలెను. మహాదశానాథుడు దుర్బలముగానుండి, అంతర్దశానాథుడు బలవంతుడైనప్పుడు, అట్టి యంతర్దశకు విశేషశుభములను జెప్పగూడదు. పీఠికమీద జాతకము, సామాన్యజాతకమా లేక రాజయోగజాతకమా అను విషయమును గమనించి ఆజాతకమునకు తగినట్టు దశాఫలములను, ఆదశకు తగినట్టు అంతర్దశాఫలములను? జూచుకొనవలెను.

దీనికి పిమ్మట రాబోవు ఆయుర్దాయాధ్యాయము సాధ్యమైనంత త్వరలో ముద్రించి పాఠకులకు పంపబడును

ఇట్లు
ఆకెళ్ళ వెంకటశాస్త్రి

శ్రీరస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీమన్మార్తాండాయనమః

జ్యోతిష విద్యాప్రకాశిక.

నాల్గవభాగము.

'దశాఫలాధ్యాయము'

శ్లో॥ పుణ్యంవా పృథ పాపరూపమపివా కర్మార్జితం ప్రాగ్భవే
తత్పాకోత్రతు ఖేచరస్యహి దశాభుక్త్యాదిభిర్జ్ఞాయతే
తస్మాత్ఖేటదశావిభాగ ఇహచావశ్యం క్రమాత్తత్ఫలం
జ్ఞేయం తత్రతదనిష్టశాంతికరణాదిష్టం సుఖంప్రాప్నుయాత్॥

జన్మాంతరమందొనరించిన పుణ్యపాపరూపకంబగు కర్మయొక్క ఫలము యీజన్మమందు దశాంతర్దశాదులవల్ల దెలియబడును. గనుక దశావిభాగమవశ్యకమైనది. అందువల్ల శుభాశుభఫలములు తెలియును. ఆదశాదులవల్ల గలిగిన అనిష్టములకు శాంతులు చేయుటవల్ల అనిష్టపరిహారమై అభీష్టసిద్ధిని సుఖమునుపొందును గావున ముందుగా దశావిభాగము ముఖ్యమైనది నిగ్రహింపవలెను.

గ్రహదశాఫలములు.

ప్రతిగ్రహమునకును శుభదశాఫలమనియు, పాపదశాఫలమనియు రెండువిధములుగానుండును — ప్రతిగ్రహమునకు గ్రహస్ఫుటమును సాధించి, షోడశవర్గులను గనుగొని

భావస్ఫుటమును జేసికొని, గ్రహములయొక్క ఆధిపత్య, స్థితి, సాహచర్యాదివీక్షణములవల్ల గ్రహముశుభుడుగా నుండెనేని శుభఫలమును పాపుడుగానుండెనేని పాపఫలమును గలుగునని మనముగ్రహించుకొనవలెను.

పారాశర్యే

2. శ్లో॥ కేంద్రాధీశ్వరకోణనాయకదశాశ్చాంతర్దశాశ్శోభనాః
సామాన్యాశ్చ ధనత్రిలాభభవనాధీశగ్రహాణాం దశాః
షష్ఠాష్టవ్యయభావనాయకదశాః కష్టాభవేయుస్సదా
నేతుర్లగ్నమపీక్ష్యతత్రచ వదేత్తత్తద్దశాభుక్తిషు॥

జన్మలగ్నములగాయతు కేంద్రాధిపతులయొక్కయు, కోణాధిపతులయొక్కయు, మహాదశలును, అంతర్దశలునుగూడ శుభఫలము నిచ్చును.

2. 3॥ స్థానాధిపతులయొక్క దశలును, అంతర్దశలును మిశ్రమ ఫలమునిచ్చును. 6, 8, 12 స్థానాధిపతులయొక్క దశలును, అంతర్దశలును చెడుఫలము నిచ్చును. మహాదశానాధుడేరాశి యందుండునో ఆరాశియేలగ్నముగానెంచుకొని ఆలగ్నముల గాయతుగూడ కేంద్రకోణాధిపతులు శుభఫలములను వారి యంతర్దశలయందిత్తురని గ్రహించవలెను—

3. శ్లో॥ దాయేశస్థగృహంప్రకల్ప్యచ తనుం తస్మాచ్ఛుభక్త్రీశ్వర
స్థానాద్వ్యయయుతదృగ్బలం బలమపీహాలోచ్య తచ్ఛోభయోః
నాన్యోన్యవ్యయది షష్ఠనైధనగృహస్థిత్యాదికం శోభనం
చేత్తత్రవిరుద్ధభావసహితౌ వీర్యానుసారాద్వదేత్॥

మహాదశానాధుడున్న రాశినిలగ్నముగ గల్పించి అట్టి లగ్నము లగాయతు అంతర్దశానాధునియొక్క యాధిపత్యము స్థితి, దృష్టిమొదలగు వానివల్ల గలుగుబలము నాలోచించి, యామహాదశాంతర్దశానాధు లిరువురకిని, పరస్పరము షష్ఠాష్ట స్థిత్యాది దోషములు లేకుండెనేని, ఆఅంతర్దశానాధుడుశుభ ఫలమునిచ్చుననియు, వారిరువురికిని షష్ఠాష్టకాది దోషములు న్నచో నాయిరువురిలో బలముగానున్న గ్రహముయొక్క ఫలముగలుగుననియు తెలియవలెను.

4. శ్లో॥ పాకేశాద్వ్యషితాంత్యశత్రునిధనే సంస్థో విపాకేశ్వర
స్తచ్ఛత్రుర్భవతీహ లాభధనభే సోదరాత్మజే బంధుభే।
భాగ్యేవా దశమే సమన్వితఖగస్తచ్ఛోభనాఖ్యో మహాన్
తత్కామాన్వితఖేచరశ్చ శుభదః పాకేచయుక్తోపిచ॥

మహాదశానాధుడున్న రాశి లగాయతు 12, 6, 8, స్థానములయందున్నవాడు ఆదశానాధునికి శత్రువనబడును. 11, 2, 3, 5, 4, 9, 10, స్థానములయందున్నవాడు దశానాదునికి శుభుడగును. దశానాధునికి సప్తమస్థానమందున్నవాడును, దశానాధునితో కలిసియున్న వాడును, శుభులగుదురు.

5. శ్లో॥ పాకేశస్తు ఖలోయుతశ్శుభఖగః పాపంయుతశ్శోభనో
మిశ్రంచాయుతయోగకృద్దిశతి తత్పాపాదికం దీనతాం
యోగంచైవ మృతిం యదా యుగపదేవైకస్తు దాతుంక్షమ
స్తస్మాదా. స్వవిపాకఏవ సుమహద్యోగం ప్రకుర్యాదసౌ॥

దశానాథుడు పాపుడై యున్నప్పుడు వానితో సంబంధములేని శుభునియొక్క అంతర్దశ పాపఫలము నిచ్చును. వానితో సంబంధించిన శుభునియొక్క అంతర్దశ మిశ్రమ ఫలము నిచ్చును. వానితో సంబంధములేని రాజయోగ గ్రహముయొక్క అంతర్దశ మిక్కిలి పాప ఫలమునిచ్చును. ఒక్కమహాదశానాథునకే మారక లక్షణమును, రాజయోగలక్షణమును ఇవి రెండును కలిగియున్నప్పుడు ఆమహాదశానాథుని యొక్క స్వభుక్తిలో మిక్కిలి రాజయోగము గలుగును.

6. శ్లో॥ తాదృక్షేటమహాదశాసుఫలదా కృత్వాఖలాభుక్తయ
స్తద్వచ్ఛోభసదా స్తదీయమరణం దూరాదపాస్య త్యసౌ
అన్యత్ర ద్యుచర శ్శుభాశుభఫలం కుత్రాపి నోయచ్ఛతి
సాదృచ్ఛేద్యది సర్వతోపిహిదశా సానిష్ఫలేత్యూచిరే॥

మారకత్వయోగకారకత్వ లక్షణములు రెండునుగల పాపమహాదశయందు ముందుగా తన స్వభుక్తియందే రాజయోగారంభమును జేసి తనదశలో వచ్చే పాపాంతర్దశలయందుగూడ నారాజయోగమునే వృద్ధిచేయును. శుభాంతర్దశలయందునుగూడ యోగించును. అనగా నామహాదశ యావత్తును చివరవరకు రాజయోగమునిచ్చి తానుచేయవలసిన మారకమును తరువాత రాబోవు మహాదశలోనికి త్రోసివేయును. ఇట్టిలక్షణములుంగల మహాదశ, స్వభుక్తియందే యోగించును. గాని యితరమహాదశలో తనభుక్తియందు యోగించదు. ఒకవేళ తనభుక్తి యోగించినచో యేమహాదశలో నీభుక్తి సా-

గించునో అది యోగించినపిమ్మట చివరవరకు శేషించియుండు మహాదశయంతయు వ్యర్థమగును.

7 శ్లో॥ యస్యభావస్యనాథస్తు లగ్నాద్భావాచ్చ కేంద్రగః
త్రికోణస్థోపివా తస్య భావస్య శుభమాదిశేత్॥

ఏభావాధిపతి ఆభావము లగాయతును, జన్మలగ్నము లగాయతును కేంద్రత్రికోణములయందుండునో ఆభావాధిపతి యొక్క దశయందు ఆభావఫలమును సంపూర్ణముగానిచ్చును.

8 శ్లో॥ త్రిషడాయగతాః పాపా శ్శోత్తమస్థానసంస్థితాః -
స్వదశాసు శుభందద్యు ర్లగ్నేశస్సుహృదోయది

లగ్నములగాయతు 3, 6, 11 స్థానములయందున్న పాపగ్రహములు, దుర్బలులుగాకయుండి, లగ్నాధిపతికిమిత్రులైన యెడల అట్టిపాపగ్రహదశలు మిక్కిలిశుభఫలముల నిచ్చును.

9 శ్లో॥ రంధ్రరిప్ఫారిపైర్యుక్తా శ్శుభాః పాపఫలప్రదాః
తద్దృష్టియోగతోవాపి శుభమన్యద్వినశ్యతి॥

8, 12, 6 స్థానాధిపతులతో కలిసిన శుభగ్రహములు పాపఫలముల నిచ్చును. 8, 6, 12 స్థానాధిపతులయొక్క దృష్టికలిగినను పాపఫలము గలుగును — దీనికిని 6, 8, 12 స్థానాధిపతులయొక్క సంబంధముగాని దృష్టిగాని, ఉండకూడదు.

10 శ్లో॥ రిప్ఫాష్టారిగతస్య రాశి రశుభ స్తద్భేశయుగ్దృష్టభం
భ్రష్టంస్యాత్క్రమశ స్సితజ్ఞగురవస్యు స్తేషు సౌఖ్యప్రదా

మిత్రోచ్చస్వభగాష్టడంత్యమృతిగావా సౌమ్యదృష్టాశ్శుభా
స్తన్నాథా రిపునీచమూఢవిజితా శ్చేత్తద్గ్రహాస్థాశ్శుభాః॥

లగ్నము లగాయతు 12, 8, 6 స్థానములు పాపస్థానములు. యీపాపస్థానములయందే స్థానాధిపతులందుగో ఆస్థానాధిపతులకుగలయాధిపత్య రాసులుగూడదుర్బలమైనవియగును. 12,8, 6 స్థానాధిపతులతోగలిసియున్న యితరగ్రహములయొక్క యాధిపత్యరాసులుగూడ దుర్బలమైనవి. 12, 8, 6 స్థానాధిపతులచే చూడబడినస్థానములును దుర్బలమైనవి యగును.

12 వ. స్థానమందు శుక్రుడును 8 వ స్థానమందు బుధుడును 6 వ స్థానమందు గురుడును శుభులగుదురు. 6, 12, 8, స్థానములయందుండువారు మిత్రఉచ్చస్వక్షేత్రముల యందున్నను శుభులచేత చూడబడినను శుభులగుదురు. 6, 8, 12, స్థానాధి పతులు శత్రుక్షేత్రమందుగాని నీచయందుగాని అస్తంగతమగుటగాని పరాజయమందు గాని నున్నయెడల ఆ 6, 8, 12, స్థానములయందుండు గ్రహములును ఆస్థానాధి పతులును శుభులగుదురు.

శ్లో॥ ఆరూఢలగ్నాచ్చ తథా స్వలగ్నాత్।
కేంద్రత్రికోణస్థితఖేచరస్య।
దశాప్యుయా దుత్తమయోగమిత్థం।
వదంతి గర్గాదిమహామునీద్రాః॥

అనుశ్లోకమును బట్టిలగ్నము లగాయతున్నూ ఆరూఢలగ్న

ము లగాయితున్ను గూడ కేంద్రకోణములయందున్న గ్రహముయొక్కదశ మొదటిపక్షముగా యోగించును.

శ్లో॥ షష్ఠాష్టమద్వాదశగేపి లగ్నా।
దారూఢలగ్నాత్ప్రభృతిత్రికోణే।
కేంద్రస్థితశ్చే ద్యదితద్గ్రహస్య।
దశాస్సుతే మధ్యమయోగమేవ॥

అనుశ్లోకమునుబట్టి లగ్నాములగాయతు షష్ఠాష్టమవ్యయస్థానములయందున్నను ఆరూఢలగ్నము లగాయతు కేంద్రకోణములయందున్నయెడల ఆగ్రహముయొక్క దశరెండవపక్షముగా యోగించును.

శ్లో॥ స్థిత్వాతు లగ్నాత్త్రికల కేంద్రకోణే
ష్వారూఢలగ్నా ద్వ్యయరంధ్రయోశ్చ
షష్ఠేస్థితశ్చేద్యది తద్గ్రహస్య
దశాలభేత్తా ధమయోగమేవ॥

అను శ్లోకమునుబట్టి లగ్నములగాయితు కేంద్రకోణములయందుండి ఆరూఢ లగ్నములగాయితు షష్ఠాష్టమ వ్యయములయందున్నయెడల ఆగ్రహముయొక్కదశ మూడవపక్షముగా యోగించును.

శ్లో॥ ఆరూఢలగ్నాచ్చ తథా స్వలగ్నాత్
షష్ఠాష్టమద్వాదశసు స్థితస్య
దశానయోగం లభతేగ్రహస్య
నాస్త్యత్ర సందేహలవోపి సత్యం॥

అను శ్లోకమునుబట్టి లగ్నములగాయితున్న ఆరూఢ లగ్నము లగాయితున్నగూడ షష్ఠాష్టమ వ్యయములయందున్న గ్రహములయొక్క దశ యేమియున్న యోగించదు.

మహాదశాఫలములు.

శ్లో॥ సూర్యోత్కృష్ట దశాకరోతి సుతధీ ప్రజ్ఞాధికారోభ్రియ
జ్ఞానార్థాగమకీర్తి పౌరుష సుఖప్రైశ్వర్య రానుగ్రహాన్
భానోః పాపదశాతికష్టవిఫలోద్యోగార్థహాన్యామయా
రాతిక్షోభ మహీశకోపజనకాదిష్టాతి బాధోదయాన్॥

రవిశుభవర్గులుకలిగి ఆధిపత్యస్థితి సాహచర్యాదులవలన బలముకలిగి శుభుడై యున్నయెడల అట్టి రవిదశయందు సంతానమువృద్ధియు బుద్ధిప్రజ్ఞ ఉద్యోగాభివృద్ధి జ్ఞానము ధనలాభము కీర్తి పౌరుషము సౌఖ్యము యైశ్వర్య రానుగ్రహము మొదలగు శుభఫలములు గలుగును. ఈరవి పాపుడుగా నుండెనేని మిక్కిలి కష్టము విఫలప్రయత్నము ధనహాని రోగము శత్రువులవలనబాధ రాజులవలన భయము పితృమరణము మొదలగు చెడుఫలములు గలుగును.

చంద్రమహాదశాఫలము

శ్లో॥ చంద్రోత్కృష్టదశాకరోతి జననీ శ్రేయస్తటాకాదిక
క్షేత్రారామగృహాసన ద్విజవరశ్రీశోభనాందోళికాన్
ఇంద్రోః పాపదశాన్న హీనకృపణానందార్థనాశామయ
ప్రజ్ఞాహీనజుగుప్స మాతృమరణ క్రోధాదిశీతజ్వరాన్॥

చంద్రునియొక్క శుభదశయందు మాతృసౌఖ్యము తటాకారామనిర్మాణము భూలాభము, గృహసౌఖ్యము, సజ్జనసహవాసము శుభవ్యయము వాహనసౌఖ్యము మొదలగునవి గలుగును. చంద్రునియొక్క పాపదశయందు సంతానకష్టము ధననాశనము రోగము పరాభవము ఈర్ష్యకోపము వాతరోగము మాతృవిచారము మొదలగునవి గలుగును.

కుజదశాఫలము. 3

శ్లో॥ భౌమోత్కృష్టదశాకరోతి వసుధాప్రాప్తిష్టవస్త్వాగమ
ప్రజ్ఞాస్వచ్ఛమనః పరాక్రమధనారాతిక్షయాంశ్చానుజాన్
పాపాంగారదశానుజార్తి కలహక్షేత్రాగ్ని బాధవ్రణా
క్షిక్షీణాది మహీశపీడసుజనక్రోధాసివేధోమయాన్॥

కుజునియొక్క శుభదశయందు భూలాభము కోరిన వస్తువు లభించుట ప్రజ్ఞ స్వచ్ఛమైన మనస్సుగలిగియుండుట పరాక్రమము ధనలాభము శత్రునాశనము సోదరవృద్ధి మొదలగునవి గలుగును. పాపదశయందు సోదరనష్టము కలహము భూవ్యయము అగ్నిబాధ రణబాధ నేత్రభంగము రాజులవలన భయము, సజ్జనవిరోధము కత్తిపోటు రోగము మొదలగునవి గలుగును.

7 బుధదశాఫలము.

శ్లో॥ సౌమ్యోత్కృష్టదశాకరోతి వసనానంతార్థధాన్యోచ్ఛ్రయ
శ్రేయస్సౌఖ్యగృహస్వబంధు విజయప్రాప్తిష్టవస్త్వాగమాన్

సౌమ్యా పాపదశా విదశగమనక్రోధ స్వబంధుక్షయ
ప్రజాహీన వణిగ్జనార్తికలహ క్షేత్రార్థనాశాపదః

బుధునియొక్క శుభదశయందు వస్త్రలాభము, ధనలాభము ధాన్యాభివృద్ధి శ్రేయస్సు సౌఖ్యము గృహలాభము బంధుసమాగమము జయము సకలకార్యసాధనము మొదలగునవి గలుగును. బుధునియొక్క పాపదశయందు విదేశగమనము రోగము బంధునాశనము అవమానము వాణిజ్యమువలన నష్టము కలహము భూవ్యయము ధననాశనము మొదలగునవి గలుగును.

5 గురుదశాఫలము.

శ్లో॥ జీవోత్కృష్టదశాకరోతి విపులగ్రామాధికారాత్మజ
శ్రీసౌభాగ్యగుణాకరాశ్రితజనాశ్వాందోళికా వైభవాన్
జైవ్యాపాపదశా మహేశ్వరభయాధివ్యాధిధైర్యచ్యుతా
ధాన్యానర్థమహీసురార్తి జనకక్రోధాశనార్తి క్షయాన్॥

గురునియొక్క శుభదశయందు గ్రామాధికారము సంతానసౌఖ్యము ధనవృద్ధి సజ్జనసహవాసము. అశ్వాందోళికాది వాహనసౌఖ్యములు గలుగును. పాపదశయందు రాజులవలన భయము వాతరోగము పిరికితనము ధాన్యనాశనము ధనవ్యయము తండ్రితో విరోధము దరిద్రము మొదలగునవి గలుగును.

6 శుక్రదశాఫలము

శ్లో॥ శౌక్రీ శ్రేష్ఠదశాకరోతి సుఖసౌభాగ్యేభయానాందోళికా
ప్త్యైశ్వర్యాయుతధర్మబుద్ధి కనకారామాశ్వగీతోత్సవాన్
శౌక్రీపాపదశాకళత్రభయకృన్నిచార్థహానిప్రదా
త్యంతస్తేయమహాప్రదోష విపులస్త్రీవర్గరోగోద్భవాన్॥

శుక్రునియొక్క శుభదశయందు సౌఖ్యము సౌభాగ్యము అందోళికాది వాహనసౌఖ్యము ఐశ్వర్యాభివృద్ధి ధర్మము బంగారము ఆరామనిర్మాణము సంగీతము సాహిత్యము మొదలగు శుభఫలములు గలుగును. పాపశుక్రదశయందు కళత్రనాశనము ధనవ్యయము దొంగతనము గొప్పహాని స్త్రీసంబంధమైన రోగము మొదలగు చెడుఫలములు గలుగును.

శనిదశాఫలము.

శ్లో॥ మందోత్కృష్టదశాకరోతి విభవప్రజ్ఞాదియజ్ఞాదిక
క్షేత్రగ్రామపురాధినాయక బహువ్యాపారదక్షోత్సుకాన్
మాందీపాపవిషప్రయోగధనహృ ద్దేహాద్యసర్గోదయాన్
రాజక్రోధ విరుద్ధకార్యవికలాన్ రోగాదిబాధోదయాన్॥

శనియొక్క మంచిదశయందు ఐశ్వర్యము ప్రజ్ఞ యజ్ఞయాగాదిక్రతువులు చేయుట భూలాభము గ్రామాధిపత్యము రాజ్యాధిపత్యము అనేకవ్యాపారములయందు నేర్పరితనము మొదలగునవి గలుగును. పాపదశయందు విషప్రయోగము ధనహాని శరీరపీడ రాజులవలన హాని విపరీతమైన కార్యములు

చేయుట మంచికార్యములయందు విఘ్నము గలుగుట రోగ॥ మువలన బాధ మొదలగునవి గలుగును.

రాహుదశాఫలము.

శ్లో॥ రాహూత్కృష్టదశాకరోతి సకలశ్రీయోమహద్రాజ్యకృ
ద్ధర్మారాగమపుణ్యతీర్థచలసజ్ఞాన ప్రభావోదయాన్
రాహోః పాపదశాహిభీతి విషజసర్వాంగరోగార్తి
కృచ్ఛస్త్రాగ్నిఖ్యంత్యవిరోధవృక్షపతనారాతిప్రపీడోదయాన్

రాహువు బలవంతుడైయున్నయప్పుడు వానిదశయందు సమస్తసౌఖ్యములు అనుభవించును రాజ్యాధికారము ధర్మము ధనలాభము తీర్థయాత్ర జ్ఞానము ప్రతిష్ఠ మొదలగునవి గలుగును. రాహువు పాపుడైనప్పుడు వానిదశయందు సర్పభీతి విషప్రయోగము రోగములవలన బాధ శస్త్రపీడ అగ్నివలన బాధ విరోధము చెట్లమీదనుండి క్రిందపడుట శత్రుభయము మొదలగునవి గలుగును.

కేతుదశాఫలము.

శ్లో॥ కేతూత్కృష్టదశాకరోతి విజయకూరక్రియార్థాగమ
మ్లేచ్ఛతన్మపతిలబ్ధభాగ్యకవనప్రారంభశత్రుక్షయాన్
కేతోః పాపదశాతికష్టవిఫలార్థక్రియో ద్యోగహృ ద్వ్యాలాస్థి
జ్వరకంపనద్విజజనద్వేషాతిమూర్ఖక్రియా॥

కేతువు బలవంతుడై యున్నయప్పుడు వానిదశయందు జయమును క్రూరకార్యమువలన ధనలాభము [illegible] భా

గ్యము కవిత్వము శత్రునాశనము గలుగును. కేతువుయొక్క పాపదశయందు మిక్కిలికష్టము. కార్యవిఫలత్వము ఉద్యోగభంగము అస్థిగతజ్వరము బ్రాహ్మణవిరోధము మూర్ఖవ్యాపారములుచేయుట హృద్రోగము మొదలగు చెడుఫలములు గలుగును.

అంతర్దశాఫలములు.

మహాదశానాథుడు మిక్కిలిబలవంతుడై అనగా శుభషడ్వర్గులుగలిగి షడ్బలసంపన్నుడై అష్టకవర్గువలన 5 బిందువులకంటె యెక్కువబిందువులుగలిగి నీచాస్తంగతాదిదోషములులేక లగ్నములగాయితు కేంద్రకోణములయందు బలముగానున్నయెడల అట్టిమహాదశారంభమునుండి చివరవరకు మిక్కిలి హెచ్చుగా యోగించును. అనగా ఆమహాదశలో నడచునట్టి అంతర్దశాభుక్తులన్నియు ఆమహాదశానాథుని అనుసరించియే దానికితగిన ఫలములనిచ్చుచుండును. అట్టిబలవంతుడైన మహాదశలో ఆదశానాథునిలగాయతు షష్ఠాష్టమవ్యయస్థానములయందున్న గ్రహములయొక్క అంతర్దశలయందు సామాన్యముగా చెడుఫలములు గలుగవు.

మహాదశానాథుడు మిక్కిలి దుర్బలుడైయున్నప్పుడు వానిలో శుభునియొక్క అంతర్దశవచ్చినను శుభఫలములనీయక ఆమహాదశ అంతయు పూర్తిగా చెడిపోవును.

లగ్నములగాయితునూ దశానాథునిలగాయతునూ

గూడ కేంద్రకోణములయందున్న గ్రహములయొక్క అంతర్దశలు బాగుగా యోగించును. ఒకదానికి కేంద్రకోణములయందును రెండవదానికి షష్ఠాష్టమవ్యయములయందును వున్న గ్రహములయొక్క అంతర్దశ మిశ్రమఫలము నిచ్చును. లగ్నమునకును దశానాధునకునుగూడ షష్ఠాష్టమవ్యయములయందున్న గ్రహములయొక్క అంతర్దశలయందు మిక్కిలి చెడ్డఫలములు గలుగును.

లగ్నమునకు షష్ఠాష్టమవ్యయములయందున్న పాపగ్రహముల్లయొక్క మహాదశలలో వానికి షష్ఠాష్టమవ్యయములయందున్న పాపగ్రహములయొక్క అంతర్దశలయందు మిక్కిలి చెడ్డఫలములు గలుగును.

ఒక్కొక్కజాతకములో గ్రహములన్నియు చాలాభాగము అన్యోన్యషష్ఠాష్టకములు గలిగియున్నపుడు అట్టిజాతకునకు ప్రతిఅంతర్దశయందును యేదో యొకవిధమైన ఆపత్తుగలుగుచుండును.

శ్లో॥ అన్యోన్యషష్ఠాష్టముదాయకాలే నృపాద్భయం
భృత్యజనైర్విరోధం। స్త్రీయావిరోధం సుతదారనా
శం చోరాగ్నిబంధ్వార్తిమనోవికారమ్॥

దశాంతర్దశానాధులిరువురును అన్యోన్యషష్ఠాష్టకముల యందున్నపుడు రాజులవలన భయము సేవకులతోను మిత్రులతోను విరోధము కళత్రపీడ సంతానవిచారము చోరబాధ బంధునష్టము మొ॥ విగలుగును.

శ్లో॥ పాకేశ్వరాదంత్యగతస్యభుక్తౌ స్థానచ్యుతింబం
ధుజనైర్విరోధం। విదేశయానం స్వజనైర్విరోధం
పాదాక్షిహృద్రోగముపైతికాలే॥

దశానాధునకు వ్యయస్థానమందున్న అంతర్దశయందు స్థానభ్రష్టత్వము బంధువిరోధము విదేశయాత్ర కుటుంబకలహము శరీరపీడ మొదలగునవి గలుగును—

శ్లో॥ దశాధిపేనాపియుతస్యభుక్తౌ స్త్రీపుత్రభృత్యా
ర్థకృషేర్వినాశమ్। ఉద్యోగభంగం స్వజనైర్వికష్ట
మాకస్మికం దూషణమేతికాలే॥

దశానాధునియొక్క స్వభుక్తియందు దారాపుత్రాది పీడ ధనవ్యయము ఉద్యోగభంగము వ్యవసాయనష్టము బంధువులవలననష్టము అపవాదమొ॥ గలుగును.

శ్లో॥ దశాధిపాద్విత్తగతస్యభుక్తౌ మృష్టాన్నపానాం
బరగంధమాల్యమ్। పరోపకారం స్వజనస్యసఖ్యం స్త్రీపు
త్రబంధ్వాత్మమనోవిలాసమ్॥

దశానాధునకు ద్వితీయమందున్న గ్రహముయొక్క అంతర్దశయందు సౌఖ్యమైనభోజనము మంచివస్త్రము గంధమాల్యానులేపనము పరోపకారము స్వజనులతోస్నేహము దారాపుత్రాదిసౌఖ్యము గలుగును

శ్లో॥ దశాధిపాత్తోప్పదరరాశిగస్యభుక్త్యా నృపాద్విత్తముపైతి
సఖ్యమ్సుగంధమాల్యాంబరభూషణంచ సుహృద్భ్యశ్చ
భోజనసౌఖ్యపుష్టిమ్॥

దశానాథునకు తృతీయస్థానమందున్న గ్రహాంతర్దశయందు రాజులవలన ధనముస్నేహము మంచివస్త్రములు అలంకారములు భోజనసౌఖ్యము మొదలగునవి గలుగును.

శ్లో॥ దాయేశ్వరాదంబుగతస్యభుక్తౌ దారాత్మజార్థం గృహధర్మయానమ్
మృష్టాన్నపానాంబరభూషణంచ శుభగ్రహశ్చేత్ఫలమన్యథా స్యాత్ ॥

దశానాథునకు చతుర్థస్థానమందున్న గ్రహాంతర్దశయందు దారాపుత్రధనసౌఖ్యము గృహలాభము ధర్మము వాహనసౌఖ్యము మృష్టాన్నభోజనసౌఖ్యము మొ॥ గలుగును.

శ్లో. పాపగ్రహోపి శుభదఃఖలు దాయనాథా
ద్బంధుస్థిత స్స్వభవనోచ్చ బలాదియుక్తః
సౌమ్యగ్రహోప్యశుభదస్సుఖరాశియుక్తో దాయేశ్వరా
త్స్వభవనోచ్చబలాదిహీనః॥

దశానాథునకు చతుర్థమందున్న గ్రహము పాపగ్రహమైనప్పటికి ఉచ్చస్వక్షేత్రాదిబలయుక్తుడై యున్నయెడల శుభఫలమునేయిచ్చును. శుభగ్రహమున్నప్పటికి నీచశత్రుక్షేత్రములు గలిగియున్నయెడల పాపఫలమునేయిచ్చును.

శ్లో॥ దశానాథాత్సుతస్థస్యభుక్తౌ పుత్రాప్తిమాదిశేత్ ॥
శుభగ్రహస్యసౌఖ్యంచ పాపభుక్తౌ సుతక్షయః॥

దశానాథునకు పంచమమందున్న గ్రహభుక్తియందు

సంతానప్రాప్తిగలుగును. శుభభుక్తియైనయెడల సంతానము నిలుచును. పాపభుక్తియైనయెడల సంతానముగలిగి నష్టమగును.

శ్లో॥ అంతర్దశాయాంపాపస్య షష్ఠస్థస్య దశేశ్వరాత్
చోరారిఋణదేహార్తిం లభతే పదవిభ్రమమ్
తస్మాత్షష్ఠస్య సౌమ్యస్య దశాయాం త్సుఖవర్ధనమ్
లభతేపుత్రమిత్రాప్తిం స్వోచ్చమూలాదిగస్యతు।

దశానాథునకు షష్టమమందున్న పాపగ్రహభుక్తియందు శత్రురోగఋణవృద్ధియు చోరబాధయు స్థానభ్రష్టత్వము మొదలగు చెడుఫలములు గలుగును. ఆదశానాథునకు షష్టమమందున్న శుభగ్రహభుక్తియందు సౌఖ్యమును సంతానవృద్ధి మిత్రసమాగమము మొదలగు శుభఫలములుగలుగును.

శ్లో॥ దాయేశాత్సప్తమస్థస్య పాపస్యాపహృతౌ తథా
దారార్థపుత్రబంధూనాంనాశం భూపతితోభయం
సప్తమస్థశుభస్యాపిహృతౌ సౌఖ్యం దశాధిపాత్
నీచశత్రువిహీనస్థ స్సదారత్నాంబరభూషణమ్॥

దశానాథునకు సప్తమమందున్న పాపగ్రహభుక్తియందుదారాపుత్రబంధుధననాశనమును రాజులవలన భయమును గలుగును. శుభభుక్తియందు మంచివస్త్రములు అలంకారములు మొదలగునవి గలుగును.

శ్లో॥ పాకేశాదష్టమస్థస్య పాపస్యాపహృతౌ భయమ్
నిధనం కుత్సితాన్నంచ చోరాగ్నినృపపీడనం
పాకేశాదష్టమస్థస్య సౌమ్యస్యాపహృతౌ సుఖం
భుక్త్యాదౌ శోభనం ప్రోక్త మంతే కష్టం వినిర్దిశేత్॥

దశానాథునకు అష్టమమందున్న పాపగ్రహభుక్తి యందు భయము మారకము సౌఖ్యములేని భోజనము చోరాగ్నిభయము రాజువలన బాధయు గలుగును. శుభభుక్తియైన యెడల ఆభుక్తియొక్క మొదటిభాగమందు సౌఖ్యమును రెండవభాగమందు కష్టమును గలుగును.

శ్లో. దాయేశాన్నవమస్థస్య పాపస్యాపహృతౌ యథా
అశుభంలభతే కర్మ స్థానభ్రంశం మనోరుజం
ప్రధానతశ్శుభస్థస్య సౌమ్యస్యాపహృతౌ యథా
వివాహం యజ్ఞదీక్షాంచ దానార్తింలభతే నరః॥

దశానాథునకు నవమమందున్న పాపగ్రహభుక్తియందు అశుభకర్మలు చేయుటయు స్థానభ్రష్టత్వము శరీరపీడ మొదలగునవి గలుగును. ఆదశానాథునకు నవమమందున్న శుభగ్రహభుక్తియందు వివాహము యజ్ఞయాగాదిక్రతువులు దానములు మొదలగు శుభకార్యములు చేయును.

శ్లో. కర్మస్థపాపఖేటస్యహృతౌ పాకేశ్వరాద్యథా
కర్మనాశమవాప్నోతి దుష్కీర్తింవివిధాపదం
తస్మాత్కర్మస్థసౌమ్యస్యహృతౌ సౌఖ్యం వినిర్దిశే
తటాకగోపురాదీనాం పుణ్యకర్మాది సంగ్రహం॥

దశానాథునకు దశమస్థానమందున్న పాపగ్రహభుక్తి యందు కర్మనాశము అపఖ్యాతి పలువిధదుఃఖములు గలుగును. శుభగ్రహభుక్తియందు సౌఖ్యము తటాకములు గోపురములు నిర్మించుట పుణ్యకార్యములు చేయుటయు మొదలగు మంచిఫలములు గలుగును,

శ్లో. లాభస్థస్యదశానాథాత్ పాపస్యాపహృతౌ ధనం
లభతే పుత్రమిత్రార్థస్థానప్రాప్తించ శాశ్వతీం
పాకేశాల్లాభయుక్తస్య సౌమ్యస్యాపహృతౌ సుఖం
భాగ్యోత్తరం నృపాత్ప్రీతిం దారపుత్రాదివర్ధనం॥

దశానాథునకు లాభస్థానమందున్న పాపగ్రహభుక్తి యందును శుభగ్రహభుక్తియందునుగూడ ధనలాభము భూలాభము సంతానసౌఖ్యము బంధుసన్మానము భాగ్యము రాజసన్మానము కళత్రసౌఖ్యము మొదలగు శుభఫలములు గలుగును.

శ్లో. వ్యయస్థస్యహృతౌ దుఃఖం పాపస్యతు దశాధిపాత్
అర్థనాశం నృపాత్క్రోధం, స్థాననాశం స్మృతిభ్రమం
పాకేశ్వరాద్వ్యయస్థస్య సౌమ్యస్యాపహృతౌ యదా
వాహనంభోగభాగ్యంచ వస్త్రాభరణభూషణం॥

దశానాథునకు వ్యయస్థానమందున్న పాపగ్రహభుక్తి యందు ధననష్టము రాజవిరోధము స్థానభ్రష్టత్వము మనోవ్యాకులత యివిమొదలగు ఫలములు గలుగును. శుభగ్రహ

భుక్తియందు వాహనసౌఖ్యము భోగము భాగ్యము సువస్త్రాలంకారప్రాప్తి మొదలగునవి గలుగును.

శ్లో. అంతర్దశాయాంక్రూరస్య క్రూరదాయే మహద్భయం
స్థానాక్షి బంధుపుత్రార్థదారనాశం నృపాద్భయం
శుభభుక్తౌ శుభేదాయే స్థానవాహనభూషణం
సౌమ్యభుక్తౌ పాపదాయే త్వాదౌ సౌఖ్యం పరంభయం
సౌమ్యదాయే పాపభుక్తౌ త్వాదౌ కష్టం తతశ్శుభం॥

దశానాధుడును అంతర్దశానాధుడుగూడ పాపులైనప్పుడు ఆపాపభుక్తియందు విశేషభయమును స్థానభ్రష్టత్వము నేత్రహాని బంధుపీడ దారాపుత్ర ధననష్టములు రాజువలన భయము గలుగును. దశానాధుడును అంతర్దశానాధుడును కూడ శుభులైనప్పుడు ఆశుభభుక్తియందు భూసంపాదనయు వాహనసౌఖ్యము అలంకారప్రాప్తియు గలుగును. పాపదశలో శుభభుక్తియందు మొట్టమొదట శుభమును తరువాత కష్టమును గలుగును.

శ్లో॥ రవిమహాదశలోరవ్యంతర్దశ మా 3 ది 18

లగ్నాత్కేంద్రత్రికోణస్థే స్వోచ్చస్వక్షేత్రసంయుతే
తద్భుక్తౌ తీర్థయాత్రాదిస్నానం దైవతదర్శనం నృపప్రసాద
మారోగ్యం క్షేత్రస్త్రీపుత్రసౌఖ్యదం వాహనాంబరపశ్వాది
వృద్ధిదంసర్వసౌఖ్యదంఇష్టసిద్ధిపదం చైవగృహేకళ్యాణసంభవం
గీతనృత్తాదిషుప్రీతిః గణికావృద్ధిసంగ్రహః స్వవారేరాజసన్మా

నం బంధుభిర్బహుసంకులం। పితృబంధుజనోత్సాహం దుర్గార
ణ్యవిచారణం యత్నకార్యార్థసిద్ధిస్స్యాత్ సర్వత్రవిజయీభవేత్॥
మౌక్తికాభరణప్రాప్తిః అపూర్వంవస్తుదర్శనం
శ్వేతాశ్వగజయోగాదిలబ్ధం రాజప్రసాదతః,

లగ్నము లగాయతు కేంద్రకోణములయందుగాని ఉచ్చస్వక్షేత్రములయందుగాని బలవంతుడైయున్న రవిమహాదశలోరవిభుక్తియందు తీర్థయాత్రలు దేవతాదర్శనము రాజానుగ్రహము ఆరోగ్యము భూలాభము దారాపుత్రసౌఖ్యములు వాహనసౌఖ్యము వస్త్రములు పశువృద్ధి గృహమందుశుభకార్యములు జరుగుటగీతనృత్యాదిసౌఖ్యములువేశ్యానందము ఆదివారమునందు రాజసన్మానము బంధుసమాగమము పితృసౌఖ్యము కార్యసాఫల్యము అలంకారప్రాప్తి అపూర్వవస్తుదర్శనము గజాందోళికాది వాహనసౌఖ్యములు మొదలగునవి గలుగును.

శ్లో॥ షష్టాష్టమవ్యయేసంస్థేనీచస్థేశత్రురాశిగే
తద్భుక్తౌస్థాననాశంచ దాయాదకలహంతథా
స్వబంధుజనవిద్వేషం నృపక్రోధం తథైవచ
క్షేత్రార్థపశునాశంచ దారపుత్రాదివిగ్రహం
శిరోబాధా కుక్షిబాధా దేహజాడ్యం మనోరుజం
చోరాగ్నివ్రణభీతిశ్చ శత్రుభీతిర్నృపాద్భయం
పాపయుక్తేథవాదృష్టే పాపచింతా మహద్భయం

దేహపీడామనస్తాపం కార్యనాశం ధనక్షయం
రాజకార్యకలాపేన బంధుద్వేషం మనోరుజం
యత్నకార్యవిఘాతశ్చ విదేశగమనంతథా॥

షష్ఠాష్టమవ్యయస్థానములయందుగాని నీచయందుగాని శత్రుక్షేత్రమందుగాని యున్నయెడల యీరవిభుక్తియందు స్థానభ్రష్టత్వము జ్ఞాతులతో కలహము బంధువులతో విరోధము రాజానుగ్రహము భూవ్యయము ధననాశనము పశునాశనము దారాపుత్రాదిపీడ శిరోబాధ దేహబాధ మనశ్చాంచల్యము శత్రురోగబుద్ధివృద్ధి మొదలగు భయములుగలుగును ఈరవిపాపగ్రహముతో కలిసినను చూడబడినను చెడుపనులుచేయుటయు మిక్కిలిభయము దేహపీడ మనస్తాపము కార్యనాశనము ధనవ్యయము కార్యవిఘ్నము విదేశగమనమును గలుగును.

శ్లో॥ లగ్నాధిపేనసంయుక్తే ఆదౌసౌఖ్యంధనాగమం
అయత్నాదర్థహానిస్స్యాత్ తతోరోగమవాప్నుయాత్॥

ఈరవిలగ్నాధిపతితోడ కలిసియున్నయెడల మొట్టమొదట సౌఖ్యము. ధనలాభము, గలిగి పిమ్మట అకస్మాత్తుగాధననష్టము, రోగముగలుగును.

శ్లో॥ భాగ్యాధిపేనసంయుక్తే భాగ్యవృద్ధికరంశుభం
సత్కర్మజ్ఞానసిద్ధి స్స్యాత్పురాణశ్రవణాదికం॥

ఈరవిభాగ్యాధిపతితో గూడినయెడల భాగ్యవృద్ధి మంచికర్మలుచేయుటయు జ్ఞానము పురాణశ్రవణము యివి మొదలగుమంచి ఫలములు గలుగును.

శ్లో॥ వాహనాధిపసంయుక్తే వాహనం భవతి ధృవం
గృహక్షేత్రాదిలాభశ్చ చతుష్పాజ్జీవలాభకృత్॥

ఈరవిచతుర్థస్థానాధిపతితో గూడినయెడల విశేషభాగ్యము వాహనము గృహలాభము భూలాభము పశువృద్ధి యివి మొదలగుమంచి ఫలములు గలుగును.

శ్లో॥ శశినాసంయుతేదృష్టే వస్త్రాభరణసంగ్రహః
మాతృబంధువిరోధశ్చ శిరోబాధా భవిష్యతి॥

ఈరవిచంద్రునితో కలిసి యున్నప్పుడు తల్లితోను బంధువులతోను విరోధము శిరోబాధయును గలుగును చంద్రునిచే చూడబడినప్పుడు మంచివస్త్రములు అలంకారములు గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే దాయాదిరిపువృద్ధిదం
స్వదేహోదరబాధాచ చింతితార్థస్యనాశనం॥

ఈరవికుజునితో కలిసియున్నను చూడబడినను జ్ఞాతివృద్ధియు శత్రువృద్ధియు శరీరపీడ సోదరనష్టము ధనసంపాదనకై ఆలోచింపబడిన కార్యముయొక్క భంగము యివి మొదలగునవి గలుగును.

శ్లో॥ సౌమ్యదృష్టియుతేవాపి విష్ణుపూజాదిచింతనం
ఉద్యోగసిద్ధిలాభంచ క్రయవిక్రయకౌశలం

ఈరవిబుధునితో కలిసియున్నను చూడబడినను విష్ణు

పూజ ఉద్యోగలాభము వస్తువుకొనుట అమ్ముటయందునేర్పరితనము యివి మొదలగు మంచిఫలములు గలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే పుత్రోత్పత్తి ర్భవిష్యతి
స్వగృహేశుభకార్యాణి ధనధాన్యాదిసంగ్రహం॥

ఈరవిగురునితో కలిసినను చూడబడినను పుత్రలాభము గృహమందు శుభకార్యములు జరుగుటయు ధనలాభము ధాన్యలాభము మొ॥ మంచిఫలములు గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే వివాహస్త్రీప్రసూతికృత్
వాహనంవస్తుసంప్రాప్తి రిష్టసిద్ధిసుఖాదికం॥

ఈరవిశుక్రునితో కలిసినను చూడబడినను వివాహము స్త్రీసంతానము వాహనము వస్తుసంపాదన తానుకోరినకార్యము సఫలమగుట మొ॥ సుఖములు గలుగును.

శ్లో॥ శనినాసంయుతేదృష్టే క్షేత్రగోకృషినాశనం
స్వభృత్యకలహంచైవ స్థాననాశంనృపాద్భయం

ఈరవిశనితో కలిసినను చూడబడినను ధనవ్యయము వ్యవసాయనష్టము సేవకులతో విరోధము స్థానభ్రష్టత్వము రాజులవలన భయము మొదలగు చెడుఫలములు గలుగును.

శ్లో॥ ద్వితీయద్యూనరాశిస్థే అపమృత్యు ర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం సూర్యప్రార్థన మాచరేత్
రుద్రాభిషేచనంచైవ పశ్చాచ్ఛాంతిమవాప్నుయాత్
రక్తధేను ప్రదాతవ్యం భవేదాయుష్యవర్ధనం॥

ఈరవిద్వితీయమందుగాని సప్తమమందుగాని శనితో గలిసినయెడల మారకముగలుగును. అట్టిదోషము పోవుటకై సూర్యప్రార్థనయు రుద్రాభిషేకము యెఱ్ఱనిగోవును దానముచేయుట ఇవి జరిగించుటవలన ఆయుర్వృద్ధిగలుగును.

రవిదశలో చంద్రభుక్తి మా, 6

శ్లో॥ సూర్యస్యాంతర్గతేచంద్రే లగ్నాత్కేంద్ర త్రికోణగే
వివాహశుభకార్యంచ ధనధాన్య సమృద్ధికృత్
గృహక్షేత్రాభివృద్ధిశ్చ పశువాహనసంభ్రమం॥

రవిమహాదశలో చంద్రభుక్తియందు చంద్రుడు లగ్నములగాయితు కేంద్రకోణములయందున్నయెడల వివాహము శుభకార్యములు ధనధాన్యవృద్ధి గృహనిర్మాణము భూలాభము పశువృద్ధి వాహనసౌఖ్యము మొదలగునవి గలుగును.

శ్లో॥ తుంగస్వక్షేత్రగేవాపి దారసౌఖ్యం ధనాగమం
పుత్రలాభం శుభంచైవ సన్మానం భవతిధ్రువం॥
మహారాజప్రసాదేన ఇష్టసిద్ధి సుఖాధికం॥

ఈచంద్రుడు ఉచ్చయందుగాని స్వక్షేత్రమందుగాని వున్నయెడల కళత్రసౌఖ్యము ధనలాభము పుత్రలాభము రా సన్మానము శుభకార్యములు జరుగుట మొదలగునవి గలుగును. మహారాజులవల్లనుంచి తానుకోరిన కార్యము సఫలమగును.

శ్లో॥ క్షీణేపాపసంయుక్తే దారాపుత్రాదినాశనం
వైషమ్యజనసంవాదం భృత్యవర్గ వినాశనం
విరోధంరాజకలహం ధనధాన్యపశుక్షయం॥

ఈచంద్రుడు క్షీణచంద్రుడైనను పాపులతో కలిసినను కళత్రనాశనము పుత్రనాశనము దుర్మార్గులతో విరోధము సేవకులయొక్క నాశనము రాజులతో కలహము ధనధాన్య నాశము పశునాశనము గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే స్థాననాశం నృపాద్భయం
కలహంధననాశంచ సంతాపంభవతి ధృవం॥

ఈచంద్రుడు రవితో గలసినయెడల స్థానభ్రష్టత్వము రాజులవలనభయము కలహము ధనవ్యయము విచారము మొదలగునవి గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే వ్రణశస్త్రాదిబంధనం
సమానజనహానిశ్చ క్షేత్రనాశం తథైవచ॥

ఈచంద్రుడు కుజునితో గలిసినను చూడబడినను వ్రణబాధ శస్త్రములవలన బాధ సమానమనుజునియొక్క మరణము భూనాశనము మొదలగునవి గలుగును.

శ్లో॥ సౌమ్యేనసంయుతేదృష్టే క్రయవిక్రయ కౌశలం
స్వబంధుజనసమ్మోదం యత్నకార్యార్థసిద్ధికృత్॥

ఈచంద్రుడు బుధునితోకలసినను చూడబడినను కొనుట అమ్ముటయందు నేర్పరితనము బంధుజనసమ్మతము తలచిన కార్యము నెరవేరుట మొదలగు మంచిఫలములు గలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే పుత్రక్షేత్రవివృద్ధిదం
గర్భిణీసంగమంచైవ ఇష్టసిద్ధిర్భవిష్యతి॥

ఈచంద్రుడు గురునితో గలిసినను చూడబడినను పుత్ర

వృద్ధి భూసంపాదన గర్భిణిస్త్రీతో సంగమము కార్యానుకూలము మొదలగు మంచిఫలములు గలుగును.

శ్లో. శుక్రేణసంయుతేదృష్టే విద్యాగోష్ఠిర్ధనాగమం
క్షేత్రార్థదారసంప్రాప్తిః పుత్రలాభం మహోత్సవం॥

ఈచంద్రుడు శుక్రునితో గూడినను చూడబడినను విద్యాప్రసంగము ధనసంపాదన భూలాభము కళత్రసౌఖ్యము పుత్రసౌఖ్యము అధికసంతోషము మొదలగు మంచిఫలములు గలుగును.

శ్లో. శనినాభృత్యకలహం గోహానిక్షేత్రనాశనం
విదేశగమనంచైవ సర్వత్రకలహం తథా॥

యీచంద్రుడు శనితో గూడినయెడల సేవకులతో కలహము స్థానచలనము పశునష్టము భూవ్యయము సకలజనులతో కలహము మొదలగు చెడుఫలములు గలుగును.

శ్లో. షష్ఠాష్టమవ్యయేచంద్రే జలభీతిమనోరుజం
బంధనం రోగపీడాచ స్థానవిచ్ఛిత్తికారణం
మూత్రకృచ్ఛ్రం మనస్తాపం దాయాదిజనవిద్వరం॥

ఈచంద్రుడు షష్ఠాష్టమవ్యయములయందున్నయెడల ఉదకమువలన భయము మనోవ్యాకులత కారాగృహప్రాప్తి దేహపీడ స్థానభ్రష్టత్వము మూత్రకృచ్ఛ్రరోగము మనోచాంచల్యము బంధుజనులతో విరోధము మొదలగు చెడుఫలములు గలుగును.

శ్లో. దాయేశాద్భాగ్యలాభస్థె సౌమ్యస్యాపహృతంసుఖం
భాగ్యోత్తరం నృపాత్ప్రీతిం దారాపుత్రాదివర్ధనం
రాజ్యప్రాప్తి ర్మహోత్సాహం స్థానప్రాప్తించ శాశ్వతం
వివాహయజ్ఞదీక్షాంచ యోగాంతేలభతేనరః
వాహనంబంధుభాగ్యంచ దేవతార్చనం మహత్॥

దశానాధునకు భాగ్యమందుగాని లాభమందుగాని యున్నటువంటి పూర్ణచంద్రునియొక్క భుక్తియందు సౌఖ్యము ఉత్తరఖండమందు భాగ్యము రాజులవలనప్రీతి కళత్రసౌఖ్యము పుత్రసౌఖ్యము రాజ్యలాభము సంతోషము శాశ్వతమైనవసతి వివాహము యజ్ఞయాగాది క్రతువులుచేయుట వాహనము బంధుసన్మానము భాగ్యము గొప్పదైన దేవతార్చనము అంత్యమందు రాజయోగము యివిగలుగును.

శ్లో. దాయేశాత్కేంద్రపుత్రస్థే చంద్రస్యాపహతంధనం
తటాకగోపురాదీనాం పుణ్యకర్మాదిసంగ్రహం
రాజ్యప్రాప్తిర్మహోత్సాహం సత్కీర్తివివిధానిచ
నీచశత్రువిహీనశ్చ మృద్వన్నాంబరభూషణం॥

దశానాధునకు కేంద్రమందుగాని పంచమమందుగాని ఉన్నటువంటిన్ని నీచయందుగాని శత్రుస్థానమందుగాని లేనటువంటి పూర్ణచంద్రునియొక్క భుక్తియందు తటాకనిర్మాణము దేవాలయప్రతిష్ఠ మొదలగు పుణ్యకర్మలు చేయుట రాజ్యలాభము సంతోషము విశేషకీర్తి మంచివస్త్రములు భూషణములు సుభోజనము మొదలగు మంచిఫలములు గలుగును.

శ్లో. దాయేశాద్రిపురంధ్రస్థే వ్యయేవా పాపసంయుతే
నిధనం కుత్సితాన్నంచ చోరాగ్ని నృపపీడనం
స్థానభ్రంశం మనోదుఃఖం దేహపీడా భయంక్వచిత్॥

దశానాధునకు షష్ఠాష్టవ్యయములయందు పాపులతోగూడిన చంద్రభుక్తియందు ధనవ్యయము సౌఖ్యములేని భోజనము దొంగలవల్లను అగ్నివల్లను రాజులవల్లను భయము స్థానభ్రష్టత్వము మనోవ్యాకులత శరీరపీడ భయము మొదలగునవి ఒకప్పుడు గలుగుచుండును.

శ్లో. ద్వితీయద్యూనరాశిస్థే అపమృత్యుభయంభవేత్
తద్దోషపరిహారార్థం దుర్గాదేవీజపంచరేత్
శ్వేతాంగాం వృషభందద్యా ద్దానమారోగ్యమాదిశేత్॥

దశానాధునకు ద్వితీయసప్తమములయందున్న చంద్రుడు పాపుడై యున్నయెడలమరణము సంభవించును. అట్టి దోషము హరించుటకై దుర్గాదేవీజపము తెల్లనైన ఎద్దును దానముచేయుట దీనివలన ఆయుర్దాయము వృద్ధియగును.

రవిదశలో కుజాంతర్దశ మా 4 రో 6

శ్లో. సూర్యస్యాంతర్గతేభౌమే లగ్నాత్కేంద్రత్రికోణగే
స్వోచ్చస్వక్షేత్రసంయుక్తే శుభకర్మ శుభాధికం
భూలాభం కృషివృద్ధించ ధనధాన్యాదివర్ధనం
గృహక్షేత్రాదిలాభంచ రక్తవస్త్రాది లాభకృత్
దారాపుత్రాదిసౌఖ్యంచ యుద్ధేజయమవాప్నుయాత్
పరివారరత్నలాభంచ సుతజన్మోత్సవంతథా॥

రవి మహాదశలో కుజాంతర్దశయందు కుజుడు లగ్నములగాయతు కేంద్రకోణములయందుగాని ఉచ్చస్వక్షేత్రములయందుగాని ఉండినయెడల మంచికర్మలు. శుభకార్యములు చేయుటయు భూసంపాదన వ్యవసాయలాభము ధనధాన్యాదివృద్ధి గృహనిర్మాణము యెర్రనివస్త్రములు కళత్రసౌఖ్యము పుత్రసౌఖ్యము యుద్ధమందు జయము మంచిపగడములు రత్నములును సంపాదించుటయు పుత్రోత్సవము మొ॥ మంచిఫలములు గలుగును.

శ్లో॥ షష్ఠాష్టమవ్యయస్థేవా నీచక్షేత్రగతేపివా
తద్భుక్తౌజ్ఞాతికలహం సమానజననాశనం
దారాపుత్రవియోగంచ పశువాహన నాశనం
జ్వరాదివ్రణబాధాచ చోరాగ్నినృపపీడనం
యత్నకార్యవినాశంచ స్వస్త్రీకలహమేనచ
రాజద్వేషం మనోదుఃఖం శత్రువృద్ధి మ్మహాద్భయం॥

యీకుజుడు షష్ఠాష్టమవ్యయములయందుగాని నీచరాశియందుగాని ఉండినయెడల జ్ఞాతివిరోధము తనతో సమానమైన వానియొక్క మరణము కళత్రనష్టము పుత్రవిచారము పశునాశనము జ్వరము వ్రణబాధ చోరులవల్లను అగ్నివల్లను రాజులవల్లను భయము ప్రయత్నించిన కార్యముయొక్క విఫలము భార్యతో విరోధము రాజులతో విరోధము మనోవ్యాకులత శత్రువృద్ధి విశేషభయము మొదలగు చెడుఫలములు గలుగును.

శ్లో॥ పంచమాధిపయుక్తేవా భాగ్యవృద్ధికరం శుభం
భాగ్యలాభాదిసంయుక్తే లాభంచైవ భవిష్యతి॥

ఈకుజభుక్తియందు కుజుడు పంచమాధిపతితో గూడినయెడల భాగ్యము శుభములు గలుగును. భాగ్యాధిపతితోగాని లాభాధిపతితోగాని కూడినయెడల విశేష ధనలాభము గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే సంతాపం పితృనాశనం
ఉద్యోగహానింకురుతే శత్రుబాధాం ధనక్షయం॥

ఈకుజుడు రవితో గూడినను చూడబడినను సంతాపము పితృమారకము ఉద్యోగభంగము శత్రువువలన బాధ ధననష్టము గలుగును.

శ్లో॥ శశినాసంయుతేదృష్టే సువస్త్రాభరణంతథా
గృహేకళ్యాణశుభదం యత్నకార్యార్థసిద్ధిదం॥

యీకుజుడు చంద్రునితో గూడినను చూడబడినను మంచివస్తువులు వస్త్రములు ధరించుటయు గృహమందు శుభకార్యములు జరుగుటయు ధనలాభము కార్యలాభము యివి మొదలగు మంచిఫలములు గలుగును.

శ్లో॥ సౌమ్యేనసంయుతేదృష్టే స్త్రీసౌఖ్యం బంధుపూజ్యతాః
విద్యాగోష్ఠీ వాక్పటుత్వం శత్రువృద్ధి ర్భవిష్యతి॥

ఈకుజుడు బుధునితో గలసినను చూడబడినను కళత్రసౌఖ్యము బంధువులచే పూజింపబడుట విద్యాప్రసంగము వాక్పటుత్వము. శత్రువృద్ధి యివి గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే స్త్రీసౌఖ్యం బంధుపూజ్యతా
విచిత్రగృహలాభంచ వివాహం పుత్రసంభవం॥

ఈకుజుడు శుక్రునితోఁగూడినను చూడబడినను కళత్రసౌఖ్యము బంధుపూజ్యత చిత్రమైన గృహనిర్మాణము వివాహము పుత్రలాభము యివి మొదలగు మంచిఫలములు గలుగును.

శ్లో॥ శనినాసంయుతేదృష్టే గర్భస్రావే శిశుక్షయం
ఘాతపాతాదికలహం సమానజననాశనం॥

ఈకుజుడు శనితోఁగూడినను చూడబడినను గర్భస్రావమువలన సంతాననష్టము కలహముచేత దెబ్బతగులుటగాని పడుటయుగాని సమానమైనవానియొక్క మరణము యివి గలుగును.

శ్లో॥ దాయేశాద్రిపురంధ్రస్థే స్థానపశ్వాదినాశకృత్
నిధనం కుత్సితాన్నంచ చోరాగ్ని నృపపీడనం॥

దశానాథుడైన రవికి కుజుడు షష్టఅష్టమములయందున్న యెడల స్థానభ్రష్టత్వము పశునాశనము ధననాశనము సాధారణ భోజనము దొంగలవల్లను అగ్నివల్లను రాజులవలనను భయముగలుగును.

"కర్మాధిపేనసంయుక్తే కుజే కర్మాదినాశనం" దశమాధిపతితోఁ కలిసినయెడల మంచికర్మలు చేయకపోవుటయు జరుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణస్థే పాపస్యాపహృతంధనం
అశుభంలభతే కర్మ స్థానభ్రంశం మనోరుజం
గురుపుత్రాదిదారాణాం తపోదానవినాశనం॥

దశానాథుడైన రవికి కేంద్రకోణములయందు కుజుడున్నయెడల ధనవ్యయము అశుభకార్యములు చేయుట స్థానభ్రష్టత్వము శరీరపీడ పుత్రదారాదనాశనము తపోవిఘ్నము మొదలగునవి గలుగును.

శ్లో॥ నీచేవాపాపసంయుక్తే రాజమూలాద్ధనవ్యయం॥
దాయేశాత్షష్ఠరంధ్రేవా వ్యయేవా పాపసంయుతే
భుక్త్యాదౌకష్టమాప్నోతి పశ్చాత్సౌఖ్యం భవిష్యతి॥

ఈకుజుడు నీచయందుగాని పాపులతోఁ కలిసిగాని వున్నయెడల రాజులవలన ధనవ్యయమగును. దశానాథునకు షష్ఠాష్ట వ్యయస్థానములయందు కుజుడుండి పాపులతోఁ కలిసియున్నయెడల యీకుజభుక్తియందు ఆదియందు కష్టమున్నూ అంత్యమందు సుఖమున్నూ గలుగును.

శ్లో॥ ద్వితీయద్యూననాథేతు దేహజాడ్యం మనోరుజం
సుబ్రహ్మణ్య జపంచైవ అనడ్వాహం తథైవచ
దానం కుర్వీత విధివత్ శాంతి మాప్నోత్యసంశయః॥

దశానాథునకు ద్వితీయమందుగాని సప్తమమందుగాని కుజుడున్నయెడల దేహపీడ మనోపీడ గలుగును. సుబ్రహ్మణ్య జపముగాని వృషభమును దానముగాని చేసినయెడల సౌఖ్యము గలుగును.

రవిమహాదశలో రాహుభుక్తి మా 10 రో 24

శో॥ సూర్యస్యాంతర్గతే రాహౌ లగ్నాత్కేంద్రత్రికోణగే
ఆదౌద్విమాసపర్యంతం ధననాశం మహద్భయం
చోరాగ్నినృపభీతిశ్చ దారపుత్రాదిపీడనం
తత్పరంసుఖమాప్నోతి శుభయుక్తేశుభాంశగే
దేహారోగ్యం మహత్సౌఖ్యం రాజప్రీతికరం శుభం॥

రవిలో రాహువు లగ్నములగాయతు కేంద్రత్రికోణములయందున్నయెడల ఆ రాహుభుక్తియందు మొట్టమొదట రెండుమాసములపర్యంతము ధననష్టము మిక్కిలి భయము చోరులవల్లను అగ్నివల్లను రాజులవల్లను భయమున్ను దారాపుత్రపీడయు గలుగును. అటుపిమ్మట యీ రాహువు శుభగ్రహయుక్తుడైనగాని శుభనవాంశయందుగాని యున్నయెడల దేహారోగ్యము రాజానుగ్రహము గలుగును.

శ్లో॥ లగ్నాదుపచయే రాహౌ శుభయుక్తేథవీక్షితే
భాగ్యవృద్ధిర్యశోలాభం దారపుత్రవివర్ధనం
పుత్రోత్సవాది సంతోషం గృహేకళ్యాణవైభవం॥

లగ్నములగాయతు 3, 6, 10, 11 స్థానములయందు యీ రాహువు శుభగ్రహసంబంధవీక్షణములు గలిగియున్నయెడల భాగ్యాభివృద్ధియు కీర్తిదారాపుత్రసౌఖ్యములు పుత్రోత్సవము వివాహాదిశుభకార్యములు జరుగును.

శ్లో॥ షష్ఠాష్టమవ్యయే రాహౌ పాపయుక్తేథవీక్షితే
బంధనం స్థాననాశంచ కారాగృహనివేశనం

చోరాగ్నివ్రణభీతిశ్చ దారాపుత్రాదిపీడనం
చతుష్పాజ్జీవనాశశ్చ గృహక్షేత్రాదినాశనం
ఉన్నతాత్పతనంచైవ శూద్రప్రభువశాద్భయం॥

లగ్నములగాయతు షష్ఠాష్టమవ్యయస్థానములయందు రాహువుండి పాపగ్రహసంబంధవీక్షణములు గలిగియున్నయెడల బంధనము స్థానభ్రష్టత్వము కారాగృహ ప్రవేశము చోరాగ్నివ్రణబాధ దారాపుత్రాదినాశనము ఎత్తుప్రదేశమునుండి క్రిందపడుట శూద్రప్రభువులవల్ల భయము గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే కలహం స్థాననాశనం
మతిభ్రంశంమానభంగ మధికారంచ నాశనం॥

ఈ రాహువు రవితో గలసినను చూడబడినను కలహము స్థానభ్రష్టత్వము మతిచాంచల్యము మానభంగము అధికారనాశనము గలుగును.

శ్లో॥ చంద్రేణసంయుతేదృష్టే స్వస్త్రీకలహమేవచ
శిరోక్షికుక్షిబాధాచ బంధునాశం తథైవచ॥

ఈరాహువు చంద్రునితో గలిసినను చూడబడినను స్వభార్యతో కలహము శిరోబాధ నేత్రబాధ కుక్షిబాధ బంధునష్టము గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే జ్వరస్ఫోటవ్రణాదికం
దాయాదికలహంచైవ సమరే ప్రాణహానిదం॥

ఈరాహువునకు కుజునితో సంబంధవీక్షణములు గలిగియున్నయెడల జ్వరము స్ఫోటకము వ్రణబాధ గలుగును.

రాయాదులతో కలహము యుద్ధమందు భయము గలుగును.

శ్లో॥ సౌమ్యేనసంయుతే దృష్టే భుక్త్యాదౌ కష్టమాప్నుయాత్
రాజసన్మానకీర్తిశ్చ గృహే కళ్యాణవైభవం॥

ఈరాహువునకు బుధునితో సంబంధవీక్షణములు గలిగియున్నయెడల ముందుగా కష్టమును తరువాత రాజసన్మానము కీర్తి గృహమందు కళ్యాణమహోత్సవములు జరుగును.

శ్లో॥ గురుణాసంయుతే దృష్టే సుహృత్కలహమేవచ
ద్విజాతికలహంచైవ పత్నీగర్భవినాశనం॥

ఈరాహువు గురునితో కలిసినను చూడబడినను స్నేహితులతో విరోధము భార్యకు గర్భస్రావము గలుగుట యివి గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతే దృష్టే వాహనాంబరసౌఖ్యదం
స్త్రీపుత్రమిత్రబంధూనాం సౌఖ్యం భవతిలాలనం॥

ఈరాహువునకు శుక్రునియొక్క సంబంధవీక్షణము గలిగినయెడల వాహనము మంచివస్త్రములు అలంకారము సౌఖ్యము కళత్రము పుత్రులు మిత్రులు బంధువులు వీరియొక్క సుఖము మొదలగు మంచిఫలములు గలుగును.

శ్లో॥ మందదృష్టియుతేవాపి నీచస్త్రీసంగమంతథా
నీచసేవామహత్కష్టం పశుక్షేత్రవినాశనం॥

ఈరాహువునకు శనియొక్క సంబంధవీక్షణములు గలిగినయెడల హీనస్త్రీ సంభోగము నీచసేవ మిక్కిలి కష్టములు. పశువులు భూమి మొదలగు వానినష్టములు గలుగును.

శ్లో॥ దాయేశాద్రిపురంధ్రస్థే వ్యయేవా పాపసంయుతే
నృపచోరాగ్నిభీతిశ్చ జ్వరాదిభయమీదృశం॥

దశానాధునకు షష్ఠాష్టవ్యయములయందు రాహువు పాపగ్రహములతో గలిసియున్నయెడల నృపచోర అగ్నిభీతియు జ్వరభయము మొదలగునవి గలుగును.

శ్లో॥ ద్విసప్తమస్థితే రాహో తత్స్థానాధిపసంయుతే
అపమృత్యుభయంచైవ సర్వభీతిశ్చ సంభవేత్
దుర్గాజపంతు కుర్వీత ఛాగదానం సమాచరేత్
కృష్ణాంగాంమహిషీం దద్యాచ్ఛాంతిమాప్నోత్యసంశయః॥

దశానాధునకు 2, 7, స్థానములయందు రాహువుండి ఆస్థానాధిపతితో గూడినయెడల పాముకాటువలన మరణము గలుగును. అట్టిఅపమృత్యుభయము పోవుటకై దుర్గాజపమును ఛాగదానమును నల్లనిగేదిని దానమును చేయవలెను.

రవిదశలో గురుభుక్తి మా 9 రో 18.

శ్లో॥ సూర్యస్యాంతర్గతేజీవే లగ్నాత్కేంద్రత్రికోణగే
ఉచ్చస్వక్షేత్రలాభస్థే మిత్రక్షేత్రగతేపివా
దాయేశేబలసంయుక్తే వివాహం రాజదర్శనం
ధనధాన్యాదిలాభంచ పుత్రలాభంమహత్సుఖం
మహారాజప్రసాదేన ఇష్టకార్యార్థలాభకృత్
రాజసన్మానకీర్తించ లోకానుగ్రహవైభవం
ధనలాభం మహాత్సౌఖ్యం ధర్మసిద్ధికరం శుభం

స్వగృహేచోత్సవంచైవ విద్యాభ్యాసాది కౌశలం
దేవతాగురుభక్తిశ్చ పుణ్యతీర్థావగాహనం
భాగ్యకర్మాధిపవశాద్రాజ్యలాభం మహోత్సవం
పుత్రలాభం ప్రకుర్వీత ఇష్టసిద్ధిం సుభాధికం॥

రవిమహాదశలో గురునియొక్క అంతర్దశయందు లగ్నములగాయతు కేంద్రకోణములయందుగాని ఉచ్ఛస్వక్షేత్ర లాభమిత్రక్షేత్రములయందుగాని గురుడు బలముగానున్నను వివాహము రాజదర్శనము ధనధాన్యాభివృద్ధి పుత్రలాభము మిక్కిలిసౌఖ్యము రాజానుగ్రహమువలన యత్నకార్యలాభము రాజసన్మానము సమస్తజనులవలన పూజ్యత ధనలాభము ధర్మకార్యములనుచేయుట శుభకార్యములనుజరుపుట విద్యాభివృద్ధి దేవబ్రాహ్మణభక్తి తీర్థయాత్రలుచేయుట మొదలగునవి గలుగును.

శ్లో॥ పాపగ్రహసమాయుక్తే పాపకర్మరతస్తథా
పాపమూలాద్ధననాశం దేశభ్రష్టం మనోరుజం
నీచేవాస్తంగతేవాపి ధననాశం మనోరుజం
రాజకోపం ప్రకుర్వీత ఇష్టబంధువినాశనం॥

ఆగురుడు పాపగ్రహముతో కలిసియున్నయెడల పాపకర్మలు చేయుటయు అందువలన ధననాశనము దేశత్యాగము శరీరపీడ గలుగును. ఆగురుడు నీచయందుగాని అస్తంగతుడ్రుగానివున్నయెడల ధననాశనము శరీరపీడ రాజకోపము బంధునాశనమును గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే నృపక్రోధంభవిష్యతి
ఉద్యోగభంగమాలస్యం శిరోరోగం తథైవచ
శశినాసంయుతేదృష్టే భూషణాంబరసంగ్రహం
మృష్టాన్నపానకుసుమం శయ్యాసౌఖ్యాదిరేవచ॥

ఆగురుడు రవితోగలిసినను చూడబడినను రాజక్రోధము ఉద్యోగభంగము శిరోరోగము గలుగును. చంద్రునితో గలిసినను చూడబడినను వస్త్రాభరణవృద్ధి సుభోజనము కుసుమ శయ్యాసౌఖ్యము యివిగలుగును.

శ్లో॥ భౌమేనసంయుతేదృష్టే స్త్రీపుత్రక్షేత్రనాశనం
యత్నకార్యవినాశశ్చ సర్వత్రకలహం తథా
సౌమ్యదృష్టియుతేవాపి వేదశాస్త్రాది పాఠకః
దేవతారాధనంచైవ గర్భోత్పత్తిర్నసంశయః॥

ఆ గురుడు కుజునితో గలిసినను చూడబడినను స్త్రీపుత్రనాశనము భూవ్యయము చేయబూనినపని విఘ్నము జరుగుట అందరితోను విరోధము యివిగలుగును.

బుధునితోగలిసినను చూడబడినను వేదశాస్త్రాదిపాండిత్యము దేవతారాధనము భార్యగర్భముధరించుట మొదలగునవి గలుగును.

శ్లో॥ భృగుదృష్టియుతేవాపి విటగాయక సంకులం
గానవిద్యాధికౌశల్యం సువస్త్రాభరణాయుతం
శనినాశంయుతేదృష్టే కృషిక్షేత్రవినాశనం
భృత్యవర్గాదికలహం నీచసేవాభవిష్యతి!

ఆగురుడు శుక్రునితోఁగలిసినను చూడబడినను విటుల
తోను పాటకులతోను గలిసియుండుట సంగీతము పాడుట
యందు నేర్పరితనము మంచివస్త్రాభరణములతో గూడియుం
డుట యివి గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములు గలిగియున్నయెడల
వ్యవసాయనష్టము భూనష్టము సేవకులతోవిరోధము నీచసేవ
యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్సుభరాశిస్థే భాగ్యవృద్ధిస్సుఖావహాం
తద్భుక్తౌద్రవ్యలాభశ్చ రాజప్రీతిమహోత్సవం.
ధనధాన్యవివృద్ధిశ్చ పుత్రలాభం మహత్సుఖం
యత్నకార్యార్థసిద్ధిశ్చ తీర్థయాత్రాఫలం వదేత్॥

దశానాథుడైన రవికి కేంద్రకోణములయందు గురు
డున్నయెడల అట్టి గురుభుక్తియందు ద్రవ్యలాభము రాజాను
గ్రహము ధనధాన్యాభివృద్ధి పుత్రలాభము యత్నకార్యసిద్ధి
తీర్థయాత్రాఫలము గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవా వ్యయేవా పాపసంయుతే
తద్భుక్తౌదేహబాధాచ పుత్రనాశం ధనక్షయం
బుద్ధిభ్రంశం మానభంగం అతికష్టదరిద్రతా
సర్వత్రకలహంచైవ కృషిధాన్యవినాశనం॥
ద్వితీయద్యూనరాశిస్థే అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం రుద్రజప్యవ్రతంచరేత్

స్వర్ణదానం ప్రకుర్వీత దానంవిద్యుక్తమాచరేత్
పశ్చాత్సౌఖ్యమవాప్నోతి ఇష్టసిద్ధిర్భవిష్యతి॥

దశానాథుడైన రవికి షష్ఠాష్టమవ్యయములయందు
పాపగ్రహముతోఁగలిసి గురుడున్నయెడల ఆగురుభుక్తియందు
శరీరపీడ పుత్రనష్టము ధనవ్యయము మనశ్చాంచల్యము మాన
భంగము మిక్కిలి కష్టము దరిద్రము సర్వజనవిరోధము
వ్యవసాయనష్టము మొదలగునవి గలుగును.

ఆగురుడు దశానాథునితోఁగాని లగ్నమందుగాని పాప
గ్రహముతో గలిసియున్నయెడల మారకముజరుగును. దానికి
రుద్రజపమును సువర్ణదానమును చేసినయెడల వెంటనే సౌఖ్య
ము గలుగును,

రవిదశలో శనిభుక్తి మా 11 రో 12.

శ్లో॥ రవేరంతర్గతేమందే లగ్నాత్కేంద్రత్రికోణగే
తృతీయే లాభగేవాపి తుంగరాశిస్థితేపివా
తద్భుక్తౌ కార్యసిద్ధిశ్చ వ్యవహారే ధనాగమం
గృహేకళ్యాణసంపత్తిః బంధుసన్మానమేవచ
సమానజనమిత్రత్వం మిత్రవర్గవివృద్ధిదం
నీలవస్త్రాని సంప్రాప్తి గజమాహిషసంకులం
యత్నకార్యసుసిద్ధిశ్చ గృహప్రారంభణంతథా
నానామూలాధనాప్తిశ్చ నృపమూలాన్మహత్సుఖం॥

రవిమహాదశలోశని లగ్నములగాయతు కేంద్రకోణ

ములయందుగాని ద్వితీయలాభములయందుగాని ఉచ్ఛయందుగాని వున్నయెడల ఆశనిభుక్తియందు వ్యవహారమువలన ధనలాభము గృహమందు కళ్యాణము బంధుసన్మానము సమానజనులతో స్నేహము మిత్రవృద్ధి నల్లనివస్తువులయొక్క సంపాదన యేనుగులు మొదలగు పశువృద్ధి యత్నకార్యసిద్ధి గృహనిర్మాణముఅనేకవిధములధనలాభము రాజులవలన సుఖముగలుగును.

శ్లో॥ లగ్నషష్ఠాష్టరాశిస్థే వ్యయేవా నీచరాశిగే
తద్భుక్తౌ దేహనాశశ్చ చింతావ్యాధిర్భవిష్యతి
నీచసంసర్గకలహం స్థాననాశం నృపాద్భయం
ఆప్తబంధువినాశశ్చ సమాజ జననాశనం
దాయాదికలహంచైవ పశుహాని ర్భవిష్యతి
యత్నకార్యవినాశశ్చ సర్వత్రకలహంతథా
భుక్త్యాదౌత్రీణి మాసాని అత్యంతం కష్టసంభవం॥

యీశనిలగ్నములగాయితు లగ్నమందుగాని షష్ఠాష్టవ్యయమందుగాని నీచయందుగాని వున్నయెడల యీశనిభుక్తియందు శరీరపీడ మనోరోగము నీచులతో విరోధము స్థానభ్రష్టత్వము రాజులవలన భయము ఆప్తబంధునష్టముదాయాదులతో కలహము పశునష్టము యత్నకార్యనష్టము గలుగును. యీభుక్తియొక్క ఆదియందు మూడుమాసములవరకు మిక్కిలి గష్టము గలుగును.

శ్లో॥ పాపదృష్టియుతేమందే రాజద్వారే విరోధకృత్
బంధనం ప్రాణహానిశ్చ అకస్మాత్కలహంతథా
వాతశూలమహావ్యాధిః జ్వరాతీసారపీడనం॥

ఈశనికి పాపులతో సంబంధవీక్షణములు గలిగియున్నయెడల రాజులతో విరోధము బంధనము ప్రాణహాని గలుగును. శూలవ్యాధి జ్వరాతిసారము గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే నృపక్రోధం భవిష్యతి
ఉద్యోగభంగమాలస్యం పితృవర్గవినాశనం
శశినాసంయుతేదృష్టే మనోవ్యాధి ర్భవిష్యతి
శిరోబాధాకుక్షిబాధా సర్వత్రకలహం తథా॥

ఈశని రవితో కలిసియున్నను చూడబడినను రాజులతో విరోధము ఉద్యోగభంగము పితృభంగము పితృవర్గనాశనము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములు నలిగియున్నయెడల మనోరోగము శిరోభాధ కుక్షిబాధ కలహము గలుగును.

శ్లో॥ భౌమేనసంయుతేదృష్టే భ్రాతృభిఃకలహం తథా
యుద్ధేష్వపజయంచైవ మహావ్యాధి ర్భవిష్యతి
సౌమ్యేన వేదశాస్త్రాది శిక్షాజ్ఞానంచ సంగ్రహం
బాంధవాది సమాయుక్తం స్వగృహేభ్యోత్సవంతథా॥

ఈశనికి కుజునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్నయెడల సోదరులతో విరోధము యుద్ధమందు అపజయము గొప్పరోగముగలుగును.

బుధునితో కలిసినను చూడబడినను వేదశాస్త్రముల

యందు పరిజ్ఞానము బంధుసమాగమము గృహమందు శుభకార్యములును జరుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే పుత్రనాశం ధనక్షయం
దేహతాపంబంధునాశం బుద్ధిభ్రంశం భవిష్యతి
శుక్రేణసంయుతేదృష్టే స్త్రీసౌఖ్యంవస్త్రసంగ్రహం
వాహనం భూషణప్రాప్తిః స్త్రీప్రభోస్తు సుసేవనం॥

యీశనికి గురునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్నయెడల పుత్రనాశనము ధనక్షయము దేహతాపము బంధునాశనము మనశ్చాంచల్యము గలుగును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్నయెడల స్త్రీసౌఖ్యము వస్త్రవాహనాలంకారప్రాప్తి రాజులవద్ద ఉద్యోగము గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా దుశ్చిక్యే లాభగేపి వా
ధనధాన్యవివృద్ధిశ్చ కృషిక్షేత్రాదిసంగ్రహం వాహ
సంబంధుసంప్రాప్తిః కళ్యాణాదిమహోత్సవం॥

దశానాథుడైన రవికి యీశని కేంద్రకోణములయందుకాని తృతీయలాభములయందుగాని వున్నయెడల ధనధాన్యాభివృద్ధి కృషిక్షేత్రాభివృద్ధి వాహనసౌఖ్యము బంధుసమాగమకళ్యాణాదిమహోత్సవములు గలుగును.

శ్లో॥ దాయేశాద్రిపురంధ్రస్థే వ్యయేవా పాపసంయుతే
నిధనం బంధనం భీతిః దారపుత్రాదినాశనం॥

దాయేశాద్రిపురంధ్రస్థే వ్యయేవా శుభసంయుతే
భుక్త్యాదౌ శోభనంప్రోక్తం అంతక్లేశకరంధ్రువం॥

దశానాథునకు షష్ఠాష్టమవ్యయములయందు శని పాపగ్రహములతో కలిసియున్నయెడల శరీరపీడ బంధనము భయము దారపుత్రాది నష్టము గలుగును. శుభగ్రహములతో గలిసియున్నయెడల ఆభుక్తియొక్క ఆదియందు సౌఖ్యము అంత్యమందు కష్టమును గలుగును.

శ్లో॥ ద్వితీయద్యూననాథేతు అపమృత్యుభయావహం
కృష్ణాంగాంమహిషీం దద్యాద్దానేనారోగ్యమావిశత్
మృత్యుంజయజపంచైవ శాంతింకుర్యాద్యథావిధి
ఛాగదానమితిప్రోక్త మపమృత్యునివారణం
పశ్చాత్సౌఖ్యమవాప్నోతి ఇష్టసిద్ధిర్భవిష్యతి॥

దశానాథుడైన రవికి శనిద్వితీయసప్తమములయందున్నయెడల మరణభయముగలుగును. దానికి నల్లని శరీరముగల గేదెను దానముచేసినయెడల అట్టి అపమృత్యుదోషము తొలగును. మరిన్ని శివజపముగాని మేకదానముగాని చేసినయెడల సౌఖ్యముగలుగును.

రవిమహాదశలో బుధ భుక్తి మా 10 రో ౬

శ్లో॥ సూర్యస్యాంతర్గతేసౌమ్యే లగ్నాత్కేంద్రత్రికోణగే।
తృతీయేలాభగేవాపి ఉచ్చేవా శుభసంయుతే।
తద్భుక్తౌ రాజసన్మానం పుత్రదారాది సంగ్రహం।

సమానజనవిశ్వాసం బంధూనాముపకారకం।
వాక్పటుత్వం మనోధైర్యం వస్త్రభూషణసంగ్రహం।
దేవతాగురుభక్తిశ్చ పితృమాతృషుపూజనం।
మహారాజప్రసాదేన యిష్టసిద్ధిర్భవిష్యతి।
అపూర్వవస్తు సంప్రాప్తిః వజ్రమాణిక్యసంగ్రహం॥

సూర్యదశలో బుధునియొక్క అంతర్దశయందు బుధుడు లగ్నము లగాయతు కేంద్రకోణముల యందుగాని ఉచ్ఛయందుగాని శుభగ్రహయుక్తుడైగాని వున్నయెడల ఆబుధభుక్తియందు పుత్రదారాభివృద్ధి సమానజనులతో స్నేహము బంధువులకుపకారము వాక్పటుత్వము మనోధైర్యము వస్త్రాలంకారప్రాప్తి దేవబ్రాహ్మణగురుభక్తి పితృమాతృసేవ రాజానుగ్రహమువలన యత్నకార్యసిద్ధి నూతనవస్తుసంపాదన వజ్రమాణిక్యములయొక్కసంపాదన మొదలగునవి గలుగును.

శ్లో॥ భాగ్యేపంచమరాశిస్థే సన్మానంభవతి ధ్రువం।
స్వకర్మధర్మవృద్ధిస్స్యాత్ గురుదేవార్చనంసుఖం॥

ఈబుధుడు భాగ్యమందుగాని పంచమమందుగాని వుండినయెడల రాజసన్మానము కర్మాభివృద్ధి ధర్మప్రవర్తనము గురుదేవార్చన మొదలగునవి గలుగును.

శ్లో॥ లగ్నషష్ఠాంత్యరాశిస్థే అష్టమే నీచగేపి వా।
కలహందేహబాధాచ బంధుపుత్రవినాశనం।
కారాగృహప్రవేశంచ నిగళంబంధనం తథా।

అన్యథాగ్రామవాసశ్చ నానారోగభయం తథా।
ఆదౌదుఃఖఫలంచైవ మధ్యేసుఖమవాప్నుయాత్॥
అంతేక్లేశకరంచైవ। బలహీనంభవిష్యతి॥

లగ్నములగాయతు షష్ఠాష్టవ్యయముల యందుగాని నీచయందుగాని బుధుడున్నయెడల కలహమున్ను దేహబాధయున్ను బంధుపుత్రవినాశనము కారాగృహప్రవేశనము నిగళబంధనము అన్యగ్రామవాసము అనారోగ్యభయము గలుగును. ఈభుక్తియొక్క ఆదియందును అంత్యమందును కష్టమును మధ్యయందు సౌఖ్యమును గలుగును.

శ్లో॥ రవిణాసంయుతే దృష్టే దేహతాపం వినిర్దిశేత్।
శిరోభ్రమణరోగాది స్థాననాశం నృపాద్భయం।
శశినాసంయుతేదృష్టే విద్యాసంగ్రహతత్పరః।
సాంఖ్యయోగాదితత్వజ్ఞః నటగాయకలోలుపః॥

బుధుడురవితో కలిసియున్నయెడల శరీరతాపము శిరోరోగము స్థాననాశనము రాజులవలన భయముగలుగును. చంద్రునితో గలిసినయెడల విద్యాభివృద్ధి తత్వవిచారణ నాట్యగానములయందు ప్రీతిగలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే క్షేత్రపత్నీవినాశనం।
అన్నద్వేషం శిరోరోగం నేత్రవైకల్యమేవచ।
గురుణాసంయుతేదృష్టే పుత్రవృద్ధిర్భవిష్యతి।
అంబరాభరణప్రాప్తిః నృపమూలాద్ధనాగమం।

బుధునకు కుజునియొక్క సంబంధవీక్షణములు గలిగి యున్నయెడల భూనాశనము భార్యావియోగము అన్నద్వేషము శిరోరోగము నేత్రవ్యాధిగలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్నయెడల పుత్రవృద్ధి వస్త్రాలంకారసౌఖ్యము రాజులవలనధనరాబడి యివిమొదలగు మంచిఫలములు గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతే దృష్టే వాహనాని సులబ్ధవాన్।
కళత్రసౌఖ్యమాప్నోతి చింతితార్ధస్య సిద్ధిదం।
శనినాక్షేత్రవృద్ధిశ్చ దాసీదాసాదిసంగ్రహం।
గోమహిష్యాదిలాభశ్చ యత్నకార్యార్థసిద్ధికృత్॥

ఈబుధునకు శుక్రునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్నయెడల వాహనసౌఖ్యము కళత్రసౌఖ్యము తలచిన కార్యము నెరవేరుట గలుగును,

శనియొక్క సంబంధవీక్షణములు గలిగియున్నయెడల భూసంపాదన దాసదాసీజనములు పశులాభము యత్నకార్యసఫలముగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా దుశ్చిక్యే లాభగేపివా।
శుభగ్రహయుతేవాపి ధనలాభము దీరయేత్।
బంధూపకారం కళ్యాణం విచిత్రగృహలాభకృత్।
యుద్ధేషుజయమాప్నోతి మహోత్సాహంతథైవచ।
మణివస్త్రాదిలాభశ్చ విద్యాసంగ్రహతత్పరః।
తీర్ధస్నానఫలప్రాప్తిః దర్శనంచ మహాత్మనాం॥

దశానాధుడైనరవికి బుధుడు కేంద్రకోణములయందు గాని తృతీయలాభములయందుగాని శుభగ్రహముతోగలిసి యున్నయెడల ధనలాభము బంధువులకుపకారము కళ్యాణము విచిత్రగృహనిర్మాణము యుద్ధమందుజయము మణివస్త్రాది లాభములు విద్యాగోష్టి తీర్ధయాత్రఫలము మహాత్ములయొక్క దర్శనము గలుగును.

శ్లో॥ దాయేశాత్సుతభాగ్యస్థే పుత్రవృద్ధి స్తదాభవేత్।
శుభగ్రహయుతేసౌఖ్యం బుద్ధిపుత్రార్థసంపదః॥

దశానాథునకు పంచమభాగ్యస్థానములయందు బుధుడున్నయెడల పుత్రసంతానవృద్ధి గలుగును శుభగ్రహముతో గలిసియున్నయెడల సమస్తసౌఖ్యములు గలుగును.

శ్లో॥ దాయేశాద్వ్యయగేషష్ఠే రంధ్రేవా పాపసంయుతే।
తద్భుక్తౌకలహంచైవ స్థాననాశంతథైవచ।చోరాది
రిపుభీతిశ్చ సమానజననాశనం।ద్వితీయసప్తమస్థేవా
అపమృత్యుర్భవిష్యతి।తద్దోషపరిహారార్థం విష్ణుసా
హస్రకంజపేత్। రజతప్రతిమాదానం కుర్యాదారో
గ్యమాదిశేత్॥

ఈబుధుడుదశానాథునకు షష్ఠాష్టమ వ్యయస్థానముల యందున్నను పాపగ్రహముతోగలిసియున్నను యీభుక్తియందు కలహము స్థానభ్రష్టత్వము శతృచోరబాధ బంధునాశనము గలుగును.

ద్వితీయసప్తమ స్థానములయందున్న యెడల మారకభ యముగలుగును దీనికి వెయ్యిపర్యాయములు విష్ణుజపము రజిత ప్రతిమాదానము చేసినయెడల ఆరోగ్యముగలుగును.

రవిదశలో కేతుభుక్తి మా 4 రో 6.

శ్లో॥ రవేరంతర్గతే కేతౌ లగ్నాత్కేంద్రత్రికోణగే। తృతీయే
లాభగేవాపి శుభగ్రహయుతేపివా। తద్భుక్తౌ పు
ణ్యతీర్థాదిస్నానం దైవతదర్శనం। కీర్తిలాభం మహా
త్సాహం సమరేవిజయప్రదం। నీలవస్తుషుసంప్రాప్తిః
గురుదైవతదర్శనం నష్టద్రవ్యార్థసిద్ధిస్యాత్ స్కంధోపాసన
తత్పరః

రవిలో కేతువు లగ్నములగాయితు కేంద్రకోణముల యందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుక్తుడైయున్న యెడల ఆభుక్తియందు తీర్థయాత్రాదిలాభము దేవతాదర్శనము కీర్తి లాభము యుద్ధమందునేర్పు నల్లనివస్తుసంపాదన గురుదర్శనము పోయినద్రవ్యము దొరుకుట కుమారస్వామియొక్క ఉపాసన మొదలైనవి గలుగును.

శ్లో॥ లగ్నాదుపచయే కేతౌ ధనలాభం మహత్సుఖం।
వివాహోత్సవకార్యాణి శుభకర్మశుభాదికం।
శుభగ్రహసమాయుక్తే రాజానుగ్రహశాంతికః।
పుత్రోత్సవాదిసంతోషం గజగోలాభమేవచ॥

లగ్నములగాయతు 3, 10, 11 స్థానములయందు కేతువుండినయెడల ధనలాభము మహాసౌఖ్యము వివాహముశుభ

కార్యములు శుభకర్మలుగలుగును శుభగ్రహముతో గలిసిన యెడల రాజానుగ్రహము పుత్రోత్సవము సంతోషము యేనుగులు గోవులు వీటియొక్క సంపాదనగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే నృపబాధాభవిష్యతి
జ్వరాతిసారరోగాది స్వస్థానచలనంభవేత్
శశినాసంయుతేదృష్టే సుఖశయ్యాదిభోజనం
యత్నకార్యేసు సిద్ధిస్యాత్ స్త్రీపుత్రధనవృద్ధిదం॥

ఈ కేతువురవితో గూడినను చూడబడినను రాజులవలన బాధ జ్వరము అతిసారము స్థానచలనము గలుగును.

చంద్రునియొక్క సంబంధ వీక్షణములు గలిగినయెడల శయ్యాసౌఖ్యము సుఖభోజనము యత్నకార్యసిద్ధి స్త్రీపుత్ర సంపత్తుగలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే శత్రుబాధాభవిష్యతి
కలహం రాజకోపశ్చ స్థాననాశంతథైవచ
సౌమ్యేనసంయుతేదృష్టే బంధూనాముపకారకః
క్షేత్రస్త్రీపుత్రవృద్ధిస్స్యాత్ విద్యాభ్యాసాదిసంగ్రహం॥

యీ కేతువునకు కుజునియొక్క సంబంధ వీక్షణములు గలిగియున్న యెడల శత్రువులవలన బాధ కలహము రాజులతో కలహము స్థానభ్రష్టత్వము గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్న యెడల బంధువులకుపకారము భూసంపాదన స్త్రీపుత్రధనసంపత్తు విద్యాసౌఖ్యము యివిగలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే దేహారోగ్యంతథైవచ
పుత్రోత్సవాదిసంతోషం సర్వకార్యసుసిద్ధిదం॥
శుక్రేణసంయుతేదృష్టే స్త్రీసౌఖ్యం బంధుపూజ్యతా
విద్యావినోదసౌఖ్యంచ విటగాయకసంకులం॥

ఈ కేతువు గురునితోఁగూడిన దేహారోగ్యము పుత్రోత్సవము సర్వకార్యములు సిద్ధించుటయుగలుగును. శుక్రుని యొక్క సంబంధవీక్షణములు గలిగినయెడల కళత్ర సౌఖ్యము బంధుపూజ్యత విద్యావినోదము సౌఖ్యము నాట్యము సంగీతముగలవారితోఁ స్నేహము మొదలగు ఫలములుగలుగును.

శ్లో॥ శనినాదేహవాతాది కలహంరాజవిద్వరం
సంతాపజ్వరపీడాచ గ్రహణీరోగసంభవం

యీ కేతువు శనితోఁగూడినయెడల వాతరోగము కలహము రాజవిరోధము సంతాపము జ్వరపీడ గ్రహణీరోగము యివిమొదలగు బాధలు గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా తృతీయే లాభగేపివా
శుభగ్రహయుతేవాపి ధనలాభముదీరయేత్
ప్రభుసన్మానమారోగ్యం వస్త్రాభరణసంగ్రహం
పుత్రోత్సవాదిసంతోషం గృహలాభంవిచిత్రకం

దశానాథుడైనరవికి కేంద్రకోణములయందుగాని తృతీయలాభముల యందుగాని శుభగ్రహములతోఁ గూడిగాని యున్నయెడల ధనలాభము ప్రభుసన్మానము ఆరోగ్యము

వస్త్రాభరణప్రాప్తి పుత్రోత్సవము సంతోషము విచిత్ర గృహలాభము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవా వ్యయేవా పాపసంయుతే
తద్భుక్తౌ స్థానవాశాది నృపమూలాద్ధనవ్యయం
పశుక్షేత్రాదినాశశ్చ విధవాకలహంతథా
చోరాగ్నివిషబాధాచ సర్వత్రకలహం తథా॥

దశానాథుడైనరవికి షష్ఠమునందుగాని అష్టమవ్యయములయందుగాని పాపులతోఁగూడిగాని వున్నయెడల ఆభుక్తియందు స్థానభ్రష్టత్వము రాజులవలనధనవ్యయము, పశునాశనము భూవ్యయము విధవతోఁకలహము చోరులవల్లను అగ్నివల్లను విషమువల్లను బాధ సకలజనులతోఁ కలహము యివి గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవామహావ్యాధిర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం సూర్యప్రార్థన మాచరేత్॥

దశానాథుడైన రవికి ద్వితీయసప్తమములయందు కేతువున్నయెడల గొప్పవ్యాధిగలుగును దానికి సూర్యప్రార్థన జేసినయెడల రోగశాంతిగలుగును.

రవిదశలోశుక్రభుక్తి మా 12

శ్లో॥ సూర్యస్యాంతర్గతేశుక్రే లగ్నాత్కేంద్రత్రికోణగే
లాభేవాథతృతీయస్థే ఉచ్ఛస్వక్షేత్రగేపివా
తద్భుక్తౌవాహనప్రాప్తిః మహారాజప్రసాదతః

కళ్యాణసుఖమారోగ్యం పుత్రజన్మోత్సవంతథా
ధనధాన్యాభివృద్ధిశ్చ క్షేత్రవృద్ధిశ్చజాయతే
తీర్థస్నానాదిసంప్రాప్తిః దేవతాగురుదర్శనం॥

రవిదశలో శుక్రభుక్తియందు శుక్రుడు లగ్నములగాయతు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని ఉచ్ఛస్వక్షేత్రములయందుగాని యున్నయెడల వాహనప్రాప్తి మహారాజదర్శనము కళ్యాణము సౌఖ్యము ఆరోగ్యము పుత్రజన్మోత్సవము ధనధాన్యాభివృద్ధి క్షేత్రవృద్ధి తీర్థస్నానాదిప్రాప్తి దేవదర్శనము గురుదర్శనము యివి గలుగును.

శ్లో॥ లగ్నషష్ఠాష్టరాశిస్థే వ్యయేవా పాపసంయుతే
దేహబాధామనస్తాపం కార్యనాశం మహద్భయం
స్వబంధుకలహంచైవయత్న కార్యవినాశనం
సమరేషుభయంచైవ భూమిదారవినాశనం అశ్వగోగజ
నాశంచ స్వబంధూనాంక్షయంతథా
వస్త్రభూషణహానిశ్చ చోరబాధాభవిష్యతి

దశానాథుడైనరవికి లగ్నములగాయతు షష్ఠాష్టవ్యయములయందుగాని పాపులతోగూడినగాని శుక్రుడున్నయెడల దేహబాధ మనస్తాపము కార్యనాశనము విశేషభయము. ముఖ్యమైనబంధువులతో విరోధము. యత్నకార్యభంగము యుద్ధమందుభయము భూనష్టము దారపీడ పశునష్టము బం

ధుక్షయము వస్త్రాలంకారనష్టము చోరబాధ మొదలయినవి గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే వ్యాధిశస్త్రాదిపీడనం
ఆచారహీనవిభ్రంశం స్థాననాశం భవిష్యతి
శశినాసంయుతేదృష్టే దారపుత్రాదిసౌఖ్యదం
దేహారోగ్యం మనస్సౌఖ్యం ఇష్టసిద్ధి ర్భవిష్యతి॥

ఈశుక్రుడు రవిసంబంధవీక్షణములుగలిగినయెడల శరీరపీడ శస్త్రబాధగలుగును. అనాచార ప్రవర్తనముస్థానభ్రష్టత్వము గలుగును

చంద్రసంబంధవీక్షణములు గలిగినయెడల దారపుత్రాదిసౌఖ్యము దేహారోగ్యము ఇష్టకార్యసిద్ధిగలుగును.

శ్లో॥ కుజేన దేహతాపాది శస్త్రఘాతాద్పీడనం
కళత్రబంధుపీడాచ జ్ఞాతీనాంకలహంతథా
బుధే శాస్త్రాదివిజ్ఞానం బాంధవాదిసమాగమం
విశేషవిద్యావిజ్ఞానం గృహభూషణసంగ్రహం॥

శుక్రుడుకుజునితోకలసినయెడల దేహతాపము కత్తిదెబ్బ మొదలగునవిగలుగును. జ్ఞాతులతో విరోధము కళత్రబంధుపీడగలుగును.

బుధునితోగలిసినయెడల శాస్త్రపరిజ్ఞానముబంధుసమాగమము పాండిత్యము అలంకారప్రాప్తి గలుగును.

శ్లో॥ గురుణాసుతలాభశ్చ శత్రువృద్ధి ర్భవిష్యతి
వ్యాధిపీడా కార్యహానిః నృపమూలాద్ధనవ్యయం

శనినా నీచసేవాది నీచానాంచ సమాగమం
భృత్యవర్గవిరోధశ్చ మనస్తాపం భవిష్యతి

ఈశుక్రుడు గురునితో గలిసినయెడల పుత్రలాభము శత్రువృద్ధి వ్యాధిపీడ కార్యహాని రాజమూలకముగా ధనవ్యయముగలుగును. శనితోగలిసినయెడల నీచసేవయు నీచులతో సహవాసము సేవకులతో విరోధము మనస్తాపముగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణస్థే తృతీయే లాభగేపివా।
తద్భుక్తౌ రాజసన్మానం కళ్యాణాదిమహోత్సవం।
దారపుత్రాదిసౌఖ్యంచ వస్త్రాభరణసంగ్రహం।
అపూర్వవస్తుసంప్రాప్తి మహాక్తికానివిశేషతః॥
పశువాహనలాభంచ యిష్టసిద్ధిర్భవిష్యతి॥

దశానాథునకు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుక్రుడున్నయెడల యీశుక్రభుక్తియందు రాజసన్మానము వివాహాదిమహోత్సవములు దారాపుత్రాదిసౌఖ్యములు వస్త్రాలంకారములు ముత్యములు మొదలగుభూషణములు గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవా వ్యయేవా పాపసంయుతే
నీచగ్రహయుతేవాపి ధననాశంవదేద్బుధః
స్వదేహపీడనంచైవ దారాపుత్రవినాశనం
సర్వత్రకలహంచైవ స్థాననాశంతథైవచ
భుక్త్యాదౌ వాహనంలాభం మధ్యేశుభకరంభవేత్

అంతేధాన్యార్థనాశంచ స్థానభ్రంశమథాపివా
ద్వితీయద్యూనరాశిస్థే దేహపీడాభవిష్యతి
రంధ్రాధిపసమాయోగే అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం మృత్యుంజయజపంచరేత్
శ్వేతాంగాంమహిషీందద్యాత్ రుద్రజప్యంచకారయేత్॥

దశానాథునకు శుక్రుడు షష్ఠాష్టవ్యయములయందున్నను పాపగ్రహముతో గలిసినను నీచగ్రహముతోగలిసినను ధననాశనము శరీరపీడ కళత్రపుత్రవిచారము కలహము స్థానభ్రష్టత్వము గలుగును. ఈభుక్తియొక్క అదియందు వాహనసౌఖ్యమును మధ్యయందు శుభకార్యములును అంత్యమందు ధనధాన్యనాశనమును స్థానభ్రష్టత్వముగలుగును. దశానాథునకు ద్వితీయసప్తమములయందున్నయెడల శరీరపీడ గలుగును యీశుక్రుడు అష్టమాదిపతితో సంబంధించినయెడల మారకభయముగలుగును. దీనికిపరిహారము స్వచ్ఛమైనగోవును గేదెదానమునుచేసి రుద్రజపమును చేయించవలెను.

చంద్రదశాయాం చంద్రభుక్తిమా 10

శ్లో॥ చంద్రస్యాంతర్గతేచంద్రేలగ్నాత్కేంద్రత్రికోణగే
రాజసన్మానకీర్తిశ్చ వివాహః పుత్రసంపదః
మహారాజప్రసాదేన గ్రామభూమ్యాది లాభకృత్॥
వాహనంరాజ్యలాభశ్చసోచ్చస్వక్షేత్రసంయుతే॥

చంద్రమహాదశలో చంద్రభుక్తియందు లగ్నములగా

యతు కేంద్రమందుగాని చంద్రుడున్నయెడల రాజసన్మానము కీర్తి వివాహము పుత్రసంపద మహారాజానుగ్రహము వలన గ్రామలాభము భూలాభము గలుగును.

చతుర్థమందుగాని లాభమందుగాని రాజ్యమందుగాని చంద్రుడున్నయెడలను ఉచ్చయందుగాని స్వక్షేత్రమందుగాని యున్నను మిక్కిలి శుభమగును.

శ్లో॥ త్రికోణలాభగే చంద్రే గురుయుక్తే థవీక్షితే
రాజ్యలాభంమహాసౌఖ్యం యశోవృద్ధింశుభాధికం
పూర్ణచంద్రేపూర్ణఫలం సేనాధిక్యంమహత్సుఖం
భాగ్యకర్మాధిపేయుక్తే గజాశ్వాంబరసంకులం
దేవతాగురుభక్తించ పుణ్యశ్లోకాదికీర్తనం॥

త్రికోణములయందుగాని లాభమందుగాని చంద్రుడు గురునితో కలిసినను చూడబడినను రాజ్యలాభము మహాసౌఖ్యము యశస్సు శుభములు గలుగును. పూర్ణచంద్రుడైనయెడల పూర్ణఫలములు గలుగును. సేవకులు విశేషముగాగలవాడును విశేషసౌఖ్యవంతుడును అగును. భాగ్యాధిపతితోగాని కర్మాధిపతితోగాని కలిసినయెడల యేనుగులు గొప్పవస్త్రములుగలవాడును దేవతాగురుభక్తియుతుడును పుణ్యశ్లోకాది పారాయణగలవాడును అగును.

శ్లో॥ పాపయుక్తేథవాచంద్రే నీచేషష్టాష్టరిష్ఫగే
తత్కాలేధననాశస్స్యాత్ స్థానచ్యుతిమనోవ్యథా

దేహాయాసంమనస్తాపం రాజమంత్రివిరోధకృత్
గ్రహోక్తరాశిదిగ్భాగే ప్రయాణంచ భవిష్యతి
కృత్వాసమరమత్యుగ్రహతాశ్వోపహతసంకులః
ఆయుధేనక్షతాదీనిజత్వాశత్రురణేపిచ
మిత్రాత్మబంధునాశస్స్యాత్స్వప్రభోశ్చాపమృత్యుకృత్
యదిజీవిత పుణ్యంస్యా దాయుష్యంస్యాత్ప్రవృద్ధయే॥

ఈచంద్రుడు పాపులతోగూడినను నీచయందుగాని షష్టాష్టమవ్యయములయందుగాని యుండినను ఆచంద్రభుక్తియందు ధననాశనము స్థానసాశనము మనోవ్యాకులత శరీరకష్టము మనస్తాపము రాజులతోగాని మంత్రులతోగాని విరోధము చంద్రుడున్న రాశి దిక్కునకు ప్రయాణము గలుగును.

మరియును యుద్ధమందు సైన్యనష్టము. ఆయుధముచేతను రక్షించుకొనుట మిత్రులయొక్కయు బంధువులయొక్కయు మరణము తనప్రభువు నశించుట వానియొక్క పూర్వపుణ్యమువలన జీవించినయెడల ఆయుర్దాయము గలుగును.

శ్లో॥ ద్వితీయేద్యూననాథేతురంధ్రాధిప సమన్వితే
దేహజాడ్యం మానభంగ మపమృత్యుభయంభవేత్
శ్వేతాంగాంమహిషీందద్యాత్ మృత్యుంజయజపంచరేత్
పశ్చాత్సౌఖ్యమవాప్నోతియిష్టసిద్ధిర్భవిష్యతి॥

ఈచంద్రుడు ద్వితీయసప్తమాధిపతులతోగాని అష్టమాధిపతితోగాని గూడినయెడల శరీరపీడ మానభంగము మర

ణభయము గలుగును. దీనికి తెల్లని గోవృషు గేదెను దానము చేసినను మృత్యుంజయ జపము చేసినను యిష్టసిద్ధి సౌఖ్యము గలుగును.

చంద్రదశలో కుజభుక్తి మా 7

శ్లో॥ చంద్రస్యాంతర్గతేభౌమే లగ్నాత్కేంద్ర త్రికోణగే
సౌభాగ్యం రాజసన్మానం వస్త్రాభరణభూషితం
యత్నకార్యార్థ సిద్ధిస్స్యాత్ భవిష్యతినసంశయః
గృహక్షేత్రాభివృద్ధిశ్చ వ్యవహారస్తథైవచ
కార్యలాభం మహత్సౌఖ్యం స్వోచ్చస్వక్షేత్రజంఫలం
భ్రాతృవర్గాభివృద్ధిశ్చ కీర్తిలాభం ధనాగమం॥

చంద్రదశలో కుజునియొక్క అంతర్దశయందు కుజుడు లగ్నములగాయతు కేంద్రకోణములయందున్న యెడల రాజసన్మానము సౌభాగ్యము వస్త్రాలంకారప్రాప్తి ప్రయత్నించిన కార్యము సఫలమగుట గృహక్షేత్రాభివృద్ధి వ్యవహారలాభము సౌఖ్యము గలుగును. ఉచ్చస్వక్షేత్రములయందు కుజుడున్న యెడల సోదరవృద్ధి యశస్సు ధనలాభము గలుగును.

శ్లో॥ షష్ఠాష్టమవ్యయేభౌమేపాపయుక్తే ధవాయవి
ధననష్టం విశేషంచ రాజమూలాచ్చశత్రుభిః
రక్తస్రావోజంతుపీడాభూవ్యయం కురుతేనరః॥

కుజుడు షష్టాష్టమవ్యయములయందుండి పాపులచే చూడబడినయెడల ధననష్టము రాజమూలకముగా శత్రువృద్ధి రక్తస్రావము జంతుపీడ భూవ్యయము యివిగలుగును.

శ్లో॥ రవిణాసంయుతే దృష్టేస్వాధికార పదస్థితం
నృపాప్తింభూషణప్రాప్తిం చింతితార్థసిద్ధిదం॥

యీకుజుడు రవితోగలిసినను చూడబడినను ఉద్యోగమునందధికసౌఖ్యము రాజసన్మానము భూషణప్రాప్తి ధనలాభము గలుగును.

శ్లో॥ శశినాసంయుతేదృష్టేమనోత్సాహం మహత్సుఖం
బంధుకళ్యాణసంతోషం క్షేత్రలాభం తథైవచ॥

ఈకుజుడు చంద్రునితో గలిసినను చూడబడినను మనోత్సాహము విశేషసుఖము బంధుసమాగమము కళ్యాణమహోత్సవము భూలాభము గలుగును.

శ్లో॥ సౌమ్యేనసంయుతేదృష్టే వేదశాస్త్రాది సంగ్రహం
బంధూనాము పకారత్వం వాక్పాండిత్యంమనోజయం
గురుణాసంయుతేదృష్టే దేహారోగ్యం తథైవచ
సురభూసురపూజంచ ద్రవ్యలాభం భవిష్యతి॥

యీకుజునకు బుధునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్నయెడల వేదశాస్త్రములయందభ్యాసము బంధువులవలన నుపకారము పాండిత్యము మనస్సునందు జయము గలుగును. గురునియొక్క సంబంధవీక్షణములు గలిగినయెడల శరీరసౌఖ్యము దేవబ్రాహ్మణపూజ ద్రవ్యలాభము గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టేదారాపుత్రసమాగమం
స్థానప్రాప్తిక్షేమలాభం అశ్వాద్యారోహణంతథా

శనినాసంయుతేదృష్టే సంతాపం దేహపీడనం
జ్వరాతిసారరోగాదిసమాన జననాశనం.

యీకుజునకు శుక్రునియొక్క సంబంధవీక్షణములు గలిగినయెడల దారపుత్రులతో కలిసియుంకుట స్థలప్రాప్తి సువర్ణలాభము గుర్రముయెక్కి స్వారి చేయుట గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములు గలిగినయెడల శరీర పీడ సంతాపము జ్వరాతిసారము సమానమనుజునియొక్క నాశనము గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణస్థేదుశ్చిక్యేలాభగేపివా
తద్భుక్తౌవాహనప్రాప్తిఃమహారాజప్రసాదతః॥

దశానాథుని లగాయతు కుజుడు కేంద్రకోణములయం దుగాని తృతీయలాభములయందుగాని యున్నయెడల వాహన ప్రాప్తిమహారాజ ప్రసాదము యివిమొదలగు మంచిఫలములు గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవావ్యయేవాపాపసంయుతే
తద్భుక్తౌబంధునాశశ్చవిదేశగమనంతథా
జ్ఞాతిశత్రువివృద్ధిశ్చక్షేత్రనాశంతథైవచ
ఇష్టమిత్రవిరోధశ్చసమానజననాశనం
షష్ఠాష్టమవ్యయాధీశేద్వితీయాధిపభుక్తిషు
సప్తమాధిపయుక్తేనఅపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థంస్కందంపంచాక్షరంజపేత్
భాస్కరప్రార్థనంకుర్యాన్నాగదానంచశామ్యతి॥

దశానాథుడైన చంద్రునకు కుజుడు షష్ఠాష్టమ ములయందున్నయెడలను పాపులతోగూడినను అట్టివ్యయ భుక్తియందు బంధునాశనము విదేశగమనముజ్ఞాతివిరోధము క్షేత్రనాశనము ప్రేమగలబంధువులతో విరోధము సమాన మనుజునియొక్క నాశనముగలుగును.

షష్ఠాష్టమవ్యయాధిపతులయొక్క దశలలో ద్వితీయాధి పతియొక్క భుక్తియందు సప్తమాధిపతితో కుజుడుకూడినయె డలఅపమృత్యుభయముగలుగును అట్టిదోషము హరించుట కైస్కందపంచాక్షరీజపమును సూర్యప్రార్థనయు నాగప్రతిమా దానమును చేయవలెను.

చంద్రదశలో రాహుభుక్తిమా 18

శ్లో॥ చంద్రస్యాంతర్గతేరాహౌ లగ్నాత్కేంద్రత్రికోణగే
ఆదౌసౌఖ్యఫలంజ్ఞేయంశత్రునాశంమహద్భయం
చోరాగ్నినృపభీతిశ్చచతుష్పాజ్జీవనాశనం
బంధునాశంమిత్రహానికలహేనమనోవ్యథా
శుభయుక్తేశుభదృష్టేధనధాన్యసమృద్ధిమాన్
యవనప్రభుసన్మానంజాతకస్యశుభాశుభం॥

చంద్రమహాదశలో రాహుభుక్తియందు రాహువుల గ్నములగాయతు కేంద్రకోణములయందున్నయెడల మొట్ట మొదట సౌఖ్యముగలుగును శత్రునాశము గలుగును మరియు విశేషభయము చోరులవల్లను అగ్నివల్లను రాజులవల్లనుభయ

మున్నా గోవులు మొదలగువాని నాశనము బంధునాశనముమి త్రహాని కలహామందు మనోవ్యాకులతగలుగును.

యీరాహువునకు శుభులయొక్క సంబంధవీక్షణము లుగలిగినయెడల ధనధాన్యసమృద్ధి శూద్రప్రభువులవలన సన్మానముశుభాశుభములు యివిజాతకునికిగలుగును.

శ్లో॥ రంధ్రస్థానాధిపేయుక్తేదృష్టేవాదేహపీడనం
తప్యరోగవిషాద్భీతిఃశుభయుక్తేనదోషభాక్॥

యీరాహువుఅష్టమాధిపతియొక్కసంబంధవీక్షణములు గలవాడైయున్నయెడల శరీరపీడ అగ్నివల్లను విషమువల్లను భయముగలుగును శుభులుతోకలిసినయెడల దోషములుండవు

శ్లో॥ తృతీయేలాభగేవాపిశుభగ్రహయుతేపివా
ఉచ్చరాశిగతేవాపితద్భుక్తౌవ్యాధినాశనం
రాజసన్మానమైశ్వర్యంస్వపుత్రాణాంశుభప్రదం
స్వనామాంకితఉద్యోగంయత్నకార్యార్థసిద్ధిదం
తీర్థస్నానంచలభతేదేవతోత్సవదర్శనం
చతుష్పాజ్జీవలాభశ్చవస్త్రభూషణమాయతిం॥
సమరేవిజయంచైవజ్ఞాతిశత్రువినాశనం

ఈరాహువుతృతీయలాభములందున్నయెడలను శుభగ్రహవీక్షణములు గలిగియున్నను ఉచ్చయందున్నను యీరాహుభుక్తియందు రాజసన్మానము ఐశ్వర్యము తనకుమారుల యొక్కశుభము రాజుతోసమానమైన ఉద్యోగము ప్రయత్న

ముచేసినకార్యములు సఫలమగుట తీర్థస్నానఫలము దేవతామహోత్సవదర్శనము గోవులు మొదలగువానియొక్క సంపాదనవస్త్రాలంకారప్రాప్తియివి గలుగును.

శ్లో॥ షష్ఠాష్టమవ్యయేరాహౌనీచస్థేపాపసంయుతే
రోగద్వయాత్స్యాన్నిధనంయద్వైరోగోదయస్తథా
తత్కాలేపుత్రమరణంభౌమానిర్వీర్యచేతనః
స్థానచ్యుతిమవాప్నోతికలహంశత్రువృద్ధిదం
తద్దోషయోగసంప్రాప్తేసర్పవృశ్చికపీడనం
రక్తస్రావంమూత్రరోగంవాహనాదిక్షయంభవేత్॥

ఈరాహువుషష్ఠాష్టమవ్యయములయందుగాని నీచయందుగాని పాపులతోగూడిగానియున్నయెడల ద్వందరోగముల వలనమరణము, అంతర్దశానాధునకు విరోధియైన విదశాభుక్తియందుపుత్రమరణము మతిభ్రమగలుగుట స్థానచలనముకలహము శత్రువృద్ధిసర్పవృశ్చికపీడ రక్తస్రావము మూత్రరోగము వాహననష్టముగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టేసన్నిపాతజ్వరంభయం
అతికష్టంమానభంగంస్వస్థానచలనంతథా
శశినాసంయుతేదృష్టేమాతృకష్టంవినిర్దిశేత్
మనఃకష్టంచఖేదంచకలహంచభవిష్యతి॥

ఈరాహువురవితోకలిసినను చూడబడినను సన్నిపాతజ్వరము అతికష్టము మానభంగము స్థానచలనముగలుగును.

చంద్రునితో గలిసినయెడలను చూడబడినను మాతృకష్టము
మనోవిచారము భేదముకలహమయివి గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టేరక్తస్రావాదిపీడనం
పశుక్షేత్రవినాశశ్చమహావ్యాధిర్భవిష్యతి
సౌమ్యేనసంయుతేదృష్టే బాంధవానాంసమాగమం
విష్ణుగాథాప్రసంగంచవస్త్రభూషణసంగ్రహః॥

ఈరాహువుకుజునితో కలిసినను చూడబడినను రక్తస్రావరోగము పశునాశనము భూనాశనము గొప్పవ్యాధిగలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములు గలిగినయెడల బంధుసమాగమము విష్ణుసంకీర్తనము వస్త్రభూషణాలంకారము గలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే అర్థసిద్ధిర్భవిష్యతి
దేవార్చనంవిష్ణుపూజాపుత్రదారాదిసౌఖ్యదం॥

శ్లో॥ శుక్రేణవస్త్రహేమాదిమణిమాణిక్యసంగ్రహం
అశ్వాద్యారోహణంచైవవిచిత్రగృహలాభకృత్॥

ఈరాహువునకు గురునియొక్క సంబంధవీక్షణములు గలిగినయెడల ధనలాభము దేవార్చన విష్ణుపూజదారాపుత్రాదిసౌఖ్యములుగలుగును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములు గలిగినయెడల వస్త్రములు బంగారము మణిమాణిక్యములు గుర్రముస్వారి విచిత్రగృహలాభము యివిగలుగును.

శ్లో॥ శనినాపుత్రపీడాచవిదేశగమనంతథా
బంధుద్వేషంమనస్తాపంనృపమూలాద్ధనవ్యయం॥

శనియొక్క సంబంధవీక్షణములు గలిగినయెడల విదేశగమనము బంధువిరోధము మనస్తాపము రాజులవల్లనుంచిధనవ్యయముయివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాతృతీయే లాభగేపివా
శుభగ్రహయుతేవాపి ధనలాభం తథైవచ
క్షేత్రపశ్వాదివృద్ధిశ్చ వస్త్రభూషణమాయతిం
తీర్థస్నానఫలప్రాప్తి దేవతాగురుదర్శనం॥

దశానాథుడైన చంద్రునిలగాయితు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహసంబంధవీక్షణములు గలిగియుండిగాని యున్నయెడల ధనలాభము భూలాభము పశులాభము వస్త్రాలంకార ప్రాప్తి తీర్థస్నానఫలప్రాప్తి దేవతాగురుదర్శనము యివి గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవావ్యయేవా పాపసంయుతే
భుక్త్యాదౌరుతుమాసేచ దేహకష్టం మహద్భయం
దారాపుత్రవినాశశ్చసమాన జననాశనం
బంధుక్రోధం స్త్రీవివాదం స్థాననాశం ధనక్షయం
ద్వితీయేసప్తమస్థేవ అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం మృత్యుంజయ జపంచరేత్
భాగాదిపంచకంచైవ దేహారోగ్యం మహత్సుఖం॥

దశానాధునకు షష్ఠాష్టమవ్యయములయందు పాపసంబంధముగలిగి రాహువున్నయెడల యీభుక్తియందు మొదట ఆరుమాసములలో శరీరకష్టము విశేషభయము దారాపుత్రులయొక్క మరణము సమానజనకష్టము బంధువిరోధము స్త్రీలతో వివాదము స్థానభ్రష్టత్వము ధననష్టము గలుగును.

ఈరాహువు ద్వితీయసప్తమస్థానములయందున్నయెడల మరణము గలుగును. అట్టిదోషము పోవుటకై మృత్యుంజయజపము మేకలు మొదలగువానియొక్క దానమువలన సౌఖ్యము ఆయుర్వృద్ధి గలుగును.

చంద్రదశలో గురుభుక్తి మా 16

శ్లో॥ చంద్రస్యాంతర్గతేజీవే లగ్నాత్కేంద్రత్రికోణగే
తృతీయేలాభగేవాపి ఉచ్చస్వక్షేత్రశుభసంయుతే
తద్భుక్త్యాంద్రవ్యలాభశ్చనృపప్రీతిర్మహోత్సవం
మహారాజాశ్రియప్రాప్తిః ఇష్టసిద్ధిర్భవిష్యతి
పుత్రలాభం దేహసౌఖ్యం విద్యాప్రాప్తిస్సుకీర్తిదా
శివకేశభక్తిశ్చ యజ్ఞయాగాది చింతనం
వస్త్రాలంకారభూషాప్తిః చతుష్పాజ్జీవలాభకృత్॥

చంద్రమహాదశలో గురుభుక్తియందు గురుడు లగ్నములగాయతు కేంద్రత్రికోణములయందుగాని తృతీయలాభములయందుగాని ఉచ్చయందుగాని శుభులతోగూడియుండిగాని యున్నయెడల ద్రవ్యలాభము రాజసన్మానము మహో

త్సవము మహారాజులయొక్క దయగలుగుట ఇష్టసిద్ధి పుత్రలాభము శరీరసుఖము విద్యాసుఖము గొప్పకీర్తి శివకేశవభక్తి యజ్ఞయాగాదిక్రతువులు చేయుటయందు చింతన వస్త్రములు వాహనములు అలంకారము మొదలగువాని సంపాదన గోవులు మొదలగు పశుసంపాదన యివిగలుగును.

శ్లో॥ షష్ఠాష్టమవ్యయేజీవే నీచేవాస్తంగతేయది
పాపకర్మసమాయుక్తో గురుపుత్రాదినాశనం
స్థానభ్రష్టంమనోదుఃఖం అకస్మాత్కలహంతథా
గృహక్షేత్రాదినాశశ్చ వాహనాంబరనాశనం
దాయాదికలహంచైవ గర్భస్రావో భవిష్యతి॥

ఈగురుడు షష్ఠాష్టమవ్యయములయందుగాని నీచయందుగాని పాపగ్రహములతోగూడియుండినయెడల గురువు పుత్రులు మొదలగువారియొక్క నాశము స్థానభ్రష్టత్వము మనోవిచారము అకస్మాత్కలహము గృహక్షేత్రాదినాశనము వాహనములు వస్త్రములు వీట్లయొక్క నాశనము దాయాదులతో కలహము గర్భస్రావరోగము గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే సన్నిపాతజ్వరోద్భవం
వివాదయుద్ధకలహం సమరేశత్రువృద్ధిదం
శశినాసంయుతేదృష్టే కీర్తిలాభం మహోత్సవం॥
అర్థలాభం వస్త్రలాభం స్త్రీపుత్రాణాం శుభప్రదం॥

ఈగురుడు రవితోగలిసినను చూడబడినను సన్నిపాత

జ్వరము వివాహము యుద్ధము కలహము శత్రువృద్ధిగలుగును. చంద్రునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్న యెడల కీర్తిలాభము మనోజయము ధనలాభము వస్త్రలాభము స్త్రీపుత్రులయొక్క శుభము యివిగలుగును.

శ్లో॥ భౌమేనసంయుతేదృష్టే సమరే శత్రువృద్ధిదః
దాయాదకలహంచైవ క్షేత్రధాన్య వినాశనం
సౌమ్యేనసంయుతేదృష్టే వేదశాస్త్రాది సంగ్రహః
విచిత్రగృహలాభశ్చ విష్ణుపూజాదితత్పరః॥

కుజునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్న యెడల యుద్ధమందు శత్రువృద్ధి జ్ఞాతికలహము భూనాశనము ధాన్యనాశనము గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్న యెడల వేదశాస్త్రములయందుప్రజ్ఞ విచిత్రగృహనిర్మాణము విష్ణుపూజ యివిగలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే స్త్రీసౌఖ్యం బంధువృద్ధిదం
వాహనాంబరసంప్రాప్తిః హేమభూషణ లబ్ధవాన్
శనినాసంయుతేదృష్టే పుత్రనాశం ధనక్షయం
స్థానినాశనం నృపాద్భీతిః భృత్యవర్గ విరోధకృత్॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్న యెడల స్త్రీసౌఖ్యము గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములు గలిగియున్న యెడల

పుత్రనాశనము ధననష్టము స్థానభ్రష్టత్వము రాజులవలన భయము సేవకులతో విరోధము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాదుశ్చిక్యేలాభగేపివా
కళత్రసుతసౌఖ్యంచ తీర్థయాత్రాది చింతనం
శివదీక్షాప్రసంగంచ సర్వకార్య సుసిద్ధదం
దూరాల్లేఖనసంప్రాప్తిః సమానప్రభుదర్శనం॥

దశానాథుడైన చంద్రునకు కోణమందుగాని తృతీయ లాభములయందుగాని గురుడున్న యెడల పుత్రసౌఖ్యము కళత్రసౌఖ్యము తీర్థయాత్రాదులు సేవించుటయందిష్టము శివపూజ చేయుట సర్వకార్యములు సిద్ధించుట దూరదేశవార్తాశ్రవణము సమానమైన ప్రభువుయొక్క దర్శనము యివిగలుగును. గురువారమునాడు రాజదర్శనము ధనప్రాప్తిగూడ గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠ రంధ్రేవావ్యయేవా పాపసంయుతే
తద్భుక్తౌధననాశశ్చ దేహబాధాభవిష్యతి
పుత్రదారవియోగశ్చ నీచస్త్రీకలహంతథా
ద్వితీయసప్తమస్థేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం దుర్గాలక్ష్మీజపంచరేత్॥

దశానాథుడైన చంద్రునకు గురుడు షష్ఠాష్టమవ్యయములయందు పాపులతోగూడియున్న యెడల ఆభుక్తియందు ధననాశనము శరీరబాధ కళత్రపుత్ర వియోగము నీచస్త్రీ కలహము గలుగును!

ద్వితీయసప్తమములయందు గురుడున్నయెడల మరణ భయము గలుగును. అట్టిదోషము పోవుటకై దుర్గాజపము లక్ష్మీజపము చేసినయెడల సౌఖ్యముగలుగును.

చంద్రదశలో శనిభుక్తి మా 19.

శ్లో॥ చంద్రస్యాంతర్గతేమందే లగ్నాత్కేంద్ర త్రికోణగే
తృతీయేలాభగేవాపి ఉచ్చక్షేత్రస్థితేపివా
తద్భుక్తౌ ప్రభుసన్మానం బాంధవాది సమాగమం
ధనవాహనసంప్రాప్తిర్యత్న కార్యార్థసిద్ధిదం
దేహారోగ్యం మహత్కీర్తిః తీర్థయాత్రాదిబంధనం
పశ్చిమాంది శిమాశ్రిత్య ప్రయాణం రాజదర్శనం
స్వప్రభోస్తుమహత్సౌఖ్యం శూద్రప్రభువశాత్సుఖం
గోమహిష్యాదివృద్ధిశ్చభృత్యవర్గవివృద్ధిదం॥

చంద్రదశలో శని భుక్తియందు శనిలగ్నములగాయతు కేంద్రకోణములయందుగాని తృతీయ లాభములయందుగాని ఉచ్చస్వక్షేత్రములయందుగాని ఉన్నయెడల ప్రభుసన్మానము బంధుసమాగమము ధనవాహనసంప్రాప్తి కార్యసిద్ధి శరీర సౌఖ్యము విశేషకీర్తి తీర్థయాత్రలుచేయుట పశ్చిమదిశ ప్రయాణము రాజదర్శనము తనయొక్క ప్రభువువలన సౌఖ్యము శూద్రప్రభువువల్ల మంచిసౌఖ్యము గోవులు మొదలగు పశువృద్ధి సేవకులయొక్క అభివృద్ధి యివిగలుగును.

శ్లో॥ లగ్నషష్ఠాష్టరాశిస్థే వ్యయేవా నీచరాశిగే
భుక్త్యాద్యాశరమాసేషు దేహపీడాభవిష్యతి

సమానజననాశశ్చ చతుష్పాజ్జీవనాశనం
కలహంరాజనిష్ఠూరం బంధునాశం తథైవచ
భృత్యవర్గవిరోధశ్చ నీచానాంకలహంతథా
స్వస్థాన చలనశ్చైవ చింతితార్థస్యనాశనం॥

దశానాథుడైన చంద్రదశలో శనిభుక్తియందు శనిలగ్నమందుగాని షష్ఠాష్టమ వ్యయములయందుగాని నీచరాశియందుగాని యున్నయెడల భుక్తిలగాయతు అయిదుమాసముల వరకు శరీరపీడ సమానమనుజునియొక్క నాశనము జంతునాశనము కలహము రాజవిరోధము బంధునాశనము సేవకావిరోధము నీచజనులతో కలహము స్థానచలనము ప్రయత్నించిన ధనముయొక్క నష్టము యిదిగలుగును.

శ్లో॥ సూర్యేణసంయుతేదృష్టే పితృబంధువినాశనం
భూపక్రోధం ద్రవ్యనాశం ఉద్యోగంచ వినాశనం
చంద్రేణసంయుతేదృష్టే నృపాశ్రియ మహత్సుఖం
దుకూలవస్త్రసంప్రాప్తిః అపూర్వప్రియదర్శనం॥

శనికిరవియొక్క సంబంధవీక్షణములు గలిగియున్న యెడల పితృనాశనము బంధునాశనము రాజవిరోధమువలన ద్రవ్యనష్టము ఉద్యోగవినాశము యివిగలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్న యెడల రాజులవలన సౌఖ్యము పట్టువస్త్రసంప్రాప్తి పూర్వస్నేహితునియొక్క దర్శనము యివిగలుగును.

శ్లో॥ భౌమేనఘాతపాతాది ఉన్నతాత్పతనంతథా
దాయాదివ్యవహారేణ కలహంనృపపీడనం
సౌమ్యేనవేదశాస్త్రాణి లిపివిద్యాదిసంగ్రహం
మాతులాదివివృద్ధిశ్చ వస్త్రభూషణసంగ్రహం॥

కుజునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్నయెడల ఉన్నతప్రదేశమునుంచి పడుటవలన దెబ్బతగులుట సోదరుల వ్యవహారములయందు కలహము రాజులవలన బాధ యివిగలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన వేదశాస్త్రములు చిత్రములువ్రాయుటయందు నేర్పరితనము మేనమామలయొక్కసౌఖ్యము వస్త్రాలంకారప్రాప్తి యివిగలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే పుత్రనాశంతథైవచ
బుద్ధిభ్రంశం దేహబాధా స్వస్థానచలనంతథా
శుక్రేణసంయుతేదృష్టే స్త్రీసౌఖ్యం బంధుదర్శనం
వాహనంభూషణప్రాప్తి స్వాధికారపదస్థితిః

గురునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్నయెడల పుత్రనాశనము బుద్ధిమాంద్యము శరీరపీడ స్థానచలనము యివిగలుగును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన. కళత్రసౌఖ్యము బంధుదర్శనము వాహనము అలంకారప్రాప్తి అధికారముగల ఉద్యోగము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా తృతీయేలాభగేపివా
తద్భుక్తౌధనలాభశ్చ పశుసంగ్రహణంతథా
నీలవస్త్రాదిలాభశ్చ దాసదాసీవివృద్ధిదం
శూద్రప్రభువశాత్సౌఖ్యం నీచసేవాభవిష్యతి॥

దశానాథుడైన చంద్రునిలగాయతు శని కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని యున్నయెడల యీశని భుక్తియందు ధనలాభము పశులాభము నల్లనివస్త్రసంప్రాప్తి దాసదాసీజనవృద్ధి శూద్రప్రభువుల్లనుంచి సౌఖ్యము నీచజనులయొక్కసేవ యివిగలుగును.

శ్లో॥ దాయేశాద్వ్యయగేరంధ్రే షష్ఠేవాపాపసంయుతే
తద్భుక్తౌజ్ఞాతికలహం పశుధాన్యవ్యయంభవేత్
సమానజనకష్టంచ నృపక్రోధంభవిష్యతి
ద్వితీయసప్తమస్థేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం మహిషీదానమేవచ
ఛాగదానంప్రకుర్వీత విష్ణుసాహస్రకంజపేత్॥

దశానాథుని లగాయతు శనివ్యయమందుగాని అష్టమమందుగాని షష్ఠమమందుగాని పాపులతో గూడియున్నయెడల ఆభుక్తియందు జ్ఞాతికలహము పశుధాన్యనాశనము సమానమనుజునియొక్క కష్టము రాజవిరోధము గలుగును.

ద్వితీయసప్తములయందు శనియున్నయెడల మృత్యుభయముగలుగును. అట్టిదోషము పోవుటకై గేదెదానము మేకదానము విష్ణుసహస్రజపమును చేయవలెను.

చంద్రదశలో బుధభుక్తి మా 17

శ్లో॥ చంద్రస్యాంతర్గతే సౌమ్యే లగ్నాత్కేంద్ర త్రికోణగే
స్వక్షేత్రస్వాంశగే సౌమ్యే తుంగేవా బలసంయుతే
క్షీరాన్నం రాజసన్మానం ప్రియవస్త్రాశ్వలాభకృత్
విద్యావివాదసద్గోష్ఠి ర్వాణిజ్యాద్ధనలాభకృత్
సంతానప్రాప్తిసంతోషం శౌర్యేణధననాశనం। జ్ఞానవృద్ధిశ్చ
సౌఖ్యంచ పాండిత్యం శాస్త్రవేదినాం
సాహాయ్యంఛత్రసంయుక్తం నానాలంకారభూషితం।

దశానాథుడైన చంద్రునియొక్క బుధాంతర్దశయందు బుధుడు లగ్నములగాయతు కేంద్రకోణములయందుగాని స్వక్షేత్రమందుగాని స్వనవాంశయందుగాని ఉచ్చయందుగాని బలముగలవాడైయున్న యెడల క్షీరాన్నభోజనము రాజదర్శనము యిష్టమైన అశ్వములు వస్త్రములు మొదలగువానిలాభములు విద్యావాదము సద్గోష్ఠి వర్తకమువలన ధనలాభము సంతానప్రాప్తి సంతోషము కార్యములయందు ధనవ్యయము జ్ఞానవృద్ధి సౌఖ్యము పాండిత్యము శాస్త్రపరిశీలన ఛత్రచామరప్రాప్తి నానాలంకారప్రాప్తి యివిగలుగును॥

శ్లో॥ లగ్నషష్ఠాష్టరాశిస్థేవ్యయేవానీచరాశిగే
తద్భుక్తౌబంధునాశశ్చ మిత్రవర్గవిరోధకృత్
గృహభూమివినాశశ్చ జ్ఞాతీనాంకలహంతథా
స్వవారేరాజకోపశ్చదార పుత్రాదిపీడనం
దేశాంతరాదిగమనం పశునాశంభవిష్యతి.

దశానాథుని లగాయతు బుధుడు షష్ఠాష్ట మవ్యయములయందుగాని నీచయందుగాని వున్నయెడల అట్టిభుక్తియందు బంధునాశము స్నేహితులతో విరోధము గృహనాశనము భూనాశనము జ్ఞాతులతో విరోధము బుధవారమునాడు రాజవిరోధము దారాపుత్రపీడ పరదేశగమనము పశునష్టము గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే రాజప్రీతిర్భవిష్యతి
ఉద్యోగంధనలాభశ్చ పితృవర్గవివృద్ధయః
శశినాసంయుతేదృష్టే సువస్త్రాభరణంతథా
ఇష్టసిద్ధిస్సుఖావాప్తిః గృహేకళ్యాణవృద్ధయః.

ఈబుధునకురవియొక్క సంబంధవీక్షణములుగలిగియున్నయెడల రాజసన్మానము ఉద్యోగము ధనలాభము పితృవర్గముయొక్కవృద్ధి యివిగలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములు గలిగినయెడల మంచివస్త్రాలంకారప్రాప్తి ఇష్టసిద్ధి సౌఖ్యము గృహమందు కళ్యాణము యివిగలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే కలహంస్థాననాశనం
జ్ఞాతిశత్రువివృద్ధిశ్చ సంతాపంగుల్మపీడనం
గురుణాసంయుతేదృష్టే గురుదేవద్విజార్చనం
ధనలాభంబంధువృద్ధిః [illegible]ప్రీతిసమాగమం.

కుజునియొక్క సంబంధవీక్షణములుగలిగియున్నయెడల

కలహము స్థాననాశనము జ్ఞాతివృద్ధి శత్రువృద్ధి సంతాపము గుల్మవ్యాధి యివిగలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్న యెడల గురుపూజ, దేవార్చన ధనలాభము బంధువృద్ధి రాజసన్మానము గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే వాహనాంబరలబ్ధకృత్
గీతగానవినోదశ్చ విచిత్రగృహలాభకృత్
శనినాసంయుతేదృష్టే మాతులస్యవినాశనం
బంధోర్విరోధం స్వస్థానచలనం భృత్యనాశనం

శుక్రునియొక్క సంబంధవీక్షణములు గలిగినయెడల వస్త్రములు వాహనములు గీతగానవినోదము విచిత్రగృహలాభము యివిగలుగును.

శనియొక్కసంబంధవీక్షణములు గలిగియున్నచో మేనమామలయొక్క నాశనము బంధువులతో విరోధము స్థానచలనము సేవకులయొక్కనాశనము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాదుశ్చిక్యే లాభగేపివా
శుభగ్రహయుతేవాపిధనలాభముదీరయేత్
తీర్థయాత్రాప్రసంగంచ కళ్యాణాదిమహోత్సవం
విష్ణుగాథాప్రసంగశ్చ శాస్త్రాభ్యాసప్రసంగకృత్

దశానాథుని లగాయతు బుధుడు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహసంబంధవీక్షణములు గలిగియున్నయెడల ధనలాభము గలుగును.

శ్లో॥ దాయేశాద్వ్యయగేరంధ్రేషష్ఠేవా పాపసంయుతే
మనస్తాపంబంధునాశం అతికష్టఫలంతథా
స్త్రీపుత్రజ్ఞాతికలహం మాతృవర్గవినాశనం
ద్వితీయసప్తమస్థే వా అపమృత్యుర్భవిష్యతి.
తద్దోషపరిహారార్థం లక్ష్మీనారాయణంజపేత్.

దశానాథునిలగాయతు బుధుడు షష్ఠాష్టవ్యయములయందు పాపసంబంధముగలిగినయెడల మనస్తాపము బంధునాశనము అతికష్టముగలుగును. స్త్రీలతోను పుత్రులతోను జ్ఞాతులతోనుకలహము మేనమామలుమొదలగువారియొక్క నష్టముగలుగును.

ద్వితీయసప్తమములయందు బుధుడున్నయెడల మరణభయముగలుగును. అట్టిదోషముపోవుటకై లక్ష్మీనారాయణజపముచేయించవలెను.

చంద్రదశలోకేతుభుక్తిమా 7

శ్లో॥ చంద్రస్యాంతర్గతేకేతౌలగ్నాత్కేంద్రత్రికోణగే
తృతీయేలాభగేవాపి ఉచ్చరాశిస్థితేపివా
శుభగ్రహయుతే దృష్టేవాహనంభవతిధ్రువం
గృహక్షేత్రాభివృద్ధిశ్చవ్యవసాయాత్ఫలాధికం
మహారాజప్రసాదేనగ్రామభూమ్యాదిలాభకృత్
యత్నకార్యాదిసిద్ధిస్స్యాచ్చోరాణాంచసమాగమం
దారాత్మజాదిసౌఖ్యంచక్షేత్రధాన్యాదిసంభవం
వస్త్రాభరణసంప్రాప్తిః[illegible]ర్మాదిసుఖంతథా॥

చంద్రమహాదశలో కేతుభుక్తియందు కేతువులగ్నము లగాయతు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని ఉచ్ఛరాశియందుగాని యుండిశుభగ్రహసంబంధవీక్షణములు గలిగియున్నయెడల వాహనయోగము గృహలాభము క్షేత్రవృద్ధి వ్యవసాయలాభము మహారాజానుగ్రహము వలన భూలాభము గృహలాభము యత్నకార్యసఫలముదారగలతో సహవాసము భార్యయొక్కయుసంతానముయొక్కయు సౌఖ్యము భూలాభము ధాన్యలాభము వస్త్రాభరణసంప్రాప్తి మంచికర్మలు చేయుట యందిష్టము యివిగలుగును.

శ్లో॥ లగ్నాద్వ్యయషడష్టస్థే నీచక్షేత్ర స్థితేపివా
పాపయుక్తే థవాదృష్టే ధననాశ కరోభవేత్
హితశత్రుత్వకార్యాణి అకస్మాత్కలహంధ్రువం
కారాగృహప్రవేశశ్చ చోరాగ్ని నృపపీడనం
దారాపుత్ర విరోధశ్చవైషమ్యం శత్రువర్ధనం
యత్నకార్యవినాశశ్చ విధవాకలహంతథా
స్వప్రభోస్తు మహత్కష్టం సమానజననాశనం॥

లగ్నము లగాయతు షష్ఠాష్టమవ్యయములయందుగాని నీచయందుగాని పాపులయొక్క సంబంధవీక్షణములుగల కేతుభుక్తియందు ధననాశనము స్నేహితులతో విరోధము అకస్మాత్తుకలహము కారాగృహప్రవేశము చోరులవల్లనుంచి అగ్నివల్లనుంచి రాజులవల్లనుంచి భయము భార్యాపుత్రులతో కలహము శత్రువృద్ధి కార్యనాశనము విధవావిరోధము తనప్రభువువల్లనుంచి మిక్కిలికష్టము సమానజనునియొక్క నాశనము యివిగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే విషశస్త్రాదిజంఫలం
స్వాధికార వినాశశ్చ నృపక్రోధం భవిష్యతి
శనినాసంయుతేదృష్టే మాతృవంశ వినాశనం
కుక్షిబాధామనః ఖేదం వ్యవసాయేషు నిష్ఫలం॥

రవియొక్క సంబంధవీక్షణములు గలిగినయెడల విషమువల్లగాని శస్త్రమువల్లనుంచిగాని భయము ఉద్యోగభ్రష్టత్వము రాజవిరోధము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్నయెడల మాతృవంశనష్టము కుక్షిబాధ, మనోవ్యాకులత, వ్యవసాయనష్టము గలుగును.

శ్లో॥ కుజేనసంయుతే దృష్టే విషశస్త్రాగ్నిజంభయం
ఉష్ణజ్వరేణసంతాపః గృహక్షేత్రాదినాశనం
బుధేనసంయుతేదృష్టే బాంధవానాం సమాగమం
క్రియవిక్రియకౌశల్యం భిషగ్జనసమాగమం॥

కుజునియొక్క సంబంధవీక్షణములున్నయెడల విషమువల్లనుంచి శస్త్రమువల్లనుంచి అగ్నివల్లనుంచి భయము ఉష్ణజ్వరమువల్లనుంచి సంతాపము గృహనాశనము, భూనాశనము గలుగును. బుధునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్నయెడల బంధుసమాగమము అమ్మకొనుటయందు నేర్పరితనము వైద్యులతో సహవాసము యివిగలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే వేదాభ్యాసాది తత్పరః
సమానజనమిత్రత్వం మందిరేచోత్సవం తథా
శుక్రేణసంయుతేదృష్టే దారనాశం భవిష్యతి
వాహనం క్షేత్రనాశశ్చ ధాన్యనాశం తథైవచ॥

గురునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్నయెడల వేదాభ్యాసము గలవాడును సమానమైన మనుజునితో స్నేహము గృహమందు కళ్యాణమహోత్సవము గలుగును. శుక్రుని యొక్క సంబంధవీక్షణములు గలిగినయెడల కళత్రనష్టము వాహననష్టము భూనాశనము ధాన్యనాశనము గలుగును.

శ్లో॥ శనిదృష్టియుతేవాపి అతిసారజ్వరాద్భయం
స్వభృత్యకలహంచైవ నీచస్త్రీ సంగమంతథా॥

శనియొక్క సంబంధవీక్షణములవలన అతిసారరోగము జ్వరము సేవకులతో విరోధము నీచస్త్రీసంగమము గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాదుశ్చిక్యే లాభగేపివా
శుభగ్రహయుతే వాపితత్పాకేచ మహోత్సవం
ప్రయాణేకార్యసిద్ధిస్స్యాన్మహారాజాశ్రయస్తథా
సర్వకార్యసుసిద్ధిస్స్యాచ్ఛివపూజాఫలంభవేత్॥
రాజసన్మానకీర్తిశ్చ వస్త్రాణ్యాభరణానిచ॥

దశానాథుడైన చంద్రునిలగాయతు కేతువు కేంద్రకోణములయందుగానితృతీయలాభములయందుగానిశుభగ్రహములతో గూడియున్నయెడల ఆభుక్తియందు మహోత్సవము

ప్రయాణమందు కార్యసాఫల్యము మహారాజులయొక్క సహవాసము సర్వకార్యసాఫల్యము శివపూజాఫలము యివి గలుగును.

శ్లో॥ దాయేశాద్రిప్ఫరంధ్రస్థే వ్యయేవాబలవర్జితే
భూతోపద్రవరోగశ్చ క్షుద్రభీతిస్తథైవచ
అకస్మాచ్ఛత్రుభీతిశ్చ నానారోగాదిజంభయం
మూత్రకృచ్ఛ్రాదిరోగశ్చ వ్యవహారాద్భయం భవేత్
ద్వితీయద్యూనరాశిస్థే తద్భుక్త్యామరణం ధ్రువం
ఛాగదానం ప్రకుర్వీత సర్వసంపత్ప్రదాయకం॥

దశానాథునిలగాయతు షష్ఠాష్టమవ్యయములయందు కేతువు బలహీనుడైయున్నయెడల భూతభయము క్షుద్రరోగమువలన భయము అకస్మాత్తుగా శత్రుకలహము అనేకరోగములు గలుగుటవలన భయము మూత్రకృచ్ఛ్రబాధ వర్తకనష్టము యివిగలుగును.

ద్వితీయసప్తమములయందు కేతువున్నయెడల యీభుక్తియందు మరణభయము గలుగును. అట్టిదోషము పోవుటకై మేకనుదానము చేయవలెను. అందువలన సర్వసంపదలు సౌఖ్యమును గలుగును.

చంద్రదశలో శుక్రభుక్తి మా॥ 20

శ్లో॥ చంద్రస్యాంతర్గతే శుక్రే లగ్నాత్కేంద్ర త్రికోణగే
తృతీయేలాభగేవాపి శుభగ్రహయుతేపివా

కళ్యాణాది శుభప్రాప్తిః యానవాహన భోగకృత్
రత్నాభరణసంప్రాప్తిః బహుద్రవ్యాయతంతథా
పుత్రోత్సవాది సంతోషం మహారాజాశ్రయంతథా
యిష్టకార్యార్థలాభశ్చస్వవారే రాజదర్శనం
సుగంధపుష్పశయ్యాది రమ్యస్త్రీ సౌఖ్యసంపదం
దశాధిపేనసంయుక్తే రాజ్యలాభం మహత్సుఖం
కళ్యాణంరాజపూజ్యంచ పుత్రపౌత్రప్రవర్ధనం

చంద్రదశలో శుక్రభుక్తియందు శుక్రుడులగ్నముల గాయతు కేంద్రకోణముల యందుగాని తృతీయలాభముల యందుగాని శుభగ్రహములతో గలిసియున్నయెడల కళ్యాణము మొదలగు శుభములు పల్లకీవాహనము మొదలగు భోగములు రత్నాభరణ లాభము విశేషద్రవ్యసంపాదన పుత్రోత్సవము సంతోషము మహారాజులతో స్నేహము ఇష్టకార్యసఫలము శుక్రవారమునందు రాజదర్శనము గలుగుటసుగంధములు పుష్పశయ్య అందమైనస్త్రీసంపద మొదలగుసౌఖ్యములుగలుగుట యివిగలుగును.

దశానాధునియొక్క సంబంధము[illegible] రాజ్యలాభము మహాసుఖము కళ్యాణము రాజపూజ్యత పుత్రపౌత్రవర్ధనము గలుగును.

శ్లో॥ లగ్నాత్షష్ఠవ్యయేరంధ్రే నీచరాశిసమన్వితే
తద్భుక్తౌ దేహతాపశ్చదారాపుత్రాదినాశనం

బాంధవానాంవిరోధశ్చస్వస్థానచలనంతథా
బంధుమిత్రవిరోధత్వంనీచస్త్రీకలహంతథా
గోనాశంభృత్యకలహంశత్రుబాధాభవిష్యతి॥

లగ్నములగాయతు షష్ఠాష్టమవ్యయములయందుశుక్రుడున్నను నీచయందున్నను అట్టిభుక్తియందు దేహతాపము కళత్రపుత్రనాశనము బంధువిరోధము స్థానచలనము మిత్రవిరోధము నీచస్త్రీతో కలహము గోనాశనము సేవకులతో విరోధము శత్రుబాధ యివిగలుగును.

శ్లో॥ రవిణాసంయుతే దృష్టే భూపాలకలహంతథా
ఉద్యోగభంగమాలస్యంకలహంసర్వనాశకృత్
చంద్రేణసంయుతేదృష్టే శ్వేతాశ్వాదివిశేషకృత్
హేమాభరణవస్త్రాప్తిఃఇష్టసిద్ధిర్భవిష్యతి॥

శుక్రునకు రవియొక్క సంబంధవీక్షణములున్నయెడల రాజులతో విరోధము ఉద్యోగభంగము మందబుద్ధి కలహము సర్వవస్తునాశనముగలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములున్నయెడల తెల్లనిగుర్రములయొక్క విశేషసంపాదన సువర్ణవస్తువులు వస్త్రములుసంపాదించుట ఇష్టకార్యసిద్ధి యివిగలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే కలహంధననాశనం
దాయాదికలహంచైవవ్యవహారాదిజంభయం
సౌమ్యేనసంయుతే దృష్టే ఇష్టబంధుసమాగమం
స్వదారపుత్రసౌఖ్యంచవాహనప్రాప్తిరుచ్యతే॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన కలహముధన నాశనము జ్ఞాతులతో కలహవ్యవహారపు చిక్కులు యివి గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన ముఖ్యమైన బంధువర్ధనము కళత్రపుత్రసౌఖ్యము వాహనప్రాప్తి యివి గలుగును.

శ్లో॥ గురుణా సంయుతే దృష్టే దేహారోగ్యం మహత్సుఖం
పుత్రోత్పత్తిసుఖం చైవయత్న కార్యసుసిద్ధిదం
శనినాసంయుతే దృష్టే స్వభృత్యకలహంతథా
గోమహిష్యాదినాశశ్చధననాశంభవిష్యతి॥

గురునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్న యెడల దేహారోగ్యము మహత్సుఖము యత్నకార్యసిద్ధి గలుగును. శనియొక్క సంబంధవీక్షణములవలన సేవకులతో కలహము ఆవులు గేదెలు మొదలగు పశునాశనము ధననష్టముయివి గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణవా దుశ్చిక్యే లాభగేపివా
శుభగ్రహయుతేవాపి తద్భుక్తౌద్రవ్యలాభకృత్,
వాహనాందోళికప్రాప్తిః మహారాజప్రసాదతః
స్వగృహేశోభనప్రాప్తిః స్త్రీసౌఖ్యంపుత్రసంపదః॥

దశానాథుని లగాయతు శుక్రుడు కేంద్రకోణములయం దుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహములతోగూ

డియున్న యెడల వాహనము పల్లకీ మొదలగువాని యొక్కలాభము మహారాజానుగ్రహము గృహమందు శుభకార్యవృద్ధి స్త్రీసౌఖ్యము పుత్రసౌఖ్యము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవా వ్యయేవా పాపసంయుతే
కళత్రదేహబాధాచపుత్రనాశంతథైవచ
స్త్రీవివాదంచకలహంగమనేకార్యనాశనం
కృషిధాన్యవినాశశ్చ అకస్మాత్కలహంతథా॥

దశానాథునకు షష్ఠాష్టమవ్యయములయందు శుక్రుడు పాపులతోగూడియున్న యెడల కళత్రదేహపీడ పుత్రనష్టము స్త్రీవివాదము కలహము ప్రయాణమందు కార్యభంగము వ్యవసాయనష్టము అకస్మాత్కలహము యివిగలుగును.

శ్లో॥ ద్వితీయద్యూనరాశిస్థే అపమృత్యుభయంభవేత్
తద్దోషపరిహారార్థంరుద్రజప్యంతుకారయేత్
శ్వేతాంగాంమహిషీందద్యాచ్ఛాంతిమాప్నోత్యసంశయః॥

ద్వితీయమందుగాని సప్తమమందుగాని శుక్రుడున్న యెడల అట్టిభుక్తియందు మరణభయము గలుగును. దానికిశాంతి తెల్లనిగోవును గేదెను దానముచేసినయెడలసౌఖ్యముగలుగును.

చంద్రదశలోరవిభుక్తిమా ౦

శ్లో॥ చంద్రస్యాంతర్గతేసూర్యేస్వోచ్ఛస్వక్షేత్రసంయుతే
కేంద్రత్రికోణలాభేవాతృతీయేస్వాంశగేతథా

నష్టరాజ్యధనప్రాప్తిః గృహేకళ్యాణసంభ్రమః।
మిత్రరాజప్రసాదేన గ్రామభూమ్యర్థలాభకృత్
గర్భాదానఫలప్రాప్తిః గృహేలక్ష్మీ కటాక్షకృత్
భుక్త్యంతే దేహమాలిన్యం జ్వరపీడాభవిష్యతి
స్త్రీసౌఖ్యంపుత్రవృద్ధిశ్చ పితృబంధు వివృద్ధిదం॥

చంద్రదశలో రవిభుక్తియందు రవిస్వోచ్చయందుగాని స్వక్షేత్రమందుగాని కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని స్వనవాంశయందుగాని వున్నయెడల పోయినరాజ్యము ధనము తిరిగిలభించుట గృహమందు కళ్యాణమహోత్సవము మిత్రులయొక్కయు రాజులయొక్కయు అనుగ్రహముచేతను గ్రామములు భూములు ధనము వీట్లయొక్క ప్రాప్తి గర్భాదానమహోత్సవము గృహమందు లక్ష్మీవైభవము గలుగును. యీరవిభుక్త్యంతమందు శరీరమాలిన్యము జ్వరపీడ యివిగలుగును. మరియు స్త్రీసౌఖ్యము పుత్రవృద్ధి పితృసుఖము బంధువృద్ధి గలుగును.

శ్లో॥ లగ్నషష్ఠాష్టమేవాపి వ్యయేవా నీచరాశిగే
రాజక్రోధం స్థాననాశం పితృబంధు వినాశనం
ఆత్మపుత్ర విరోధశ్చ అధికారాదినాశనం
సమరేశత్రుబాధాచ సంతాపజ్వరమేవచ
దుష్టరోగం మూత్రకృచ్ఛ్రం గుల్మరోగ స్తథాపివా
వాతపిత్తాధికంచైవ గోమహిష్యాదినాశనం
అంతేక్లేశకరంచైవ మాతృపిత్రాదినాశనం॥

లగ్నములగాయతు షష్ఠాష్టమవ్యయములయందుగాని నీచరాశియందుగాని రవియున్నయెడల రాజవిరోధము స్థానభ్రష్టత్వము పితృనష్టము బంధునష్టము కుమారునితో విరోధము ఉద్యోగభంగము యుద్ధమందు శత్రువులవల్లనుంచిభయము తాపజ్వరబాధ దుష్టరోగము యుద్ధమందు మూత్రకృచ్ఛ్ర గుల్మరోగము వాతపిత్తాధిక్యము పశునాశనము రవిభుక్త్యంతమందు దుఃఖము మాతృవిచారము గలుగును.

శ్లో॥ చంద్రేణసంయుతేదృష్టే మాతృవంశ వినాశనం
శిరోక్షికుక్షిబాధాచ బంధూనాం కలహంతథా
కుజేనసంయుతేదృష్టే జ్ఞాతీనాం కలహంతథా
క్షేత్రధాన్యవినాశశ్చ సమానజననాశనం॥

చంద్రునియొక్క సంబంధవీక్షణములున్నయెడల మాతృవంశముయొక్క నాశనము శిరస్సు నేత్రములు కుక్షి వీటియొక్క బాధ బంధువిరోధము గలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణములున్నయెడల జ్ఞాతులతోకలహము భూనాశనము ధాన్యనాశనము సమానమైనమనుజునియొక్క నష్టము యివిగలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే బాంధవాది వివృద్ధిదం
విచిత్రగృహలాభశ్చ వేదాంతశ్రవణంతథా
గురుణాసుతసౌభాగ్యం సంపదంద్రవ్యలాభకృత్
దేహారోగ్యంచకీర్తిశ్చ విజయంచభవిష్యతి॥

బుధునియొక్క సంబంధవీక్షణములున్న యెడల బంధు వృద్ధి విచిత్రగృహలాభము వేదాంతశ్రవణము గలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రసౌఖ్యము సంపద ద్రవ్యలాభము శరీరారోగ్యము కీర్తి విజయము గలుగును.

శుక్రేణసంయుతేదృష్టే స్త్రీసౌఖ్యం పుత్రసంపదః
అశ్వాదివాహనప్రాప్తిః ద్రవ్యలాభంచవిందతి
శనినాసంయుతేదృష్టే మహత్కష్టం రిపోర్భయం
నృపక్రోధంస్థాననాశం జనానాంకలహంతథా॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములున్న యెడల స్త్రీ సౌఖ్యము పుత్రసంపద అశ్వలాభము వాహనప్రాప్తి ద్రవ్య లాభము యివిగలుగును.

శనియొక్క సంబంధవీక్షణములున్న యెడల మహాకష్టము శత్రుభయము రాజవిరోధము స్థాననాశనము స్వజనులతో కలహము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాతృతీయే లాభగేపివా
దారసౌఖ్యం మహోత్సాహం వాహనాంబరభూషణం
పుత్రోత్సవాది సంతోషం గృహేగోధనసంకులం
వేదశాస్త్రార్థపాండిత్యం రాజసన్మానసంభ్రమః
వాహనాధిపసంయుక్తే గృహక్షేత్రాదివర్ధనం
నూతనగృహనిర్మాణం మాతృసౌఖ్యంమహత్సుఖం॥

దశానాథునిలగాయతు రవి కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని వున్నయెడల కళత్రసౌఖ్యము మహోత్సాహము వస్త్రవాహనాలంకారప్రాప్తి పుత్రోత్సవము గృహమందు పశుధనధాన్యవృద్ధి వేదశాస్త్రముల యందు పాండిత్యము రాజసన్మానముగలుగును.

చతుర్థస్థానాధిపతియొక్క సంబంధవీక్షణములవలన గృహము భూములు గలుగును నూతనగృహనిర్మాణము గలుగును. మాతృసౌఖ్యము మహాసౌఖ్యము గలుగును.

శ్లో॥ దాయేశాద్రిపురంధ్రస్థే లాభేవాపాపసంయుతే
నృపచోరాగ్ని భీతిశ్చ జ్వరరోగాది సంభవః॥
గుల్మక్షయాదిరోగైశ్చ అతిసారాదిపీడనం
విదేశయ్యాసందుఃఖార్తింలభతేచ పరిభ్రమం॥
ద్వితీయంద్యూననాథేవజ్వరపీడాభవిష్యతి
తద్దోషపరిహారార్థం దుర్గాదానంచకారయేత్
దుర్గాదేవీజపంకుర్యాత్ గోదానంచ సమాచరేత్॥

దశానాథుని లగాయతు షష్ఠాష్టమలాభములయందు రవి పాపులతోగూడియుండినయెడల రాజులవల్లనుంచి అగ్ని వల్లనుంచి దొంగలవల్లనుంచి భయము జ్వరరోగము గుల్మరోగము క్షయబాధ అతిసారము దూరదేశమునుంచి దుఃఖవార్త అందువలన పరిభ్రమము గలుగును.

ద్వితీయమందుగాని సప్తమమందుగాని రవియున్నయె

డల జ్వరబాధగలుగును. అట్టిదోషము పోరించుటకై దుర్గా ప్రతిమదానము దుర్గాదేవిజపము గోదానమును చేసినయెడల సౌఖ్యముగలుగును.

కుజమహాదశలో కుజాంతర్దశ మా 4 రో 27

శ్లో॥ కుజస్యాంతర్గతే భౌమే స్వోచ్చలాభత్రికోణగే
భూలాభంధనలాభంచ దారాపుత్రాభివర్ధనం
భ్రాతృసౌఖ్యంమనోత్సాహం కృషిమూలాద్ధనాగమం॥

కుజుడు లాభమందుగాని ఉచ్చయందుగాని కోణములయందుగాని వున్నయెడల భూలాభము ధనలాభము దారాపుత్రాదిసౌఖ్యము సోదరసౌఖ్యము మనోత్సాహము వ్యవసాయలాభము యివిగలుగును.

శ్లో॥ లగ్నషష్ఠాష్ట రాశిస్థేన్వ్యయేవా పాపరాశిగే
నీచరాశిగతోవాపి మహావ్యాధి భయంతథా
జ్ఞాతిశత్రువివృద్ధిశ్చ క్షేత్రధాన్యవినాశనం
చోరాగ్నినృపబాధాచ సమానజననాశనం
ఇష్టబంధువియోగశ్చ దారాపుత్రాదినాశనం॥

కుజుడు లగ్నమందుగాని షష్ఠాష్టమవ్యయములయందుగాని పాపరాశియందుగాని నీచయందుగాని వుండినయెడల రోగభయము జ్ఞాతివిరోధము భూనాశనము దొంగలవల్లను అగ్నివల్లను రాజులవలనను భయము సమానజనునియొక్క నష్టము ముఖ్యుడైన బంధువునియొక్కనష్టము కళత్రనష్టము యివిగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే సంతాపజ్వరమేవచ
నృపక్రోధం మనస్తాపం స్వస్థాన చలనంతథా
శశినాసంయుతేదృష్టే మహోత్సాహంమహత్సుఖం
యత్నకార్యార్థ సిద్ధిశ్చ దారాపుత్రసమాగమం॥

కుజునకు రవియొక్క సంబంధవీక్షణములు గలిగియున్నయెడల తాపజ్వరము రాజవిరోధము మనోవ్యాకులత స్థానచలనము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్నయెడల విశేషఉత్సాహము సౌఖ్యము యత్నకార్యసిద్ధి దారాపుత్రులతో సుఖముగాకలిసియుండుట యివిగలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే వేదశాస్త్రాది పాఠకృత్
ఆలేఖ్యగృహలాభశ్చ గణికాదిసమాగమం
గురుణాసంయుతేదృష్టే దేహారోగ్యంధనాప్తికృత్
శివదీక్షాప్రసంగశ్చయజ్ఞకర్మాదిసిద్ధిదం॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన వేదశాస్త్రాభ్యాసముచిత్రములు వ్రాయబడిన గృహలాభము వేశ్యాసంగమము యివిగలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన శరీరసౌఖ్యము ధనలాభము శివజపము యజ్ఞయాగాదిక్రతువులు చేయుటయు యివిగలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే వాహనక్షేత్రవృద్ధిద
సమానజనసన్మానం మణివస్త్రాదిసంగ్రహం

శనినాసంయుతేదృష్టే వాతరోగాదిపీడనం
అకస్మాత్కలహంచైవ సమానజననాశనం॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్న యెడల వాహనలాభము క్షేత్రవృద్ధి సమానజనునియొక్క సౌఖ్యము మణులు వస్త్రములు మొదలగువానియొక్క సంపాదన మొదలగునవి గలుగును.

శ్లో॥ ద్వితీయద్యూననాథేవా దేహజాడ్యమనోరుజం
తద్దోషపరిహారార్థం సుబ్రహ్మణ్యజపంచరేత్॥

ద్వితీయమందుగాని సప్తమమందుగాని కుజుడున్న యెడల శరీరపీడ మనోవ్యాధిగలుగును. దాని నివారణార్థమై సుబ్రహ్మణ్యజపముచేసినయెడల సౌఖ్యముకలుగును.

కుజదశలో రాహుభుక్తి మా 12 రో 18

శ్లో॥ భౌమస్యాంతర్గతే రాహౌలగ్నాత్కేంద్రత్రికోణగే
లాభేవాచలసంయుక్తే తృతీయ్యేశుభసంయుతే
విధవాసంగమంచైవ దుర్గారాధనతత్పరః
తత్కర్మసిద్ధిర్యాగాదీ పుణ్యతీర్థనిషేవణం
స్వప్రభోస్తుమహాసౌఖ్యం దారాసౌఖ్యంతథైవచ
భుక్త్యాదౌమధ్యమంప్రోక్తం పశ్చాత్సౌఖ్యంభవిష్యతి॥

కుజునిలో రాహుభుక్తియందు రాహువులగ్నములగాయతు కేంద్రత్రికోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహములతోగలిసియున్న యెడ విధవాసంగమము

దుర్గారాధనమంచికర్మలుచేయుట యాగములుచేయుట పుణ్యతీర్థములుసేవించుట స్వప్రభువువలన సౌఖ్యము కళత్రసౌఖ్యము జ్ఞాతిశత్రువులయొక్కనాశనము దేహారోగ్యముగలుగు. యీ భుక్తియొక్క ఆదియందును మధ్యమమందును సౌఖ్యము గలుగును.

శ్లో॥ కుజస్యాంతర్గతే రాహౌవ్యయేనీచారిసంయుతే
దశానాథాశ్చభౌమాశ్చ షష్ఠాష్టవ్యయసంస్థితే
గోమహిష్యాదినాశశ్చ స్త్రీనాశోగర్భపాతనం
అజ్ఞానమపవాదశ్చ క్షుద్రజంత్వరిచోరభీః
పతనంస్కలనంచాపి ప్రహారఃక్షుద్భయంతథా
భూతావేశోమేహరోగో నిగళంబంధనంతథా

రాహువు వ్యయస్థానమందుగాని నీచయందుగాని శత్రుక్షేత్రమందుగాని దశానాథుడైన కుజునకు షష్ఠాష్టవ్యయములయందుగాని ఉన్న యెడల విషశస్త్రములవల్లను విదేశగమనమువల్లను మరణము గోమహిష్యాదినాశనము గర్భపాతమువలన స్త్రీనాశనము అజ్ఞానమువలన అపవాదము నీచజంతువులవల్లనుంచి శత్రువులవల్లనుంచి చోరులవల్లనుంచి భయము ఆకలిబాధయున్ను భూతావేశము మేహరోగమువలన [illegible]యున్ను నిగళబంధనము మొదలగు చెడుఫలములుగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే సంతాపంకలహంతథా
శిరోబాధాకుక్షిబాధా సన్నిపాతజ్వరంతథా

శశినాసంయుతేదృష్టే మాతృవంశవినాశనం
మనఃఖేదంమానభంగం కృషిక్షేత్రవినాశనం॥

రవియొక్క సంబంధవీక్షణములున్న యెడల సంతాపము కలహము శిరోబాధ కుక్షిబాధ సన్నిపాతజ్వరము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మాతృవంశవినాశనము మనోవ్యాకులత మానభంగము వ్యవసాయనష్టము భూనాశనముగలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే వ్రణరోగాదిపీడనం
కార్యనాశంమనస్తాపం కలహందుఃఖమేవచ
బుధేనసంయుతేదృష్టే పరస్త్రీషుసమాగమం
బంధూనాముపకారంచ సర్వకార్యార్థసిద్ధికృత్॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన వ్రణరోగము వలనబాధ కార్యనాశము మనోవ్యాకులత కలహము దుఃఖముగలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన పరస్త్రీగమనము బంధువులవలన నుపకారము సర్వకార్యసిద్ధి గలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే విద్యాభ్యాసాదిసంగ్రహం
అశ్వలాభంచగోలాభం గర్భిణీసంగమంతథా
శుక్రేణసంయుతేదృష్టే వాహనాంబరలాభకృత్
తద్దశాయాంమహాత్సౌఖ్యం కళ్యాణాదిమహోత్సవం॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన విద్యాభ్యాస

ము అశ్వలాభము గోలాభము గర్భిణీస్త్రీతో సంగమము గలుగును. శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన మంచివస్త్రములువాహనములు మొదలగువాని లాభము కళ్యాణము విశేషసౌఖ్యము గలుగును. 3909

శ్లో॥ శనినాసంయుతేదృష్టే సోదరాణాంవినాశనం
బంధునాశం దేహకష్టం స్థాననాశంనృపాద్భయం॥

శనియొక్క సంబంధవీక్షణములవలన సోదరనాశనము బంధునాశనము శరీరకష్టము స్థానభ్రష్టత్వము రాజులవలన భయము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రసంస్థస్య త్రికోణేలాభగేపివా
తృతీయస్థానగేవాపి రాహోరపకృతంభయం
ఆదౌకష్టంరిపుర్మాసే నృపాలాద్భూమినాశనం
అతఃపరంమహత్సౌఖ్యం నృపప్రీతిర్ధనాగమం
ప్రాచ్యాప్రయాణం కురుతేయత్నకార్యార్థసిద్ధిదం॥

దశానాథునిలగాయతు రాహువు కోణములయందుగాని తృతీయలాభములయందుగాని వున్నయెడల మొదటఆరుమాసములవరకు రాజులవలనభయము భూనాశనము తరువాత మహాసౌఖ్యము రాజులవలనప్రీతి ధనలాభము తూర్పుదిక్కునకు ప్రయాణముచేయుటవలన యత్నకార్యసిద్ధి యివి గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం మృత్యుంజయజపం చరేత్।

ద్వితీయ సప్తమస్థానములయందు రాహువున్న యెడల మరణభయము గలుగును. అట్టిదోషము పోవుటకై మృత్యుంజయ జపమును తెల్లనిగోవును గేదెదానము చేయుటచే సౌఖ్యము గలుగును.

కుజదశాయాంగురుభుక్తి మా 11 రో 6

శ్లో॥ కుజస్యాంతర్గతేజీవే లగ్నాత్కేంద్రత్రికోణగే
ధనధాన్యసమృద్ధిశ్చ దాసీదాసవివర్ధనం
పుత్రలాభోన్నదానంచ వాహనోద్యోగవైభవం
రాజసన్మానకీర్తించ ధర్మమూలాద్ధనాగమం॥

గురుడుచ్చయందుగాని కేంద్రత్రికోణములయందుగానివున్న యెడల ధనధాన్యవృద్ధియును దాసదాసీజనవృద్ధియును పుత్రలాభము అన్నదానఫలము వాహనసౌఖ్యము ఉద్యోగాభివృద్ధి రాజసన్మానము యశోవృద్ధి ధర్మమూలకముగా ధనసంపాదనయు గలుగును.

శ్లో॥ షష్ఠాష్టమగతేజీవే పాపగ్రహయుతేక్షితే
నీచస్థేబలహీనేవా చోరాగ్నినృపపీడనం
విషప్రమాదరోగశ్చ మూత్రకృచ్ఛ్రాదిరోగకృత్॥
కుభోజనంకుత్సితవస్త్రధాన్యం స్వబంధునాశం
నృపచోరవహ్నేః । స్థానచ్యుతిర్భ్రాతృవియోగదుఃఖం
భౌమస్యదాయేచ గురోశ్చభుక్తౌ॥

గురుడుషష్ఠాష్టమ వ్యయములయందు పాపగ్రహము

లతో కలిసియున్నయెడల గాని నీచయందుండినగాని బలహీనుడై యుండినగాని చోరులవల్లను అగ్నివల్లను రాజులవల్లను భయమును స్థానభ్రష్టత్వము విషయోగమువలన రోగభయము మూత్రకృచ్ఛ్రరోగము భోజనసౌఖ్యములేకపోవుట వస్త్రహీనము ధాన్యనష్టము ముఖ్యబంధువునియొక్క మరణము సోదరనష్టము అందువలనవిశేషదుఃఖము యివిమొదలగు కష్టములుగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే అర్థలాభంతథైవచ
ఉద్యోగంరాజసన్మానం సుతజన్మోత్సవంతథా
శశినాసంయుతేదృష్టే దేహారోగ్యం మహత్సుఖం
కీర్తిలాభంమనోత్సాహం బాంధవానాంవివృద్ధిదం
భౌమేనసంయుతేదృష్టే క్షేత్రధాన్యవినాశనం
రక్తపైత్యాదిరోగశ్చ స్వగృహేకలహంతథా॥

రవియొక్కసంబంధవీక్షణములవలన ధనలాభముఉద్యోగలాభము రాజసన్మానము పుత్రోత్సవము గలుగును. చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన శరీరసౌఖ్యము విశేషసౌఖ్యము కీర్తిలాభము మనోత్సాహము బంధుసౌఖ్యము గలుగును.

కుజునియొక్క సంబంధ వీక్షణములవల్లన భూనాశనము ధాన్యనాశనము రక్తపిత్తరోగము గృహమందు కలహము గలుగును.

శ్లో॥ బుధేనసంయుతే దృష్టే మాతులాదివివృద్ధిదం ।
నృపసన్మానమారోగ్యం అర్థసంగ్రహణంతథా ।
శుక్రేణసంయుతేదృష్టే పాకేభూషణసంగ్రహః ।
మణివస్త్రాదిలాభశ్చ వాహనాది వివృద్ధిదం ।
శనినాసంయుతేదృష్టే మహిష్యాది వినాశనం ।
వివాదంకలహంచైవ గురుపుత్రవినాశనం ॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన మేనమామల సౌఖ్యము రాజసన్మానము ఆరోగ్యము ధనలాభముగలుగును. శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన భూషణలాభము మణివస్త్రాదిలాభము వాహనసౌఖ్యము గలుగును. శనియొక్క సంబంధవీక్షణములవలన పశునష్టము వివాదము కలహము గురుపుత్రనాశనముగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా దుశ్చిక్యేలాభగేపివా
పుత్రోత్సవాదిసంతోషం ప్రభుసన్మానమేవచ ।
అపూర్వవస్తుసంప్రాప్తిః కళ్యాణాది మహోత్సవం ।
గర్భిణీసంగమంచైవ మిత్రాదీనాం సమాగమం ॥

దశానాథుని లగాయతు గురుడు కేంద్రకోణముల యందుగాని తృతీయలాభములయందుగాని యున్నయెడల పుత్రోత్పత్తి సంతోషము రాజసన్మానము అపూర్వవస్తుసంప్రాప్తి కళ్యాణాదిమహోత్సవము గర్భిణీస్త్రీతోసంగమము స్నేహితులయొక్క దర్శనము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరాశిస్థే రంధ్రగేవ్యయగేపివా ।
పాపయుక్తేథవాదృష్టే పాపచింతామహద్భయం ।
క్రూరక్రూరంచ శతృత్వంమనశ్చాంచల్యమేవచ
భుక్త్యాదౌశోభనం ప్రోక్తంధనధాన్యసమృద్ధయః
మధ్యాంతేక్లేశమాప్నోతి మృతవార్తాగమంభవేత్
చతుష్పాజ్జీవహానిస్స్యాద్దేహబాధాభవిష్యతి
రాహుయుక్తోపి చోరాగ్నిసర్పభీతివిషాద్భయం॥

దశానాధునిలగాయతు షష్ఠాష్టమ వ్యయములయందు పాపగ్రహములతోగూడి గురుడున్నయెడల ఆభుక్తియందు పాపచింత విశేషభయము క్రూరులతో శతృత్వము మనోవ్యాకులతగలుగును. యీభుక్తియొక్క మొదటియందు శోభనము ధనధాన్యవృద్ధిగలుగును. మధ్యయందును అంత్యమందును దుఃఖము మృతవార్తాశ్రవణము పశుహాని శరీరబాధగలుగును. రాహుసంబంధము గలిగినయెడల సర్పభీతి చోరవిషాగ్నివలన భయమును గలుగును.

శ్లో॥ ద్వితీయద్యూననాథేవా అపమృత్యుజ్వరాదికం
తద్దోషపరిహారార్థం శివసాహస్రకంజపేత్
స్వర్ణదానంప్రకుర్వీత సర్వసంపత్ప్రదాయకం॥

ద్వితీయసప్తమములయందు గురుడున్నయెడల జ్వరబాధవలన అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము హరించుటకై శివసహస్రజపము స్వర్ణదానమును చేసినయెడలఆయురారోగ్యములుసంపద సౌఖ్యముగలుగును.

కుజదశలో శనిభుక్తి మా 13 రో 9

శ్లో॥ కుజస్యాంతర్గతేమందే స్వోచ్ఛేలాభేచకోణగే
ఉద్యోగాద్ధనలాభంచ సేవకావృత్తిజీవనం
అన్యాయార్జితవిత్తంచ పుత్రపౌత్రప్రవర్ధనం
క్షేత్రవాహనసౌఖ్యంచ నీచప్రభుసమాగమం॥

ఈశనిభుక్తియందుశనిఉచ్చయందుగానిలాభమందుగాని కోణమందుగాని ఉన్నయెడల ఉద్యోగమువలన ధనలాభము సేవకావృత్తివలనజీవనము అన్యాయముగా ధనసంపాదనము పుత్రపౌత్రాభివృద్ధియు భూలాభము వాహనసౌఖ్యము నీచ ప్రభువులతో సమాగమముగలుగును.

శ్లో॥ నీచారిక్షేత్రగేమందే షష్ఠాష్టవ్యయరాశిగే
ద్వితీయనవమేసంస్థే పాపయుక్తేమహద్భయం
మ్లేచ్ఛవర్గప్రభుభయం ధనధాన్యాదినాశనం
చోరాగ్నినృపపీడాచ సహోదరవినాశనం
బంధుద్వేషకరంచైవ జీవహానిశ్చజాయతే
అకస్మాచ్ఛత్రుభీతిశ్చ రాజదండేధనవ్యయం
పితృమాతృవియోగశ్చ ఆత్మబంధువినాశనం॥

ఈశనిభుక్తియందుశని నీచయందుగాని షష్ఠాష్టవ్యయములయందుగాని ద్వితీయనవమములయందుగాని పాపయుక్తుడై యున్నయెడల విశేషభయము తురకప్రభువులనుంచి భయము ధనధాన్యనాశనము చోరులవల్లనుంచి అగ్నివల్లనుంచిరాజులవల్లనుంచి భయము [illegible] సోదరనష్టము బంధువిరోధము

జీవహాని అకస్మాచ్ఛత్రుభీతి, రాజదండనవలన ధనవ్యయము పితృమాతృవియోగము పుత్రులయొక్కయు బంధువులయొక్కయునష్టము యివిగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే దేహతాపంతథైవచ
శిరోరోగంచకలహంచింతావ్యాధిభయంతథా॥

రవియొక్క సంబంధవీక్షణముల వలన శరీరతాపముశిరోరోగము కలహము చింత వ్యాధి భయముగలుగును.

శ్లో॥ శశినాసంయుతేదృష్టే వస్త్రభూషణసంగ్రహం
మాతృబంధువివృద్ధిశ్చసుఖదారాదిసంకులం॥
కుజేనసంయుతేదృష్టే నృపాత్ప్రీతిర్ధనవ్యయం
తాపజ్వరాదిరోగాశ్చసమానజననాశనం॥

చంద్రునియొక్క సంబంధవీక్షణముల వలన వస్త్రలాభము భూషణలాభము మాతృసౌఖ్యము బంధుసౌఖ్యము కళత్రసౌఖ్యము పుత్రసౌఖ్యము గలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణముల వలన రాజసన్మానము ధనవ్యయము తాపజ్వరము సమానజననాశనముగలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే మహారాజాశ్రయస్తథా
ఇష్టార్థంయత్నసిద్ధిశ్చకుమారాదివివృద్ధిదం
గురుణాసంయుతేదృష్టేసుతదారసమాగమం
క్షితీశమైత్రంగోలాభంవిప్రప్రభువశాత్సుఖం

బుధునియొక్క సంబంధవీక్షణములవలన మహారాజా

శ్రయము ధన ప్రాప్తి యత్నకార్యసిద్ధి సంతాన సౌఖ్యము గలుగును.

గురునియొక్క సంబంధవీక్షణముల వలన సంతానసౌఖ్యము కళత్రసౌఖ్యము రాజస్నేహము పశులాభము బ్రాహ్మణప్రభుసన్మానము గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టేవస్త్రాభరణవాహనం
అధికారాధివృద్ధిశ్చధాన్యసంగ్రహణంతథా॥

శుక్రునియొక్క సంబంధవీక్షణముల వలన వస్త్రములు భూషణములు ఉద్యోగాభివృద్ధి ధాన్యలాభము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాతృతీయేలాభగేపివా
శుభగ్రహయుతేవాపిద్రవ్యసంగ్రహణంతథా
విద్యావినోదకుశలంసమరేశత్రునాశనం
గోమహిష్యాదిలాభశ్చశూద్రప్రభువశాత్సుఖం॥

దశానాథుని లగాయతు శని కేంద్రకోణములయందు గాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుక్తుడై యున్నయెడల ద్రవ్యలాభము విద్యావినోదము సౌఖ్యము యుద్ధమందుజయము పశులాభము శూద్రప్రభుసన్మానము గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవావ్యయేవాపాపసంయుతే
తద్భుక్తౌదేహహానిస్స్యాత్ మహావ్యాధిభయంతథా
ద్వితీయద్యూనరాశిస్థేఅపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థంమృత్యుంజయజపంచరేత్॥

దశానాథుడైన కుజునిలగాయతు శని షష్ఠాష్టమవ్యయములయందుండి పాపసంబంధము గలిగియున్నయెడల యీ భుక్తియందు శరీరపీడ విశేషభయముగలుగును. ద్వితీయసప్తములయందు శనియున్నయెడల మరణభయము గలుగును. అట్టిదోషము పోవుటకై మృత్యుంజయజపముచేసిన సౌఖ్యము గలుగును.

కుజదశలో బుధాంతర్దశ మా 11 రో 27

శ్లో॥ కుజస్యాంతర్గతే సౌమ్యే స్వోచ్ఛకేంద్ర త్రికోణగే
ద్రవ్యార్జనేతు కౌశల్యం లిపివిద్యాది సాహసైః
శిల్పివాణిజ్యకర్మభ్యాం భాతృమిత్రసహాయతా
వివాదేవిజయశ్చైవ స్వవిద్యార్ధనజీవనం॥

కుజదశలో బుధుడు ఉచ్ఛయందుగాని స్వక్షేత్రమందుగాని కేంద్రకోణములయందుగాని యున్నయెడల ద్రవ్యసంపాదనయందు కుశలము లిపివిద్యవల్లను వర్తకమువల్లను శిల్పవిద్యవల్లను మిక్కిలి నేర్పుగలవాడును సోదరులయొక్కయు మిత్రులయొక్కయు సహాయముగలవాడును వాదము లభించునప్పుడు పూర్ణజయమును పొందువాడును స్వతంత్రవిద్యవలన ధనమార్జించువాడును విశేషఖ్యాతిగలవాడును అగును.

శ్లో॥ కుజస్యాంతర్గతే సౌమ్యే నీచేషష్ఠాష్టరిప్పగే
పిత్తరోగేణపీడాచ వ్యాపారేణ ధనవ్యయం
శత్రువృద్ధివిశేషేణ జ్ఞాతిపీడాచ నిశ్చయం
కుటుంబకలహంచైవ బంధుమిత్ర విరోధితా॥

బుధుడు నీచయందుగాని లగ్నములగాయతుగాని దశానాథుడైన కుజునిలగాయతుగాని షష్ఠాష్టమవ్యయములయందున్న యెడల పైత్యరోగబాధయు వ్యాపారములవలన ధననష్టము శత్రువృద్ధి జ్ఞాతిబాధ కుటుంబకలహము బంధుమిత్రవిరోధము యివిగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే భూపాలాత్సుఖ మాప్నుయాత్
చింతితార్థస్యసిద్ధిశ్చమణిమాణిక్యసంగ్రహం
శశినాసంయుతేదృష్టే మాతృవంశ వివృద్ధిదం
ఆరోగ్యగృహవృద్ధిశ్చ విద్యాధన వివృద్ధిదం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన రాజులవల్లనుంచి సౌఖ్యము ప్రయత్నించిన ధనముయొక్కసిద్ధి మణిమాణిక్య లాభము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మాతృవంశ వృద్ధి ఆరోగ్యము గృహలాభము విద్య ధనము మొదలగువాని లాభము యివిగలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే తనుతాపం భవిష్యతి
ఆదౌకష్టంచఖేదంచ సమానజననాశనం
గురుణాసంయుతేదృష్టే పుత్రప్రాప్తిర్నసంశయః
ఆత్మసంగ్రహ కౌశల్యం ద్విజదేవార్చనంతథా॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన శరీరతాపము గలుగును. ఆదియందు కష్టము విచారము సమానజనునియొక్క నాశనము గలుగును.

గురుని సంబంధవీక్షణములవలన పుత్రప్రాప్తి ఆత్మానాత్మవివేకజ్ఞానము ద్విజదేవార్చనము గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే స్త్రీసౌఖ్యం మణిలాభకృత్
వాహనాదిషు సౌఖ్యంచ వస్త్రభూషణసంగ్రహః
శనినాసంయుతేదృష్టే క్షేత్రధాన్యాదినాశనం
అకస్మాత్కలహంచైవ. సమానజనపీడనం॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన స్త్రీసౌఖ్యము మణిలాభము వాహనసౌఖ్యము వస్త్రలాభము భూషణ లాభము గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన భూనాశనము ధాన్యనాశనము అకస్మాత్కలహము సమానమైనవానియొక్క శరీరపీడ యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాతృతీయే లాభగేపివా
శుభగ్రహయుతేవాపిబంధుమిత్రసమాగమం
యత్నకార్యార్థసిద్ధిశ్చక్షేత్రవృద్ధిస్తథైవచ
హేమాభరణసంప్రాప్తిః అధికారాధిలాభతః॥

దశానాథునిలగాయతు బుధుడు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహములతో గూడియున్నయెడల బంధుమిత్రసమాగమము యత్నకార్య సిద్ధి భూలాభము సువర్ణవస్తుప్రాప్తి ఉద్యోగలాభము యివి గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా దేహబాధాభవిష్యతి
తద్దోషపరిహారార్థం సూర్యప్రార్థన మాచరేత్॥

ద్వితీయసప్తమములయందు బుధుడున్నయెడల దేహబాధగలుగును. ఆదోషము పోవుటకై సూర్యప్రార్థన చేసిన యెడల మిక్కిలి సౌఖ్యము గలుగును.

శ్లో॥ కుజస్యాంతర్గతే కేతౌ కేంద్రలాభత్రికోణగే
ఉద్యోగాద్ధనలాభంచ నీచమూలాద్ధనాగమం
శరీరేరోగపీడాచ శీఘ్రమేవనివారణం
కుటుంబవిరహంచైవ పురాణశ్రవణాదికం॥

కేతువు కేంద్రకోణములయందుగాని లాభమందుగాని వున్నయెడల ఉద్యోగమువలన ధనలాభము నీచులవలన ధనప్రాప్తి రోగమువలన బాధగలిగి శీఘ్రముగా నివారణయగుటయు సంసారమందు విరక్తి పురాణశ్రవణము ధర్మకార్యచింత యివిగలుగును.

శ్లో॥ కుజస్యాంతర్గతే కేతౌ రంధ్రే రిష్ఫేవసంస్థితే
దశానాథకుజాత్స్వైవషష్ఠే రంధ్రేచరిష్ఫగే
నీచైర్విరోధః కలహో దుర్వృత్తిశ్చధనక్షయః
వాగ్దోషః పాపవృద్ధిశ్చధర్మమూలాద్ధనవ్యయం
ఋణవృద్ధిర్విశేషంచ దారాపుత్రాదిపీడనం
శత్రువృద్ధిర్విశేషంచ ప్రభుమూలాచ్చబంధనం
స్ఫోటకవ్రణబాధైశ్చ మనోదుఃఖం ధనవ్యయం॥

కుజదశలో కేతువు లగ్నములగాయతుగాని దశానాథుని లగాయతుగాని షష్ఠాష్టవ్యయములయందు దుర్బలముగానున్నయెడల నీచులతో విరోధము దుష్టవ్యాపారము ధననష్టము వాగ్దోషమువలన పాపవృద్ధియు ధర్మమూలకముగా ధనవ్యయము ఋణవృద్ధి దారాపుత్రాదిపీడ విశేషముగా శత్రువృద్ధి ప్రభులవలన బంధనయోగము మహాచికవ్రణము వీనివలన బాధయున్న మనోదుఃఖము ధనవ్యయము గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే రాజదండోధనక్షయః
నృపతస్కరబాధాచ శిరోరోగంజ్వరంతథా
శశినాసంయుతేదృష్టే మాతృకష్టంమనోవ్యథా
అకాలభోజనప్రాప్తిః మిత్రబంధువిరోధతా॥

రవియొక్క సంబంధవీక్షణములవలన రాజదండన ధనవ్యయము రాజులవల్లనుంచి దొంగలవల్లనుంచి బాధయున్న శిరోరోగము జ్వరబాధగలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మాతృకష్టము మనోవ్యాకులత అకాలభోజనము మిత్రులతోను బంధువులతోను విరోధము గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే దేహారోగ్యంమనోవ్యథా
సర్వత్రకలహంచైవ శత్రుఘాతాదిపీడనం
బుధేనసంయుతేదృష్టే శస్త్రాస్త్రకుశలీభవేత్॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన శరీరవ్యాధి

మనోవ్యాకులత సమస్తమైనవారితో కలహము శత్రువులవలన దెబ్బతగలడమువల్లనుంచి బాధయున్ను గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన శస్త్రాస్త్రవిద్యలయందు నేర్పరితనము వ్రాయుటయందు చదువుటయందు లేఖలయందు నేర్పు మొదలగునవి గలుగును.

శ్లో॥ గురుణాసంయుతే దృష్టే పుత్రప్రాప్తిర్మహత్సుఖం
ధనవృద్ధిః నృపప్రీతిః యత్నకార్యసుసిద్ధదం
శుక్రేణసంయుతే దృష్టే స్త్రీనాశంకలహంతథా
వాహనంక్షేత్రనాశశ్చ బంధునాశంమతిభ్రమం
శనినాసంయుతే దృష్టే భృత్యవర్గవినాశనం
నీచసేవాచకలహంనీచ స్త్రీకలహంతథా॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రప్రాప్తి విశేషసౌఖ్యము ధనలాభము రాజప్రీతి యత్నకార్యసిద్ధి యివి గలుగును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన స్త్రీనాశనము కలహము వాహననాశనము భూనాశనము మతిభ్రమ యివి గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన సేవకులయొక్క నష్టము నీచసేవ నీచులతో విరోధము నీచస్త్రీలతో కలహము గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా దుశ్చిక్యే లాభగేపివా

శుభగ్రహవశాత్సౌఖ్యం యిష్టసిద్ధిర్మనోజయం
మహారాజప్రసాదేన ధనధాన్యాదిసంపదః॥

దశానాధునిలగాయతు కేతువు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహసంబంధము గలిగియున్నయెడల సౌఖ్యము యిష్టకార్యసిద్ధి మనోజయము మహారాజానుగ్రహమునుంచి ధనధాన్యసంపదలు యివి గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం శ్రీరుద్రజపమాచరేత్॥

ద్వితీయసప్తమ స్థానములయందు కేతువున్నయెడల అపమృత్యుభయముగలుగును. దానిదోషముపోవుటకై శ్రీరుద్రజపమును మేకనుదానమును చేసినయెడల సౌఖ్యముగలుగును.

కుజదశలో శుక్రభుక్తి మా 14

శ్లో॥ కుజస్యాంతర్గతే శుక్రేస్వోచ్చ కేంద్రత్రికోణగే।
హేమమౌక్తికలాభశ్చ సద్యుక్తిర్బుద్ధికౌశలం।
స్త్రీభోగోధనలాభశ్చ రాజమూలాద్ధనాగమం।
సమ్మాన్యప్రభు సన్మానం దారాపుత్రాభివర్ధనం॥

కుజమహాదశలో శుక్రుడు కేంద్రకోణముల యందుగాని ఉచ్చయందుగాని ఉన్నయెడల యీఅంతర్దశలో బంగారము ముత్యములు దొరకును. మంచియుక్తియు బుద్ధికుశలతయు గలుగును. స్త్రీసంభోగము ధనలాభము రాజమూలకముగా ధన

లాభముగొప్పప్రభువులయొక్క సన్మానము దారాపుత్రాభివృద్ధియు మొదలగు శుభఫలములు గలుగును.

శ్లో॥ కుజస్యాంతర్గతే శుక్రే నీచషష్ఠాష్టరిష్ఫగే ।
పరదేశనివాసంచ శరీరేవ్యాధి పీడనం ।
దారాపుత్రవిరోధంచ కృషిమూలాద్ధనవ్యయం ।
స్థానభ్రంశంచదుఃఖంచ నీచవృత్త్యాను జీవనం ॥

శుక్రుడు నీచయందుగాని షష్ఠాష్టమవ్యయములయందుగాని ఉన్నయెడల పరదేశనివాసము రోగవృద్ధియు భార్యాపుత్రులతో విరోధము వ్యవసాయమువలన ధననష్టము స్థానభ్రష్టత్వము దుఃఖము నీచవృత్తివలన జీవనముగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే బాహుజాద్దండమాప్నుయాత్
స్వపత్నీదేహనాశశ్చ పరస్పర విరోధకృత్ ।
శశినాసంయుతేదృష్టే గంధద్రవ్యాదిలాభకృత్
అపూర్వవస్తుసంప్రాప్తిః మాతృవంశవివృద్ధిదం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన రాజువలనశిక్షపడుటయు భార్యావియోగముగాని పరస్పరవిరోధముగాని గలుగును. చంద్రునియొక్క సంబంధవీక్షణములవలనసుగంధపరిమళద్రవ్యములయొక్కలాభము అపూర్వవస్తు। సంప్రాప్తి మాతృవంశవృద్ధి యివిగలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే పత్నీగర్భస్యనాశనం ।
అప్తబంధువినాశశ్చ సర్వశత్రు వివృద్ధిదః॥

బుధేనసంయుతేదృష్టే విద్యాభ్యాసాది సంగ్రహః।
బంధూనాముపకారత్వం వాక్పాండిత్యం సభాసుచ॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన భార్యకుగర్భస్రావముగలుగుట ముఖ్యబంధునియొక్క మరణము సమస్తజనులతో కలహము యివిగలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన విద్యాభ్యాసము బంధువుల కుపకారము సభలయందు వాగ్ధాటిగలుగుట యివిగలుగును.

శ్లో॥ గురుణాసంయుతే దృష్టే దేహారోగ్యం ధనాగమం ।
పండితానాంచ సంసర్గః విప్రప్రభువశాత్సుఖం ॥
శనినాస్థానచలనం ఉద్యోగస్యవినాశనం ।
నానావిధాని చింతాని సంప్రాప్తిర్భవతి ధ్రువం ॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన శరీరసౌఖ్యము ధనలాభము పండితస్నేహము బ్రాహ్మణ ప్రభువుల్లనుంచి సౌఖ్యముగలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన స్థానచలనము ఉద్యోగభంగము అనేకవిధములగు విచారము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా తృతీయేలాభగేపివా ।
శుభగ్రహయుతేవాపి దేహసౌఖ్యం వినిర్దిశేత్ ।
స్త్రీసౌఖ్యంపుత్రసంపత్తిః స్వప్రభోస్తు మహత్సుఖం ॥

దశానాథునకు కేంద్రకోణములయందుగాని తృతీయ

లాభములయందుగాని శుభగ్రహయుతుడై శుక్రుడున్నయెడల ఈభుక్తియందు దేహసౌఖ్యము స్త్రీసౌఖ్యము పుత్రసంపత్తి స్వప్రభువువల్లనుంచి సౌఖ్యమును గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవా వ్యయేవాపాపసంయుతే ।
తద్భుక్తౌవ్యాధిదుఃఖంచ కలహం ప్రాణపీడనం ।
యత్నకార్యవినాశశ్చ నృపక్రోధంధ నక్షయం ।
శత్రుపీడాపుత్రపీడాదార పీడా భవిష్యతి ॥

దశానాథుని లగాయతు షష్ఠాష్ట వ్యయములయందు పాపగ్రహయుక్తుడై శుక్రుడున్నయెడల అట్టిభుక్తియందు వ్యాధియు దుఃఖమును కలహము ప్రాణభయము యత్నకార్య నష్టము రాజవిరోధము ధననష్టము శత్రుపీడ పుత్రపీడ కళత్ర పీడ యివిగలుగును.

శ్లో॥ ద్వితీయద్యూనరాశిస్థే దేహపీడాభవిష్యతి ।
తద్దోషపరిహారార్థం వనదుర్గాజపంచరేత్ ।
దుర్గాదానంప్రకుర్వీతదానే నారోగ్యమావిశేత్ ॥

ద్వితీయసప్తమములయందు శుక్రుడున్నయెడల దేహపీడగలుగు. అట్టిదోషముపోవుటకై వనదుర్గాజపమును దుర్గాప్రతిమదానమును చేసినయెడల సౌఖ్యమునుబొందును.

కుజదశలోరవిభుక్తి మా 4 రో 6

శ్లో॥ కుజస్యాంతర్గతేభానౌ స్వోచ్చకేంద్రత్రికోణగే ।
ఉద్యోగాద్వాహనాప్తిశ్చ రాజసన్మానవైభవం ।

దారాపుత్రాది సౌఖ్యంచ బంధుమిత్ర సమాగమం ।
గృహక్షేత్రాభి వృద్ధిశ్చ పశుధాన్యాభివర్ధనం ॥

కుజమహాదశలో రవి ఉచ్చయందుగాని కేంద్రకోణములయందుగాని ఉన్నయెడల ఈరవ్యంతర్దశలో ఉద్యోగలాభము వాహనసౌఖ్యము రాజసన్మానమువలన సంతోషము దారాపుత్రాదిసౌఖ్యము బంధుమిత్రులతో సమాగమము గృహలాభము భూలాభము పశువృద్ధి మొదలగునవిగలుగును.

లగ్నషష్ఠాష్టరాశిస్థే వ్యయేవానీచరాశిగే
తద్భుక్తౌక్రోధకలహం స్థాననాశంనృపాద్భయం
పితృన్మృతిర్మనోదుఃఖ మాప్తబంధువినాశనం
సమానజనవిద్వేషం పైత్యరోగాదిసంభవం
తాపజ్వరాదిపీడాచ ఆలస్యంకార్యనాశనం

లగ్నషష్ఠాష్టవ్యయములయందుగాని నీచరాశియందుగాని రవియున్నయెడల ఈభుక్తియందు విరోధము కలహము స్థానభ్రష్టత్వము రాజులవలన భయము తండ్రియొక్కమరణము మనోదుఃఖము ముఖ్యమయిన బంధువునియొక్కమరణము సమానజనులతో వైరము పైత్యరోగము తాపజ్వరము మందబుద్ధి కార్యభంగము గలుగును.

శ్లో॥ చంద్రేణసంయుతేదృష్టే ద్రవ్యలాభంమహత్సుఖం
అతిప్రతాపమారోగ్యం యత్నకార్యార్థసిద్ధిదం.

కుజేనసంయుతేదృష్టే యుద్ధేఘాతాదిపీడనం
స్త్రీపుత్రజనపీడాచ జ్ఞాతిశతృవివృద్ధిదం॥

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన ద్రవ్యలాభము విశేషసౌఖ్యము మిక్కిలిశౌర్యము ఆరోగ్యము యత్నకార్యసిద్ధి గలుగును

కుజునియొక్క సంబంధవీక్షణములవలన యుద్ధమందు దెబ్బతగులుటవలన బాధయు స్త్రీపుత్రజనపీడ జ్ఞాతివిరోధము యివిగలుగును.

బుధేనసంయుతేదృష్టే ఉత్తమాయుధలబ్ధవాక్।
బంధూనాముపకారత్వం సభాపూజ్యత్వమేవచ ।
గురుణాసంయుతేదృష్టే పుత్రప్రాప్తిర్నసంశయః ।
స్త్రీసౌఖ్యంధనలాభశ్చ మిత్రప్రభువశాత్సుఖం ॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన గొప్పదైన ఆయుధమును ధరించుటయు బంధూపకారము సభాపూజ్యత యివిగలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రసంతానప్రాప్తి స్త్రీసౌఖ్యము ధనలాభము మిత్రప్రభువులవలన సౌఖ్యము గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే వాహనాశ్వాది సంగ్రహం ।
అపూర్వవస్తుసంప్రాప్తిర్మణిభూషణసంగ్రహం ।

శనినాసంయుతేదృష్టే గజాశ్వపశునాశనం ।
భృత్యవర్గవినాశశ్చదారాక్లేశంభవిష్యతి ॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన వాహనములు గుఱ్ఱములు అపూర్వవస్తువులు లభించుట మణులు భూషణము యివిగలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన గజములు గుఱ్ఱములు పశువులు వీనియొక్కనాశనము సేవకనాశనము భార్యవల్లనుంచి దుఃఖము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా దుశ్చిక్యేలాభగేపివా ।
శుభగ్రహయుతేవాపిశుభశోభనసంయుతం।
వస్త్రాభరణసంప్రాప్తిః మహారాజాశ్రయస్తథా।
ప్రాచ్యాంప్రయాణంకురుతే యత్నకార్యార్థసిద్ధిదం ।
సుగంధచందనద్రవ్యంలభతేనాత్రసంశయః॥

దశానాథుని లగాయతు రవికేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుక్తుడైయున్నయెడల అట్టిరవిభుక్తియందు శుభశోభనములు వస్త్రాభరణసంప్రాప్తి మహారాజానుగ్రహము పూర్వదిక్కునకు ప్రయాణము యత్నకార్యసిద్ధి సుగంధములు చందనము ద్రవ్యము మొదలగు వానిలాభమును నిస్సంశయముగా బొందును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవావ్యయేవాపాపసంయుతే
సమరేశతృవృద్ధిశ్చపితృవర్గవినాశనం
క్షితీశకోపకలహంసంతాపజ్వరమేవచ.

శ్లో॥ ద్వితీయ్యసప్తమస్థేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థంపద్మదానంచకారయేత్॥

దశానాధునకు రవిషష్ఠాష్టవ్యయములయందు పాపసంబంధము గలగియున్నయెడల యుద్ధమందు శత్రువృద్ధిపితృవర్గనాశనము రాజవిరోధము కలహము సంతాపజ్వరము యివి గలుగును

ద్వితీయసప్తమములయందు రవియున్నయెడల అపమృత్యుభయముగలుగును. అదిపోవుటకై పద్మదానమును చేయవలెను.

కుజదశలోచంద్రభుక్తి మా 7

శ్లో॥ కుజస్యాంతర్గతేచంద్రేస్వోచ్చే కేంద్రత్రికోణగే
వస్త్రాభరణలాభశ్చస్త్రీసహాయోధికారితా
జలాగ్నిధనలాభశ్చపుత్రదారాభివర్ధనం
గంగాస్నానఫలప్రాప్తిఃపురాణశ్రవణాదికం॥

కుజదశలో చంద్రభుక్తియందు చంద్రుడు ఉచ్చయందుగాని కేంద్రత్రికోణములయందుగాని ఉన్నయెడల వస్త్రాభరణలాభము మంచివస్త్రములును మంచిఅలంకారములును స్త్రీసహాయమువలన ఉద్యోగము జలమువల్లను అగ్నివల్లను లాభము పుత్రదారాభివృద్ధియు గంగాస్నానఫలప్రాప్తి పురాణశ్రవణము మొదలగు శుభఫలములు గలుగును.

శ్లో॥ కుజస్యాంతర్గతేచంద్రేనీచేషష్ఠాష్టరిప్ఫగే
జలగండాద్భయంచాపిమాతారిష్టంతథైవచ

దేశాంతరేనివాసంచశత్రుమూలాద్ధనవ్యయం
ఋణవృద్ధిర్విశేషంచవ్యాపారేణవినాశనం
శరీరేరోగపీడాచవాతరోగేణబాధ్యతే
బంధుమిత్రవిరోధంచమనోదుఃఖంవిశేషతః

కుజమహాదశలో చంద్రుడు నీచయందుగాని లగ్నములగాయతుగాని కుజునిలగాయతుగాని షష్ఠాష్టవ్యయములయందున్నను యీచంద్రాంతర్దశలో జలగండమువలన భయము మాతృపీడ పరదేశనివాసము శత్రుమూలముగా ధనవ్యయము ఋణవృద్ధి వ్యాపారమువలననష్టము శరీరమందు రోగవృద్ధి వాతరోగమువలన బాధమొదలగు చెడుఫలములుగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టేప్రభుమూలాత్సుఖంభవేత్
అపూర్వవస్తుసంప్రాప్తిఃపత్నీబంధువినాశనం॥
కుజేనసంయుతేదృష్టేతాపజ్వరమహద్భయం
వివాదయుద్ధకలహంభూమినాశంనసంశయః॥

రవియొక్క సంబంధవీక్షణములవలన రాజులవలనసౌఖ్యము అపూర్వవస్తుసంపాదన భార్యయొక్కయు బంధువులయొక్కయు నాశనములు గలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణములవలన తాపజ్వరబాధవివాదము యుద్ధము కలహము భూనాశనమును గలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే గృహలాభం విచిత్రకం।
బాంధవాదివివృద్ధిశ్చ సన్మానం నృపపూజనం॥

గురుణాసంయుతేదృష్టే స్వపుత్రాణాంవివృద్ధిదం ।
అర్థలాభంమహత్సౌఖ్యం విద్యాకీర్తిర్ధనాగమం ॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన విచిత్రమైన గృహలాభము బంధువృద్ధి సన్మానము రాజపూజ్యతగలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రవృద్ధిధన లాభము విశేషసౌఖ్యము విద్యాలాభము యశస్సు యివి గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే స్త్రీపుత్రాణాంతు సౌఖ్యదం ।
సమరేవిజయంచైవ వస్త్రభూషణలబ్ధవాన్ ।
శనినాసంయుతేదృష్టే భృత్యనాశంతథైవచ ।
స్థాననాశంక్షేత్రనాశం సమానజననాశనం ।

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన స్త్రీపుత్రుల యొక్క సౌఖ్యము యుద్ధమందుజయము వస్త్రలాభముభూషణ లాభము గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన సేవకనాశనము స్థానభ్రష్టత్వము భూనాశనము సమానజనునియొక్క నాశనము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవా వ్యయేవాపాపసంయుతే ।
దేహతాపంమనస్తాపంబుద్ధిజాడ్యంతథైవచ ।
క్షితీశకలహంచైవ యాత్రాయాంనిష్ఫలంలభేత్ ॥

దశానాధుని లగాయతుషష్ఠాష్ట వ్యయములయందు

చంద్రుడు పాపులతోకలిసియున్నయెడల శరీరతాపముమనస్తాపము బుద్ధిజాడ్యము రాజవిరోధము యాత్రనిష్ఫలము గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా తృతీయేలాభగేపివా ।
శుభగ్రహయుతేవాపి ధనలాభముదీరయేత్ ॥
మణివస్త్రాదిలాభశ్చ పుత్రికాసంభవంతథా ।
స్త్రీప్రీతిమానసవృద్ధిశ్చ విజయంచభవిష్యతి ॥

దశానాధునిలగాయతు చంద్రుడు తృతీయలాభముల యందుగాని కేంద్రకోణములయందుగాని శుభగ్రహయుక్తుడై యున్నయెడల ధనలాభము మణులువస్త్రములు మొదలగు వానిలాభము స్త్రీగర్భముధరించుట విజయము యివిగలుగును.

శ్లో॥ ద్వితీయద్యూనరాశిస్థే అపమృత్యుర్భవిష్యతి ।
తద్దోషపరిహారార్థం దుర్గాదానంచశాంతిదం ॥

ద్వితీయసప్తమములయందు చంద్రుడున్నయెడలమరణ భయముగలుగును. అట్టిదోషముపోవుటకై దుర్గాప్రతిమదానము చేసినయెడల శాంతిగలుగును.

రాహుదశలోరాహుభుక్తి మా 32 రో 12

శ్లో॥ రాహోరంతర్గతేరాహౌ లగ్నాత్కేంద్రత్రికోణగే ।
తృతీయేలాభగేవాపి శుభగ్రహయుతేపివా ।
క్షితీశత్వంద్రవ్యలాభం బంధుసన్మానపూజనం ।
తీర్థయాత్రాప్రసంగంచ దేవతానాంచదర్శనం ।

అపూర్వవస్తుసంప్రాప్తిః దారాపుత్రాదిసౌఖ్యదం।
కృషిక్షేత్రాభివృద్ధిశ్చ స్వప్రభోస్తు మహత్సుఖం।
కళ్యాణాదిశుభప్రాప్తిః గ్రామనాథత్వమాప్నుయాత్ ॥
స్త్రీమూలాది ప్రసంగాప్తిః విధవాదిసమాగమం॥

రాహుమహాదశలో రాహ్వంతరమందు రాహువులగ్నములగాయతు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుతుడై యున్నయెడల భూపాలయోగము ద్రవ్యలాభము బంధుపూజ్యత తీర్థయాత్రలు సేవించుట దేవతాదర్శనము అపూర్వవస్తు సంపాదన కళత్రసౌఖ్యము పుత్రసౌఖ్యము వ్యవసాయసౌఖ్యము భూలాభము తనయొక్క ప్రభువువల్లనుంచి విశేషసౌఖ్యము కళ్యాణాదిశుభము గ్రామాధికారము స్త్రీమూలకముగా ప్రసంగము విధవాసంగము యివిగలుగును.

శ్లో॥ లగ్నషష్ఠాష్టగేవాపి వ్యయేవా పాపసంయుతే।
తద్భుక్తా స్త్రీవిరోధశ్చ విధవాకలహం తథా।
దారాపుత్రాదపీడాచ క్షేత్రనాశం తథైవచ।
యత్న కార్యవినాశశ్చ జ్ఞాతీనాం కలహం తథా॥

లగ్నమందుగాని షష్ఠాష్టవ్యయములయందుగాని పాపయుక్తుడై రాహువున్నయెడల స్త్రీలతోవిరోధము విధవలతో కలహము దారాపుత్రాదిపీడ భూనాశనము కార్యనాశనము జ్ఞాతివిరోధము యివి యీరాహుభుక్తియందుగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే సన్నిపాతజ్వరాదికం।
చతుష్పాజ్జీవనాశశ్చ సర్వత్రకలహం తథా।
శశినాసంయుతేదృష్టే మాతృకష్టం వినిర్దిశేత్।
మనఃక్లేశం మానభంగం యుద్ధేశత్రుభయం భవేత్॥

రవియొక్క సంబంధవీక్షణముల వలన సన్నిపాతజ్వరము పశునష్టము సమస్తమైన వారితో కలహము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మాతృకష్టము మనోవ్యాధి మానభంగము యుద్ధమందుశత్రుభయము గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే అకస్మాత్కలహం తథా।
చోరాదివిషభీతిశ్చ సమానజననాశనం।
బుధేనసంయుతేదృష్టే స్వజనాద్భీతిమాప్నుయాత్।
అపవాదభయప్రాప్తిః అకస్మాత్కలహం తథా।

కుజునియొక్క సంబంధవీక్షణములవలన అకస్మాత్తుగా కలహము దొంగలవల్లనుంచి అగ్నివల్లనుంచి విషమువలన భయముసమానజన నాశనముగలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణమువలన స్వజనులవలన భయము అపవాదము అకస్మాత్తుగా కలహముగలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే విప్రాణాంకలహం తథా।
సమానజనకోపశ్చ పుత్రపీడాభవిష్యతి।

శుక్రేణసంయుతేదృష్టే నస్త్రీవ్యాధిభయంతథా ।
వాహనాదివినాశశ్చ ధనధాన్యవినాశనం ॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన బ్రాహ్మణులతో కలహము సమానజనునితో క్రోధము పుత్రపీడ యివి గలుగును.

శుక్రునితోకలిసినను చూడబడినను కళత్రపీడ వాహననష్టము ధనధాన్యనష్టము గలుగును.

శ్లో॥ శనినాసంయుతేదృష్టే స్వభృత్యకలహంతథా
ధాన్యాదినాశనప్రాప్తిః సమానజననాశనం
ద్వితీయద్యూనరాశిస్థే అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం నాగదానంచకారయేత్
దుర్గాజపంచకుర్వీత రాహుప్రీతికరంభవేత్ ॥

శనియొక్కసంబంధవీక్షణములవలన సేవకులతో కలహము ధాన్యనాశనము సమానమనుజునియొక్క నాశనముగలుగును.

ద్వితీయసప్తమములయందు రాహువున్నయెడల అపమృత్యుభయముగలుగును. దానికి సర్పదానమును దుర్గాజపమును రాహుప్రీతియగు దానమునుచేసినయెడల సౌఖ్యముగలుగును.

రాహుదశలోగురుభుక్తి మా 28 రో 24

శ్లో॥ రాహోరంతర్గతేజీవే స్వోచ్ఛకేంద్రత్రికోణగే
మిత్రస్థానేథనేలాభే శుభగ్రహయుతేక్షితే

ఉత్తమైస్సహసంవాసః స్త్రీపుత్రసుఖమేవచ
తీర్థస్నానంసాహసంచస్వర్ణరత్నాదిభూషణం
ఉద్యోగంవాహనంచైవధనలాభంవిశేషతః॥

యీగుర్వంతర్దశలో గురుడు ఉచ్ఛయందుగాని కేంద్రకోణములయందుగాని మిత్రస్థానమందుగాని ధనలాభస్థానములయందుగాని శుభగ్రహసంబంధవీక్షణములు గలిగియున్నయెడల ఉత్తమపురుషులతో సహవాసము స్త్రీపుత్రసౌఖ్యము తీర్థస్నానఫలము ఔదార్యసాహసములు స్వర్ణరత్నభూషణప్రాప్తి ఉద్యోగలాభము వాహనసౌఖ్యము విశేషధనలాభముగలుగును.

శ్లో॥ రాహోరంతర్గతే జీవే నీచేషష్ఠాష్టరిష్ఫగే
కుటుంబేకలహంచైవబంధుమిత్రవిరోధితా
ఋణవృద్ధిర్విశేషంచశుభమూలాద్ధనవ్యయం
క్వచిద్దుఃఖంక్వచిత్సౌఖ్యంపుణ్యాపాపఫలప్రదం॥

గురుడు నీచయందుగాని షష్ఠాష్టవ్యయములయందుగానియున్నయెడల కుటుంబకలహము బంధుమిత్రులతో విరోధము శుభకార్యములవలన ధనవ్యయము ఋణవృద్ధి కొంచెము దుఃఖము కొంచెముసౌఖ్యము పుణ్యాపాపమిశ్రమఫలము యివి గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే క్షితీశాత్కలహంతథా
ధనవ్యయంమనస్తాపంస్థాననాశమవాప్నుయాత్

శశినాసంయుతేదృష్టేవస్త్రాభరణలాభవాన్
శ్వేతాశ్వాదిమహాలాభఃమహారాజప్రసాదతః॥

రవియొక్క సంబంధవీక్షణములవలన రాజులతోకలహము ధనవ్యయము మనస్తాపము స్థానభ్రష్టత్వము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన వస్త్రాభరణలాభము మహారాజానుగ్రహమువల్లనుంచి శ్వేతాశ్వ లాభము యివిగలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే పైత్యవ్యాధికృతంతథా
ఉన్నతాత్పతనంచైవవ్రణశస్త్రాదిపీడనం
బుధేనసంయుతేదృష్టేవిద్యాభ్యాసాదిసంగ్రహః
విచిత్రగృహలాభశ్చవిష్ణుభక్తిపరాయణః

కుజునియొక్క సంబంధవీక్షణములవలన పిత్తవ్యాధి ఉన్నతప్రదేశమునుండి క్రిందపడుట వ్రణబాధ శస్త్రపీడ యివి గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన విద్యాభ్యాసము విచిత్రగృహలాభము విష్ణుభక్తి యివి గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే వస్త్రాభరణలాభవాన్
వాహనాందోళికప్రాప్తిః ఇష్టసిద్ధిర్భవిష్యతి
శనినాసంయుతేదృష్టే దాసీదాస ధనక్షయం
శత్రువృద్ధిర్మనస్తాపం దాయాది జనవిద్వరం॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన వస్త్రాభరణ

ప్రాప్తి వాహనము పల్లకిమొదలగువాని లాభము ఇష్టకార్యసఫలము యివిగలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన దాసదాసీజనములయొక్క నష్టము ధననష్టము శత్రువృద్ధి మనోవ్యాకులత బంధునష్టము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్ర కోణేవాతృతీయే లాభగేపివా
శుభగ్రహయుతేవాపివిత్తలాభముదీరయేత్
పుత్రోత్సవాది సంతోషం స్వప్రభోస్తుమహత్సుఖం
క్షేత్రధాన్యాభివృద్ధిశ్చ శివభక్తిర్భవిష్యతి॥

దశానాధునిలగాయతు గురుడు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుక్తుడై యున్నయెడల ధనలాభము పుత్రోత్సవము సంతోషము స్వప్రభువువల్లనుంచి సౌఖ్యము భూలాభము ధాన్యాభివృద్ధి శివభక్తి గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రే వా వ్యయేవా పాపసంయుతే
బుద్ధివైకల్యమాప్నోతి పుత్రదారాదిపీడనం
యత్నకార్యవినాశశ్చ సర్వత్రకలహంతథా
నృపక్రోధం ద్రవ్యనాశం విప్రాణాం కలహంతథా॥

దశానాధునిలగాయతు గురుడు షష్ఠాష్టమవ్యయములయందు పాపగ్రహయుక్తుడై యున్నయెడల బుద్ధిమాంద్యము కళత్రపీడ సంతానపీడ కార్యవిఘ్నము సకలజనులతో కలహ

ము రాజవిరోధము ధననాశనము బ్రాహ్మణవిరోధము గలుగును.

శ్లో॥ ద్వితీయద్యూననాథేనయుక్తే తద్భుక్తిమృత్యుదా
తద్దోషపరిహారార్థం శతరుద్రి జపంచరేత్
స్వర్ణదానం ప్రకుర్వీత అపమృత్యు నివారణం॥

ద్వితీయసప్తమ స్థానములయందు గురుడున్నయెడల యీగురుభుక్తియందు మరణభయము గలుగును. అట్టిదోషము పోవుటకై రుద్రజపమును స్వర్ణదానమును చేసినయెడల సౌఖ్యము గలుగును.

రాహుదశలో శని భుక్తి మా 34 రో 6

శ్లో॥ రాహోరంతర్గతే మందే స్వోచ్చలాభత్రికోణగే
షష్ఠేసహజభావస్థే శుభదృష్టియుతేక్షితే
అధికోద్యోగసన్మానం శూద్రమూలాద్ధనాగమం
ఆందోళికాది సౌఖ్యంచ దారాపుత్ర వివర్ధనం
కృషిగోభూమిపుత్రాదిభ్రాతృమాతృ సుఖంభవేత్॥

రాహుదశలో శన్యంతర్దశయందు శని లగ్నములగాయతు ఉచ్చయందుగాని కేంద్రకోణములయందుగాని లాభమందుగాని తృతీయషష్ఠమములయందుగాని శుభగ్రహయుక్తుడై యున్నయెడలను చూచినను గొప్పఉద్యోగము విశేషగౌరవము శూద్రమూలకముగా ధనలాభము ఆందోళికాది వాహనసౌఖ్యము దారాపుత్రవృద్ధి దేహారోగ్యము మనస్సంతో

షము యశోవృద్ధి వ్యవసాయాభివృద్ధి పశువృద్ధి భూలాభము సంతానలాభము భ్రాతృమాతృసౌఖ్యము యివిగలుగును.

శ్లో॥ రాహోరంతర్గతే మందే నీచేకేంద్రాష్టరిప్ఫగే
రోదనం మానభంగశ్చ వృక్షాత్పతనజంభయం
దుస్సంగ తిర్దుష్టకృత్యం పరయోషిత్పరిగ్రహః
పత్నీత్యాగః కుక్షిరోగో నేత్రరోగో జలాద్భయం॥

రాహువులోశని నీచయందుగాని కేంద్రమందుగాని అష్టమవ్యయములయందుగాని యున్నయెడల రోదనము మానభంగము వృక్షములమీదనుంచి పడుటవలన భయమున్ను దుస్సాంగత్యము దుష్టకార్యములు చేయుటయు పరస్త్రీసంభోగము భార్యావియోగము కుక్షిరోగము నేత్రరోగము జలగండము యివిగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే పితృవర్గవినాశనం
స్థాననాశం బంధుకోపం ధననాశం పదచ్యుతిం
శశినాసంయుతేదృష్టే మాతృవర్గవినాశనం
మనఃక్లేశం మానభంగం స్త్రీకోపం బంధువిగ్రహం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన పితృవర్గనాశనము స్థాననాశనము బంధువిరోధము ధనవ్యయము పదభ్రష్టత్వము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మాతృవర్గనాశనము మనోవ్యాకులత మానభంగము స్త్రీలతో విరోధము బంధువిరోధము యివిగలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే జ్ఞాతివర్గవినాశనం
సమానజనహానిస్స్యాత్ స్వస్యనాధస్యవిగ్రహం
బుధేనసంయుతేదృష్టే విద్యాలాభాద్ధనాగమం
సత్కథాశ్రవణంచైవతీర్థస్నానాదిజం ఫలం॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలనజ్ఞాతివర్గనాశనము సమానజనహాని దారాపుత్ర హానిగలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన విద్యవల్లనుంచి ధనలాభము సత్కాలక్షేపము తీర్థస్నానఫలము యివి గలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే పుత్రపీడాభవిష్యతి
గురుస్వామి విరోధత్వంధననాశం తథైవచ
శుక్రేణసంయుతేదృష్టే భూమిధాన్యవివృద్ధిదం
అశ్వాదివాహనప్రాప్తిః యత్నకార్యార్థసిద్ధిదం॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రపీడ గురు విరోధము ధననాశనము గలుగును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన భూలాభము ధాన్యవృద్ధి అశ్వాదివాహనప్రాప్తి యత్నకార్యసిద్ధి యివి గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణే వాతృతీయే లాభగేపివా
శుభగ్రహయుతేవాపిధనలాభంవినిర్దిశేత్
అవనీపతిసన్మానం గృహేకళ్యాణ సంభవం

దారాపుత్రాదిసౌఖ్యంచ దాసీదాసాది సంగ్రహం
గోమహిష్యాదివృద్ధిశ్చ నీలవస్త్రాది సంగ్రహం॥

దశానాధునిలగాయతు శని కేంద్రకోణములయందుగాని తృతీయలాభములందుగాని శుభగ్రహయుక్తుడైయున్నయెడల ధనలాభము రాజసన్మానము గృహమందు కళ్యాణము కళత్ర సౌఖ్యము పుత్రసౌఖ్యము దాసదాసీజనవృద్ధి పశువృద్ధి నల్లని వస్త్రములయొక్క సంపాదనయు యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవావ్యయేవాపాపసంయుతే
తద్భుక్తౌస్థాననాశంచ అపకీర్తిభయంతథా
స్వబంధుజనవైషమ్యం సమానజననాశనం
నీచసేవాతికలహం స్థానభ్రంశం పశుక్షయం
హృద్రోగం మానహానిస్స్యాద్విషాగ్నినృపపీడనం
ప్రమేహం క్షయగుల్మాది శూలాహృద్రోగికో భవేత్
కుభోజనం కుత్సితరాజసేవామనోవిచార స్వజనైశ్చకోపః॥

దశానాధునిలగాయతు శని షష్ఠాష్టమ వ్యయముల యందు పాపయుక్తుడైయున్నయెడల అట్టి భుక్తియందు స్థానభ్రష్టత్వము అపకీర్తి భయము బంధువిరోధము సమానజన నాశనము నీచసేవ కలహము స్థానభ్రష్టత్వము పశుహాని హృద్రోగము మానహాని విషమువల్లనుంచి అగ్ని వల్లనుంచి రాజులవల్లనుంచి భయము ప్రమేహవ్యాధి క్షయవ్యాధి గుల్మరోగము శూలవ్యాధి యివిగలుగును. భో

నసౌఖ్యము లేకపోవుట దుష్టప్రభువు దగ్గిర కొలువు యివి గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం విష్ణుసాహస్రికంజపేత్
ఛాగదానంప్రకుర్వీత శాంతిమాప్నోత్యసంశయః॥

ద్వితీయసప్తమ స్థానములయందు శనియున్నయెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషముపోవుటకై విష్ణుసహస్రజపమును మేకదానమును చేయవలెను. అందువలన శాంతి సౌఖ్యము కలుగును.

రాహుదశలో బుధభుక్తి మా 30 రో 18

శ్లో॥ రాహోరంతర్గతేసౌమ్యే కేంద్రలాభత్రికోణగే
వివాహాదిసుఖంయానం పుత్రలాభేధనాగమః
కుటుంబబంధుసౌఖ్యంచ వేశ్యాదిషుమహారతిః
అనాచారోతిడంబత్వం వ్యాపారేధనసంభవః
ఋణబాధాద్విముక్తిశ్చ జ్ఞాతిమూలాద్ధనాగమః

రాహుదశలో బుధభుక్తియందు బుధుడు కేంద్రకోణములయందున్నయెడల వివాహసౌఖ్యము వాహనసౌఖ్యము పుత్రలాభము . ధనలాభము కుటుంబసౌఖ్యము బంధుసౌఖ్యము వేశ్యాసంభోగము అనాచారము డాంబికము వ్యాపారమువలన ధనలాభము ఋణవిముక్తియు జ్ఞాతులవలన ధనలాభము మొదలగు మంచిఫలములు గలుగును.

శ్లో॥ రాహోరంతర్గతేసౌమ్యే నీచేషష్ఠాష్టరిష్ఫగే
జ్ఞాతివృద్ధిర్విశేషంచ వ్యాపారేణధనవ్యయం
కృషివాణిజ్యనాశంచ బంధునాశమథాపివా
పదభ్రష్టంమహాద్వేషం బంధుద్వేషంలభేన్నరః

రాహువులో బుధుడు నీచయందున్నను షష్ఠాష్టమ వ్యయములయందున్నను జ్ఞాతివృద్ధి విశేషముగాను వ్యాపారములయందు ధననష్టము వ్యవసాయనష్టము బంధునాశనము వర్తకనష్టము పదభ్రష్టత్వము మహాద్వేషము మొదలగు నష్టములు గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే సంతాపజ్వరసంభవం
స్థాననాశంనృపాద్భీతిః యుద్ధేశత్రుభయంతథా
శశినాసంయుతేదృష్టే మాతృసౌఖ్యంమహత్సుఖం
నటగాయకసంసర్గః యత్నకార్యార్థసిద్ధిదః॥

రవియొక్క సంబంధవీక్షణములవలన సంతాపజ్వరము స్థానభ్రష్టత్వము రాజభయము యుద్ధమందు శత్రుభయము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మాతృసౌఖ్యము విశేషసౌఖ్యము గణికాదులతో స్నేహము యత్నకార్యసిద్ధి గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే శస్త్రఘాతాదిపీడనం
ఉన్మాదచిత్తవైకల్యం స్వస్త్రీవ్యాధిభయంభవిష్యతి

13

గురుణాసంయుతేదృష్టే స్త్రీపుత్రాణాంచసౌఖ్యదం
అర్థసిద్ధిర్మహాసౌఖ్యం క్షేత్రగోధనవర్ధనం॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన ఆయుధములవల్లనుంచి దెబ్బతగులుటవలన భయమున్నూ ఉన్మాదము చిత్తచాంచల్యము భార్యకు మహావ్యాధిగలుగుట యివి గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే ధనధాన్యాభివృద్ధిదం
వాహనాంబరసంప్రాప్తిః బహుద్రవ్యాయతింతథా
శనినాసంయుతేదృష్టే దాసీదాసాదినాశనం
క్షేత్రధాన్యవినాశశ్చ సర్వత్రకలహంతథా

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన ధనధాన్యము వీట్లయొక్కవృద్ధి వస్త్రలాభము వాహనలాభము విశేషద్రవ్యలాభము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన దాసదాసజననాశనము భూనాశనము ధాన్యనాశనము సమస్తజనులతో కలహముగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా తృతీయేలాభగేపివా
శుభగ్రహయుతేవాపి తద్భుక్త్యాద్రవ్యలాభకృత్
స్త్రీపుత్రజ్ఞాతివృద్ధిశ్చ శత్రునాశంతథైవచ
పశుధాన్యవివృద్ధిశ్చ పుత్రవృద్ధిసుఖంభవేత్॥

దశానాథునిలగాయతు బుధుడు కేంద్రకోణములయం

దుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుతుడై యున్నయెడల యీబుధభుక్తియందు ద్రవ్యలాభము స్త్రీపుత్రజ్ఞాతివృద్ధి శత్రునష్టము పశులాభము ధాన్యలాభము పుత్రవృద్ధి సుఖము గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవా వ్యయేవాపాపసంయుతే
నీచగ్రహయుతేవాపి పాపచింతామనోవ్యథా
ఉద్యోగభంగమాలస్యం స్థాననాశం మహద్భయం
కాలమృత్యుభయంచైవ హింసాదారిద్రపీడనం॥

దశానాథునిలగాయతు బుధుడు షష్ఠాష్టమవ్యయములయందు పాపులతోగూడియున్నను నీచగ్రహములతోగూడియున్నను పాపకార్యచింతనము మనోవ్యాకులత ఉద్యోగభంగము మందబుద్ధి స్థానభ్రష్టత్వము విశేషభయము అకాలమృత్యుభయము హింస దరిద్రదోషము యివిగలుగును.

శ్లో॥ ద్వితీయద్యూనరాశిస్థే అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం విష్ణుసాహస్రకంజపేత్॥
శ్రీమూర్తిదానంకుర్వీత శాంతిమాప్నోత్యసంశయః॥

ద్వితీయసప్తమములయందు బుధుడున్నయెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై విష్ణుసహస్రనామమును జపించుటయు శ్రీమూర్తిప్రతిమాదానమును చేయుటయు గలుగుటవలన శాంతిసౌఖ్యము గలుగును.

రాహు మహాదశలో కేతుభుక్తి మా 12 రో 18

శ్లో॥ రాహోరంతర్గతే కేతౌలాభేకోణేచ సంస్థితే
తృతీయేషష్ఠగేవాపి స్వబంధుజనపూజ్యతాం
వాహనం భూమిలాభంచ గంధమాల్యాదిలేపనం
కృషిగో భూమిలాభంచ విద్యాబంధుసమాగమం॥

రాహువులో కేతువు లాభమందుగాని కోణములయందుగాని తృతీయషష్ఠలాభములయందుగాని వున్నయెడల బంధుపూజ్యత వాహనము భూలాభము సుగంధవస్తువులయొక్క లేపనము భూలాభము వ్యవసాయలాభము బంధుసమాగమము విద్యాలాభము గలుగును.

శ్లో॥ రాహోరంతర్గతే కేతౌరిష్ఫేరంధ్రేశసంస్థితే
ధనేచసప్తమస్థానే పాపగ్రహయుతేక్షితే
పుత్రమిత్రకళత్రాణాం నాశనం మహదాపదం
రాజ్ఞాచోరేణవావిత్తం హ్రియతే బంధునాశనం
విశేషరోగపీడాచ శిరోక్షి గుదపీడనం
ఉద్యోగభంగం చలనమకస్మాత్కలహంతథా

రాహువులో కేతుభుక్తియందు కేతువు అష్టమమందుగాని వ్యయమందుగాని ధనసప్తమస్థానములయందుగాని ఉండి పాపగ్రహములతో కలిసినను చూడబడినను సంతానవిచారము మిత్రనష్టము కళత్రపీడ గొప్పఆపత్తు రాజులవల్లనుంచిగాని దొంగలవల్లనుంచిగాని ధననాశనము బంధునష్టము వ్యాధియు శిరోరోగము నేత్రరోగము మూలవ్యాధి ఉద్యోగభంగము స్థానచలనము అకస్మాత్తుగా కలహము యివి గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే విషమజ్వరసంభవః
రాజపీడా స్థాననాశం బుద్ధివిభ్రమకారణం
శశినాసంయుతేదృష్టే మనస్తాపం భవిష్యతి
నీచానాం కలహంచైవ విధవాకలహంతథా॥

రవియొక్క సంబంధవీక్షణములవలన విషమజ్వరబాధ రాజులవలన భయము స్థానభ్రష్టత్వము బుద్ధిచాంచల్యము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మనోవ్యాకులత కలహము విధవస్త్రీతో కలహము యివిగలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే గృహిణ్యాఃక్షయసంభవః
అపస్మారజనత్కష్టం దాయాదిజనపీడనం
బుధేనసంయుతే దృష్టే మాతులాది వినాశనం
బాంధవాదివిరోధంచ మిత్రప్రభు విరోధకృత్॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన భార్యావియోగము అపస్మారవ్యాధి జనులవలన కష్టము జ్ఞాతివిరోధము గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన మేనమామలయొక్క నష్టము బంధువిరోధము మిత్రప్రభువిరోధము యివిగలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే పుత్రిదారాదిపీడనం
ధననాశం దేహపీడా బ్రాహ్మణాద్భయమాప్నుయాత్
శుక్రేణసంయుతేదృష్టే స్వస్త్రీవ్యాధిభయంతథా
స్త్రీమూలాత్కలహంచైవ నస్త్రనాశం ధనక్షయం

గురునియొక్క సంబంధవీక్షణములవలన ధననాశనము దారాపుత్రాదిపీడ దేహపీడ బ్రాహ్మణులవల్లనుంచి భయము గలుగును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన తనయొక్క భార్యవలనభయము స్త్రీలతోకలహముధనవ్యయముగలుగును

శ్లో॥ శనినాసంయుతేదృష్టే స్త్రీపుత్రాదివినాశనం
సమానజనకోపంచనీచసేవామహద్భయం॥

శనియొక్క సంబంధవీక్షణములవలన స్త్రీపుత్రనాశనము సమానజనునియొక్క కష్టము నీచసేవవిశేషభయముగలుగును.

శ్లో॥ ద్వితీయద్యూనరాశిస్థేఅపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థంనాగదానంచకారయేత్॥

ద్వితీయసప్తమములయందు కేతువున్నయెడల అపమృత్యుభయముగలుగును. అట్టిదోషము పోవుటకై నాగదానము నుచేసిన సౌఖ్యముగలుగును.

రాహుదశలోశుక్రభుక్తి మా 36

శ్లో॥ రాహోరంతర్గతేశుక్రే కేంద్రలాభత్రికోణగే
భూలాభఃపుత్రలాభశ్చగృహేకళ్యాణవైభవం

విశేషోద్యోగమాప్నోతితస్మాద్వాహనవైభవం
గోమహిష్యాదివృద్ధిశ్చధనధాన్యాభివర్ధనం॥

రాహుదశలో శుక్రభుక్తియందు శుక్రుడు కేంద్రమందుగాని కోణమందుగాని లాభమందుగాని బలముగానున్నయెడల గృహమందు శుభకార్యములు జరుగుటయు పుత్రలాభము ధనధాన్యాభివృద్ధియు భూలాభము పశులాభము గొప్పఉద్యోగప్రాప్తియుగలుగును.

శ్లో॥ రాహోరంతర్గతేశుక్రేనీచేషష్ఠాష్టరిప్ఫగే
అనారోగ్యమమర్యాదంనృపచోరాగ్నిపీడనం
ఉద్యోగభంగంక్లేశంచదారాపుత్రవినాశనం
ఋణవృద్ధిర్విశేషంచశత్రురోగవివర్ధనం

రాహువులో శుక్రుడు నీచయందుగాని లగ్నములగాయతుగాని రాహువు లగాయతుగాని షష్ఠాష్టవ్యయస్థానములయందున్నను యీశుక్రాంతర్దశలో అనారోగ్యము అమర్యాదయును రాజులవల్లను చోరులవల్లను అగ్నివల్లను బాధయు ఉద్యోగభంగము దుఃఖము కళత్రపుత్రవిచారము విశేషముగా శత్రువృద్ధి ఋణవృద్ధి రోగవృద్ధి గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టేస్త్రీమూలాద్ధననాశనం
స్వపరిభోస్తువిరోధశ్చసర్వత్రకలహంతథా
శశినాసంయుతేదృష్టేనిత్యంసూపాన్నభోజనం
మాతృవంశవివృద్ధిశ్చయుద్ధేశత్రువినాశనం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన స్త్రీమూలకముగా ధనవ్యయము తనప్రభువువలన విరోధము సమస్తజనులతోకలహము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన యెల్లపుడు సూపాన్నభోజనము మాతృవంశవృద్ధి యుద్ధమందుజయము గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే వాదశాస్త్రాదిచింతనం
మహాప్రభువిరోధశ్చ యత్నకార్యవినాశనం
బుధేనసంయుతేదృష్టే వేదశాస్త్రాదిచింతనం
అతీవసౌఖ్యంకళ్యాణంబంధూనాంహితకారకం॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన శాస్త్రవాదచింతన రాజవిరోధము యత్నకార్య నాశనము గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన వేదశాస్త్రాది విచారణ స్త్రీసౌఖ్యము కళ్యాణము బంధూపకారము యివి గలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే సుతజన్మోత్సవంతథా
గృహేకళ్యాణసంపత్తిః దేహారోగ్యంమహత్సుఖం
శనినాసంయుతేదృష్టే దాసదాసీవిరోధకృత్
మిత్రప్రభువిరోధశ్చ దేశాద్దేశాంతరంయయుః

గురునియొక్క సంబంధవీక్షణమువలన పుత్రోత్సవము గృహమందు శుభకార్యములు జరుగుటయు శరీరసౌఖ్యముమహా సుఖముగలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన దాసదాసీజనులతో విరోధము మిత్రవిరోధము అనేకదేశములను తిరుగుటగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాతృతీయేలాభగేపివా
శుభగ్రహయుతేవాపిఆరామక్షేత్రవృద్ధికం
ప్రియవస్తుషుసంప్రాప్తిః వారస్త్రీసంగమంతథా
స్వగృహేధాన్యవృద్ధిశ్చ హేమరత్నాదిసంగ్రహం॥

దశానాథుని లగాయతు శుక్రుడు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుతుడైయున్న యెడల తోటలు భూములు వీనియొక్క సంపాదన తనకుయిష్టవస్తువులభించుటయు జారకాంతాసంభోగము ధాన్యవృద్ధి బంగారమురత్నములు మొదలగువానిసంపాదన యివిగలుగును.

శ్లో॥ ద్వితీయద్యూననాథేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం దుర్గాదానంజపంచరేత్
పయస్వినీంచగాందద్యాత్సర్వారిష్టవినాశనం॥

ద్వితీయసప్తమములయందు శుక్రుడున్నయెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై దుర్గాప్రతిమదానమును జపమునుచేసి బాగుగా పాలనిచ్చుగోవును దానముచేసినయెడల అన్నిదోషములును నశించును.

రాహుదశలో రవిభుక్తి మా 10 రో 24

శ్లో॥ రాహోరంతర్గతేభానౌ కేంద్రలాభత్రికోణగే
దారాపుత్రాదిసౌఖ్యంచ రాజమూలాద్ధనాగమం

కరోతివిపులంరాజ్యం కీర్తిమాచంద్రతారకం
విద్యాలాభంనృపప్రీతిం వస్త్రవాహనభూషణం

రాహుమహాదశలో రవ్యంతర్దశయందు రవి కేంద్రకోణములయందుగానిలాభమందుగాని యున్నయెడల దారాపుత్రాది సౌఖ్యము రాజమూలకముగా ధనలాభము రాజానుగ్రహము వస్త్రవాహనాలంకారప్రాప్తియును గలుగును.

శ్లో॥ రాహోరంతర్గతేభానౌ నీచేరిష్ఫేచరంధ్రగే
రాహోశ్చపంచాష్టమేవా షష్ఠేవావ్యయగేపివా
ఉష్ణజ్వరాతిసంతాప శ్శిరోభ్రమణమేవచ
భయంజనవిరోధశ్చ నేత్రరోగంమహద్భయం
స్థానచ్యుతింప్రవాసంచ గురుపుత్రాదినాశనం
శత్రువృద్ధిర్విశేషంచ శత్రుమూలాద్ధనవ్యయం॥

రాహువులో రవి నీచయందుగాని లగ్నములగాయతుగాని దశానాధునిలగాయతుగాని షష్ఠాష్టవ్యయస్థానములయందున్నను ఉష్ణజ్వరమువలన సంతాపము శిరోభ్రమణ భయము జనవిరోధము నేత్రరోగము మహాభయము స్థానభ్రష్టత్వము పరదేశనివాసము గురునాశము పితృనాశము విశేషశత్రువృద్ధియు వారివలనధననష్టము గలుగును.

శ్లో॥ శశినాసంయుతేదృష్టే అన్నదానపరోభవేత్
సమానప్రభుసన్మానం వస్త్రాభరణవృద్ధిదం
కుజేనసంయుతేదృష్టే పరస్త్రీకలహంతథా
విషశస్త్రాగ్నిబాధాచ సహోదరవినాశనం॥

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన అన్నదానపరుడును సమానప్రభువుయొక్క అనుగ్రహము వస్త్రాభరణవృద్ధిగలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణములవలన యితరస్త్రీలతోకలహము విషమువల్లను శస్త్రమువల్లను అగ్నివల్లను బాధయున్నూ సోదరనష్టము గలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే హేమవస్త్రవిభూషణం
బంధూపకారంసతతం పశుధాన్యాదివృద్ధిదం
గురుణాసంయుతేదృష్టే వేదశాస్త్రాదిసంగ్రహం
యజ్ఞదీక్షాప్రసంగశ్చ గురుదేవద్విజార్చనం॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన బంగారము వస్త్రములు అలంకారములు బంధూపకారము పశువులు ధాన్యము మొదలగునవిగలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన వేదశాస్త్రాదిసంగ్రహము యజ్ఞదీక్ష ప్రసంగము గురుదేవద్విజులయొక్క పూజ యివిగలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే మణిమాణిక్యసంగ్రహః
అపూర్వవస్తుసంప్రాప్తిః మిత్రప్రభువశాత్సుఖం॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన మణులుమాణిక్యములు మొదలగువానియొక్క సంపాదన అపూర్వవస్తుసంపాదన మిత్రప్రభువువల్లనుంచి సౌఖ్యములుయివిగలుగును.

శ్లో॥ శనినాసంయుతేదృష్టే దాసీదాసాదిసంగ్రహః
క్షేత్రాద్ధపశునాశస్య నీచసేవాభవిష్యతి॥

శనియొక్క సంబంధవీక్షణములవలన దాసీదాసాది భూనాశనము పశునాశనము నీచసేవ యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా దుశ్చిక్యేలాభగేపివా
శుభగ్రహయుతేవాపి ధనలాభముదీరయేత్
మహారాజప్రసాదేన వాహనాదిలభేద్ధ్రువం
విద్యావినోదవిజయం కీర్తిలబ్ధంసుఖావహం
పితృవర్గవివృద్ధిశ్చ ప్రభావబలవర్ధనం
వస్త్రాద్యాయుధసంప్రాప్తిః అధికారాదిలబ్ధవాన్॥

దశానాధునిలగాయతు నవి కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహ యుక్తుడైయున్నయెడల ధనలాభము గలుగును. మహారాజానుగ్రహము వల్లనుంచి వాహనప్రాప్తి విద్యాకౌశల్యము విజయము కీర్తి సౌఖ్యము గలుగును. పితృవర్గవృద్ధి ప్రభావము బలము వస్త్రములు ఆయుధములు యివిగలుగుట అధికారప్రాప్తి మొదలగు-మంచిఫలములు గలుగును.

శ్లో॥ ద్వితీయద్యూనరాశిస్థే అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం సూర్యప్రార్ధనమాచరేత్
తిలపద్మప్రదానేన సర్వారిష్టవినాశనం

ద్వితీయసప్తమములయందు రవియున్నయెడల మృత్యు

భయముగలుగును. అట్టిదోషముపోవుటకై సూర్యప్రార్ధనయు తిలపద్మదానములను చేసినయెడల సర్వారిష్టములు హరించును.

రాహుదశలో చంద్రభుక్తి మా 18

శ్లో॥ రాహోరంతర్గతేచంద్రే స్వోచ్చకేంద్రత్రికోణగే
జలయానధనాప్తిశ్చ క్షేత్రవాహనసంభవః
కళత్రపుత్రసంపత్తిం రాజ్యశ్రీధనసంపదః
స్వకర్మనిరతంశాంతం దానధర్మపరాయణం॥

రాహువులో చంద్రుడు స్వోచ్చయందుగాని కేంద్రకోణములయందుగాని యున్నయెడల జలముమీాద ప్రయాణమువల్లనుంచి ధనలాభము క్షేత్రవృద్ధి వాహనసౌఖ్యము కళత్రసౌఖ్యము సంతానవృద్ధి రాజ్యలాభము స్వకులోచిత కర్మచేయుటయు శాంతము దానధర్మములు చేయుటయు మొదలగుశుభములు గలుగును.

శ్లో॥ రాహోరంతర్గతేచంద్రే నీచేషష్ఠాష్టరిఫగే
రాహోశ్చైవరంధ్రాష్టమేవా షష్ఠేవావ్యయగేపివా
కృషినాశంఋణగ్రస్తం వ్యాపారేణధనవ్యయం
దారాపుత్రాదిపీడాచ కృషిగోభూమినాశనం॥

రాహువులో చంద్రాంతర్దశయందు చంద్రుడు నీచయందుగాని లగ్నాదిగాని దశానాధుని లగాయతుగాని షష్ఠాష్ట వ్యయములయందున్నయెడల వ్యవసాయనష్టము ఋణవృద్ధి

వర్తకనష్టము దారాపుత్రులకు శరీరపీడ భూనాశనము పశునష్టము మొదలగునవి గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే నృపాన్నాశం భవిష్యతి
తాపజ్వరాగ్నిసంప్రాప్తిః స్థాననాశం మనోవ్యథా
కుజేనసంయుతేదృష్టే శస్త్రఘాతాదిపీడనం
సమానజనశోకశ్చ అపమృత్యుభయంతథా॥

రవియొక్క సంబంధవీక్షణములవలన రాజువలన భయము తాపజ్వరము అగ్నిభయము స్థానభ్రష్టత్వము మనోవ్యాకులత యివిగలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణములవలన శస్త్రములవల్లనుంచి దెబ్బతగులుటవలన బాధయున్ను సమానజనులయొక్క విచారము అపమృత్యుభయము గలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే విద్యాకీర్తిజయప్రదం
ప్రియవస్తుషులాభశ్చ యత్నకార్యసుసిద్ధిదం
గురుణాసంయుతేదృష్టే పుత్రస్త్రీభాగ్యసంపదః
గజగోవాజిలాభశ్చ వస్త్రాభరణ సంగ్రహం॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన విద్యకీర్తి జయము ప్రియవస్తులాభము యత్నకార్యసిద్ధి యివిగలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన మంచిగుణములుకల భార్యయు మంచికుమారులు భాగ్యము సంపదలు గలుగుటయు ఏనుగులు గుఱ్ఱములు ఆవులు విశేషముగా నుండు

టయు వస్త్రంబులు ఆభరణములు లభించుట మొదలగునవి గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే స్త్రీసౌఖ్యంబంధువైభవం
మిత్రప్రభువశాదిష్టం యత్నకార్యార్థసిద్ధిదం
శనినాసంయుతేదృష్టే గోమహిష్యాదినాశనం
ఇష్టప్రభువిరోధశ్చ నానామూలాద్ధనవ్యయం॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన స్త్రీసౌఖ్యము బంధుసౌఖ్యము మిత్రప్రభువుల్లనుంచి కార్యసిద్ధిగలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన పశునష్టము ఇష్టప్రభువుతో విరోధము ధనవ్యయము గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాతృతీయే లాభగేపివా
శుభగ్రహయుతేవాపి హేమవస్త్రాది సంగ్రహః
విచిత్రవస్త్రలాభశ్చ నానామూలాద్ధనాగమః

దశానాథునిలగాయతు చంద్రుడు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహములతో గూడియున్నయెడల బంగారము మంచివస్త్రములు మొదలగువాని సంపాదనయు చిత్రమైన వస్త్రములు అనేకవిధములుగా ధనసంపాదనయు గలుగును.

శ్లో॥ ద్వితీయ ద్యూననాథేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం మృత్యుంజయజపంచరేత్
వహ్నిదానం చకుర్వీత ఇష్టసిద్ధిర్భవిష్యతి॥

ద్వితీయసప్తమములయందు చంద్రుడున్నయెడల మృత్యుభయముగలుగును. అట్టిదోషము పోవుటకై మృత్యుంజయార్చనయు వహ్నిదానమును చేసినయెడల సౌఖ్యము గలుగును.

రాహుదశలో కుజభుక్తి మాం 12 రో [redacted] 18

శ్లో॥ రాహోరంతర్గతే భౌమే స్వోచ్చే లాభత్రికోణగే
షష్ఠస్థానే తృతీయేవా శుభగ్రహాయుతేక్షితే
రాజపూజ్యంసుతావాప్తి ర్విద్యావాహన భూషణం
భూలాభంధనలాభంచ రాజానుగ్రహకాంక్షయా
భోజనాంబరసౌఖ్యంచ కృషిమూలాద్ధనాగమం॥

రాహుదశలో కుజభుక్తియందు కుజుడు ఉచ్చయందుగాని లాభమందుగాని కోణములయందుగాని శుభగ్రహసంబంధవీక్షణములు గలిగినయెడల రాజపూజ్యతయు పుత్రసంతానలాభము విద్యాభివృద్ధి వాహనసౌఖ్యము అలంకారప్రాప్తి భోజనసౌఖ్యము వస్త్రలాభము వ్యవసాయమువలన ధనలాభము గలుగును.

శ్లో॥ రాహోరంతర్గతే భౌమే నీచేషష్ఠాష్టరిష్ఫగే
రాహోశ్చైవంచాష్టమేవా షష్ఠేవావ్యయగేపివా
గృహక్షేత్రవినాశంచ నృపచోరాగ్నిపీడనం
మనోవైకల్య మాప్నోతి భ్రాతృవర్గవినాశనం
శత్రువృద్ధిర్విశేషం చ రాజమూలాచ్చ బంధనం

స్ఫోటకక్షయపీడాచ శరీరే రోగపీడనం
కళత్రపుత్రపీడాచ కారాగృహనివేశనం॥

రాహువులో కుజుడు నీచయందుగాని లగ్నములగాయతుగాని దశానాధుని లగాయతుగాని షష్ఠాష్టవ్యయములయందు పాపసంబంధము గలిగియున్నయెడల గృహక్షేత్రనాశనము అగ్నివల్లను రాజులవల్లను భయము మనోవికలత్వము సోదరనష్టము స్ఫోటకక్షయబాధయున్న విశేషశరీరపీడయున్న శత్రుపీడయు రాజులవలన బంధనము కారాగృహప్రాప్తి కళత్రపుత్రవిచారము మొదలగు చెడుఫలములు కుజాంతర్దశలో గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే తాపజ్వర భయంతథా
యుద్ధేశత్రుభయంచైవ సమానజననాశనం
శశినాసంయుతేదృష్టే మహాప్రభువశాత్సుఖం
కళ్యాణాదిశుభప్రాప్తిః క్షేత్రవృద్ధిర్భవిష్యతి॥

రవియొక్క సంబంధవీక్షణములవలన తాపజ్వరబాధ యుద్ధమందు శత్రుభయము సమానజననాశము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన గొప్పరాజులవల్లనుంచి సౌఖ్యము కళ్యాణాదిశుభములు భూసంపాదన గలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే మాతులాదివినాశనం
వ్యవహారేచభయంచైవ బంధూనాంచ ప్రియంతథా

గురుణాసంయుతేదృష్టే పుత్రనాశం ధనక్షయం
నిస్సత్వం కాంతిహీనశ్చ సర్వకార్య వినాశనం॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన మేనమామలు నశించుట వ్యవహారనష్టము బంధుప్రియము గలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రనాశనము ధననాశనము నిస్సత్తువ కాంతిహీనము సర్వకార్యనాశనము గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే అశ్వాందోళాదిలబ్ధవాన్
పుత్రదారాదిసౌఖ్యంచ గృహేకళ్యాణమేవచ
శనినాసంయుతేదృష్టే పశుక్షేత్రవినాశనం
సమానజననాశశ్చ చతుష్పాజ్జీవనాశనం॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన అశ్వములు వాహనములు పల్లకీమొదలగువాని సంపాదన పుత్రసౌఖ్యము కళత్రసౌఖ్యము గృహమందు కళ్యాణవైభవము గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన పశువులు భూమి మొదలగువాని నాశనము సమానమనుజునియొక్క నాశనము గలుగును.

శ్లో॥ [illegible]శాత్కేంద్రత్రికోణేవాదుశ్చిక్యేలాభగేపివా
[illegible]వృద్ధిర్ధాన్యవృద్ధిరశ్వాద్యారోహణంతథా
పుత్రీపుత్రవివృద్ధిశ్చ చతుష్పాజ్జీవలాభకృత్
సువస్త్రాభరణసంప్రాప్తి స్సుకీర్తివిజయంతథా॥

దశానాధునిలగాయతు కుజుడు కేంద్రకోణములయందుగాని తృతీయమందుగాని యున్నయెడల పశువృద్ధి ధాన్యవృద్ధి గుర్రములనెక్కి సంచరించుట స్త్రీపుత్రసంతానవృద్ధి పశులాభము యివిగలుగును.

శ్లో॥ ద్వితీయద్యూనరాశిస్థే అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం సుబ్రహ్మణ్యంచ పూజయేత్
నాగదానం ప్రకుర్వీత సర్వారిష్టవినాశనం॥

ద్వితీయసప్తమములయందు కుజుడున్నయెడల మృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై సుబ్రహ్మణ్యపూజయు నాగప్రతిమాదానమును చేసినయెడల సౌఖ్యము గలుగును.

గురుమహాదశలో గురుభుక్తి మా 25 రో 18

శ్లో॥ జీవస్యాంతర్గతే జీవే కేంద్ర లాభత్రికోణగే
స్వోచ్చేద్వితీయరాశిస్థే శుభగ్రహాయుతేక్షితే
రాజ్యలాభం మనోత్సాహం వస్త్రవాహనభూషణం
విదేశయానాదర్థాప్తిం యశోవిద్యాజయంసుఖం
దారాపుత్రాది సౌఖ్యంచ రాజసన్మానవైభవం॥

గురుమహాదశలో గురుభుక్తియందు గురుడు కేంద్రకోణములయందుగాని లాభమందుగాని ఉచ్చయందుగాని ద్వితీయమందుగాని శుభగ్రహయుక్తుడై యున్నయెడల రాజ్యలాభము మహోత్సవము వస్త్రములు వాహనములు అలంకార

ములు మొదలగువాని సంపాదనయు విదేశగమనమువలన ధన సంపాదనయు యశోవృద్ధి విద్యయందు జయము సౌఖ్యము దారాపుత్రాదిసౌఖ్యము రాజసన్మానము గలుగును.

శ్లో॥ గురోరంతర్గతే జీవే నీచే షష్ఠాష్టరిప్ఫగే
కరోతిదుఃఖబాహుళ్యం రాజ్ఞాంహృతధనంతథా
ఉద్యోగభంగం దుఃఖంచ ధనధాన్య వినాశనం
కుటుంబకలహంచైవ దారాపుత్రాదిపీడనం॥

గురుదశలో గురుభుక్తియందు గురుడు నీచయందుగాని షష్ఠాష్టవ్యయములయందుగాని దుర్బలుడై యున్నయెడల విశేషదుఃఖము రాజులవలన ధననష్టము ఉద్యోగభంగము ధనధాన్యనాశనము కుటుంబకలహము దారాపుత్రాదులకు శరీరపీడ యున్న గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే రాజవిద్వేషమేవచ
కలహోయాసదుఃఖంచ స్థాననాశం తథైవచ
చంద్రేణసంయుతేదృష్టే గజాశ్వాంబరలబ్ధయః
మాతృవంశవివృద్ధిశ్చ ఇష్టప్రభువశాత్సుఖం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన రాజవిరోధము కలహము ఆయాసము స్థాననాశనము గలుగును. చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన యేనుగులు గుర్రములు మంచివస్త్రములు మాతృవంశవృద్ధి ఇష్టప్రభువువల్ల సుంచి సౌఖ్యము గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే శత్రువృద్ధిర్ధనక్షయః
యుద్ధేప్యపజయశ్చైవ జ్ఞాతీనాం కలహస్తథా
బుధేనసంయుతేదృష్టే విద్యాభ్యాసాది సంగ్రహః
బంధూనాముపకారశ్చ యత్నకార్యార్థసిద్ధిదః॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన శత్రువృద్ధి ధనక్షయము యుద్ధమందు అపజయము జ్ఞాతులతో విరోధము గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన విద్యాభ్యాసము బంధూపకారము యత్నకార్యసఫలము గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే దారాపుత్రాది సౌఖ్యదం
మణివస్త్రాదిలాభశ్చ గృహేకళ్యాణ శోభనం
శనినాసంయుతేదృష్టే నానామూలాద్ధనవ్యయః
స్వభృత్యకలహశ్చైవ గురుపుత్రాదినాశనం॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన కళత్రసౌఖ్యము పుత్రసౌఖ్యము మణివస్త్రాదిలాభము గృహమందు కళ్యాణవైభవము గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన అనేకవిధములుగా ధననాశనము సేవకులతో విరోధము గురుపుత్రాదినాశనము గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా అపమృత్యుర్భయంతథా
సువర్ణప్రతిమాదానం కుర్యాచ్ఛాంతిమవాప్నుయాత్॥

ద్వితీయసప్తమములయందు గురుడున్నయెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై శ్రీరుద్రజపమును సువర్ణప్రతిమాదానమును చేయవలెను.

గురుదశలో శనిభుక్తి మా 30 రో 12

శ్లో॥ జీవస్యాంతర్గతే మందే లగ్నాత్కేంద్ర త్రికోణగే
తృతీయే లాభగేవాపి ఉచ్చరాశిస్థితేపివా
తద్భుక్తౌ కార్యసిద్ధిశ్చ మహారాజాశ్రయస్తథా
కృషిపశ్వాదివృద్ధిశ్చ క్షేత్రధాన్యాది సంగ్రహః
నీలవస్త్రానిలాభశ్చ శూద్రప్రభువ శాత్సుఖం
పుత్రబంధువివృద్ధిశ్చ వాహనాది సులబ్ధకృత్
భుక్తంతేస్థానచలనం స్వజనేకలహస్తదా
ఏవంఫలం పంచమాసాత్పరం సౌఖ్యకరంశుభం
స్త్రీసౌఖ్యం విజయశ్చైవ యత్నకార్యాణి సిద్ధిదః॥

గురుదశలో శని భుక్తియందు శనిలగ్నములగాయతు కేంద్రత్రికోణములయందుగాని తృతీయ లాభములయందుగాని ఉచ్చయందుగానియున్నయెడల కార్యానుకూలము భూలాభము మహారాజానుగ్రహము, వ్యవసాయలాభము పశువృద్ధి ధాన్యలాభము నల్లనివస్తుసంపాదన శూద్రప్రభువుల్లనుంచి సౌఖ్యము పుత్రలాభము బంధులాభము వాహనసౌఖ్యము గలుగును. యీభుక్తియొక్క అంత్యమందు స్థానచలనము స్వజనవిరోధ

ము అయిదుమాసములవరకు గలుగును. తర్వాత సౌఖ్యము శుభము స్త్రీసౌఖ్యము విజయము యత్నకార్య సిద్ధి గలుగును.

శ్లో॥ లగ్నషష్ఠాష్ట మేవాపివ్యయేవా నీచరాశిగే
స్వస్త్రీవియోగం కలహం సుతబంధువినాశనం
ధాన్యాధిపశునాశశ్చ సర్వత్రకలహస్తథా
స్వప్రభోస్త్వపమృత్యుశ్చ శూద్రస్త్రీకలహస్తథా
దుష్కీర్తిమానభంగంచ నీచసేవాభవిష్యతి
వాహనాదివినాశశ్చ అర్థనాశస్తథైవచ॥

లగ్నషష్ఠాష్టవ్యయములయందుగాని నీచయందుగాని శనియున్నయెడల భార్యావియోగము కలహము పుత్రనాశనము బంధునాశనము ధాన్యనాశనము పశునాశనము సకలజనులతో కలహము తనయొక్క ప్రభువువల్లనుంచి మరణభయము శూద్రస్త్రీతో కలహము దుష్కీర్తి మానభంగము నీచసేవ వాహననష్టము ధనవ్యయము యివిగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే శిరోరోగస్తథైవచ
అధికార వినాశశ్చ స్వనృపాద్ధననాశనం
శశినాసంయుతేదృష్టే వాతరోగాదిపీడనం
మాతృవంశవినాశశ్చ పుత్రనాశస్తథైవచ॥

రవియొక్క సంబంధవీక్షణములవలన శిరోరోగము ఉద్యోగభంగము రాజులవల్లనుంచి ధనవ్యయము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన వాతరోగ

ము మొదలగువానివలన బాధయు తల్లియొక్క వంశమునకు నష్టము పుత్రమరణము గలుగును.

శ్లో॥ కుజేనసంయుతే దృష్టే యాత్రాయాంయుద్ధమాప్నుయాత్
బుధేనసంయుతే దృష్టే ఇష్టమిత్రసమాగమః
ఆలేఖ్యగృహవాసశ్చ గాయకాది సమాగమః

కుజునియొక్క సంబంధవీక్షణములవలన యాత్రయందు యుద్ధము గలుగుట యివిగలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన ఇష్టబంధువులు స్నేహితులు మొదలగువారి దర్శనము చిత్రములు వ్రాయబడిన గృహమందు వాసస్థానము గాయకాదిసమాగమము యివిగలుగును.

శ్లో॥ గురుణాసంయుతే దృష్టే పుత్రశోకోభవిష్యతి
దేహాయాసోస్థాననాశః మతిభ్రంశస్తథైవచ
శుక్రేణసంయుతే దృష్టే స్త్రీసౌఖ్యం యాగలాభకృత్
మహారాజాశ్రయప్రాప్తిః ఇష్టసిద్ధిర్భవిష్యతి॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రశోకము శరీరాయాసము స్థానభ్రష్టత్వము మతిభ్రమణము గలుగును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన స్త్రీసౌఖ్యము యాగాదిక్రతులాభము రాజసన్మానము ఇష్టకార్యసిద్ధి గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాదుశ్చిక్యేలాభగేపివా
శుభగ్రహయుతేవాపి ధనలాభము దీరశేత్

స్వస్త్రీసౌఖ్యం సుతప్రాప్తిః హేమవస్త్రాదిలాభకృత్
శూద్రప్రభువశాత్సౌఖ్యంయుద్ధేశత్రువినాశనం॥

దశానాథునిలగాయతు శని కేంద్రకోణములయందు గాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుతుడైయున్నయెడల ధనలాభము కళత్రసౌఖ్యము సంతానప్రాప్తి బంగారము వస్త్రములు మొదలగు వానిసంపాదన శూద్రప్రభువులవలనఁజేసి సౌఖ్యము యుద్ధమందు శత్రునాశనము యివి గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రే వావ్యయేవా పాపసంయుతే
నీచారికలహాశ్చైవ బంధుపీడాతథైవచ
స్త్రీపుత్రకలహాశ్చైవ నృపమూలాద్ధనవ్యయః॥

దశానాథుని లగాయతు శని షష్ఠాష్టవ్యయములయందు పాపసంబంధము గలిగియున్నయెడల నీచులతోను శత్రువులతోను కలహము బంధుపీడ స్త్రీలతోను పుత్రులతోను కలహము రాజులవల్లనుంచి భయము కార్యనాశనము అనేకవిధములగా ధనవ్యయము గలుగును.

శ్లో॥ ద్వితీయద్యూనరాశిస్థే అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం దానంకృష్ణమృగంతథా.
మృత్యుసూక్తంపఠేద్యస్తు అపమృత్యు నివారణం॥

ద్వితీయసప్తమములయందు శనియున్నయెడల మృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై నల్లనిమృగదా

సమును మృత్యుస్నానపతనము చేసినయెడల ఆరోగ్యము గలుగును.

గురుదశలో బుధభుక్తి మా 27 రో 6

శ్లో॥ గురోరంతర్గతే సౌమ్యే స్వోచ్చ కేంద్రత్రికోణగే
కుసుమశయనవస్త్రాలంకృతిః క్షేత్రలాభః
స్వజనసుఖముదారం గేహకళ్యాణవృద్ధిః
వివిధకుశలవిద్యా వైభవంవాగ్విలాసో
గణితకృషిఫలాప్తిర్వైశ్య విత్తాప్తిభోగః
బహుపరిజనయోగో వాహనం గౌరవానాం॥

గురుమహాదశలో బుధుడు ఉచ్చయందుగాని కేంద్రకోణములయందుగాని బలముగానున్నయెడల కుసుమశయనము వస్త్రాలంకారము. భూలాభము కుటుంబసౌఖ్యము ఔదార్యము కుటుంబమందు శుభకార్యవృద్ధి సమస్తవిద్యలయందు నేర్పరితనము గణితమువల్లను వ్యవసాయమువల్లను ధనలాభము వైశ్యులయొక్క ధనమువలన భోగము అనేకమంది జనులతో స్నేహము వాహనము గౌరవము గలుగును.

శ్లో॥ గురోరంతర్గతే సౌమ్యే నీచేషష్ఠాష్టరిప్ఫగే
గురోస్తస్థ్యవాషష్ఠేవా నీచేవాష్టమసంస్థితే
ఉత్సాహభంగంగోభూమి హిరణ్యాంబరనాశనం
స్థానచ్యుతింమహాద్వేషం విద్యానాశంలభేత్సదా
కృషివాణిజ్యనాశంచ బంధునాశమథాపి వా
స్వబంధుమరణంక్లేశం భృత్యస్త్రీపుత్రపీడనం॥

బుధుడు లగ్నములగాయతుగాని గురునిలగాయతుగాని షష్ఠాష్టమ వ్యయములయందుగాని నీచయందుగాని వున్నయెడల ఉత్సాహభంగము పశునాశనము భూనాశనము సువర్ణములు వస్త్రములు వీటియొక్క నాశనము స్థానచలనముగొప్ప వైరము విద్యానాశనము వ్యవసాయము వర్తకము బంధువులు వీర్లనాశనము ముఖ్యబంధువులయొక్క మరణము దుఃఖము సేవకులు స్త్రీలు పుత్రులు వీరియొక్కనాశనమును గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే బంధుసన్మానమేవచ
దేశాంతరాదిగమనం శిరోరోగం మహద్భయం
చంద్రేణసంయుతేదృష్టే మనోల్లాసంమహాత్సుఖం
వస్త్రాభరణసంప్రాప్తి ర్యత్నకార్యార్థసిద్ధిదః
కుజేనసంయుతేదృష్టే వస్త్రబాధాభవిష్యతి
యుద్ధేష్వపజయశ్చైవ కుత్సితాన్నాదిభోజనం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన బంధువుల వలన గౌరవము దేశాంతరమునకు పోవుట శిరోరోగము గొప్ప భయము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మనోల్లాసము విశేషసౌఖ్యము వస్త్రాభరణసంప్రాప్తి యత్నకార్యసిద్ధిగలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణములవలన శస్త్రబాధ యుద్ధమందు అపజయము భోజనసౌఖ్యములేకపోవుటగలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే వేదశాస్త్రాదిచింతనం
యజ్ఞదీక్షాపరిసంగశ్చ శివకేశవచింతనం
శుక్రేణసంయుతేదృష్టే కావ్యాలంకారసంగ్రహః
వాహనాదివివృద్ధిశ్చ వారస్త్రీసంగమస్తథా॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన వేదశాస్త్రాది పఠనము యజ్ఞదీక్ష శివకేశవులయొక్క స్మరణయునివిగలుగును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన కావ్యాలంకారపఠనము వాహనసౌఖ్యము వారస్త్రీసంగమునుగలుగును.

శ్లో॥ శనినాసంయుతేదృష్టే పశుదాసవినాశనం
క్షేత్రధాన్య వినాశశ్చ యత్నకార్యవినాశనం

శనియొక్క సంబంధవీక్షణముల వలన పశువులు సేవకులు వీనియొక్కనాశనము భూమి ధాన్యము వీనినాశనము కార్యభంగము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాతృతీయేలాభగేపివా
శుభగ్రహాయుతేవాపివిత్తలాభముదీరయేత్
సర్వకార్యసుసిద్ధిస్స్యాద్బాంధవానాంప్రియంతథా
దారాపుత్రాదిసౌఖ్యంచకృషివృద్ధిర్భవిష్యతి॥

దశానాధుని లగాయతుబుధుడు కేంద్రకోణములయందు గాని తృతీయలాభముల యందుగాని శుభగ్రహయుక్తుడైయున్నయెడల ధనలాభము సర్వకార్యసిద్ధి బంధుప్రియము దారాపుత్రసౌఖ్యము వ్యవసాయవృద్ధి గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థంమకరందానముచ్యతే॥

ద్వితీయసప్తమస్థానములయందు బుధుడున్నయెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై మొసలిదానమును చేయవలెను.

గురుదశలో కేతుభుక్తి మా 11 రో 6

శ్లో॥ గురోరంతర్గతేకేతౌషష్ఠలాభతృతీయగే
కృషిగోభూమిలాభంచవిద్యాబంధుసమాగమం
భోజనాంబరసౌఖ్యంచస్వబంధుజనపూజ్యతాం
దారాపుత్రాదిసౌఖ్యంచపుణ్యకర్మవివర్ధనం॥

గురుమహాదశలో కేతువు తృతీయలాభములయందు గాని షష్ఠమమందుగాని వున్నయెడల వ్యవసాయము పశువులు భూమి విద్య బంధువులు వీనియొక్క సౌఖ్యము భోజనసౌఖ్యము వస్త్రసౌఖ్యము తనయొక్క బంధువులవలన పూజ్యతకళత్రసౌఖ్యము పుత్రసౌఖ్యము పుణ్యకర్మలుచేయుట యివి గలుగును.

శ్లో॥ గురోరంతర్గతేకేతౌవ్యయేవాష్టమసంస్థితే
స్థానచ్యుతింప్రవాసంచరాజపీడాక్షినాశనం
గురోర్విపత్తందుఃఖంచశుభకర్మవినాశనం
ఋణవృద్ధిర్విశేషంచధర్మమూలాద్ధనవ్యయం

గురునిలో కేతువు అష్టమమందుగాని వ్యయస్థానమం

దుగాని యున్న యెడల యీభుక్తియందు స్థానభ్రష్టత్వము పర దేశనివాసము రాజులవలన బాధ నేత్రరోగము గురునివలన ఆపత్తు, పుణ్యకార్యవిఘ్నము ధర్మమూలకముగా ధనవ్యయము ఋణవృద్ధి గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టేనానామూలాద్ధనవ్యయం
శిరోరోగంచకురుతేపితృవర్గవినాశనం॥
శశినాసంయుతేదృష్టేమాతృకష్టంమతిభ్రమం
స్వస్థాననాశనంచైవఅపమృత్యుభయంతథా॥

రవియొక్క సంబంధవీక్షణములవలన అనేకవిధములుగా ధననష్టము శిరోరోగము పితృవర్గనాశనము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మాతృకష్టము మతిచాంచల్యము స్థానభ్రష్టత్వము అపమృత్యుభయము గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టేయుద్ధేశస్త్రాద్భయంతథా
కలహంమానహానిశ్చదాయాదైజనవిగ్రహం
బుధేనసంయుతేదృష్టేబంధువృద్ధిర్భవిష్యతి
వ్యవహారేజయశ్చైవక్రయవిక్రయకౌశలం॥

కుజునియొక్క సంబంధవీక్షణములవల్లన యుద్ధమందు శస్త్రభయము కలహము మానహాని దాయాదులతో విరోధ

బుధునియొక్క సంబంధవీక్షణములవలన బంధువృద్ధివ్యవహారమందు జయము క్రయవిక్రయకౌశలము గలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టేగురుపీడాభవిష్యతి
మతిభ్రంశందేహబాధాపుత్రపీడాభవిష్యతి॥
శుక్రేణసంయుతేదృష్టేస్త్రీమూలాత్కలహస్తథా
వాహనాదివినాశశ్చగాయకాదిసమాగమః॥
శనినాసంయుతేదృష్టే అతిసారాదిరోగజం
సమానజననాశశ్చఆప్తబంధువినాశనం॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన స్త్రీమూలకముగా కలహము వాహననాశనము వేశ్యాసంగమముగలుగును

శనియొక్క సంబంధవీక్షణములవలన అతిసారరోగము సమానజననాశనము ఇష్టబంధునాశనమును గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాతృతీయేలాభగేపివా
శుభగ్రహయుతేవాపిఉచ్ఛరాశిసమన్వితే
యత్నకార్యనుసిద్ధిస్స్యాత్ స్వప్రభోస్తుమహత్సుఖం
పుత్రీపుత్రవివాహశ్చగృహేచధనవృద్ధిదః॥

దశానాథుని లగాయతు కేతువు తృతీయలాభముల యందుగాని శుభగ్రహయుతుడై యున్న యెడలగాని ఉచ్ఛయందుండినగాని కార్యసిద్ధి తన ప్రభువులవలన సౌఖ్యము పుత్రుల యొక్కయు పుత్రికలయొక్కయు వివాహములు గృహమందు ధనవృద్ధియుగలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవా వ్యయేవా పాపసంయుతే
పుత్రమిత్రవినాశశ్చస్థాననాశంనృపాద్భయం
విధవాకలహశ్చైవనీచస్త్రీసంగమంతథా॥

యీకేతువు షష్ఠాష్టమవ్యయస్థానములయందున్న యెడల పాపసంబంధములు గలిగినను పుత్రనాశనము మిత్రనాశనము స్థానభ్రష్టత్వము రాజులవలన భయము విధవాకలహము నీచస్త్రీసంగమము యివిగలుగును.

శ్లో॥ ద్వితీయద్యూనరాశిస్థే అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం శివలింగార్చనంతథా
మేషదానంప్రకుర్వీత శాంతిమాప్నోత్యసంశయః॥

ద్వితీయ సప్తమస్థానములయందు కేతువున్న యెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై శివలింగార్చనయు మేకదానమును చేసిన సౌఖ్యము గలుగును.

గురుదశలో శుక్రభు[illegible] 32.

శ్లో॥ గురోరంతర్గతే శుక్రే స్వోచ్చేకేంద్రత్రికోణగే
ద్వితీయే లాభరాశిస్థే శుభగ్రహయుతేక్షితే
రాజ్యప్రాప్తిం రాజసన్మానం యానాంబర విభూషణం
భాగ్యోత్తరం మనోధైర్యం రాజద్వారాధిపత్యకం॥

గురుదశలో శుక్రుడు ఉచ్చయందుగాని కేంద్రకోణములయందుగాని ద్వితీయలాభములయందుగాని శుభగ్రహయుక్తుడై యున్న యెడల రాజ్యలాభము రాజసన్మానము వస్త్ర

వాహనాలంకారప్రాప్తి సంతోషము యశోవృద్ధి స్త్రీపుత్ర ధనసంపత్తు ఉత్తరఖండమందు భాగ్యము మనోధైర్యము రాజానుగ్రహమువలన మంచిఉద్యోగప్రాప్తి గలుగును.

శ్లో॥ గురోరంతర్గతే శుక్రే నీచేషష్ఠాష్టరిప్ఫగే
ఉద్యోగభంగం క్లేశంచ ధనధాన్యవినాశనం
భూమివాదం స్వబంధూనాం నాశనం స్వపదచ్యుతిం
దారాపుత్రాది పీడాచ ఋణరోగ వివర్ధనం॥

యీశుక్రుడు నీచయందుగాని షష్ఠాష్టవ్యయములయందుగాని దుర్బలముగా నున్నయెడల ఉద్యోగభంగము దుఃఖము ధనధాన్యనాశనము స్థానభ్రష్టత్వము కళత్రశరీరపీడ భూమికొరకు వివాదము బంధునష్టము పుత్రవిచారము రోగవృద్ధి ఋణవృద్ధియు గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే దుర్గారణ్య విచారణం
సర్వకార్యవినాశశ్చ వాహనాశ్వాదినాశనం
శశినాసంయుతేదృష్టే యుద్ధశత్రుభయంతథా
చోరాగ్ని విషభీతిశ్చ సమానజననాశనం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన పర్వతములయందు అరణ్యములయందు విచారమునుబొందుట సర్వకార్యనాశనము వాహనము అశ్వములు వీనియొక్క నాశనము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన వాహనలా

భము మణులు స్వర్ణము వస్త్రములు వీనియొక్క లాభము సను స్తకార్యానుకూలమును గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే యుద్ధేశతృభయంతథా
చోరాగ్ని విషభీతిశ్చ సమానజననాశనం
బుధేశాస్త్రప్రశంగాది యజ్ఞదీక్షాదిచింతనం
విచిత్రగృహలాభశ్చ బాంధవాది సమాగమం॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన యుద్ధమందు శతృభయమును చోరులవల్లనుంచిగాని అగ్నివల్లనుంచిగాని దొంగలవల్లనుంచిగాని భయము సమానమనుజునియొక్క నాశనము గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన శాస్త్రప్రసంగము యజ్ఞదీక్ష విచిత్రగృహలాభము బంధుసమాగమము యివిగలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే పురభూసుర చింతనం
అన్నదాన పరోనిత్యం సభాయాం పూజ్యతాభవేత్
శనినాసంయుతేదృష్టే చింతాస్థాన వినాశనం
సమానజననాశశ్చ చతుష్పాజ్జీవనాశనం॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన గ్రామబ్రాహ్మణశ్రేష్ఠులయొక్క విచారణయు నిత్యాన్నదానపరుడును సభాపూజ్యుడును అగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన విచారము స్థానభ్రష్టత్వము సమానజననాశనము పశునాశనము యివి గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాతృతీయే లాభగేపివా
శుభగ్రహయుతేవాపి ధనలాభము దీరయేత్
కళ్యాణ శుభసౌఖ్యాది వాహనం ధనవృద్ధిదం
అపూర్వవస్తుసంప్రాప్తిః తీర్థయాత్రాతథైవచ
పశుధాన్యాదివృద్ధిశ్చ క్షేత్రవృద్ధిశ్చజాయతే॥

దశానాధుని లగాయతు శుక్రుడు కేంద్రకోణముల యందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహసంబంధములు గలిగినయెడల ధనలాభము కళ్యాణము శుభములు సౌఖ్యము వాహనము ధనము అపూర్వవస్తువులు లభించుట తీర్థయాత్రలు సేవించుట పశువృద్ధి ధాన్యవృద్ధి క్షేత్రవృద్ధి యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠ రంధ్రేవావ్యయేవా పాపసంయుతే
క్షేత్రనాశం మానభంగం స్త్రీపుత్రాణాంతుపీడనం
యత్నకార్య వినాశశ్చ రక్తస్రావాదిపీడనం
ప్రాణహానిం ప్రకుర్వంతి చతుష్పాజ్జీవనాశనం॥

దశానాధునిలగాయతు శుక్రుడు షష్ఠాష్టవ్యయములయందు పాపసంబంధవీక్షణములు గలిగినయెడల భూనాశనము మానభంగము స్త్రీపుత్రపీడ కార్యనాశనము రక్తస్రావము బాధయు ప్రాణహాని పశునాశనమును గలుగును.

శ్లో॥ ద్వితీయద్యూనరాశిస్థే అపమృత్యు భయంతథా
లక్ష్మీనారాయణం దానంకుర్యాచ్ఛాంతిమవాప్నుయాత్

ద్వితీయసప్తమస్థానములయందు శుక్రుడున్నయెడల అపమృత్యుదోషము గలుగును. అట్టిదోషము పోవుటకై లక్ష్మీనారాయణ ప్రతిమాదానమును చేసినయెడల శాంతియు సౌఖ్యము గలుగును.

గురుదశలో రవిభుక్తి మా 9 రో 18.

శ్లో॥ జీవస్యాంతర్గతే భానోస్స్వోచ్చ కేంద్ర త్రికోణగే
లాభేవా శుభరాశిస్థే శుభగ్రహయుతేక్షితే
ధనాప్తిం రాజసన్మానం దారాపుత్ర నృపాత్ప్రియం
జయేదరీన్ ప్రయాసేన చిరాద్భోగ మవాప్నుయాత్॥

గురుదశలో రవి ఉచ్చయందుగాని కేంద్రకోణముల యందుగాని లాభమందుగాని యున్నను శుభమిత్రరాశియందున్నను శుభగ్రహములతో గలిసినను చూడబడినను ధనలాభము రాజసన్మానము దారాపుత్రాదులవల్లనుంచి ప్రేమయు కలుగును. ప్రయాసముచే శత్రువులను జయించును. చిరకాల భోగము గలుగును.

శ్లో॥ జీవస్యాంతర్గతే భానోనీచే షష్ఠాష్టరిప్ఫగే
రాజశత్రుభయం దుఃఖం ధనహానిఃపితుర్భయం
పితృజ్వరశ్శిరోరోగః నేత్రరోగ ప్రవర్ధనం
పరదేశేనివాసంచ స్థానభ్రంశమవాప్నుయాత్॥

గురుదశలో రవి నీచయందుగాని షష్ఠాష్టవ్యయముల యందుగాని ఉన్నయెడల రాజులవల్లను శత్రువులవల్లను భయ

మున్ను దుఃఖము ధనహాని పితృభయము పైత్యజ్వరము శిరోరోగము నేత్రరోగము పరదేశనివాసము స్థానభ్రష్టత్వము గలుగును.

శ్లో॥ శశినాసంయుతేదృష్టే అపూర్వోవస్తుసంగ్రహః
మనోల్లాసం మహత్సౌఖ్యం మిత్రప్రభువశాత్సుఖం
కుజేనసంయుతేదృష్టే శస్త్రఘాతాద్భయంతథా
సమానజననాశశ్చ విషూచీ గుల్మపీడనం॥

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన అపూర్వ వస్తులాభము మనోల్లాసము మిత్రప్రభువుల్లనుంచి సౌఖ్యమున్ను గలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణములవలన శస్త్రముయొక్క దెబ్బతగులుటవల్లనుంచి బాధయున్ను సమానమనుజుని యొక్క నాశనము విషూచియు గుల్మవ్యాధియు గలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే శాస్త్రాభ్యాసాది సంగ్రహః
బంధుప్రియోస్యాధికార ప్రాప్తిర్యాభాత్సుఖంభవేత్
గురుణాసంయుతేదృష్టే శైవపూజాదిచింతనం
సత్కథాశ్రవణంచైవ స్వవారేరాజదర్శనం॥

బుధునియొక్క సంబంధవీక్షణములు గలిగియున్నయెడల శాస్త్రాభ్యాసము బంధుసన్మానము ఉద్యోగప్రాప్తి రాజానుగ్రహము సౌఖ్యము గలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన యీశ్వరపూజ

సత్కథాకాలక్షేపము గురువారమందు రాజదర్శనమును గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే ముక్తాలాభోభవేద్ధ్రువం
హేమాభరణసంప్రాప్తిర్వాహనాది వివృద్ధిదః
శనినాసంయుతేదృష్టే అర్థనాశం మనోవ్యథా
స్వస్థాననాశనంచైవ అపమృత్యు భయంతథా॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన ముత్యముల హారలాభము బంగారము మొదలగు వస్తులాభము వాహనలాభము గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన ధననాశనము మనోవ్యాకులత స్థానభ్రష్టత్వము అపమృత్యుభయము గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్ర కోణేవాతృతీయే లాభగేపివా
ధననాశంమనోదుఃఖం బంధుద్వేషం మనోరుజం
కుక్షిరోగం భూమినాశం విరుద్ధం బంధుభిస్సహ
ఉత్సాహో బంధుకళ్యాణం భుక్త్యంతేశుభదం భవేత్॥

దశానాథునిలగాయతు రవి కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని యున్నయెడల ధననాశనము మనోదుఃఖము బంధువిరోధము మనోవ్యాధి కుక్షిరోగము భూనాశనమును భుక్త్యంతమందు ఉత్సాహము బంధుకళ్యాణము శుభప్రదములు గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవావ్యయేవా పాపసంయుతే
అతికష్టంస్థానహాని స్వమానజననాశనం
స్వపుత్రకలహాశ్చైవ కార్యనాశం మనోవ్యథా
పితుఃపిత్రసమానశ్చ మరణం నాత్రసంశయః
వాహనాదివినాశశ్చ స్వభృత్య కలహాస్తదా॥

దశానాథునిలగాయతు రవి షష్టాష్టవ్యయములయందు పాపయుక్తుడైయున్నయెడల విశేషకష్టము స్థాననాశనము సమానజనునియొక్క నష్టము తనకుమారునితో కలహము కార్యభంగము మనోవ్యాకులత తండ్రిగాని తండ్రితో సమానమనుజునియొక్కగాని మరణము వాహననష్టము సేవకులతో కలహమున్నూ గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం భాస్కరప్రార్థనం చరేత్
ఛాగదానం ప్రకుర్వీతహ్యాయురారోగ్యవర్ధనం॥

ద్వితీయసప్తమస్థానములయందు రవియున్నయెడల అపమృత్యుభయము గలుగును. దాని నివృత్తికై సూర్యనారాయణ ప్రార్థనయు మేకదానమును చేసినయెడల ఆయురారోగ్యాభివృద్ధిగలుగును.

గురుదశలో చంద్రభుక్తి మా. 16

శ్లో॥ జీవస్యాంతర్గతేచంద్రేస్వోచ్చే కేంద్రత్రికోణగే
సురతంచోత్తమస్త్రీషు సువస్త్రంచసుభోజనం
వ్యాపారేధనలాభంచ స్త్రీప్రజావృద్ధిమేవచ
ఆరోగ్యంధనసంపత్తి ర్భూషణంవాహనంతథా॥
మాతృసౌఖ్యంమనస్సౌఖ్యం దారాపుత్రాభివర్ధనం॥

గురుమహాదశలో చంద్రాంతర్దశయందు చంద్రుడు ఉచ్చయందుగాని కేంద్రకోణములయందుగాని బలముగా నున్నయెడల ఉత్తమస్త్రీలతో భోగము మంచివస్త్రానుభవము భోజనసౌఖ్యము వ్యాపారమువలన ధనలాభము స్త్రీసంతాన వృద్ధియు శరీరారోగ్యము ధనవృద్ధి వాహనసౌఖ్యము అలంకారప్రాప్తి మాతృసౌఖ్యము మనస్సంతోషము దారాపుత్రులయొక్క అభివృద్ధి యివిగలుగును.

శ్లో॥ జీవస్యాంతర్గతేచంద్రే నీచేషష్ఠాష్టరిఫ్ఫగే
కృషిభంగోధాన్యహానిర్మాతృ నష్టంధనవ్యయం
త్వగ్దోషోరోగసంప్రాప్తి ర్విషచోరభయంతథా
పుత్రమిత్రార్థహానిశ్చ భార్యాబంధువిరోధితా॥

ఈచంద్రుడు నీచయందుగాని షష్ఠాష్టవ్యయములయందుగాని బలహీనుడై యున్నయెడల వ్యవసాయనష్టము ధాన్యనష్టము మాతృకష్టము ధనవ్యయము చర్మవ్యాధి విషమువల్లను దొంగలవల్లను భయము పుత్రనష్టము మిత్రనష్టము భార్యాబంధువులతో విరోధము యివిగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే కలహంస్థాననాశనం
రాజద్వేషంకార్యనాశం వ్యాయామజ్వరపీడనం
కుజేనసంయుతేదృష్టే యుద్ధేశత్రుభయంతథా
అగ్నిబాధామనస్తాపం సమానజననాశనం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన కలహము స్థాన

భ్రష్టత్వము రాజవిరోధము కార్యనాశనము వ్యాయామజ్వర బాధయుగలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణములవలన యుద్ధమందు శత్రుభయము అగ్నిబాధ మనస్తాపము సమానజననాశనము గలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే క్రియవిక్రియవృద్ధిదం
వణిగ్జనానసంసర్గం వ్యవహారేజయంతథా
గురుణాసంయుతేదృష్టే గురుదేవద్విజార్చనం
శివదీక్షాప్రసంగంచ నానామూలాద్ధనాగమం॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన అమ్మకొనుటయందలి నేర్పరితనము వర్తకులయొక్క సమాగమము వ్యాపారములయందు జయముగలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన గురునియొక్క దేవతలయొక్క బ్రాహ్మణులయొక్కయు పూజ శివసహస్రనామమును జపించుట అనేక విధములుగా ధనలాభము గలుగుట యివి మొదలగునవి గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే వస్త్రభూషణలాభవాన్
యానాదివాహనప్రాప్తిః కార్యసిద్ధిర్భవిష్యతి
శనినాసంయుతేదృష్టే సమానజననాశనం
చతుష్పాజ్జీవనాశంచ పిశాచాదిభయంతథా॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన వస్త్రగులు

భూషణములు మొదలగువానిలాభము వాహనము పల్లకీమొదలగువానిలాభము కార్యసిద్ధి యివిగలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన సమానమనుజుని యొక్కనాశనము పశునాశనము పిశాచాదిభయముగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రగోణేవా దుశ్చిక్యేలాభగేపివా
శుభగ్రహాయుతేవాపి కార్యసిద్ధిర్భవిష్యతి
విజయం దేహమారోగ్యం దారాపుత్రాదిసౌఖ్యదం
కృషిక్షేత్రధనప్రాప్తిః బాంధవప్రియభోజనం
శరేశత్రునాశశ్చ చింతాశోకవినాశనం

దశానాథునిలగాయతు చంద్రుడు కేంద్రకోణముల యందుగాని తృతీయలాభములయందుగాని శుభసంబంధవీక్షణములుగలిగియున్నయెడల కార్యసిద్ధి జయము శరీరసౌఖ్యము దారాపుత్రాదిసౌఖ్యము వ్యవసాయము భూమిధనము మొదలగువానిలాభము బంధుసన్మానము భోజనసౌఖ్యము యుద్ధమందుజయము చింతశోకము యివిలేకపోవుట గలుగుట.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవా వ్యయేవాపాపసంయుతే
తద్భుక్తౌకార్యహానిశ్చ మానహానిశ్చజాయతే
ఉద్యోగభంగంచలనం స్థాననాశంతథైవచ
బాంధవానాంవినాశశ్చ చింతితార్థంచనాశనం॥

దశానాథునిలగాయతు చంద్రుడు షష్ఠాష్టవ్యయముల యందున్నయెడల కార్యహాని మానభంగము ఉద్యోగభంగ

ముస్థానభ్రష్టత్వము బంధునష్టము అర్థనాశనమునుగలుగును.

శ్లో॥ ద్వితీయద్యూనరాశిస్థే అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం ఛాగదానంసమాచరేత్॥

ద్వితీయసప్తమస్థానములయందు చంద్రుడున్నయెడల మృత్యుభయముగలుగును. అట్టిదోషముపోవుటకై మేకదానమును చేయవలెను.

గురుదశలో కుజభుక్తి మా 11 రో 6

శ్లో॥ జీవస్యాంతర్గతే భౌమే తృతీయే షష్ఠలాభగే
స్వోచ్ఛేవాశుభసంయుక్తే కృషిగో భూమివర్ధనం
దేవస్థానాద్గురుస్థానా ద్రాజసంస్థానతోపివా
గజాశ్వఛత్ర భృత్యాది బిరుదాప్తిశ్చవైభవం
ప్రాభవంజనపూజ్యత్వం శౌర్యంసాహసమేవచ
అద్రైన్యేనధనాప్తిశ్చ భ్రాతృసౌఖ్యాభివర్ధనం॥

గురుమహాదశలో కుజాంతర్దశలో కుజుడు తృతీయ షష్టలాభములయందుగాని ఉచ్ఛయందుగాని శుభగ్రహసంబంధవీక్షణములు గలిగియున్నయెడల వ్యవసాయము భూమి మొదలగువాని లాభము దేవస్థానమువల్లనుంచిగాని గురుస్థానమువల్లనుంచిగాని రాజసంస్థానమువల్లనుంచిగాని గజముఛత్రము అశ్వములు దాసదాసీజనములు మొదలగు బిరుదాంకితములు లభించును. ప్రభుత్వమువలన జనులవలన సన్మానము శౌర్యము సాహసము మంచి వృత్తివలన ధనలాభము సోదరసౌఖ్యము గలుగును.

శ్లో॥ జీవస్యాంతర్గతే భౌమేనీచే వాష్టమరిప్ఫగే
కేంద్రదేవాకోణరాశిస్థే భ్రాతృవర్గవినాశనం
గృహక్షేత్రవినాశంచ స్ఫోటకవ్రణపీడనం
ఉద్యోగభంగంక్లేశంచకృషిమూలాద్ధనవ్యయం
దారాపుత్ర వినాశంచ కారాగృహనివేశనం॥

గురుదశలో కుజుడు నీచయందుగాని అష్టమవ్యయముల యందుగాని కేంద్రకోణములయందుగాని ఉన్నయెడల సోదర నష్టము గృహనష్టము భూవ్యయము స్ఫోటకము వ్రణమువలన బాధయు ఉద్యోగభంగము దుఃఖము వ్యవసాయమువలన ధన వ్యయము భార్యాపుత్రులయొక్క నష్టము కారాగృహప్రాప్తి యివిగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే రాజద్వేషం ధనవ్యయం
ఉద్యోగచలనం హానిశ్చ సర్వత్రకలహం తథా
శశినాసంయుతేదృష్టే మహత్సౌఖ్యం ధనాగమం
మనోవిలాసం విజయం ఉద్యోగం కార్యసిద్ధిదం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన రాజద్వేషము ధనవ్యయము ఉద్యోగభంగము సమస్తజనులతో కలహము న్నూ గలుగును. చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన విశేషసౌఖ్యము ధనాగమము మనోవిలాసము జయము ఉద్యోగసౌఖ్యము కార్యసిద్ధి యివిగలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే గృహలాభంవిచిత్రికం
వాక్కౌశలం బంధువృద్ధిః వ్యవహారే జయంభవేత్

గురుణాసంయుతేదృష్టే పుత్రప్రాప్తిర్ధనాగమం
వస్త్రభూషణ లాభశ్చ కళ్యాణాదివివృద్ధిదః॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన విచిత్రమైన గృహలాభము వాక్చాతుర్యత బంధువృద్ధి వ్యవహారమందు జయము గలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రసౌఖ్యము ధనలాభము వస్త్రలాభము అలంకారప్రాప్తి కళ్యాణవైభవము గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే వాహనాది లభేద్ధ్రువం
ముక్తామణి విశేషశ్చ ధనలాభంభవేద్ధ్రువం
శనినాసంయుతేదృష్టే వాహనాది పశుక్షయః
నీచారికలహశ్చైవ గురుపుత్రవినాశనం॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన వాహనసౌఖ్యము ముత్యములు మణులు ధనము వీనియొక్క సంపాదన యివిగలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన వాహనము పశువులు వీనినాశనము నీచులతో కలహము గురుపుత్రనాశనము గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్ర కోణేవాదుశ్చిక్యే లాభగేపివా
శుభగ్రహాయుతేవాపి ధనలాభము దీరయేత్
విద్యావిలాసంపాండిత్యం సమానప్రభుదర్శనం

మహారాజాశ్రయప్రాప్తి రిష్టసిద్ధిర్భవిష్యతి
భూలాభం పుత్రలాభంచ క్షేత్రధాన్య వివృద్ధిదం॥

దశానాథుని లగాయతు కుజుడు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహసంబంధములు గలిగియున్నయెడల ధనలాభము గలుగును. విద్యయందు జయము పాండిత్యము సమానప్రభువుయొక్క దర్శనము మహారాజానుగ్రహము ఇష్టసిద్ధి భూలాభము పుత్రలాభము క్షేత్రలాభము ధాన్యవృద్ధి గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవావ్యయేవా పాపసంయుతే
స్థాననాశం బంధునాశం నానాదుర్మార్గధనవ్యయం
కృషిక్షేత్రవినాశశ్చ చింతితార్థస్యనాశనం
సమానజనశోకశ్చ జ్ఞాతిశత్రువివృద్ధిదః॥

దశానాథునిలగాయతు కుజుడు షష్ఠాష్టవ్యయములయందు పాపయుక్తుడై యున్నయెడల వ్యవసాయము భూమి ధనము వీని నాశనమున్ను సమానమనుజునియొక్క శోకము జ్ఞాతులతో విరోధమున్ను గలుగును.

శ్లో॥ ద్వితీయద్యూనరాశిస్థే అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం స్వర్ణదానం సమాచరేత్।

ద్వితీయ సప్తమములయందు కుజుడున్నయెడల మృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై స్వర్ణదానమును చేయవలెను.

గురుదశలో రాహుభుక్తి సం 2 మా 4 రో 24

శ్లో॥ జీవస్యాంతర్గతే రాహౌ తృతీయేషష్ఠలాభగే।
స్వోచ్చేశుభయుతేదృష్టే గృహక్షేత్రాభివర్ధనం।
రాజసన్మాననంచైవదారాపుత్ర వివర్ధనం।
ఉద్యోగాద్ధనలాభంచ మిత్రబంధుసమాగమం॥

గురుదశలో రాహువు తృతీయమందుగాని షష్ఠమమందుగాని ఉచ్చయందుగాని శుభగ్రహసంబంధ వీక్షణములు గలిగియున్నయెడల గృహలాభము క్షేత్రవృద్ధి రాజసన్మానము దారాపుత్రాభివర్ధనము ఉద్యోగాభివృద్ధి ధనలాభము మిత్రులయొక్కయు బంధువులయొక్కయు దర్శనము యివి మొదలగు ఫలములు గలుగును.

శ్లో॥ జీవస్యాంతర్గతేరాహౌ కేంద్రేవాకోణసంస్థితే॥
రంధ్రేవారిష్ఫరాశిస్థే పాపగ్రహయుతేక్షితే।
కుభోజనం కువస్త్రంచ స్థాననాశం నృపాద్భయం।
కృషిగో భూమివస్త్రాది బంధుపుత్రార్థనాశనం।
అకస్మాత్కలహంచైవ నిజాచారవినాశనం।
ఋణవృద్ధిర్విశేషంచ శత్రురోగ వివర్ధనం॥

గురుదశలో రాహ్వాంతర్దశయందు రాహువు కేంద్రకోణములయందుగాని అష్టమమందుగాని వ్యయస్థానమందుగాని వుండి పాపగ్రహములతో గలిసినను చూడబడినను సౌఖ్యములేని భోజనము జీర్ణవస్త్రముస్థానభ్రష్టత్వము రాజుల

వలన భయము కృషి పశువులు భూమివస్త్రములు బంధువులు సంతానము ధనము వీనియొక్క నాశనము ఋణవృద్ధి శత్రు వృద్ధి శరీరపీడ మొదలగు చెడుఫలములు గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే చోరాగ్ని నృపపీడనం ।
ఉద్యోగచలనంచైవ స్వస్థానచలనంభవేత్ ।
శశినాసంయుతేదృష్టే మాతృవంశ వినాశనం ।
అపకీర్తి భయప్రాప్తిః శిరోకుక్ష్యక్షిపీడనం ॥

రవియొక్క సంబంధ వీక్షణములవలన దొంగలవలనను అగ్నివలనను రాజులవలనను భయము ఉద్యోగభంగము స్థానచలనము గలుగును.

చంద్రునియొక్క సంబంధ వీక్షణములవలన అపకీర్తి భయము శిరోరోగము కుక్షిరోగము నేత్రరోగమును గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే యుద్ధేశత్రుభయంతథా ।
జ్ఞాతిభిః కలహంవ్యాధిః మహదాపదసంభవః ।
బుధేనసంయుతేదృష్టే మాతులాది వివృద్ధిదం ।
బంధుసన్మాన మాధిక్యం యత్నకార్యసుసిద్ధిదం ॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన యుద్ధమందు శత్రుభయము జ్ఞాతులతో విరోధము గొప్పవ్యాధి అందువలన దుఃఖమును గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన మేనమామల

యొక్క సౌఖ్యము బంధుసన్మానము కార్యసిద్ధి యివి గలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే పుత్రదారాది పీడనం ।
బుద్ధినాశోహ్యర్థహానిః సన్మాన జననాశనం ॥
శుక్రేణసంయుతేదృష్టే దారావర్గావినాశనం ।
శశినాసంయుతేదృష్టే భృత్యవర్గవినాశనం ॥

గురునియొక్క సంబంధవీక్షణములవలనపుత్రులయొక్క కళత్రముయొక్కయు పీడయు బుద్ధిమాంద్యము ధనహానిసన్మానజననాశనమును గలుగును.

శుక్రునియొక్క సంబంధమువలన దారావర్గ నాశనము గలుగును. శనియొక్క సంబంధమువలన సేవకవర్గనాశనము గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా దుశ్చిక్యేలాభగేపివా।
శుభగ్రహయుతేవాపి తద్భుక్తౌ శుభదంభవేత్ ।
కృషిక్షేత్రధనాప్తిశ్చ మిత్రప్రభువశాత్సుఖం ।
అపూర్వవస్తు సంప్రాప్తి రిష్టసిద్ధిర్భవిష్యతి ॥

దశానాధునిలగాయతు రాహువు కేంద్రకోణముల యందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుక్తుడై యున్నయెడల శుభముగలుగును. వ్యవసాయము భూమి ధనము మిత్రప్రభువుల్లనుంచి సౌఖ్యమును అపూర్వవస్తు సంపాదనయు ఇష్టసిద్ధిగలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవా వ్యయేవానీచసంయుతే ।
సమానజనశోకశ్చ స్థాననాశంభవిష్యతి ।

అత్యంతపాపచింతాచ కలహః క్షితిపాద్భయం ।
యత్నకార్యవినాశశ్చ గురుద్వేషోభవిష్యతి॥

దశానాథుని లగాయతు రాహువు షష్ఠాష్టవ్యయములయందున్నను నీచయందున్నను సమాన మనుజునియొక్క శోకము స్థానభ్రష్టత్వము గలుగును భుక్త్యంతమందు పాపచింతయు కలహము రాజులవలన భయము కార్యవినాశనము గురుద్వేషమును గలుగును.

శ్లో॥ ద్వితీయ ద్యూనరాశిస్థే అపమృత్యుర్భయం వదేత్
తద్దోషపరిహారార్థం తిలహోమం సమాచరేత్ ।
రజితంమహిషందద్యాత్పశ్చాదారోగ్య వర్ధనం ॥

ద్వితీయసప్తమములయందు రాహువున్నయెడల అపమృత్యుభయముగలుగును. అట్టిదోషముబోవుటకై తైలహోమమును రజతమహిషిదానమును చేసినయెడల సౌఖ్యము గలుగును.

శనిదశలో శనిభుక్తిసం 3. మా 0. రో 3

శ్లో॥ శనేరంతర్గతే మందే తృతీయే షష్ఠలాభగే
స్వోచ్చేశుభయుతే దృష్టే రాజపూజ్యోభవేన్నరః
పరోపకారం నృపలబ్ధభాగ్యం కృష్ణానిధాన్యాని కృషించలా
భం। జనాధిపత్యంసుఖభోజనంచకళత్రమిత్రాత్మజసౌఖ్య
మేతి॥

శన్యంతర్దశలో శని ఉచ్ఛయందుగాని షష్ఠమమందుగాని యున్నయెడల పరోపకారము రాజసన్మానము రాజులవలన

పొందబడిన భాగ్యమున్ను నల్లధాన్యము వ్యవసాయమువలన లాభము నరాధిపత్యము సుఖభోజనము మిత్రులయొక్కయు దారాపుత్రులయొక్కయు సౌఖ్యమునుగలుగును.

శ్లో॥ శనేరంతర్గతేమందే వ్యయేవాష్టమసంస్థితే
నీచేవా కేంద్రకోణస్థే పాపగ్రహయుతేక్షితే
స్థానచ్యుతింప్రవాసంచ మాతృతద్వర్గనాశనం
కళత్రపుత్రహానిశ్చ పితృమాతృవిరోధితా
శరీరేవ్యాధిపీడాచనీచస్త్రీసంగమంలభేత్॥

శన్యంతర్దశయందు శనివ్యయమందుగాని అష్టమమందుగాని నీచయందుగాని కేంద్రకోణములయందుగాని పాపగ్రహయుతుడైయున్నయెడల స్థానచలనము పరదేశనివాసము మాతృనష్టము కళత్రనష్టము సంతాననష్టము తలిదండ్రులతో విరోధము పరస్త్రీసంగమము గొప్పరోగమును, సంభవించును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే శిరోరోగమతిభ్రమం
ఉద్యోగభంగంచలనం నృపక్రోధంభవిష్యతి
శశినాసంయుతేదృష్టే మాతృవంశవినాశనం
మనోవిచారఖేదంచ సర్వకార్యవినాశనం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన శిరోరోగము మతిభ్రమణముఉద్యోగభంగము రాజులతో విరోధము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మాతృవంశనష్టము మనోవ్యాకులతఖేదము సర్వకార్యవినాశనమును గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే యుద్ధేష్వపజయంతథా
జ్వరాతిసారగ్రహణీ రోగబాధానసంశయః
బుధేనసంయుతేదృష్టే విద్యామూలాద్ధనాగమం
బంధుప్రీతిజయం చైవయత్నకార్యసుసిద్ధినం॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన యుద్ధమందు అపజయము గలుగుట జ్వరాతిసారరోగముగ్రహణీరోగమును గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన విద్యామూలముగా ధనలాభమును బంధుసన్మానము జయము కార్యసిద్ధి గలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే పుత్రదారాదినాశనం
ధననాశం దేహబాధా బుద్ధిభ్రంశోభవిష్యతి
శుక్రేణసంయుతేదృష్టే స్వకళత్రస్యనాశనం
గర్భస్రావంవ్యాధిపీడా పరస్త్రీకలహంతథా॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రనాశనము భార్యావియోగము ధననాశనము శరీరబాధ బుద్ధిభ్రంశము యివిగలుగును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన కళత్రనష్టము గర్భస్రావరోగమువలన బాధ పరస్త్రీకలహము యివిగలుగును.

శ్లో॥ రంధ్రాధిపేనసంయుక్తౌ రంధ్రస్థానగతోపివా
ద్వితీయంసప్తమస్థోవా అపమృత్యుర్భవిష్యతి

తద్దోషపరిహారార్థం మృత్యుంజయజపంచరేత్
తిలదానంప్రకుర్వీత కృష్ణధేనుంప్రదాపయేత్॥

అష్టమాధిపతియొక్క సంబంధము వలన గాని అష్టమస్థానమందుండుటవలనగాని ద్వితీయసప్తమములయందుండుటవలనగాని అపమృత్యుభయము గలుగును. అట్టిదోషముపోవుటకై మృత్యుంజయ జపమును తిలదానమునుచేసినయెడల సౌఖ్యము గలుగును.

శనిదశలో బుధభుక్తి సం 2 మా 8 రో 9

శ్లో॥ శనేరంతర్గతేసౌమ్యే కేంద్ర లాభత్రికోణగే
స్వోచ్చేవాశుభరాశిస్థే శుభగ్రహయుతేక్షితే
స్థిరాణిపుణ్యకర్మాణి కృషిగోభూమివర్ధనం
మనోధైర్యంమనోత్సాహం విదేశాద్వస్తుసంశయం
యజ్ఞంవైవాహికం కర్మపురాణశ్రవణాదికం
బంధుపూజ్యంయశోవృద్ధిర్వాణిజ్యేనధనాగమం॥

శనిమహాదశలో బుధభుక్తియందు బుధుడు కేంద్రకోణములయందుగాని ఉచ్చయందుగాని లాభమందుగాని శుభగ్రహసంబంధవీక్షణములుగలిగి యున్నయెడల శాశ్వతమైనపుణ్యకర్మలుచేయుటయు పశువృద్ధి వ్యవసాయాభివృద్ధి భూలాభము మనోధైర్యము సంతోషము విదేశవస్తులాభము యజ్ఞముచేయుట వివాహము పురాణశ్రవణము బంధుపూజ్యత ధనసంపాదన మొదలగుమంచిఫలములు గలుగును.

శ్లో॥ శనేరంతర్గతేసౌమ్యేనీచేషష్ఠాష్టరిష్ఫగే
చోరారివహ్నిభీతించకుస్త్రీభవనసేవనం
కర్మహీనంకృషేర్నాశంవ్యాపారేణధనవ్యయం
శత్రువృద్ధిర్విశేషంచఋణరోగైశ్చబాధతే॥

బుధాంతర్దశలో బుధుడు నీచయందుగాని షష్ఠాష్టవ్యయములయందుగాని వున్నయెడల చోరులువలనను అగ్నివల్లను శత్రువులవలనను భయము నీచస్త్రీలయొక్క గృహమందు నివాసము కులోచితకర్మలు విడిచిపెట్టుట వ్యవసాయమువలన నష్టము వ్యాపారమువలన ధనవ్యయము విశేషముగాశత్రువృద్ధి ఋణమురోగము మొదలగుచెడు ఫలములుగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టేబంధుప్రీతిఃప్రజాయతే
వివాహకార్యయత్నానిభూపాలాత్సుఖమశ్నుతే॥

రవియొక్క సంబంధవీక్షణములవలన బంధుసన్మానము వివాహాదిశుభకార్యములు చేయుటయందు ప్రయత్నము రాజులవల్లనుంచి సౌఖ్యమును గలుగును.

శ్లో॥ చంద్రేణసంయుతేదృష్టేముక్తామణిసుసంగ్రహః
అపూర్వవస్తుసంప్రాప్తిరిష్టసిద్ధిర్భవిష్యతి॥

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మంచిముత్యములు మణులు మొదలగువాని సంపాదనయు అపూర్వవస్తులాభము ఇష్టకార్యసిద్ధియివిగలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టేయుద్ధేశత్రువివర్ధనం
పాకశాలాధికారశ్చసోదరాణాంవివర్ధనం॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన యుద్ధమందు శత్రువృద్ధి సోదరవృద్ధి యివిగలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే వేదశాస్త్రప్రసంగతిః
ప్రకారాధీశమిత్రత్వంపుత్రప్రాప్తిర్నసంశయః॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన వేదశాస్త్రప్రావీణ్యము పుత్రప్రాప్తి గొప్పరాజుతో స్నేహము యివి గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టేవస్త్రవాహనసంగ్రహః
మహారాజాశ్రయప్రాప్తిఃఆమూలాత్సుఖమాప్నుయాత్॥

శుక్రునియొక్క సంబంధ వీక్షణముల వలన వస్త్రములు వాహనములు అలంకారములు మొదలగువాని సంగ్రహము రాజానుగ్రహమువలన విశేషసౌఖ్యమును యివి మొదలగు మంచిఫలములు గలుగును.

శ్లో॥ శనినాదేహబాధాచసర్వత్రకలహస్తథా
అపకీర్తిస్సుభీతిశ్చస్వభృత్యకలహస్తథా॥

శనియొక్క సంబంధవీక్షణములవలన దేహబాధయు సకలమైనవారితో కలహము అపకీర్తి భయము భృత్యులతో కలహమున్ను గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాదుశ్చిక్యేలాభగేపివా
శుభగ్రహయుతేవాపితద్భుక్తౌశుభసంపదః
హేమాభరణసంప్రాప్తిరపూర్వప్రియదర్శనం

గోమహిష్యాదివృద్ధిశ్చనిత్యంబ్రాహ్మణభోజనం
శుభశోభనసంప్రాప్తిశ్శూద్రప్రభువశాత్సుఖం॥

దశానాధుని లగాయతు బుధుడు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుక్తుడై యున్నయెడల శుభములు సంపదయు సువర్ణవస్తుసంప్రాప్తి అపూర్వప్రియదర్శనము పశువులయొక్కవృద్ధి నిత్యము బ్రాహ్మణ సమారాధనయు శుభశోభనములు జరుగుటయు శూద్రప్రభువువల్లనుంచి సౌఖ్యమున్ను గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవావ్యయేవాపాపసంయుతే
పాపగ్రహయుతేవాపిపాపచింతాభవిష్యతి
అకస్మాత్కలహాశ్చైవబాంధవాదివినాశనం
విద్యావాదేభయంచైవవిదేశగమనంతథా

దశానాధుని లగాయతు బుధుడు షష్ఠాష్టవ్యయములయందు పాపగ్రహసంబంధవీక్షణములు గలిగియున్నయెడల పాపచింతయు అకస్మాత్తుగా కలహమును బంధునాశనము విద్యావాదభయము విదేశగమనమును గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవాఅపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థంమహిషీదానమాచరేత్॥

ద్వితీయసప్తమములయందు బుధుడున్నయెడల మరణభయముగలుగును. అట్టిదోషము పోవుటకై గేదెనుదానము చేసినయెడల శాంతిగలుగును.

శనిదశలో కేతుభుక్తి సం 1 మా 1 రో 9

శ్లో॥ శనేరంతర్గతేకేతౌతృతీయేషష్ఠలాభగే
శుభగ్రహయుతేదృష్టేసుఖంస్త్రీపుత్రవర్ధనం
వాహనంభూమిలాభంచస్వబంధుజనపూజ్యతాం
తీర్థయాత్రాదిలాభంచపుణ్యకర్మసమాచరేత్॥

శనిదశలో కేత్వంతర్దశయందు కేతువుతృతీయలాభములయందుగాని షష్ఠమమందుగాని శుభగ్రహయుక్తుడై యున్నయెడల స్త్రీసౌఖ్యము పుత్రప్రాప్తివాహనము భూమివీనియొక్కలాభము బంధుపూజ్యత తీర్థయాత్రాదిలాభము పుణ్యకర్మలుచేయుట యివిగలుగును.

శ్లో॥ శనేరంతర్గతేకేతౌరంధ్రేవావ్యయసంస్థితే
ధనేవాకేంద్రకోణస్థేపాపగ్రహయుతేక్షితే
వాతపిత్తాగ్నిపీడాచపుత్రదారాదివిగ్రహః
స్థానచ్యుతింమనోదుఃఖంశరీరేవ్యాధివర్ధనం
అకస్మాత్కలహాశ్చైవబంధుభిస్స్వజనైస్సహ॥

శనిలో కేతువు అష్టమమందుగాని వ్యయమందుగాని ధనస్థానమందుగాని కేంద్రకోణములయందుగాని వుండి పాపగ్రహసంబంధవీక్షణములు గలిగియున్నయెడల యీఅంతర్దశయందు వాతమువల్లను పిత్తమువల్లను అగ్నివల్లను భయమున్ను దారాపుత్రాదులతో విరోధము స్థానభ్రష్టత్వము మనోదుఃఖము రోగవృద్ధియు కుటుంబముతోను బంధువులతోను అక

స్మాత్తుగా కలహమున్ను గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే యత్నకార్య వినాశనం
స్వప్రభోస్తువిరోధశ్చచింతాప్రాబల్యమేవచ
శశినాసంయుతేదృష్టే రత్నభూషణ సంగ్రహః
ఉత్తమాశ్వాదిలాభశ్చ చిత్రవస్త్రాది సంగ్రహః

రవియొక్క సంబంధవీక్షణములవలన కార్యనాశనము ప్రభువిరోధము విశేషచింత యివిగలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన రత్నములు స్థాపించిన భూషణములయొక్క సంగ్రహము మంచిగుర్రములు విచిత్రమైన వస్త్రములు యివిమొదలగు మంచిఫలములు గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే ధనధాన్య వ్రయస్తథా
స్థానాంతరాది సంప్రాప్తిర్యుద్ధే శత్రుభయంతథా
బుధేనసంయుతేదృష్టే విద్యాభ్యాసాది సంగ్రహః
సత్కథాశ్రవణంచైవ యత్నకార్య సుసిద్ధిదం॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన ధననాశనము ధాన్యనాశనమును గలుగును. స్థానభ్రష్టత్వము యుద్ధమందు శత్రుభయమును గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన విద్యాభ్యాసము సత్కథాశ్రవణము యత్నకార్యసిద్ధి యివిగలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే గురుపుత్రవినాశనం
విప్రజాతి విరోధశ్చ నానామూలా ద్ధనవ్యయం॥
శుక్రేణసంయుతేదృష్టే వస్త్రవాహన సంగ్రహం
ముక్తామణి నిధిర్లాభం నృపాల సమ్మశోపమః

గురునియొక్క సంబంధవీక్షణములవలన గురుపుత్రులు వీరియొక్క నాశనము బ్రాహ్మణవిరోధము అనేకవిధములుగా ధనవ్యయమును గలుగును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన వస్త్రములు వాహనములు ముత్యములు మణులు నిధి వీటియొక్క లాభము రాజులవలన సౌఖ్యమును గలుగును.

శ్లో॥ శనినాసంయుతేదృష్టె దారాపుత్ర వినాశనం
సమానజనశోకంచ నానారోగాది పీడనం॥

శనియొక్క సంబంధవీక్షణములవలన దారాపుత్రనాశనము సమానమనుజునికొరకు విచారము అనేకరోగములవల్లనుంచి బాధయు గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్ర కోణేవాదుశ్చిత్కే లాభగేపివా
శుభగ్రహాయుతేవాపి దారసౌభాగ్యమేవచ
యత్నకార్యాణిసిద్ధిశ్చరత్నకాంచన లాభకృత్
వినోదవిద్యావిజయం సమరేశత్రునాశనం॥

దశానాథునిలగాయతు కేతువు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహసంబంధము

లు గలిగియున్నయెడల కళత్రముయొక్క సౌభాగ్యము కార్య
సిద్ధి రత్నములు బంగారము వీనియొక్క లాభము వినోదము
విద్యయందు జయము యుద్ధమందు శతృవులకు అపజయము
యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రే వావ్యయేవా పాపసంయుతే
స్త్రీనాశం పుత్రనాశంచ సర్వకార్యాది నాశనం
యాత్రాయాం కార్యహానిశ్చ ఇష్టప్రభువినాశనం
విధవాకలహంచ్చైవ యత్నకార్య వినాశనం॥

దశానాధునిలగాయతు కేతువు షష్ఠాష్టవ్యయముల
యందు పాపయుక్తుడై యున్నయెడల స్త్రీనాశనము పుత్రనాశ
నము సర్వకార్య వినాశనము యాత్రయందు కార్యహాని తన
కుప్రియప్రభువుయొక్క మరణమును యివిగలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోష పరిహారార్థం మృత్యుంజయ మథార్చనం
సువర్ణతిలందానం కుర్యాచ్ఛాంతి మవాప్నుయాత్॥

ద్వితీయసప్తమములయందు కేతువున్నయెడల అపమృత్యుభ
యము గలుగును. అట్టిదోషము పోవుటకై మృత్యుంజయపూ
జయు సువర్ణ తిల దానములును చేసినయెడల శాంతిగలుగును.

శనిదశలో శుక్రాంతర్దశ సం 3 మా 2

శ్లో॥ శనేరంతర్గతే శుక్రే కేంద్ర లాభత్రికోణగే
స్వోచ్చేద్వితీయరాశిస్థే శుభగ్రహయుతేక్షితే

గోభూమి ధనలాభంచ దూరదేశాద్ధనాయుతం
రాజసన్మానమర్థాప్తిః పుత్రస్త్రీ ధనసంపదః
కృషిమూలాద్ద్రవ్యలాభముద్యోగస్యాభివర్ధనం॥

శనిదశలో శుక్రభుక్తియందు శుక్రుడు కేంద్రకోణము
లయందుగాని ఉచ్చయందుగాని ద్వితీయలాభములయందు
గాని శుభగ్రహసంబంధవీక్షణములు గలిగియున్నయెడల పశు
వృద్ధి భూలాభము ధనలాభము దూరదేశమునందుండి ధనరా
బడి రాజులవలన సన్మానము పుత్రవృద్ధి కళత్రసౌఖ్యము సంప
త్తు వ్యవసాయమువలన ద్రవ్యలాభము ఉద్యోగాభివృద్ధి మొద
లగు మంచిఫలములు గలుగును.

శ్లో॥ శనేరంతర్గతే శుక్రే నీచే షష్ఠాష్టరిప్ఫగే
శనేశ్చైవం చాష్టమేవారిఫ్ఫేవా షష్ఠసంస్థితే
ఉద్యోగభంగం దుఃఖంచ దారాపుత్ర వినాశనం
ఋణవృద్ధిర్విశేషంచ కృషిమూలాద్ధనవ్యయం
చోరాగ్ని దేహపీడాచ స్వబంధు జననాశనం
మహాదుఃఖ మవాప్నోతి ధనధాన్య వినాశనం॥

శనిమహాదశలో శుక్రాంతర్దశలో శుక్రుడు నీచయం
దుగాని లగ్నములగాయతుగాని లేక దశానాధునిలగాయతుగా
నిషష్ఠాష్టమ వ్యయస్థానములయందుగాని శుక్రుడున్నయెడల
ఉద్యోగభంగము దుఃఖము భార్యాపుత్రులయొక్క నాశనము
ఋణవృద్ధి వ్యవసాయనష్టము చోరులవల్లను అగ్నివల్లను బాధ

యున్న శరీరపీడ బంధునష్టము గొప్పదుఃఖము ధాన్యనాశ
నము యివిమొదలగు చెడుఫలములు గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే యత్నకార్యవినాశనం
స్వప్రభోస్తువిరోధశ్చ చింతాప్రాబల్యమేవచ
శశినాసంయుతేదృష్టే రత్నభూషణసంగ్రహః
ఉత్తమాశ్వాదిలాభశ్చ చిత్రవస్త్రాదిసంగ్రహః॥

రవియొక్క సంబంధవీక్షణములవలన కార్యనాశనము ప్రభువిరోధము విశేషచింత యివిగలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన రత్నములతోగూర్చిన అలంకారములు మంచిగుర్రములు చిత్రమైన వస్త్రములు యివి గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే వ్యాధిపీడామహద్భయం
సమానప్రభుకోపశ్చ దాయాదిజనపీడనం
బుధేనసంయుతేదృష్టే వేదశాస్త్రాదిచింతనం
బంధువృద్ధిశ్చకళ్యాణం పుత్రప్రాప్తిసువృద్ధిదా॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన వ్యాధివలన భయము సమానప్రభువుతో విరోధము జ్ఞాతులవలన భయము గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన వేదశాస్త్రములయందుచింతన బంధువృద్ధి కళ్యాణము పుత్రసంతాన ప్రాప్తి యివిమొదలగు మంచిఫలములుగలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే నిధిలాభోభవేద్ధ్రువం
యజ్ఞదీక్షాదిసత్కర్మ లభతేనాత్రసంశయః
శనినాసంయుతేదృష్టే దారావర్గవినాశనం
స్వప్రభోస్తుమహత్కష్టం స్వనారేన్నృపపీడనం॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన నిధిలాభము యజ్ఞదీక్షమొదలైన సత్కర్మలుచేయుటయుగలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన భార్యవైపు వారియొక్కనష్టము ప్రభువువలన విశేషబాధ శుక్రవారమందు రాజులవలన పీడయు గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా దుశ్చిక్యేలాభగేపివా।
శుభగ్రహయుతేవాపి లాభం భూపాలపూజనం।
అతిసౌఖ్యంసుతప్రాప్తిం గృహేగోధనసంకులం।
వాహనాంబరలాభంచ వ్యవసాయవివృద్ధిదం।

దశానాథుని లగాయతు శుక్రుడు కేంద్రకోణములయందుగాని తృతీయలాభముల యందుగాని రాజదర్శనము అందువలన విశేషలాభము అతిసౌఖ్యము పుత్రసంతానప్రాప్తి గృహమందు గోవులు ధనము మొదలగునవి గలుగుటయివి లభించును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం భాగపంచకమాచరేత్॥

ద్వితీయసప్తమ స్థానములయందు శుక్రుడున్న మొదల

అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై మేక దానమును చేసినయెడల సౌఖ్యముగలుగును.

శనిదశలో రవిభుక్తి మా 11 రో 12

శ్లో॥ శనేరంతర్గతేభానౌ తృతీయేషష్ఠలాభగే।
స్వోచ్చేవాశుభరాశిస్థే శుభగ్రహయుతేక్షితే ।
ఆరోగ్యంధనలాభంచ గౌరవం పితృసౌఖ్యదం ।
నేత్రవాహనసౌఖ్యంచ రాజసన్మానవైభవం ।

శనిదశలో రవ్యంతర్దశయందు రవితృతీయషష్టలాభములయందున్నయెడల ఆరోగ్యము ధనలాభము గౌరవము పితృసౌఖ్యము నేత్రసౌఖ్యము వాహనసౌఖ్యము రాజసన్మానము మొదలగునవి గలుగును.

శ్లో॥ శనేరంతర్గతేభానౌ కేంద్రేవాకోణసంస్థితే ।
నీచేవాష్టమరిష్ఫేచ పాపగ్రహయుతేక్షితే ।
రాజశతృభయంమృత్యుర్ధనహానిః పితుర్భయం ।
పిత్తజ్వరశిరోరోగః ప్రవాసః కుక్షిపీడనం ।
బంధుహానించయుద్ధంచ దారిద్ర్యంమానభంజనం ।
మానహానిర్మహాదుఃఖం కారాగృహనివేశనం ।

శనిదశలో రవ్యంతర్దశయందు రవి కేంద్రకోణములయందుగాని నీచ[illegible]గాని అష్టమవ్యయములయందుగాని పాపగ్రహసంబంధుడై యున్నయెడల రాజులవల్లనుంచిన్ని శతృవులవల్లనుంచిన్ని భయమున్నూ మరణభయము ధనహాని పితృభయము పిత్తజ్వరము శిరోరోగము ప్రవాసము కుక్షిపీడబంధునాశనము యుద్ధభయము దరిద్రము మానభంగము విశేషదుఃఖము కారాగృహప్రాప్తి యివిగలుగును.

శ్లో॥ శశినాసంయుతేదృష్టే మతిభ్రంశంమహద్భయం
సర్వత్రకలహశ్చైవ అతిసారాదికం భయం
కుజేనసంయుతేదృష్టే జ్వరస్ఫోటభయంతథా
వస్త్రఘాతాదిబాధాచ నీచానాంకలహంతథా ॥

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మతిచాంచల్యము విశేషభయము సమస్తజనులతో కలహము అతిసారరోగమువలన భయమున్నూ గలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణములవలన జ్వరముస్ఫోటకభయము శస్త్రములనుంచి దెబ్బతగులుటవలన బాధయున్ను నీచులతో కలహమున్ను గలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే తీర్థయాత్రాదిజంఫలం ।
స్వవారేనృపసన్మానం క్రయవిక్రయకౌశలం ॥
గురుణా పుత్రరోగాది దేహబాధాధనక్షయం ।
స్వస్త్రీగర్భవినాశంచ చింతావ్యాధిసమాకులం॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన తీర్థయాత్రలు సేవించుటవలన ఫలము బుధవారమునందు రాజసన్మానము వర్తకమునందు నేర్పరితనము గలుగును.

గురునియొక్క సంబంధమువలన పుత్రులకు రోగభయ

ము ధననష్టము కళత్రమునకు గర్భస్రావముగలుగుట చింత వ్యాధివలన భయమును గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే చతుష్పాజ్జీవలాభకృత్
వస్త్రాభరణసంప్రాప్తి ర్యత్నసిద్ధిర్భవిష్యతి
శనినావ్యాధిశోకంచ పితృవర్గవినాశనం
భృత్యజననాశంచ నానాధాన్యవినాశనం॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన పశులాభము వస్త్రములు ఆభరణములు వీనియొక్క సంపాదనకార్యసిద్ధి యివిగలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన వ్యాధి అందువలనవిచారము పితృవర్గవినాశనము సేవకనష్టము ధాన్యనాశనమునుగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా దుశ్చిక్యేలాభగేపివా
శుభగ్రహయుతేవాపి ధనధాన్యసుఖప్రదః
ప్రాంచ్యాందిశిప్రయాణం స్యాదత్యంతకలహోభవేత్
దారాపుత్రాదిసౌఖ్యంచ పశులాభోభవేత్ధ్రువం
మిత్రప్రభువశాత్సౌఖ్యంయత్నసిద్ధిర్భవిష్యతి॥

దశానాథుని లగ్నాయతురవి కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహసంబంధవీక్షణములు గలిగియున్నయెడల ధనము ధాన్యము సుఖము కీర్తి పరితాప[illegible]ము శత్రువులనుజయించుట తూర్పుదిక్కుప్ర

యాణమువలన అధికకలహము భార్యాపుత్రులయొక్క సౌఖ్యము పశులాభము మిత్రప్రభువువల్లనుంచి సౌఖ్యము యత్నకార్యసిద్ధి యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవావ్యయేవాపాపసంయుతే
తద్భుక్తౌవ్యాధిపీడాచసమానజననాశనం
కలహంవ్యాధిపీడాచమతిభ్రంశంమనోవ్యధా
చతుష్పాజ్జీవనాశంచయుద్ధేశత్రుభయంతథా

దశానాథుని లగ్నాయతు రవిషష్ఠాష్టమవ్యయస్థానములయందు పాపసంబంధవీక్షణములు గలిగియున్నయెడల అట్టియంతర్దశయందు వ్యాధిభయము సమానజననాశనము కలహముమతిచాంచల్యము మనోవ్యాకులత పశునాశనము యుద్ధమందుశత్రుభయమును గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థంసూర్యప్రార్థనమాచరేత్
స్వర్ణగర్భితకుష్మాండదానేనారోగ్యమావిశేత్॥

ద్వితీయ సప్తమస్థానములయందు రవియున్నయెడల అపమృత్యుభయముగలుగును. అట్టిదోషము పోవుటకై సూర్యప్రార్థనయు స్వర్ణముయుంచబడిన పెద్దగుమ్మడికాయదానమును యిచ్చినయెడల శాంతిగలుగును.

శనిదశలో చంద్రభుక్తి సం 1 మా·7

శ్లో॥ శనేరంతర్గతే చంద్రే కేంద్రలాభత్రికోణగే
ఆరోగ్యం[illegible]త్రిర్భ్రమణంవాహనంతథా

మిత్రాణాంవర్ధనంచైవకృషివాణిజ్యవర్ధనం॥

శనిదశలో చంద్రాంతర్దశయందు చంద్రుడు కేంద్రకోణములయందుగాని లాభమందుగాని వున్నయెడల ఆరోగ్యము ధనసంపత్తిభూషణము వాహనము మిత్రులయొక్క అభివృద్ధియున్ను వ్యవసాయాభివృద్ధియు గలుగును.

శ్లో॥ శనేరంతర్గతేచంద్రే నీచేషష్ఠాష్టరిప్ఫగే
కృషిబంధోధాన్యహానిః కువస్త్రంచకుభోజనం
మాతాపిత్రువిపత్తిశ్చ స్వజనేషువిరోధితా॥

శనిదశలో చంద్రాంతర్దశయందు చంద్రుడునీచయందుగాని షష్ఠాష్టమవ్యయములయందుగాని ఉన్నయెడలవ్యవసాయనష్టము ధాన్యహాని జీర్ణవస్త్రములు భోజనసౌఖ్యము లేకపోవుటయు మాతాపితురులయొక్క నష్టము స్వజనులతో విరోధము యివిగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే శిరోరోగంతదైవచ
పితృవర్గవిరోధంచస్వస్థానేభయకృద్భవేత్
కుజేనసంయుతేదృష్టేయుద్ధేభయమవా[illegible]
దాయాదికలహాశ్చైవశత్రువృద్ధిర్భవిష్యతి॥

రవియొక్క సంబంధవీక్షణములవలన శిరోరోగముపితృవర్గముతో విరోధము స్థానభ్రష్టత్వము గలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణములవలన యుద్ధమందు భయముగలుగుట జ్ఞాతివిరోధము శత్రువృద్ధి యివిగలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే ధర్మవృద్ధిపరోభవేత్
అన్నదానపరోనిత్యం దేవబ్రాహ్మణపూజనం॥
గురుణాశ్వాదలాభంచ గృహేకళ్యాణసంభ్రమం
మహారాజప్రసాదేనఇష్టసిద్ధిస్సుఖాధికం॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన ధర్మకార్యవృద్ధి నిత్యాన్నదానమును దేవబ్రాహ్మణపూజయుగలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన అశ్వలాభము గృహమందు కళ్యాణముజరుగుటయు రాజానుగ్రహమువలన ఇష్టకార్యసిద్ధి సౌఖ్యమును గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే స్త్రీరాన్నం రాజపూజ్యతా
అధికారాదసిద్ధిశ్చ మహారాజాశ్రయస్తథా॥
శనినాసంయుతేదృష్టే వాతరోగాదిపీడనం
స్వభృత్యపశునాశంచనీచారికలహంతథా॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన స్త్రీ రాన్నభోజనము [illegible] ఉద్యోగప్రాప్తి మహారాజానుగ్రహము యివిగల[illegible]

[illegible]యొక్క సంబంధవీక్షణములవలన వాతరోగమువలన పీడయు భృత్యులు పశువులు వీనియొక్క నాశనము నీచులతో కలహము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణస్థావాదుశ్చిత్కేలాభగేపివా
శుభగ్రహయుతేవాపిశుభంఫలముదీరయేత్

విచిత్రవస్త్రలాభంచధనధాన్యాదిసంగ్రహం
అపూర్వవస్తుసంప్రాప్తింపండితానాంసమాగమం
పుణ్యతీర్థాదిగమనందూరాదాహ్వనపత్రికా
యత్నకార్యార్థసిద్ధించనానామూలాద్ధనాగమం॥

దశానాథునిలగాయతు చంద్రుడు కేంద్రకోణముల యందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుక్తుడై యున్నయెడల శుభఫలమును విచిత్రవస్త్రలాభమును ధనము ధాన్యము వీటిలాభము అపూర్వవస్తుసంప్రాప్తి పండితులయొక్క సమాగమము పుణ్యతీర్థములు సేవించుట యత్నకార్యసిద్ధి అనేకవైపులనుంచి ధనరాబడి యివిగలుగును.

శ్లో॥ దామేశాత్షష్ట రంధ్రేవావ్యయేవా పాపసంయుతే
దూరయాత్రా కార్యహానిస్సంగ్రామే ప్రాణహానిదః
బాంధవాది విరోధశ్చ నానాచింతాపశుక్షయః
అర్థవ్యయంచదుఃఖంచ అశ్వనాశోభవిష్యతి॥

దశానాథునిలగాయతు చంద్రుడు షష్ఠాష్టవ్యయముల యందు పాపగ్రహసంబంధవీక్షణములు గలిగియున్నయెడల దూరయాత్రాసేవనము కార్యహాని యుద్ధమందు మరణభయము గలుగుట బంధువిరోధము అనేకవిధములుగా విచారము గలుగుటయు పశునాశనము ధననష్టము దుఃఖము అశ్వనాశనము యివిగలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం శ్వేతాంగాం దానమాచరేత్

ద్వితీయసప్తమములయందు చంద్రుడున్నయెడల మరణభయము గలుగును. అట్టిదోషము పోవుటకై తెల్లనిగోవును దానము చేయవలెను.

శనిదశలో కుజభుక్తి సం 1 మా 1 రో 9

శ్లో॥ శనేరంతర్గతే భౌమే తృతీయే షష్ఠలాభగే
భూలాభశ్చాధికారాప్తిరారోగ్యం విజయోధనం
భ్రాతృసౌఖ్యబలం మానం వాహనం శుభమాప్నుయాత్
భూలాభం ధనలాభంచ మిత్రబంధు సమాగమం॥

కుజుడు తృతీయమందుగాని షష్ఠమమందుగాని లాభమందుగాని యున్నయెడల భూలాభము అధికారారోగ్యము విజయము ధనలాభము భ్రాతృసౌఖ్యము బలము మానము వాహనము శుభకార్యములు జరుగుట భూలాభము బంధుమిత్ర సమాగమము యివిగలుగును.

శ్లో॥ మందస్యాంతర్గతే భౌమే నీచే వాష్టమరిష్ఫగే
కేంద్రేవాకోణసంస్థేచ పాపగ్రహయుతేక్షితే
ఉష్ణవాతామయశ్చైవ దుఃఖం దేశాటనంతథా
కష్టాధిక్యం ఫలాల్పత్వం దారాపుత్రాదిపీడనం॥

కుజుడు నీచయందుగాని అష్టమ వ్యయములందుగాని కేంద్రకోణముల యందుగాని పాపగ్రహయుతుడై యున్న

యెడల ఉష్ణవాతరోగము దుఃఖము దేశాటనము మిక్కిలి కష్టము స్వల్పఫలము దారాపుత్రాదిపీడయు గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే బంధుప్రీతిః ప్రజాయతే
వివాహకార్యయత్నాని భూపాలాత్సుఖమశ్నుతే
చంద్రేణసంయుతేదృష్టే ముక్తామణిసుసంగ్రహః
అపూర్వవస్తుసంప్రాప్తిః ఇష్టసిద్ధిర్భవిష్యతి॥

రవియొక్క సంబంధవీక్షణములవలన బంధుప్రీతి వివాహాది శుభకార్యములు జరుగుటయు రాజులవల్లనుంచి సౌఖ్యమును గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన ముత్యములు మణులు మొదలగువాని సంగ్రహము అపూర్వవస్తుసంపాదన ఇష్టకార్యసిద్ధి యివిగలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే బంధూనాముపకారకమ్
స్వస్త్రీవిలాసంపాండిత్యం విచిత్రగృహలాభకృత్
గురుణాసంయుతేదృష్టే పుత్రపీడాధనక్షయం
దేహబాధామతిభ్రంశం స్వాధికారవినాశనం॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన బంధూపకారము భార్యయొక్క సౌఖ్యము పాండిత్యము విచిత్రగృహలాభము యివిగలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రపీడధనవ్యయము దేహబాధ మతిచాంచల్యము ఉద్యోగభంగము యివిగలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే భోగస్త్రీభోగవైభవం
గృహేకళ్యాణసంపత్తిం వస్త్రలాభం విచిత్రకం
శనినాసంయుతేదృష్టే నీచసేవామహద్భయం
ఉద్యోగచలనంచైవ సమానజనపీడనం॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన వేశ్యాసంభోగము గృహమందు కళ్యాణవైభవము సంపత్తు వస్త్రలాభము గలుగును.

శనియొక్క సంబంధమువలన నీచసేవ విశేషభయము ఉద్యోగభంగము సమానజనపీడ యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా షష్టేలాభతృతీయగే
భౌమే బలయుతేవాపి వివాహాది సుఖప్రదం
స్త్రీపుత్రసౌఖ్యం సుఖదం మనోత్సాహం తథైవచ
భూలాభం ధాన్యవృద్ధించ గోలాభం ధనవృద్ధిదం
యత్నకార్యార్థసిద్ధించ దేహారోగ్యం తథైవచ॥

దశానాథునిలగాయతు కుజుడు కేంద్రకోణములయందుగాని తృతీయ షష్టలాభములయందుగాని బలయుక్తుడై యున్నయెడల వివాహాది సౌఖ్యములు స్త్రీపుత్రసౌఖ్యము భూలాభము ధాన్యవృద్ధి పశులాభము ధనవృద్ధి యత్నకార్యసిద్ధి మనోత్సాహమున్నూ గలుగును.

శ్లో॥ దాయేశాదష్టమేరాశౌ వ్యయేవానీచరాశిగే
అపకీర్తిభయంచైవ మానహానిర్భవిష్యతి

చోరాగ్నిరిపుబాధాచ స్థాననాశంతథైవచ
యత్నకార్యవినాశశ్చ శత్రుబాధాభవిష్యతి॥

దశానాథుని లగాయతు కుజుడు అష్టమవ్యయముల యందుగాని నీచయందుగాని యున్నయెడల అపకీర్తి భయము మానభంగము యివిగలుగును. మరియును చోరులవల్లను అగ్ని వల్లను రాజులవల్లను భయము స్థానభ్రష్టత్వము యత్నకార్య వినాశనము యివిగలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం మహిషీదానమాచరేత్॥

ద్వితీయసప్తమములయందు కుజుడున్నయెడల అపమృత్యుభయముగలుగును. అట్టిదోషముపోవుటకై గేదెనుదానమును జేసినయెడల సౌఖ్యముగలుగును.

శనిదశలో రాహుభుక్తి సం 2 మా 10 రో 6.

శ్లో॥ శనేరంతర్గతేరాహౌ తృతీయేషష్ఠలాభగే
క్వచిత్సౌఖ్యంక్వచిద్ధాన్యం క్వచిత్కీర్తింక్వచిద్ధనం
వస్త్రవాహనభూషాప్తిం క్రియవిక్రియభూషణం॥

రాహువు తృతీయషష్ఠలాభములయందున్నయెడల స్వల్పసౌఖ్యము స్వల్పధాన్యము స్వల్పకీర్తిస్వల్పధనము వస్త్రవాహనభూషణప్రాప్తి వస్తువులుకొనుట అమ్ముటయు గలుగును.

శ్లో॥ శనేరంతర్గతేరాహౌ నీచేవాష్టమరిఫ్ఫగే
కేంద్రేవాకోణసంస్థేచ పాపగ్రహయుతేక్షితే

గృహదాహోక్షిరోగశ్చ దారాపుత్రమహద్భయం
స్థానచ్యుతింమనోదుఃఖం నిజాచారవివర్జితం॥

యీరాహువు నీచయందుగాని అష్టమవ్యయముల యందుగాని కేంద్రకోణములయందుగాని పాపగ్రహయుక్తుడై యున్నయెడల గృహము దగ్ధమగుటయు నేత్రరోగము భార్యాపుత్రభయము స్థానభ్రష్టత్వము మనోదుఃఖము ఆచారము విడిచిపెట్టుటయు యివిగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే రాజదండోధనక్షయః
పైత్యభ్రమణరోగాది దుర్గారణ్యచరోభవేత్
శశినాసంయుతేదృష్టే మాతృపీడామహద్భయం
అభిమానాదిభంగంచ హ్యపకీర్తిభయంతథా॥

రవియొక్క సంబంధవీక్షణములవలన రాజదండన, ధననష్టము, మతిచాంచల్యము మహదారణ్య సంచారము యివిగలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మాతృపీడ విశేషభయము అభిమానము మానభంగము అపకీర్తి భయమున్నూ గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే శత్రువర్గకృతంభయం
సహోదరవినాశశ్చ అగ్నిబాధాభవిష్యతి
బుధేనసంయుతేదృష్టే విద్యాలాభోభవిష్యతి
వస్త్రాభరణవృద్ధిశ్చ మిత్రవర్గవిరోధకృత్॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన శస్త్రములవల్ల నుంచి స్వబంధువులవల్లనుంచి భయము సోదరనష్టము అగ్నిబాధ యివిగలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన విద్యాలాభము వస్త్రములు ఆభరణములు వీనియొక్క సంపాదన స్నేహితులతో విరోధము యివిగలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే కులాచారవినాశనం
పుత్రపీడాద్రవ్యహానిః దేహబాధాభవిష్యతి
శుక్రేణసంయుతేదృష్టే దారాపుత్రవినాశనం
స్త్రీవివాదంమనఃక్లేశం వాహనాదిపశుక్షయం॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన కులాచారమును విడిచిపెట్టుటయు పుత్రపీడ ధననష్టము శరీరబాధ యివిగలుగును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన దారాపుత్రవినాశనము స్త్రీలతోవాదము మనోవిచారము వాహనములు పశువులు మొదలగువాని నాశనమునుగలుగును.

శ్లో॥ శనినాసంయుతేదృష్టే సమానజవనాశనం
చండాలజనసంవాదం తన్మూలాద్ద్రవ్యనాశనం॥

శనియొక్క సంబంధవీక్షణములవలన సమానమనుజునియొక్క నాశనము చండాలురతో విరోధము వారిమూలముగా నధనష్టమున్నూ గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్టగేకేంద్రే త్రికోణేలాభగేపివా
తృతీయేశుభసంయుక్తే ధనధాన్యసమృద్ధిదః
యానవాహనసంప్రాప్తిః దారాపుత్రాదిసౌఖ్యదః
సమానప్రభుసన్మానం వివిధైర్ధనలాభకృత్॥

దశానాథునిలగాయతు రాహువుషష్ఠమమందుగాని కేంద్రమందుగాని తృతీయలాభములయందుగాని కోణములయందుగాని బలయుక్తుడై యున్నయెడల ధనధాన్యసమృద్ధి పల్లకివాహనము మొదలగువాని సంప్రాప్తి భార్యాపుత్రులయొక్క సౌఖ్యము సమానమైనప్రభువుయొక్క అనుగ్రహము అనేకవిధములుగా ధనలాభమున్నూగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రగేహే చేవ్యయేవాపాపసంయుతే
కరోతివిపులంకష్టం మహదాపత్సుసంభవం.
బంధుశోకంవ్యాకులంచ విధవాకలహంతథా
దాయాదికలహంచైవరాజమూలాద్ధనక్షయం॥

దశానాథునిలగాయతు రాహువు కేంద్రములయందుగాని నీచయందుగాని వ్యయమందుగాని పాపయుక్తుడైయున్నయెడల విశేషకష్టములు గొప్పఆపత్తు బంధుశోకము, వ్యాకులత, విధవలతో కలహము జ్ఞాతివిరోధము రాజమూలకముగా ధననష్టమున్నూ గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థే వామృత్యుబాధానసంశయః
తద్దోషపరిహారార్థం నాగదానంచకారయేత్
సుబ్రహ్మణ్యజపంకుర్యాద్దానేనారోగ్యమావిశేత్॥

ద్వితీయసప్తమములయందు రాహువున్న యెడల అపమృత్యుభయముగలుగును. అట్టిదోషముపోవుటకై నాగదానము సుబ్రహ్మణ్యజపమునుచేసిన యెడల ఆరోగ్యముగలుగును.

శనిదశలో గురుభుక్తి సం 2 మా 6 రో 12

శ్లో॥ శనేరంతర్గతేజీవే స్వోచ్చకేంద్రత్రికోణగే
లాభేవాధనరాశిస్థే(భార్యావిభవతోషితః
దేవద్విజార్చనంచైవ పుత్రదారధనాన్వితం
జయమానాన్వితంసౌఖ్యం రాజసన్మానవైభవం॥

గురుడుఉచ్ఛయందుగాని కేంద్రకోణములయందుగాని ధనలాభములయందుగాని ఉన్నను భార్యాసౌఖ్యమును దేవబ్రాహ్మణపూజయును పుత్రదారాసౌఖ్యమును రాజసన్మానమును జయమును గలుగును.

శ్లో॥ శనేరంతర్గతే జీవేనీచేషష్ఠాష్టరిష్ఫగే
ధర్మక్షయోవిత్తహా నిర్గ్రామణ్యంచాపసౌఖ్యకం
కుటుంబకలహంచైవ మహద్దుఃఖంభవిష్యతి॥

శనిలో గుర్వంతర్దశయందు గురుడు నీచయందుగాని షష్ఠాష్టవ్యయములయందుగాని ఉన్నయెడల ధర్మక్షయము ధననష్టము గ్రామాధికారము అపసౌఖ్యము కుటుంబకలహము మహాదుఃఖమును గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే గురుదేవద్విజార్చనం
తీర్థయాత్రాఫలప్రాప్తి శ్శివపూజాఫలప్రదః

శశినాసంయుతేదృష్టే పురనాథత్వమేవచ
అశ్వాందోళ్యాదిలాభంచ యుద్ధేచజయమాప్నుయాత్॥

రవియొక్క సంబంధవీక్షణములవలన గురువు దేవతలు బ్రాహ్మణులు పెద్దలయొక్క పూజయు తీర్థయాత్రాఫలము శివపూజాఫలము యివిగలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన గ్రామాధికారము గుర్రములు పల్లకీమొదలగువాని లాభము యుద్ధమందుజయమును గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే ప్రవాళమణిలాభకృత్
సహోదరాదివృద్ధిశ్చ క్షేత్రవృద్ధిస్తుజాయతే
బుధేనసంయుతేదృష్టే గురుపూజాభవిష్యతి
శివపూజాదిసిద్ధిశ్చ పుత్రప్రాప్తిర్భవిష్యతి॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన పగడములు మణులు మొదలగువాని లాభమును సోదరసౌఖ్యము భూవృద్ధి యివిగలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన గురుపూజయు శివపూజ పుత్రసంతానప్రాప్తి యివిగలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే స్త్రీసౌఖ్యంబహులాభకృత్
[illegible]ంభూషణప్రాప్తిః మహారాజాశ్రయస్తథా
శనినాసంయుతేదృష్టే దాసీదాసవినాశనం
పశుధాన్యవినాశశ్చ దేహబాధాభవిష్యతి॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన స్త్రీసౌఖ్యము విశేషలాభము వాహనము భూషణములు రాజానుగ్రహము గలుగును.

శనియొక్క సంబంధమువలన దాసదాసీజన నష్టము పశునష్టము ధాన్యనాశనము శరీరకష్టము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా దుశ్చిక్యేలాభగేపివా
శుభగ్రహయుతేవాపి కళ్యాణాదిశుభంభవేత్
పుత్రదారాదిసౌఖ్యంచ పుత్రజన్మాదిసంభవం
స్వప్రభోస్తుమహత్సౌఖ్యం రాజమూలాద్ధనాగమం
బ్రాహ్మణప్రభుమిత్రత్వం బంధూనాముపకారకం
యజ్ఞకర్మాదిసంప్రాప్తి రత్నదానపరోభవేత్

దశానాధునిలగాయతు గురుడు కేంద్రకోణములయందుగాని తృతీయ లాభములయందుగాని శుభగ్రహ సంబంధములుగలిగియున్నయెడల కళ్యాణాది సుఖములు దారాపుత్రాది సౌఖ్యము పుత్రోత్సవము స్వప్రభువువల్లనుంచిసౌఖ్యము రాజమూలకముగా ధనలాభము బ్రాహ్మణప్రభువువల్లనుంచి స్నేహము బంధూపకారము యజ్ఞకర్మలుచేయుటరత్నదానములుచేయుట యివి యీఅంతర్దశలయందు లభించును.

శ్లో॥ దాయేశాదష్టమేషష్ఠే వ్యయేవాపాపసంయుతే
గురుపుత్రవినాశాది సమానజననాశనం
మిత్రవర్గవిరోధత్వం ధననాశస్తథైవచ
శూద్రసేవామహావ్యాధిః స్త్రీపీడాబంధుభిర్ద్వేషం॥

దశానాధునిలగాయతు షష్ఠాష్టవ్యయములయందు పాపయుక్తుడై గురుడున్నయెడల అట్టిగురుభుక్తియందు గురుపుత్రనాశనము సమానజననష్టము మిత్రులతో విరోధము ధననాశనము శూద్రసేవ మహావ్యాధి స్త్రీలయొక్కయు బంధువులయొక్కయు పీడ యివి గలుగును.

శ్లో॥ ద్వితీయద్యూననాథేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం త్రియంబకజపంచరేత్
స్వర్ణేననిర్మితంఛాగదానేనారోగ్యమావిశేత్

ద్వితీయసప్తమములయందు గురుడున్నయెడల మృత్యుభయముగలుగును. అట్టిదోషములుపోవుటకై త్రియంబక జపమును బంగారముతో చేయబడిన మేకదానమును చేసినయెడల సౌఖ్య ముగలుగును.

బుధమహాదశలో బుధభుక్తి సం 2 మా 4 రో 27

శ్లో॥ బుధస్యాంతర్గతేసౌమ్యే కేంద్రలాభత్రికోణగే
స్వోచ్ఛేవాధనరాశిస్థే శుభగ్రహయుతేక్షితే
కృషివాణిజ్యలాభంచ బంధుమిత్రసమాగమం
గణితంసిల్పకౌశల్యం దారాపుత్రాదివర్ధనం॥

బుధదశలో బుధాంతర్దశయందు బుధుడు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని ఉచ్ఛయందుగాని ధనస్థానమందుగాని యున్నయెడల వ్యవసాయమువల్లను వర్తకమువల్లను లాభము బంధుమిత్రులతో స్నేహము గణిత

మందును శిల్పవిద్యయందును నేర్పును దారాపుత్రాభివృద్ధియు నుగలుగును.

శ్లో॥ బుధస్యాంతర్గతే సౌమ్యే నీచేషష్ఠాష్టరిష్ఫగే
పుత్రదారార్థపీడాచ రోగోత్పత్తిర్మహాద్భయం
కుటుంబకలహంచైవ బుద్ధినాశోధనవ్యయః॥

బుధాంతర్దశయందు బుధుడు నీచయందుగాని షష్ఠాష్టవ్యయములయందుగాని యున్నయెడల పుత్రులయొక్కయు భార్యయొక్కయు పీడయును మహారోగము విశేషభయము కుటుంబకలహము బుద్ధినాశనము ధనవ్యయమును 'గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే దుర్గాధీశత్వమాప్నుయాత్
పితృవర్గశుభంచైవ రాజప్రీతిర్న సంశయః
శశినాసంయుతేదృష్టే స్వస్త్రీసౌఖ్యంసుతోదయం
భూషణానివిశేషాణి సంగ్రహస్వస్యమందిరే॥

రవియొక్క సంబంధమువలన పర్వతాధిపత్యము పితృవర్గాది సౌఖ్యము శుభము రాజసన్మానము యివిగలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన భార్యాసౌఖ్యము పుత్రప్రాప్తి విశేషాలంకారప్రాప్తి గృహమందు సౌఖ్యమును గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే యుద్ధేశత్రువివృద్ధిదం
దాయాదికలహంచైవ వ్యవహారేపరాభవం
గురుణాసంయుతేదృష్టే సుతోత్పత్తిర్నసంశయః
దేవతాదర్శనప్రాప్తిహ్య పూర్వప్రియదర్శనం॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన యుద్ధమందు శత్రువృద్ధి జ్ఞాతివిరోధము వ్యవహారములయందు అపజయమును గలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రసంతానప్రాప్తి దేవతాదర్శనము యివిగలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే చిత్రవస్త్రాదిసంగ్రహం
యానవాహనసంప్రాప్తి మధికారాధిలబ్ధవాన్
శనినాసంయుతేదృష్టే నిగళంరాజవిడ్వరం
కారాగృహప్రవేశంచ బంధుద్వేషంతథైవచ॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన విచిత్రవస్త్రములు పల్లకీవాహనము ఉద్యోగప్రాప్తి యివిగలుగును.

శనియొక్క సంబంధ వీక్షములవలన నిగళము రాజదండన కారాగృహప్రవేశము బంధువిరోధము యివిగలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థే వాహ్యాపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం విష్ణుసాహస్రికంజపేత్॥

ద్వితీయసప్తములయందు బుధుడున్నయెడల అపమృత్యుభయముగలుగును. అట్టిదోషముపోవుటకై విష్ణుసహస్రనామములు జపించినయెడల సౌఖ్యముగలుగును.

బుధదశలో కేతుభుక్తి మా. 11 రో. 27

శ్లో॥ బుధస్యాంతర్గతే కేతౌ కేంద్రలాభత్రికోణగే
క్వచిద్దుఃఖంక్వచిత్సౌఖ్యం మిత్రశత్రుసమాగమం
వాణిజ్యాత్స్వల్పలాభంచ ధర్మమూలాద్ధనవ్యయం।

బుధదశలో కేతుభుక్తియందు కేతువు కేంద్రకోణములయందుగాని ఉచ్చయందుగాని లాభమందుగాని ఉన్న యెడల స్వల్పదుఃఖము స్వల్పసౌఖ్యము మిత్రశత్రుసమాగమము యివిగలుగును.

శ్లో॥ బుధస్యాంతర్గతే కేతౌ షష్ఠాష్టవ్యయరిప్ఫగే
పుత్రమిత్రాదిమరణం పితుర్నాశమథాపివా
స్థానార్థకలహాయానం మిత్రబంధువిరోధితా॥

యీ కేతువు షష్ఠాష్టవ్యయములయందున్న యెడల పుత్రులయొక్కయు స్నేహితులయొక్కయు మరణమున్ను పితృ నష్టము స్థానభ్రష్టత్వము బంధువులతోను మిత్రులతోను విరోధము గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే శిరోరోగంమహద్భయం
పైత్యరోగవివృద్ధించ నృపచోరాగ్నిపీడనం
శశినాసంయుతేదృష్టే మాతృనష్టంమనోవ్యథా
అకాలభోజనంచైవ ధననాశంతథైవచ

రవియొక్క సంబంధ వీక్షణముల వలన శిరోరోగము విశేషభయము పైత్యరోగవృద్ధి రాజులవల్లను అగ్నివల్లను చోరులవల్లను భయమున్ను గలుగును.

చంద్రునియొక్క సంబంధ వీక్షణములవలన మాతృనష్టము మనోవ్యాకులత అకాలభోజనము ధననష్టమును గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే భాతృవంశవినాశనం
శస్త్రచోరాగ్నిబాధాచ విషసర్పాదిజంభయం
బుధేనసంయుతేదృష్టే బాంధవానాం వివృద్ధిదం
వివాహాదిశుభంచైవ యత్నకార్యార్థసిద్ధిదం

కుజునియొక్క సంబంధ వీక్షణములవలన సోదరవంశము నశించుటయు శస్త్రములవల్లను అగ్నివల్లను దొంగలవల్లను భయమున్ను విషమువల్లను సర్పవిషమువల్లను భయమున్ను గలుగును.

బుధునియొక్క సంబంధ వీక్షణమువలన బంధువృద్ధి వివాహాదిశుభకార్యములుజరుగుటయుకార్యసిద్ధి యివిగలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే గురుద్వేషంసుతక్షయం
సుమిత్రరాజకోపంచసమానజననాశనం
శుక్రేణసంయుతేదృష్టే స్త్రీపుత్రకలహంతథా
సర్వత్రకలహంచైవ యానవాహననాశనం

గురునియొక్క సంబంధవీక్షణములవలన గురుద్వేషము పుత్రనాశనము ముఖ్యస్నేహితునితోను రాజులతోను విరోధము సమానమనుజునియొక్క నష్టము యివిగలుగును శుక్రుని యొక్క సంబంధ వీక్షణములవలన స్త్రీలతోను పుత్రులతోను కలహమున్ను సమస్తజనులతో ద్వేషము వాహనాదినష్టము గలుగును.

శ్లో॥ శనినాసంయుతేదృష్టే సమానజననాశనం
కృషిక్షేత్రవినాశంచ ధాన్యనాశంతథైవచ

శనియొక్క సంబంధవీక్షణములవలన సమానమనుజుని యొక్కనష్టము భూమివ్యవసాయము వీనియొక్కయు ధాన్యము యొక్కయు నాశనమును గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా తృతీయేలాభగేపివా
షష్ఠేవాశుభసంయుక్తే ధనవృద్ధింతథైవచ
గోలాభం చాశ్వలాభంచ స్త్రీసౌఖ్యంబంధుసంయుతం
విద్యాలాభంకీర్తిలాభం యత్నకార్యార్థసిద్ధిదం

దశానాథుని లగాయతు కేతువు కేంద్రకోణములయందుగాని తృతీయలాభముల యందుగాని షష్టమమందుగాని శుభయుక్తుడై యున్నయెడల ధనవృద్ధి గోలాభము అశ్వలాభము స్త్రీసౌఖ్యము బంధుసన్మానము విద్యాలాభము కీర్తి యత్నకార్యసిద్ధి యినిగలుగును.

శ్లో॥ దాయేశాద్రంధ్రగేవాపి వ్యయేచాపాపసంయుతే
అతికష్టంమానభంగమపకీర్తి భయంతథా
సమానజననాశంచ స్త్రీపీడాబంధునిగ్రహం
సమస్తవస్తునాశంచ చతుష్పాజ్జీవనాశనం

దశానాథుని లగాయతు కేతువు అష్టమమందుగాని వ్యయమందుగాని పాపయుక్తుడై యున్నయెడల మిక్కిలికష్టము మానభంగము అపకీర్తిభయము సమానమనుజునియొక్క నష్టము స్త్రీపీడ బంధువిరోధము సమస్తవస్తునాశనము పశు నష్టము యివిగలుగును.

శ్లో॥ ద్వితీయద్యూనరాశిస్థేహ్యపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం మహిషీదానమాచరేత్॥

ద్వితీయ సప్తమములయందు కేతువున్నయెడల అపమృత్యుభయము గలుగును అట్టి దోషముపోవుటకై గేదెను దానము చేయవలెను.

బుధదశలో శుక్రభుక్తి సం॥ 2 మా॥ 10

శ్లో॥ బుధస్యాంతర్గతేశుక్రే స్వోచ్చేవా కేంద్రకోణగే
రాజసన్మానసుర్థాప్తిం పుత్రస్త్రీధనసంపదః
వస్త్రవాహనభూప్రాప్తిం దేహారోగ్యంమహోత్సుఖం॥

బుధునిదశలో శుక్రభుక్తియందు శుక్రుడుఉచ్చయందుగాని కేంద్రకోణములయందుగాని ఉన్నయెడల రాజసన్మానము ధనలాభము పుత్రస్త్రీధనసంపత్తు వస్త్రములు వాహనములు భూషణములు వీనిలాభము శరీరసౌఖ్యము విశేషసుఖమును గలుగును.

శ్లో॥ బుధస్యాంతర్గతేశుక్రే నీచే షష్ఠాష్టరిప్ఫగే
ఉద్యోగభంగంక్లేశంచ స్వబంధుజననాశనం
భూవివాదం స్వబంధూనాంనాశనం స్వపదచ్యుతిం॥

బుధునియొక్క దశలో శుక్రభుక్తియందు శుక్రుడు నీచయందుగాని షష్ఠాష్టవ్యయముల యందుగాని ఉన్నయెడల ఉద్యోగభంగము దుఃఖము బంధునాశనము భూవివాదము ముఖ్యబంధువునియొక్క మరణము స్థానభ్రష్టత్వము యివి గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టె రాజకోపోధనక్షయః
యత్నకార్యవినాశశ్చస్వస్థానచలనంభవేత్
చంద్రేణసంయుతేదృష్టె మాతృకష్టం మనోవ్యథాం॥
చింతితార్థవినాశంచ సర్వకార్యవినాశనం

రవియొక్క సంబంధవీక్షణముల వలన రాజకోపము ధననష్టము యత్నకార్యసిద్ధి స్వస్థానచలనము యివి గలుగును చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మాతృపీడమనో వ్యాకులత అర్థనాశనము సర్వకార్యభంగమును గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టె స్త్రీమూలాత్కలహోభవేత్
కళత్రదేహబాధాచ సోదరద్వేషమాప్నుయాత్
బుధేనసంయుతేదృష్టె ధర్మచింతాపరోభవేత్
గణితాగమశిల్పాదివిద్యా సంగ్రహతత్పరః॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన స్త్రీమూలకముగా కలహము కళత్రశరీరమునకుపీడ సోదరునితోవిరోధమున్ను గలుగును

బుధునియొక్క సంబంధ వీక్షణములవలన ధర్మకార్యములు చేయుటయందిష్టము గణితమునందును వేదశాస్త్రములయందును శిల్పవిద్యయందును నేర్పునుయివి గలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టె పుత్రవృద్ధింధనాగమం
దేహారోగ్యంచ కీర్తించ సర్వకార్యసుసిద్ధిదం

శనినాసంయుతేదృష్టే స్వభృత్య కలహంతథా
కృషిక్షేత్రవినాశంచ ధనధాన్య వినాశనం॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన సంతానసౌఖ్యము ధనలాభము శరీరసౌఖ్యము కీర్తి సర్వకార్యములు నెరవేరుటయు గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన భృత్యులతో విరోధము భూనాశనము వ్యవసాయనష్టము ధనధాన్యనాశనమును గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణే వాతృతీయే లాభగేపివా
శుభగ్రహయుతేవాపి హేమభూషణవృద్ధిదం
దుకూలవస్త్రసంప్రాప్తిమ పూర్వవస్తుసంగ్రహం
పశువాహనవృద్ధించ గృహేకళ్యాణ సంభ్రమం
దారాపుత్రాదిసౌఖ్యంచ మిత్రప్రభువ శాత్సుఖం
అన్నదానరతోనిత్యం బంధూనాముపకారకం॥

దశానాధుని లగాయతు శుక్రుడు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహసంబంధములు గలిగియున్నయెడల సువర్ణవస్తుసంప్రాప్తి పట్టువస్త్రముల సంపాదన అపూర్వవస్తుసంపాదన పశువృద్ధి వాహనసౌఖ్యము గృహమందు కళ్యాణము జరుగుటయు దారాపుత్రసౌఖ్యము మిత్రప్రభువుల్లనుంచి సౌఖ్యము నిత్యాన్నదానపరుడును బంధుపకారమున్ను గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్టరంధ్రే వావ్యయేవా పాపసంయుతే
నీచరాశిగతేవాపి దారపీడా భవిష్యతి
సమానజనపీడాచ యాత్రాయాం కార్యనాశనం
దూరాదప్రియవార్తాచహ్యాకస్మాత్కలహ స్తథా॥

దశానాథునిలగాయతు శుక్రుడు షష్ఠాష్టవ్యయముల యందు పాపగ్రహయుక్తుడై యున్నయెడలను నీచయందున్నను కళత్రపీడయు సమానమనుజునియొక్క శరీరపీడయు యాత్రయందు కార్యనాశనమును దూరస్థలమునుంచి అప్రియ వార్తయు అకస్మాత్తుగా కలహమున్ను గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా అపమృత్యుభయంతథా
తద్దోషపరిహారార్థం శ్వేతాంగాం దానమాచరేత్
దుర్గాలక్ష్మీజపం కుర్యాదాయురారోగ్యవర్ధనం॥

ద్వితీయసప్తమములయందు శుక్రుడున్నయెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై తెల్లని గోవును దానమును దుర్గాలక్ష్మీజపమును చేసినయెడల ఆయురారోగ్యము గలుగును.

బుధదశలో రవిభుక్తి మా 10 రో 6

శ్లో॥ బుధస్యాంతర్గతేభానౌ స్వోచ్ఛే కేంద్రత్రికోణగే
ధైర్యం విత్తసుతాప్తించ సమరే జయమాప్నుయాత్
విద్యాలాభం నృపాత్ప్రీతిం వస్త్రవాహన భూషణం॥

రవి కేంద్రత్రికోణములయందుగాని ఉఛ్ఛయందుగాని వున్నయెడల ధైర్యము ధనలాభము సంతానసౌఖ్యము యుద్ధ

మందు జయము విద్యాలాభము రాజులవలన సంతోషము వస్త్రవాహనాలంకారప్రాప్తియును గలుగును.

శ్లో॥ బుధస్యాంతర్గతే భానౌనీచే షష్ఠాష్టరిప్ఫగే
వాక్పారుష్యం మనోదుఃఖం నేత్రరోగం మహద్భయం
పితృనాశం శత్రువృద్ధి శ్చోరాది నృపపీడనం॥

రవి నీచయందుగాని షష్ఠాష్ట వ్యయములయందుగాని ఉన్నయెడల పరుషవాక్యములు పలుకుటయు దుఃఖము నేత్రరోగము మిక్కిలి భయము పితృనష్టము శత్రువృద్ధి చోరులవలన పీడయున్నూ గలుగును.

శ్లో॥ శశినాసంయుతేదృష్టే మణిభూషణ సంగ్రహం
విచిత్రవస్త్రాభరణం గురుపుత్రాది సౌఖ్యదం
కుజేనసంయుతేదృష్టే ప్రవాళమణి లాభకృత్
రక్తవస్త్రాదిలాభంచ ధనవృద్ధిస్సుజాయతే॥

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మణులు భూషణములు మొదలగువాని సంపాదనయు విచిత్రమైన అలంకారములు వస్త్రములు మొదలగువాని సౌఖ్యమును గురు వుపుత్రులు వీరియొక్క సౌఖ్యమును గలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణములవలన మంచిపగడములు మణులు వీనియొక్కయు యెర్రనివస్త్రములుయొక్కయు లాభమును ధనవృద్ధియు గలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే నానామూలార్థనాగమం
బంధుకళ్యాణవిభవం వారస్త్రీ సంగమం లభేత్

గురుణాసంయుతేదృష్టే పుత్రవృద్ధిర్భవిష్యతి
దేహసౌఖ్యధనప్రాప్తిర్బహువస్తు సుసంగ్రహః॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన అనేకవిధములుగా ధనలాభమున్నూ బంధుకళ్యాణము వైభవము వారస్త్రీ సంభోగమును గలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రవృద్ధి శరీరసౌఖ్యము ధనలాభము విశేషవస్తుసంపాదన యివిగలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే వాహనం గోవృద్ధిదం
వరభూషణలాభశ్చ కళ్యాణంభవతిధ్రువం
శనినావస్త్రనాశాదివాహనం పశునాశనం
ఆప్తబంధువియోగంచ దాసీదాసాదినాశనం॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన వాహనము గోవులు వీనియొక్క లాభము భూషణలాభము కళ్యాణము యివిగలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన వస్త్రనాశనము వాహననాశనము పశునాశనము ముఖ్యబంధువునియొక్క వియోగము దాసదాసీజనములయొక్క నష్టము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాత్తృతీయే లాభగేపివా
శుభగ్రహేణ సంయుక్తే ఉద్యోగప్రాప్తిమేవచ
తత్వజ్ఞానాదివార్తాభిః కాలక్షేపం సుతోత్సవం
అపూర్వబంధు సంప్రాప్తిం నిత్యంసంపదవైభవం॥

దశానాధుని లగాయతు రవి కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుక్తుడై యున్నయెడల ఉద్యోగప్రాప్తి తత్వజ్ఞానాది సంభాషణతో కాలము గడుపుట పుత్రోత్సవము అపూర్వబంధుదర్శనము యెల్లప్పుడును సంపదతోనిండియుండుట యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠగేవాపివ్యయే వారంధ్రగేపివా
పాపగ్రహయుతేనాపి మనఃక్లేశం ధనవ్యయం
వివాహే కలహంచైవ స్త్రీపీడాంబంధునిగ్రహం
ధాన్యార్థపశునాశంచ అధికార వినాశనం॥

దశానాధునిలగాయతు రవి షష్ఠాష్టవ్యయములయందున్నయెడలను పాపులతోగూడినను మనోక్లేశము ధనవ్యయము వివాహసమయమందు కలహము స్త్రీపీడ బంధువిరోధము ధాన్యము ధనము పశువులు వీనియొక్క నాశనము అధికార నాశనమును గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థే వా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం సూర్యప్రీతికరో భవేత్॥

ద్వితీయసప్తమములయందు రవియున్నయెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై సూర్యనారాయణస్తోత్రమును గోధుమదానమును చేయవలెను.

బుధదశలో చంద్రభుక్తి సం 1 మా 5

శ్లో॥ బుధస్యాంతర్గతే చంద్రే కేంద్రలాభ త్రికోణగే
శుభగ్రహయుతేదృష్టే దారాపుత్రాభివర్ధనం

మాతృసౌఖ్యం మనోత్సాహం వాహనాంబరభూషణం
ధర్మయజ్ఞం వివాహంచ రాజ్యశ్రీధన సంపదః॥

బుధదశలో చంద్రాంతర్దశయందు చంద్రుడు కేంద్ర కోణములయందుగాని లాభమందుగాని శుభగ్రహసంబంధవీక్షణములు గలిగియున్న యెడల భార్యాపుత్రులయొక్క అభివృద్ధి మాతృసౌఖ్యము మనోత్సాహము వాహనములు వస్త్రములు ధర్మము యజ్ఞముచేయుట వివాహము రాజ్యప్రాప్తి ధనము యివిగలుగును.

శ్లో॥ బుధస్యాంతర్గతే చంద్రే నీచే షష్ఠాష్టరిఫ్ఫగే
మాతృసౌఖ్య విహీనంచ కృషి గోభూమినాశనం
వ్యాపారేధననష్టంచ గృహదారార్థనాశనం॥

చంద్రుడు నీచయందుగాని షష్ఠాష్టవ్యయములయందుగాని ఉండెనేని మాతృసౌఖ్యము లేకపోవుటయును వ్యవసాయనష్టము గోభూనష్టము వ్యాపారమువలన నష్టము గృహదారార్థ నాశనమున్ను గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే మార్గసంచారమేవచ
స్వస్థాననాశంకురుతే ధనహానిర్భవిష్యతి
కుజేన సంయుతేదృష్టే వివాహాది శుభప్రదః
సహోదరాదివృద్ధిశ్చ బంధువృద్ధిర్భవిష్యతి
బుధేనసంయుతేదృష్టే శాస్త్రాభ్యాసాది చింతనం
తీర్థస్నానఫలం ప్రాప్తింవ్యాపారాద్ధనలాభకృత్॥

రవియొక్క సంబంధవీక్షణములవల్ల మార్గసంచారము స్థాననాశనము ధనహానియు గలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణములవలన వివాహాదిశుభకార్యములు జరుగుటయు సోదరవృద్ధి యివిగలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన శాస్త్రపరిశీలన తీర్థస్నానఫలము వ్యాపారమందు ధనలాభము యివిగలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే గురుభక్తి ద్విజార్చనం
మంత్రదీక్షా ప్రసంగాది సత్కర్మాణి పరిగ్రహః
శుక్రేణసంయుతేదృష్టే పరస్త్రీ సంగమంతథా
భూషణాది సమృద్ధించ యత్నకార్య సుసిద్ధిదం॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన గురుభక్తి బ్రాహ్మణపూజ మంత్రదీక్షా ప్రసంగము సత్కర్మలుచేయుట యివిగలుగును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన పరస్త్రీసంభోగము భూషణములు యత్నకార్యసిద్ధి యివిగలుగును.

శ్లో॥ శనినాసంయుతేదృష్టే నీచానాం కలహంతథా
పశుస్త్రీధనహానిశ్చ మానహానిర్భవిష్యతి॥

శనియొక్క సంబంధవీక్షణములవలన నీచులతో కలహము పశునష్టము ధనహాని మానహాని యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాతృతీయే లాభగేవాపివా
శుభగ్రహయుతేవాపి సుతలాభోధ నాగమః
అశ్వాదివాహన ప్రాప్తిః వరభూషణలబ్ధవాన్

యత్నకార్యార్థసిద్ధిశ్చ మహారాజాశ్రయస్తథా
దారాపుత్రాదిసౌఖ్యంచ కృషిధాన్య వివృద్ధిదః
దానధర్మాదివృద్ధిశ్చ దుర్గారాధనతత్పరః॥

దశానాథునిలగాయతు చంద్రుడు కేంద్రకోణముల యందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుక్తుడై యున్నయెడల పుత్రలాభము ధనలాభము అశ్వములు వాహనములు మంచివస్తువులు వీనియొక్క సంపాదన కార్యసిద్ధి మహారాజానుగ్రహము దారాపుత్రులయొక్క సౌఖ్యము వ్యవసాయాభివృద్ధి ధాన్యవృద్ధి దానములు ధర్మములు యివిచేయుటయు దుర్గారాధన చేయుటయు యివి గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠ రంధ్రేవావ్యయేవా పాపసంయుతే
నానాజనవిరోధశ్చ బంధుద్వేషో మనోవ్యథా
సర్వకార్యవినాశశ్చ స్వస్థాన చలనంతథా
నీచస్త్రీ కలహంచైవ వస్త్రహానిర్భవిష్యతి॥

దశానాథుని లగాయతు చంద్రుడు షష్ఠాష్టవ్యయముల యందున్నయెడల సకలజనవిరోధము బంధుద్వేషము మనోవ్యాకులత సర్వకార్యవినాశనము స్థానభ్రష్టత్వము నీచస్త్రీలతో కలహము వస్త్రహాని యివిగలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవాహ్యపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం దుర్గాదేవీ జపంచరేత్
రజితప్రతిమాదానం కుర్యాచ్ఛాంతి మవాప్నుయాత్॥

ద్వితీయ సప్తమములయందు చంద్రుడున్న యెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై దుర్గాదేవీజపమును రజితప్రతిమాదానమును చేసినయెడలశాంతి గలుగును.

బుధదశలోకుజభుక్తి మా 11 రో 27

శ్లో॥ బుధస్యాంతర్గతేభౌమే కేంద్రలాభత్రికోణగే
భ్రాతృసౌఖ్యంమనోత్సాహం విద్యావాహనభూషణం
భూలాభం ధనలాభంచ రాజసన్మానవైభవం॥

కుజుడు కేంద్రకోణములయందుగాని లాభమందుగాని యున్నయెడల సోదరసౌఖ్యము మనోత్సాహము విద్య, వాహనము భూషణములు భూలాభము ధనలాభమురాజసన్మానము వైభవమును గలుగును.

శ్లో॥ బుధస్యాంతర్గతేభౌమే నీచేషష్ఠాష్టరిఫ్ఫగే
గృహక్షేత్రవినాశంచ భ్రాతృవర్గవినాశనం
పూర్వవిత్తవినాశంచ రాజమూలాద్ధనవ్యయం॥

కుజాంతర్దశయందుకుజుడు నీచయందుగాని షష్టాష్ట వ్యయములయందుగాని ఉన్నయెడల గృహము క్షేత్రము సోదరులు వీనియొక్క నాశనము గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టె మహాప్రభువశాత్సుఖం
స్వాధికారవివృద్ధిశ్చ సంగ్రామేవిజయప్రదః
శశినాసంయుతేదృష్టె క్షీరాన్నాదిసుభోజనం
స్వస్త్రీశయ్యాసుఖప్రాప్తిః గాయకాదిసమాగమం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన మహారాజాను గ్రహమువలన ఉద్యోగాభివృద్ధి యుద్ధమందు జయము యివి గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన క్షీరాన్న భోజనము భార్యాసౌఖ్యము ఆనందము వేశ్యాసంగమము యివిగలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే బంధుమిత్రాదిసంకులః
వణిజ్యాల్లాద్ధనప్రాప్తిః సర్వకార్యార్థసిద్ధిదః
గురుణాసంయుతేదృష్టే పుత్రపీడాధనవ్యయః
గురుద్వేషోధర్మహాని బుద్ధిభ్రంశ స్తథైవచ

బుధునియొక్క సంబంధవీక్షణములవలన బంధువులు మిత్రులు మొదలగువారి సన్మానము వైశ్యుల మూలముగా ధనలాభము సర్వకార్యములయందు జయము యివిగలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన సంతాననష్టము ధనవ్యయము గురుద్వేషము ధర్మహాని మతిచాంచల్యము యివిగలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే గర్భస్రావాదిపీడనం
రక్తసంబంధరోగశ్చ కళత్రస్యనసంశయః
శనినాసంయుతేదృష్టే నీచారికలహంతథా
పశుదాసాదినాశంచ యత్నకార్యవినాశనం॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన గర్భస్రావము

వలన రోగముగలుగుట రక్తసంబంధరోగము కళత్రనష్టము గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన నీచులతోను శత్రువులతోను కలహము పశునష్టము దాసదాసీజననష్టము కార్యనాశనము యివి గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా తృతీయేలాభగేపివా
శుభగ్రహయుతేవాపి ఉచ్చరాశిస్థితేపివా
వాహనంభూపసన్మానం మణిభూషణశోభనం
స్త్రీపుత్రశుభసంపత్తిం గృహేకళ్యాణశోభనం
స్వనామాంకితఉద్యోగం కీర్తిలాభంతథైవచ॥
నీలవస్త్రాదిలాభంచ నీలోత్పలసుగంధకం
తీర్థస్నానఫలప్రాప్తిం సేతుస్నానమథాపివా
స్వప్రభోస్తుమహత్సౌఖ్యం సర్వకార్యసుసిద్ధిదం॥

దశానాథునిలగాయతు కుజుడు కేంద్రకోణములయందు గాని తృతీయలాభముల యందుగాని శుభగ్రహ సంబంధము గలిగియున్నను ఉచ్చయందున్నను వాహనము రాజసన్మానము మణులు భూషణములు వీనియొక్క సంగ్రహము స్త్రీలయొక్కయు పుత్రులయొక్కయు సౌఖ్యము గృహమందు కళ్యాణ మహోత్సవము ఉద్యోగాభివృద్ధికీర్తిలాభము నల్లని వస్త్రములయొక్కలాభము నల్లకలువలు పరిమళద్రవ్యములు వీనియొక్కలాభము తీర్థస్నానఫలము సేతుస్నానప్రాప్తి తనప్రభువువలన విశేషసౌఖ్యముగలుగుట కార్యసిద్ధియివి గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవా వ్యయేవానీచరాశిగే
పాపగ్రహయుతేవాపి ధననాశస్తథైవచ
బంధువర్గవిరోధశ్చ వహ్నిపీడాభవిష్యతి
స్వదేహేగుదబాధాచ విషసర్పభయంతథా
దారాపుత్రాది బాధాచహ్యాప్తబంధువినాశనం
సమానజనవిద్వేషందాయాది కలహంతథా

దశానాథునిలగాయతు కుజుడు షష్టాష్టమవ్యయముల యందున్నయెడలను నీచయందున్నను పాపగ్రహయుక్తుడైనను ధననాశనము బంధువిరోధము అగ్నిభయము గుదపీడనము విషమువల్లనుగాని సర్పములవలనగాని భయము భార్యాపుత్రులయొక్క పీడబంధునష్టము సమానమనుజునియొక్క విరోధము జ్ఞాతులతో కలహమున్ను గలుగును.

శ్లో॥ ద్వితీయద్యూనరాశిస్థే అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్ధమనడ్వాహంప్రదాపయేత్
మృత్యుంజయజపంవాపి స్కంధపూజాంసమాచరేత్

ద్వితీయ సప్తమములయందు కుజుడున్నయెడల అపమృత్యుభయముగలుగును. అట్టిదోషముపోవుటకై యెద్దును దానముచేయుటయు మృత్యుంజయజపమును. స్కంధపూజయు యివిచేసినయెడల సౌఖ్యముగలుగును.

బుధమహాదశలో రాహుభుక్తి సం2 మా6 రో18

శ్లో॥ బుధస్యాంతర్గతేరాహౌ తృతీయేషష్ఠలాభగే

ఉద్యోగాద్ధనలాభంచ గృహక్షేత్రాభివర్ధనం
క్రయవిక్రయవిత్తాప్తిం నృపమూలాద్ధనాగమం॥

రాహువు తృతీయమందుగాని షష్టమమందుగాని లాభమందుగాని యున్నయెడల ఉద్యోగలాభము ధనలాభము గృహక్షేత్రాభివృద్ధి క్రయవిక్రయములయందు ధనలాభము రాజమూలకముగా ధనలాభమున్ను గలుగును.

శ్లో॥ బుధస్యాంతర్గతేరాహౌ నీచేవా కేంద్రకోణగే
వ్యయస్థానేష్టమేవాపిపాపగ్రహయుతేక్షితే
కరోతిదుఃఖబాహుళ్యం ఋణశత్రువివర్ధనం
శరీరేరోగపీడాచకారాగృహనివేశనం॥

బుధదశలో రాహువు నీచయందుగాని కేంద్రకోణముల యందుగాని అష్టమవ్యయములయందుగాని పాపగ్రహ సంబంధములు గలిగియున్నయెడల విశేషమైనదుఃఖము శత్రువృద్ధి ఋణవృద్ధిరోగవృద్ధియివి గలుగుటయు కారా గృహప్రాప్తియుగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే శిరోరోగంతథైవచ
నేత్రపటలరోగార్తి పితృవర్గవినాశనం
శశినాసంయుతేదృష్టే మాతృహానిర్వినాశనం
సర్వత్రకలహంచైవ హ్యాయత్నేనధనక్షయం

రవియొక్క సంబంధ వీక్షణములవలన శిరోరోగము నేత్రపటలరోగము పితృవర్గనాశనమును గలుగును.

చంద్రునియొక్క సంబంధ వీక్షణములవలన మాతృహాని స్త్రీజననష్టము సమస్తజనులతో విరోధము అయత్నముగా ధనవ్యయమును గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే భ్రాతృభిఃకలహంతథా
దాయాదివృద్ధికలహం బంధుక్షయమవాప్నుయాత్
బుధేనసంయుతేదృష్టే జ్ఞానహీనేనభాషణం
అయుక్తాలాపవార్తాచ ఋణవృద్ధిర్భవిష్యతి

కుజునియొక్క సంబంధవీక్షణములవలన సోదరులతో కలహము జ్ఞాతిజనులతో కలహము బంధునాశనమును గలుగును. బుధునియొక్క సంబంధవీక్షణములవలన జ్ఞానహీనమైన సంభాషణచేయుట ఋణవృద్ధి గలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే గురుపుత్రవినాశనం
బుద్ధిజాడ్యం దేహబాధా ధనక్షయకరోభవేత్
శుక్రేణసంయుతేదృష్టే స్త్రీపుత్రాణాంశుభంతథా
వాహనాదిశుభప్రాప్తిః కల్యాణం పుత్రసంభవః

గురునియొక్క సంబంధ వీక్షణములవలన గురునియొక్కయు పుత్రులయొక్కయు నాశనమును బుద్ధిమాంద్యము శరీరపీడధననష్టము యివిగలుగును.

శుక్రునియొక్క సంబంధ వీక్షణములవలన స్త్రీలు పుత్రులు వీరలయొక్క సౌఖ్యము వాహనములు శుభకార్యములు జరుగుట కళ్యాణము పుత్రప్రాప్తియివి గలుగుటయు నగును.

శ్లో॥ శనినాసంయుతేదృష్టే దేహజాడ్యం మనోవ్యథా
పశుదాసాదినాశంచ స్వస్త్రీదేహస్యబాధకం

శనియొక్క సంబంధ వీక్షణములవలన శరీరపీడమనోవ్యాకులత పశునష్టము దాసదాసీజననష్టము భార్యయొక్క శరీరబాధయివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా దుశ్చిక్యేలాభగేపివా
షష్ఠేవాశుభసంయుక్తేహ్యపూర్వప్రియదర్శనం
కళత్రసౌఖ్యమాప్నోతి బంధుసౌఖ్యంభవేత్తథా
పుత్రమిత్రాదిసౌఖ్యంచ సర్వకార్యసుసిద్ధిదం

దశానాధుని లగాయతు కేంద్రకోణముల యందుగాని తృతీయలాభములయందుగాని షష్ఠస్థానమందుగాని బలయుక్తుడై రాహువున్నయెడల పూర్వస్నేహితునియొక్క దర్శనము కళత్రసౌఖ్యము బంధుసౌఖ్యము పుత్రులు మిత్రులు వీరియొక్కసౌఖ్యము సర్వకార్యములయందు జయమునుగలుగును.

శ్లో॥ దాయేశాద్రంధ్రగేవాపి వ్యయేవాపాపసంయుతే
దేహబాధామతిభ్రంశః పరదారాదిసంగ్రహః
అపకీర్తిభయంచైవ విధవాకలహస్తథా॥
అకాలభోజనప్రాప్తిర్యత్న కార్యార్థనాశనం॥

దశానాధుని లగాయతు రాహువు అష్టమవ్యయముల యందు పాపగ్రహయుక్తుడై యున్నయెడల శరీరపీడమతిభ్రంశము పరస్త్రీసంభోగము అపకీర్తి భయము విధవతో

కలహము అకాలభోజనము యత్నకార్యార్థ నాశనమును గలుగును.

శ్లో॥ ద్వితీయ సప్తమస్థే వాహ్యాపమృత్యుర్భ విష్యతి ।
తద్దోషపరిహారార్థంరుద్ర సాహస్రికంజపేత్ ।
ఛాగదానం ప్రకుర్వీత సర్వసంపత్ప్రదాయకం ॥

ద్వితీయ సప్తమస్థానములయందు రాహువున్నయెడల అపమృత్యుభయముగలుగును. అట్టిదోషము పోపుటకై రుద్ర సహస్రజపమును మేకదానమును జేసినయెడల సమస్తసౌఖ్యములు గలుగును.

బుధదశలో గురుభుక్తి సం 2 మా 3 రో 6

శ్లో॥ బుధస్యాంతర్గతే జీవే స్వోచ్ఛ కేంద్ర త్రికోణగే
విదేశయానాదర్థాప్తిః యశోవిద్యాం జయంసుఖం
దేశాధిపత్యం మంత్రిత్వం లభతే నాత్రసంశయః
దారాపుత్రాదిసౌఖ్యంచ న్యాయమూలాద్ధనాగమం॥

గురుడు కేంద్రకోణములయందుగాని ఉచ్చయందుగాని యున్నయెడల విదేశవ్యాపారమువలన ధనలాభము యశస్సు విద్య జయము సౌఖ్యము గలుగును. మరియు దేశాధిపత్యము మంత్రిత్వము భార్యాపుత్రులయొక్క సౌఖ్యము న్యాయమూలముగా ధనమార్జించుటయు గలుగును.

శ్లో॥ లగ్నషష్ఠాష్టగేజీవేవ్యయేవా నీచరాశిగే
శన్యారఫణిసంయుక్తే కలహం బంధునాశనం

చోరాదార్నిజ్ఞో భయంక్లేశం పితృమాతృ వినాశనం
జ్వరవ్రణాగ్ని పీడాచ జీవగోభూమినాశనం॥

లగ్నములగాయతు షష్ఠాష్టవ్యయములయందు గురుడున్నయెడలను శని కుజ కేతువులతో గలిసినను కలహము బంధునష్టము దొంగలవల్లను రాజులవల్లను భయము దుఃఖము పితృమాతృనష్టము జ్వరము వ్రణములు అగ్ని వీనివలన బాధ పశునష్టము భూవ్యయము గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే కృషిమూలాద్ధనాగమం
ఉద్యోగలాభంకురుతే రాజసన్మానమేవచ
శశినాసంయుతేదృష్టె వస్త్రలాభం శుభోదయం
మనస్సంతోష సౌఖ్యంచ మాతృవంశ వివర్ధనం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన వ్యవసాయమూలకముగా ధనలాభము ఉద్యోగలాభము రాజసన్మానము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన వస్త్రలాభము శుభము మనస్సంతోషము సౌఖ్యము మాతృవంశవృద్ధి యివిగలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే యుద్ధేజయమవాప్నుయాత్
స్వవారేరాజసన్మానం భూమిలాభం తథైవచ
బుధేనసంయుతేదృష్టె వస్త్రభూషణ లబ్ధవాన్
విద్యావినోదగోష్టించ పండితైస్సహసమాగమం॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన యుద్ధమందు జయము గురువారమునాడు రాజదర్శనము భూమిలాభము యివిగలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన మంచివస్త్రములు అలంకారములు విద్యావినోదము విద్యాగోష్ఠి పండితజనసందర్శనము యివిగలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే స్త్రీసౌఖ్యం యానవృద్ధిదం
స్వప్రభోస్తు మహాకీర్తిం వస్త్రాభరణ సంగ్రహం
శనినాసంయుతేదృష్టే గళరోగం తథైవచ
భృత్యవర్గ వినాశంచ పూజ్యానాంతు విరోధకృత్॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన స్త్రీసౌఖ్యం వాహనసౌఖ్యము ప్రభుసన్మానము కీర్తి వస్త్రాభరణసంగ్రహము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాతృతీయే లాభగేపివా
శుభగ్రహాయుతేవాపి ధనలాభము దీరయేత్
ఉద్యోగలాభంకురుతే కళత్రాదిసుసౌఖ్యదం
కృషిక్షేత్రవివృద్ధించ ధాన్యలాభం తథైవచ
స్వప్రభోస్తు మహత్సౌఖ్యం స్వవారే నృపదర్శనం॥

దశానాధునిలగాయతు గురుడు కేంద్రకోణములయందున్నను తృతీయలాభములయందున్నను శుభగ్రహయుక్తుడైయున్నయెడల ధనలాభము ఉద్యోగలాభము కళత్రసౌఖ్యము వ్యవసాయవృద్ధి క్షేత్రవృద్ధి ధాన్యలాభము స్వప్రభువువ

నుంచి సౌఖ్యము గురువారమునాడు రాజదర్శనమును గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రే వావ్యయేవా పాపసంయుతే
బ్రాహ్మణానాం విరోధశ్చ పుత్రద్వేషో భవిష్యతి
దేహబాధా బుద్ధినాశం కలహం స్థాననాశనం
సమానజనకష్టంచ చతుష్పాజ్జీవనాశనం॥

దశానాధునిలగాయతు గురుడు షష్ఠాష్టవ్యయముల యందున్నను పాపగ్రహయుక్తుడైనయెడల బ్రాహ్మణవిరోధము పుత్రద్వేషము శరీరకష్టము బుద్ధినాశనము కలహము స్థానభ్రష్టత్వము సమానమనుజునియొక్క కష్టము పశునష్ట యివి గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా అపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం మృత్యుంజయ జపంచరేత్
కాంచన ప్రతిమాదానం గురుప్రీతి కరంతథా॥

ద్వితీయసప్తమస్థానములయందు గురుడున్నయెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై మృత్యుంజయజపమును సువర్ణప్రతిమాదానమును చేసినయెడల గురుప్రీతి గలుగును.

బుధదశలో శనిభుక్తి సం 2 మా 8 రో 9

శ్లో॥ బుధస్యాంతర్గతేమందే తృతీయే షష్ఠలాభగే
రాజపూజ్యం కృషేర్లాభం ధనధాన్య వివర్ధనం

స్వబంధు దారపుత్రాణా మారోగ్యం భూషణాదికం
భృత్యమిత్రార్థసంపత్తిర్లభతే కర్మసంగ్రహం॥

శని తృతీయమందుగాని షష్టమమందుగాని లాభమం
దుగాని యున్నయెడల రాజపూజ్యమున్ను వ్యవసాయమువలన
లాభమున్ను ధనధాన్యాభివృద్ధియును దారాపుత్రాది సౌఖ్య
మున్ను భూషణలాభము బంధుమిత్రసమాగమము ధనలాభ
ముగలుగును.

శ్లో॥ బుధస్యాంతర్గతే మందే కేంద్రే వాష్టమసంయుతే
కోణేవారిప్ఫ సంస్థేచ గుల్మశూలాదిపీడనం
పరోపవాదం బంధూనాం మరణం ధననాశనం
ఉద్యోగభంగం దుఃఖంచ స్థలధాన్య వినాశనం॥

శని కేంద్రకోణములయందుగాని అష్టమందుగాని కోణ
ములయందుగాని వ్యయమందుగాని యున్నయెడల గుల్మ
వ్యాధియున్ను శూలవ్యాధియున్ను పరులవలన అపవాదము
న్ను బంధువుల మరణమున్ను ధననాశనమున్ను ఉద్యోగభంగ
మున్ను దుఃఖమున్ను ధనధాన్య వినాశమున్ను గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే పితృనాశం ధనక్షయం
శిరోరోగంచ కలహం మహత్సంగర సంభవం
శశినాసంయుతేదృష్టే మాతృబంధు వినాశనం
అకాలభోజనప్రాప్తిం యత్నకార్యవినాశనం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన పితృనాశనము ధన
క్షయము శిరోరోగము కలహము గొప్పయుద్ధము గలుగును

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మాతృనష్ట
ము బంధునష్టము అకాలభోజనము కార్యనాశనము గలుగును.

శ్లో॥ కుజేనజాతివైషమ్యం తన్మూలాద్ధననాశనం
విషశస్త్రాది బాధాచ ఉష్ణరోగాది సంభవం
బుధేనసంయుతేదృష్టే లిపివిద్యావిశారదః
వ్యవహారేణ చాతుర్యః బంధుపోషణతత్పరః॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన జ్ఞాతివిరోధము
అందుమూలముగా ధనవ్యయము విషమువల్లనుంచిన్ని శస్త్ర
మువల్లనుంచిన్ని బాధయు ఉష్ణరోగము యివిగలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన లిపివిద్యయం
దు నేర్పరితనము వ్యవహారమందు చాతుర్యము బంధుపోష
ణయు గలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే పుత్రపీడామతిభ్రమః
బ్రాహ్మణాది విరోధశ్చయత్నకార్య వినాశనం
శుక్రేణసంయుతేదృష్టే ఖ్యాతిలాభోధనప్రదః
దారాపుత్రాది సౌఖ్యంచ వాహనాధిపసంగ్రహః॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రపీడ మతి
చాంచల్యము బ్రాహ్మణవిరోధము కార్యనాశనము గలు
గును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన విశేషలా
భము ధనవృద్ధి భార్యాపుత్రులయొక్క సౌఖ్యము వాహనము
యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్ర కోణేవా విక్రమేలాభ రాశిగే
శుభగ్రహయుతేవాపి శుభశోచన వృద్ధిదః
అత్యాశ్రయేషు ప్రీతిశ్చ సభా పాండిత్య శీలవాన్
అపూర్వవస్తులాభశ్చ వేదాంతార్థ విశారదః
శూద్రప్రభువశాత్సౌఖ్యం సర్వకార్యార్థ సంగ్రహః

దశానాధుని లగాయతు శని కేంద్రకోణములయందు గాని విక్రమస్థానమందుగాని లాభమందుగాని శుభగ్రహ యుక్తుడై యున్నయెడల శుభశోభనములు జరుగుటయు సభల యందు పాండిత్యశీలము అపూర్వవస్తుసంపాదన వేదాంతార్థ విచారముగలవాడగుట శూద్రప్రభువుల్లనుంచి సౌఖ్యమున్ను సర్వకాలములయందు జయమున్ను ధనలాభము గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠ రంధ్రేవావ్యయేవా నీచరాశిగే
పాపగ్రహయుతేవాపి దేహబాధాభవిష్యతి
స్వస్థానచలనంహానిః గురుబంధువినాశనం
క్షితీశాత్కలహశ్చైవ స్వాధికార వినాశనం॥

దశానాధునిలగాయతు షష్ఠాష్టవ్యయములయందుగాని నీచయందుగాని పాపగ్రహయుతుడై శనియున్నయెడల శరీర పీడ స్థానభ్రష్టత్వము గురువు బంధువులు వీరియొక్క నాశనము రాజవిరోధము అధికారనాశనమును గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమ స్థేవాహ్య పమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం మహిషీదానమాచరేత్॥

ద్వితీయసప్తమస్థానములయందు శనియున్నయెడల అప

మృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై గేదెదానమును చేయవలెను.

కేతుదశలో కేతుభుక్తి మా 4 రో 27

శ్లో॥ కేతోరంతర్గతే కేతౌతృతీయే షష్ఠలాభగే
జ్ఞానమీశ్వరభక్తిశ్చ రోగార్తిర్బంధమోచనం
ధర్మమూలాద్ధనాప్తించ పురాణశ్రవణాదికం॥

కేతుదశలో కేతువు తృతీయషష్ఠలాభములయందున్న యెడల జ్ఞానమున్ను ఈశ్వరభక్తియున్న రోగమువల్లనుంచిన్ని దుఃఖమువల్లనుంచిన్ని విముక్తియు పురాణశ్రవణమును గలుగును.

శ్లో॥ కేతోరంతర్గతే కేతౌవ్యయేవాష్టమసంయుతే
శరీరేవ్యాధిపీడాచ స్థానభ్రష్టం ధనక్షయం
ఉద్యోగభంగం దుఃఖంచ కారాగృహనివేశనం॥

కేతువు అష్టమవ్యయములయందున్నయెడల శరీరమందు వ్యాధియు స్థానభ్రష్టత్వము ధననష్టము ఉద్యోగభంగము దుఃఖము కారాగృహనివేశమును గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే స్వాధికారవినాశనం
రాజకోపం కార్యహానిం శిరోరోగంనసంశయః
శశినాసంయుతేదృష్టే మాతృవంశవినాశనం
మనఃఖేదం మానభంగ మశ్వవాహన నాశనం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన ఉద్యోగనష్టము రాజవిరోధము కార్యహాని శిరోరోగము గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మాతృవంశనాశనము మనోదుఃఖము మానభంగము అశ్వములు వాహనములు మొదలగువాని నాశనమును గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే విషశస్త్రాగ్నిజంభయం
ఉద్యోగహానిం దుఃఖశ్చ భగినీ వంశనాశనం॥
బుధేనసంయుతేదృష్టే బంధుద్వేషమవాప్నుయాత్
అకాలభోజనప్రాప్తిం మిత్రబంధువిరోధితాం

కుజునియొక్క సంబంధవీక్షణములవలన విషమువల్లనుంచిన్ని శస్త్రములవల్లనుంచిన్ని అగ్నివల్లనుంచిన్ని భయమున్నూ ఉద్యోగభంగము దుఃఖము భగినీవంశ నాశనమును గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన బంధువిరోధము అకాలభోజనము బంధుమిత్రాదులతో విరోధము యివి గలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే గురుపుత్రాదిపీడనం
దేహబాధామతిభ్రంశం స్త్రీమూలాద్ధననాశనం
శుక్రేణసంయుతేదృష్టే కళత్రస్యతుపీడనం
వాహనాదివినాశంచ స్త్రీమూలాద్ధననాశనం

గురునియొక్క సంబంధ వీక్షణములవలన గురువుపుత్రులు వీరియొక్క నాశనమును శరీరపీడ మతిచాంచల్యము స్త్రీమూలకముగా ధననష్టమును గలుగును.

శుక్రునియొక్క సంబంధ వీక్షణములవలన కళత్రపీడ

వాహననష్టము స్త్రీమూలకముగా ధననాశనమును గలుగును.

శ్లో॥ శనినాసంయుతేదృష్టే దాసీదాసాదినిగ్రహం
కారాగృహాంతరప్రాప్తిం నిగళంరాజనిగ్రహం

శనియొక్క సంబంధవీక్షణములవలన దాసదాసీజననష్టము కారాగృహప్రవేశము రాజాగ్రహమువల్లనుంచి నిగళప్రాప్తియివిగలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవాహ్యాపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం మృత్యుంజయజపంచరేత్
ఉమామహేశ్వరందానం కుర్యాదాయుష్యవర్ధనం

ద్వితీయసప్తమములయందు కేతువున్నయెడల అపమృత్యు భయముగలుగును. దానికిమృత్యుంజయజపమును ఉమామహేశ్వరప్రతిమా దానమును చేసినయెడలఆయురారోగ్యములుగలుగును.

కేతుదశలో శుక్రభుక్తి సం1 మా2

శ్లో॥ కేతోరంతర్గతే శుక్రే స్వోచ్చే కేంద్రత్రికోణగే
క్షేత్రపుత్రార్థలాభంచ వాహనాంబరభూషణం
విద్యాలాభంయశోవృద్ధిం గృహేకళ్యాణవర్ధనం

శుక్రభుక్తియందు శుక్రుడు ఉచ్చయందుగాని కేంద్రక్షోణములయందుగాని యున్నయెడల భూమిపుత్రులు ధనము వీనియొక్క లాభమును వాహనములు వస్త్రములు అలంకారములు వీటియొక్కలాభమును విద్యాలాభము యశోవృద్ధిగృహమందు కళ్యాణము జరుగుటయు గలుగును.

శ్లో॥ కేతోరంతర్గతే శుక్రే నీచే షష్ఠాష్టరిప్పగే
దారాపుత్రాదిపీడా చ దేహకార్శ్యం ధనక్షయం
రాజకార్యవిరోధశ్చ ధర్మమూలాద్ధనవ్యయం

శుక్రభుక్తియందు శుక్రుడు నీచయందుగాని షష్ఠాష్టవ్యయముల యందుగాని వున్నయెడల భార్యాపుత్రాదిపీడయు దేహము యెండిపోవుటయు ధననష్టమును రాచకార్యముల యందు విరోధము గలుగుట ధర్మమూలకముగా ధనవ్యయమును గలుగును.

శ్లో॥ రవిణా సంయుతే దృష్టే రాజానుగ్రహశాంతికం
సర్వకార్యవినాశంచ రాజకార్యవినాశనం
శశినా సంయుతే దృష్టే రత్నభూషణలాభవాన్
విచిత్రవస్త్రలాభంచ వాహనాదివివృద్ధిదం

రవియొక్క సంబంధవీక్షణములవలన రాజానుగ్రహము లేకపోవుటయు సర్వకార్యనాశనము రాజకార్య నాశనమును గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన రత్నములు భూషణములు వీనియొక్క లాభము విచిత్రవస్త్రలాభము వాహనవృద్ధియివి గలుగును.

శ్లో॥ కుజేన సంయుతే దృష్టే జ్ఞాతీనాం కలహం తథా
చోరభీతించ రోగాంశ్చ హ్యపకీర్తి భయం తథా
బుధేన సంయుతే దృష్టే విద్యాలాభం ధనాగమం
బంధూనాముపకారంచ వణిజ్ మూలాద్ధనాగమం॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన జ్ఞాతులతో విరోధము చోరభీతి రోగము అపకీర్తి భయముయివి గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన విద్యాలాభము ధనలాభము బంధూపకారము వర్తకులమూలకముగా ధనలాభము యివిగలుగును.

శ్లో॥ గురుణా సంయుతే దృష్టే పుత్రవృద్ధిర్భవిష్యతి
దేహారోగ్యం చార్థలాభం సర్వకార్య సుసిద్ధిదం
శనినా సంయుతే దృష్టే దారాపుత్రాదిపీడనం
సమానజనశోకంచ పశుక్షేత్ర వినాశనం॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రసంతానము శరీరసౌఖ్యము ధనలాభము సర్వకార్యములయందు జయము యివిగలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన భార్యాపుత్రుల యొక్క శరీరపీడ సమానమనుజునియొక్క శోకము పశునాశనము భూనాశనమును గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్ర కోణే వా తృతీయే లాభగేపివా
లక్ష్మీకటాక్షచిహ్నాని మహారాజాశ్రయం తథా
స్వాధికారవివృద్ధించ రత్నలాభం వినిర్దిశేత్
స్వస్త్రీసౌఖ్యం పుత్రసౌఖ్యం వేశ్యాసంగమనం తథా
సుఖశయ్యా వివృద్ధించ రత్నలాభం వినిర్దిశేత్॥

దశానాథుని లగాయతు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుక్రుడున్నయెడల మహాలక్ష్మీ

కటాక్షము మహారాజానుగ్రహమును గలుగును. మరియును ఉద్యోగసౌఖ్యము రత్నలాభము స్త్రీసౌఖ్యము పుత్రసౌఖ్యము వేశ్యాసంగమము సుఖశయ్య ధనాగమము దాసజనవృద్ధి యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠగే రంధ్రే వ్యయేవా పాపసంయుతే
నీచాంశకగతేవాపి స్త్రీమూలాత్కలహోభవేత్
ధననాశం మనఃఖేదం బంధువిద్వేష మేవచ
అన్యస్థలప్రవాసంచ సమానజనపీడనం॥

దశానాధునిలగాయితు శుక్రుడు షష్ఠాష్టవ్యయముల యందున్నను పాపులతో గలిసినను నీచాంశను బొందినను స్త్రీమూలకముగా కలహమును ధననాశనము మనోవ్యాకులత బంధుద్వేషము సమానమనుజునియొక్క పీడ ద్వీపాంతరవాసమున్ను గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవాహ్యప మృత్యుభయంవదేత్
తద్దోషపరిహారార్థం దుర్గాదానం చకారయేత్॥

ద్వితీయసప్తమములయందు శుక్రుడున్నయెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై దుర్గాప్రతిమదానమును చేయవలెను.

కేతుదశలో రవిభుక్తి మా 4 రో 6

శ్లో॥ కేతోరంతర్గతే భానౌ తృతీయే షష్టలాభగే
స్వోచ్చే శుభయుతేదృష్టే వస్త్రవాహనభూషణం
ధనాప్తిం రాజసన్మానం దారాపుత్రవివర్ధనం॥

కేతుదశలో రవిభుక్తియందురవి తృతీయాష్టలాభముల యందుగాని ఉచ్చయందుగాని శుభగ్రహయుక్తుడై యున్నయెడల వస్త్రములు వాహనములు అలంకారములు ధనలాభము రాజసన్మానము భార్యాపుత్రులయొక్క అభివృద్ధి యివి గలుగును.

శ్లో॥ కేతోరంతర్గతే భానౌ నీచేవాష్ట మరిస్థగే
పాపగ్రహయుతేదృష్టే పాపమూలాద్ధనవ్యయం
జ్వరాతిసారకృచ్ఛంచ మేహపిత్తాదిపీడనం
ఉద్యోగభంగం దుఃఖంచ రాజమూలాచ్చ బంధనం॥

యీరవ్యంతర్దశయందు రవి నీచయందుగాని అష్టమవ్యయములయందుగాని పాపగ్రహయుతుడై యున్నయెడల పాపమూలకముగా ధనవ్యయమును జ్వరాతిసారము మూత్రకృచ్ఛ మేహపైత్యబాధ ఉద్యోగభంగము దుఃఖము రాజమూలకముగ బంధనప్రాప్తియు గలుగును.

శ్లో॥ చంద్రేణసంయుతేదృష్టే సుఖభోజన వర్జితం
సువస్త్రాది విహీనంచ వ్యాపారే ఋణవృద్ధిదం
కుజేనసంయుతేదృష్టే శస్త్రభీతిం రణేభయం
సోదరాణాంతు కలహం నృపచోరాగ్ని పీడనం॥

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన సుఖభోజనము మంచివస్త్రములు లేకపోవుటయు వ్యాపారమందు ఋణవృద్ధి గలుగుటయు గలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణములవలన శస్త్రమువలన

భయము యుద్ధమందు భీతియు సోదరులతో కలహమున్ను రాజులవల్ల నుంచి దొంగలవల్ల నుంచి అగ్నివల్లనుంచి భయమున్ను గలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే జటధారీ సమాగమం
తీర్థయాత్రాప్రసంగాది అధ్యాత్మజ్ఞానయుక్తవాక్
గురుణాసంయుతేదృష్టే సుతస్త్రీ సౌఖ్యమేవచ
దేహసౌఖ్యం ధనప్రాప్తిర్ధర్మబుద్ధి పరోభవేత్॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన యతీశ్వరునితో స్నేహము తీర్థయాత్రాప్రసంగము అధ్యాత్మమునందు విశేష పరిజ్ఞానము యివిగలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన స్త్రీపుత్రసౌఖ్యము శరీరసౌఖ్యము ధనప్రాప్తి ధర్మబుద్ధి యివిగలుగును.

శ్లో॥ శుక్రేణగంధతాంబూలాసిద్ధి సంతుష్టమానసః
యానవాహన సంప్రాప్తిం కళ్యాణం శుభవృద్ధిదం
శనినానీచకలహం మహావ్యాధిభయంతథా
పశుధాన వినాశంచ స్వప్రభోస్తు మహద్భయం॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన గంధతాంబూలప్రాప్తి మనస్సంతోషము వాహనము పల్లకీమొదలగు వానిలాభము కళ్యాణము శుభకార్యములు జరుగుటయు గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన నీచులతో కల

హము మహావ్యాధిభయము పశునష్టము దాననాశనము స్వప్రభువువల్లనుంచి భయమున్ను గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణే వాతృతీయే లాభగేపివా
అపూర్వ తీర్థయాత్రాది శివకేశవ పూజనం
నృపమూలాద్ధనప్రాప్తిం ఋణద్రవ్యాయతిం సుఖం
రిపుహానిం జయంచైవ పత్రికాగమనంతథా
అశ్వాదివాహన ప్రాప్తిం బంధుకళ్యాణ శోభనం
అన్నదాన రతోనిత్యం సత్కర్మ సహితోనరః॥

దశానాథుని లగాయతు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని రవియున్నయెడల పురాతనతీర్థయాత్రలు సేవించుటయు శివకేశవులయొక్క పూజయు రాజమూలకముగా ధనప్రాప్తి అప్పుయివ్వబడిన ద్రవ్యము లభించుటయు శత్రునష్టము జయము శుభలేఖలు వచ్చుటయు గుర్రములు వాహనములు మొదలగువానిలాభము బంధుకళ్యాణము శుభము నిత్యాన్నదాతయు మంచికర్మలు చేయువాడును అగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరాశిస్థే వ్యయేవామృత్యురాశిగే
పాపగ్రహయుతేవాపిసమానస్యమృతింవదేత్
అకస్మాద్ధ్యానచలనమాప్తవర్గభయంవదేత్
సర్వత్రకలహంచైవసర్వకార్యవినాశనం॥

దశానాథుని లగాయతు రవిషష్టవ్యయములయందుగాని మృత్యురాశియందుగాని పాపగ్రహయుక్తుడై యున్న యెడల

సమాన మనుజునియొక్క మరణము అకస్మాత్తుగస్థానచలనము బంధువులవల్లనుంచి భయము సమస్తజనులతో కలహమున్ను గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవాహ్యపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థంశివసహస్రకంజపేత్
కపిలంవృషభందద్యాచ్ఛాంతిహోమంచకారయేత్॥

ద్వితీయసప్తమములయందు రవియున్నయెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై శివసహస్రనామజపమును కపిలవర్ణముగల యెద్దునుదానము చేయుటయు శాంతిహోమాదులు చేయుటవలనను సౌఖ్యము గలుగును.

కేతుదశలోచంద్రభుక్తి మా 7

శ్లో॥ కేతోరంతర్గతేచంద్రే కేంద్రలాభత్రికోణగే
స్వోచ్చేవాధనరాశిస్థేశుభగ్రహయుతేక్షితే
దేహారోగ్యంనృపప్రీతింవాహనాంబరభూషణం
కళత్రపుత్రసంపత్తింవ్యాపారేణధనాగమం

కేతువులో చంద్రుడు ఉచ్చయందుగాని కేంద్రకోణములయందుగాని యుండి శుభగ్రహసంబంధవీక్షణములు గలిగియున్నయెడల దేహారోగ్యము రాజసన్మానము వస్త్రములు అలంకారములు వాహనములు యివిగలుగుటయు కళత్రపుత్రసంపత్తును వ్యాపారమందు ధనలాభమున్ను గలుగును.

శ్లో॥ కేతోరంతర్గతేచంద్రేనీచేవాష్టమరిప్ఫగే
షష్ఠేవాపాపసంయుక్తేపాపగ్రహయుతేక్షితే

మాతృసౌఖ్యవిహీనశ్చవాణిజ్యేనధనవ్యయం
ఋణవృద్ధిర్విశేషంచశత్రురోగవివర్ధనం॥

చంద్రాంతర్దశయందు చంద్రుడు నీచయందుగాని అష్టమమందుగాని వ్యయమందుగాని షష్టమమందుగాని పాపగ్రహసంబంధవీక్షణములుగలగి యున్నయెడల మాతృసౌఖ్యము లేకపోవుటయున్ను వర్తకవ్యాపారమువలన ధనవ్యయమున్ను ఋణవృద్ధి రోగవృద్ధి శత్రువృద్ధి యివి గలుగుటయునగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టేసంతాపంకలహంతథా
స్థాననాశంచకురుతేహ్యుద్యోగచలనంతథా॥
కుజేనసంయుతేదృష్టేవాహనాదివివృద్ధిదం
గోధాన్యధనవృద్ధించసోదరాణాంవివృద్ధిదం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన సంతాపముకలహము స్థానభ్రష్టత్వము ఉద్యోగభంగమునుగలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణములవలన వాహనముపశువులు ధనము ధాన్యము సోదరులు వీటియొక్కవృద్ధిగలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టేబంధువృద్ధింసుఖంభవేత్
వేదాంతశ్రవణంచైవనృపాలాత్సుఖమశ్నుతే॥
గురుణాసంయుతేదృష్టేపుత్రరాజ్యవివృద్ధిదం
ధనలాభంనృపాత్ప్రీతింయత్నకార్యార్థసిద్ధిదం॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన బంధువృద్ధిసుఖము వేదాంతశ్రవణము రాజులవల్లనుంచి సౌఖ్యమును గలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన సంతానము రాజ్యవృద్ధి ధనలాభము రాజానుగ్రహము కార్యసిద్ధి యివి గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే వస్త్రభూషణ సంగ్రహం
వాహనాదివివృద్ధించ స్వస్త్రీసౌఖ్యం తథైవచ
శనినాసంయుతేదృష్టే దాసీదాస సుతక్షయం
పశుధాన్యవినాశంచ నీచసేవాం తథైవచ॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన వస్త్రములు అలంకారములు వీటియొక్కలాభము వాహనసౌఖ్యము కళత్రసౌఖ్యమును గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన దాసదాసీజననష్టము సంతాననష్టము పశునష్టము ధాన్యహాని నీచసేవయు గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాదుశ్చిక్యే లాభగేపివా
శుభగ్రహాయుతే వాపిధనభూషణ లాభవాన్
శుభశోభన సంప్రాప్తిం చందనాది మహోత్సవం
నరవాహన యోగంచ రాజ్యలాభం మహత్సుఖం
విద్యావినోదగోష్టంచ నానామూలాద్ధనాగమం॥

దశానాథునిలగాయతు చంద్రుడు కేంద్రకోణముల యందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుక్తుడై యున్నయెడల ధనము అలంకారములు వీనియొక్క లాభ

మును శుభశోభనములు జరుగుటయు సంతానసౌఖ్యము నరవాహనయోగమును రాజ్యలాభము విశేషసౌఖ్యము విద్యావినోదగోష్ఠి అనేకవిధములుగా ధనలాభమును గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠ రంధ్రేవావ్యయేవా పాపసంయుతే
అపకీర్తిసంభవంచైవ రోగబాధాభవిష్యతి
విదేశవాససంప్రాప్తిం బంధుద్వేష మవాప్నుయాత్
యత్నకార్య వినాశంచ హ్యకాలే భోజనంవదేత్॥

దశానాథునిలగాయతు చంద్రుడు షష్ఠాష్టవ్యయముల యందు పాపగ్రహయుక్తుడైయున్నయెడల అపకీర్తి రోగము ద్వీపాంతరవాసము బంధుద్వేషము కార్యనాశనము అకాల భోజనము యివిగలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థే వాహ్యపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం దుర్గాసాహస్రకంజపేత్
రజతాశ్వప్రదానేన హ్యాయురారోగ్యవర్ధనం॥

ద్వితీయసప్తమములయందు చంద్రుడున్నయెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై దుర్గాసహస్రనామ జపమును వెండితో చేయబడిన అశ్వదానమును చేసినయెడల ఆయుర్వృద్ధి గలుగును.

కేతువులో కుజభుక్తి మా 4 రో 27

శ్లో॥ కేతోరంతర్గతే భౌమే తృతీయే షష్టలాభగే
స్వోచ్ఛేవాశుభరాశిస్థే శుభగ్రహయుతేక్షితే

భ్రాతృసౌఖ్యం మనోత్సాహం స్వార్జితక్షేత్రవర్ధనం
భోజనాంబరసౌఖ్యంచ కృషిభూషణ వాహనం॥

కేతుదశలో కుజభుక్తియందు కుజుడు తృతీయషష్ఠలాభములయందుగాని ఉచ్చయందుగాని శుభరాశియందుగాని శుభగ్రహయుతుడై యున్నయెడల భ్రాతృసౌఖ్యము మనోత్సాహము స్వార్జితమువలన భూసంపాదనయు భోజనసౌఖ్యము వస్త్రసౌఖ్యము వ్యవసాయలాభము వాహనభూషణములు యివిగలుగును.

శ్లో॥ కేతోరంతర్గతే భౌమేనీచ కేంద్రత్రికోణగే
కురాజదస్యువ్యాళేభ్యో మృత్యుబంధనమేవవా
విపదం పరదారేభ్యో మూత్రరోగ మపస్మృతిం
వమీవిరోచనవ్యాధిం కష్టంనష్టంచ సాహసం॥

కుజుడు నీచయందుగాని కేంద్రకోణములయందుగాని యున్నయెడల దుష్టునివలన పొందబడిన ధనముగలవాడును సర్పభయముగలవాడును మృత్యుభయమున్ను బంధనప్రాప్తియు పరస్త్రీలవలన ఆపత్తును నేత్రరోగమును కలహారోగము విశేషకష్టము విశేషధనవ్యయమున్ను గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే జ్వరస్ఫోట వ్రణాద్భయం
అరణ్యపథసంచారం హ్యపక్వాన్నాదిభోజనం॥
చంద్రేణసంయుతేదృష్టే మాతృవంశ వినాశనం
నేత్రబాధా మనస్తాపం మహారోగ వివృద్ధిదం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన జ్వరము స్ఫోటకము వ్రణబాధ వీనివలన భయము అరణ్యమునందు సంచరించుట అపక్వపదార్థభోజనమును గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మాతృవంశనష్టము నేత్రబాధ మనోవ్యాకులత విశేషరోగవృద్ధి యివి గలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే బంధువృద్ధిశ్చజాయతే
క్వచిత్కలహ సంతాపం దూరవార్తాగమం వదేత్
గురుణాసంయుతేదృష్టే రోగవిస్మృతిమాప్నుయాత్
విశేషధనహానిశ్చ శస్త్రపీడా తథైవచ॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన బంధువృద్ధి స్వల్పకలహము సంతాపము దూరవార్తాశ్రవణము యివి గలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన రోగభయము విశేషముగా ధననష్టము శస్త్రములవలన భయము యివి గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే యానవాహనవృద్ధిదం
వివాహాదిసుసౌఖ్యంచ వస్త్రాభరణసంగ్రహం॥
శనినాకలహంచైవ ధననాశం తథైవచ
అన్యస్థల ప్రవాసంచ సమానజననాశనం॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన పల్లకీవాహ

నము మొదలగువానివృద్ధి వివాహసౌఖ్యము వస్త్రాభరణప్రాప్తి యివిగలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన ధననాశనము అన్యస్థలప్రవాసము సమానజననాశనమును గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రరాశిస్థే వ్యయేవా మృత్యురాశిగే
పాపగ్రహయుతేనాపి గృహారామ వినాశనం
కుస్త్రీకలాపం విఫలం కృషిమూలాద్ధనక్షయం
చోరాగ్ని శత్రుబాధాచ సమానజననాశనం
అకస్మాత్కలహంచైవ వ్యవహారే భయంతథా
విషూచికాది బాధాంచ సర్వకార్య వినాశనం॥

దశానాధునిలగాయతు కేంద్రమందుగాని వ్యయమందుగాని ద్వితీయసప్తమములయందుగాని పాపగ్రహయుతుడై కుజుడున్నయెడల గృహములు తోటలు వీనియొక్క వాసమును దుర్మార్గస్త్రీలతో కలహమును వ్యవసాయమూలకముగా ధనవ్యయమున్ను దొంగలవల్లనుంచిగాని అగ్నివల్లనుంచిగాని పీడయు సమానమనుజునియొక్క నాశనమును అకస్మాత్తుగా కలహమున్ను వ్యవహారభయము విషూచికాది బాధయు సమస్తకార్యములయొక్క నాశనమును గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠగేవాపి తృతీయే లాభగేపివా
పంచమే నవమేవాపి శుభగ్రహయుతేపివా
నానామూలాద్ధనప్రాప్తిం ఋణాద్రవ్యాయతిం తథా
పురాధిపతిసన్మానం సర్వకార్యార్థ సిద్ధిదం॥

దశానాధుని లగాయతు కుజుడు షష్ఠమమందుగాని తృతీయలాభములయందుగాని పంచమనవమములయందుగాని శుభగ్రహయుతుడై యున్నయెడల అనేకవిధములుగా ధనరాబడియు ఋణములు వసూలు అగుటయు రాజసన్మానమును సర్వకార్యములయందు జయమున్ను గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా దేహతాపం జ్వరాదికం
దారాపీడా మహాక్లేశ మపమృత్యుభయంతథా
తద్దోషపరిహారార్థం సుబ్రహ్మణ్య జపంచరేత్
తైలకుంభప్రదానేనసుఖమారోగ్య మేష్యతి॥

ద్వితీయసప్తమములయందు కుజుడున్నయెడల తాపజ్వరము కళత్రపీడ విశేషదుఃఖము అపమృత్యుభయము గలుగును. ఈదోషము పోవుటకై సుబ్రహ్మణ్యేశ్వరజపమును తైలకుంభదానమును చేసినయెడల శరీరసౌఖ్యము గలుగును.

కేతుదశలో రాహుభుక్తి సం 1 మాం రో 18

శ్లో॥ కేతోరంతర్గతే రాహౌతృతీయే షష్ఠలాభగే
ఉత్తమైస్సహసంవాసః స్త్రీపుత్రసుఖమేవచ
తీర్థస్నానం సాహసంచ స్వర్ణరత్నాదిభూషణం॥

రాహువు తృతీయమందుగాని షష్ఠలాభములయందుగాని యున్నయెడల ఉత్తమపురుషులతో సహవాసము స్త్రీపుత్రసౌఖ్యము తీర్థస్నానఫలము సాహసము స్వర్ణరత్నాదిభూషణములు యివిగలుగును.

శ్లో॥ కేతోరంతర్గతే రాహౌవ్యయేవాష్టమసంస్థితే
కేంద్రాత్కోణసంస్థేవా పాపగ్రహయుతేక్షితే
ఉద్యోగభంగం దేహార్తిం నీచవృత్త్యాను జీవనం
శత్రువృద్ధిర్విశేషంచ కారాగృహనివేశనం॥

రాహువు వ్యయమందుగాని అష్టమమందుగాని యున్నను కేంద్రకోణములయందున్నను పాపగ్రహములతోఁగూడి నను చూడబడినను ఉద్యోగభంగము దేహపీడ నీచవ్యాపారమువలన జీవనము శత్రువృద్ధియు కారాగృహప్రాప్తియును గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే కలహం రాజవిగ్రహం
అధికారవినాశంచ శిరోభ్రమణమేవచ
శశినాసంయుతేదృష్టే మనఃఖేదం తథైవచ
చింతాశోకాదికలహం మాతృవంశ వినాశనం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన కలహము రాజవిరోధము ఉద్యోగనష్టము శిరోభ్రమణము యివిగలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మనోవ్యాకులత విచారము శోకము కలహము మాతృవంశనాశనము గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే స్వదేహే శస్త్రపీడనం
సహోదర వినాశంచ గ్రహాణే రోగసంభవం
బుధేనసంయుతేదృష్టే వ్యవహారే ధనక్షయం
పూర్వబంధు వినాశంచ దుష్కర్మ నిరతోయదా॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన శస్త్రముచే దెబ్బతగులుటవలన బాధయు సోదరనష్టము గ్రహణిరోగమును గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన వ్యవహారమందు ధననష్టము పూర్వబంధునాశనము నిత్యమున్ను దుష్కర్మములు చేయుటయు యివిగలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే గురుపుత్రవినాశనం
స్వదేహే రోగబాధాచ ధననాశం తథైవచ
శుక్రేణసంయుతేదృష్టే సుఖశయ్యాదినాశనం
వస్త్రభూషణనాశంచ గర్భస్రావాది పీడనం॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన గురువుపుత్రులు వీరియొక్క నాశనమును దేహమందు రోగబాధయు ధననాశనమును గలుగును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన శయ్యాసుఖము లేకపోవుటయు వస్త్రములు భూషణములు వీనియొక్క నాశనము గర్భస్రావరోగము యివిగలుగును.

శ్లో॥ శనినాసంయుతేదృష్టే నీచసేవా మహద్భయం
భృత్యమూలాత్స్థాననాశం సమానజననాశనం॥

శనియొక్క సంబంధవీక్షణములవలన నీచులయొక్క సేవయు విశేషభయమున్ను సేవకులమూలముగా స్థాననష్టము సమానమనుజునియొక్క నష్టము యివిగలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవాహ్యపమృత్యుర్భవిష్యతి
మహాకూష్మాండ దానేనహ్యాయురారోగ్యవర్ధనం॥

ద్వితీయసప్తమములయందు రాహువున్నయెడల అపమృత్యుభయముగలుగును. అట్టిదోషముపోవుటకై పెద్దగుమ్మడికాయను దానముచేసినయెడల ఆయురారోగ్యవృద్ధిగలుగును.

కేతుదశలో గురుభుక్తి మా 11 రో 6

శ్లో॥ కేతోరంతర్గతే జీవేస్వోచ్చే వా కేంద్రకోణగే
ధనేవాలాభరాశిస్థే శుభగ్రహయుతే క్షితే
వివాహోభూమిలాభశ్చ శత్రునాశశ్శివార్చనం
పుత్రోత్పత్తిశ్చ కీర్తిశ్చ రాజసన్మానవైభవం॥

గురుడు ఉచ్చయందుగాని కేంద్రకోణములయందుగాని ద్వితీయలాభములయందుగాని యున్నను శుభగ్రహసంబంధవీక్షణములు గలిగియున్నయెడల వివాహము భూలాభము శత్రునాశనము శివార్చనము పుత్రోత్పత్తియు విశేషకీర్తియు రాజసన్మానము వైభవము గలుగును.

శ్లో॥ కేతోరంతర్గతేజీవే షష్ఠేవాష్టమరిప్ఫగే
కర్మనాశంపదభ్రంశ మకస్మాత్కలహంవదేత్
మాతృనాశంతదీయంవా దారాపుత్రాదిపీడనం॥

గురుడు షష్ఠాష్టవ్యయముల యందున్నయెడల కర్మనాశము పదభ్రష్టత్వము అకస్మాత్తుగా కలహము మాతృనష్టము దారాపుత్రాదిపీడయు గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే పుత్రాణాంకలహంతథా
ధననాశంమానభంగ ముద్యోగచలనంతథా
చంద్రేణసంయుతేదృష్టే హ్యధికారాదిలాభవాన్
వాహనాభరణప్రాప్తిః బంధుసన్మానమేవచ॥

రవియొక్క సంబంధవీక్షణములవలన పుత్రులతో కలహముధననాశనము మానభంగము ఉద్యోగభంగముగల్గును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన ఉద్యోగప్రాప్తి వాహనలాభము అలంకారప్రాప్తి బంధుసన్మానము గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే తనుతాపంవినిర్దిశేత్
నానామూలాత్కలాపంచ చింతాశోకంతథైవచ
బుధేనసంయుతేదృష్టే విద్యాభ్యాసాదితత్పరః
ఋణద్రవ్యాయతిప్రాప్తి జీవనసంసుఖదంభవేత్॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన శరీరతాపము అనేకవైపులనుంచి చింతయు శోకమునుగలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన విద్యాభ్యాసము బాకీలు వసూలగుటయు సుఖజీవనమును గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే వేశ్యాస్త్రీనటసంకులం
కల్యాణాదిసుఖప్రాప్తిం టీకాగ్రంథాదిసంగ్రహం
శనినాసంయుతేదృష్టే దాసీదాసాదినిగ్రహం
సమానజననాశంచ ధాన్యనాశంతథైవచ॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన భోగమస్త్రీ

లతో పొందుట కళ్యాణము సౌఖ్యము తాత్పర్యసహితమైన గ్రంథమును చదువుటయివి మొదలగుమంచి ఫలములుగలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన దాసదాసీజనములుయొక్క నష్టము సమానమనుజుని నష్టము ధాన్యనాశమునుగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా దుశ్చిక్యే లాభగేపివా
శుభగ్రహయుతేవాపి ధనలాభం శుభప్రదం
శివదీక్షాఫలంసిద్ధిం దారాపుత్రాదిసౌఖ్యదం
యత్నకార్యార్థసిద్ధించ కృషిక్షేత్రవివృద్ధిదం
గోధనానిసమృద్ధించ గురుదేవసుదర్శనం॥

దశానాధునిలగాయతు గురుడు తృతీయలాభములయందుగాని కేంద్రకోణముల యందుగాని శుభగ్రహయుతుడై యున్నయెడల ధనలాభము శుభప్రదము శివదీక్షాఫలసిద్ధియు వ్యవసాయము భూమి వీనియొక్క వృద్ధి పశువులు ధనము వీనియొక్క లాభము గురునియొక్కయు దైవములయొక్కయు సందర్శనీయమును యివి గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవా వ్యయేవాపాపసంయుతే
ద్రవ్యనాశంమనఃఖేద మపకీర్తిభయంతథా
పుత్రదారావియోగంచ దుఃఖవ్యాధిభయంతథా
గురుద్వేషంస్థాననాశం పితృవంశవినాశనం॥

దశానాధుని లగాయతు గురుడు షష్ఠాష్టవ్యయముల యందున్నను పాపగ్రహములతో గలసినను ద్రవ్యనాశము

మనోవ్యాకులత అపకీర్తి భయము పుత్రదారావియోగము దుఃఖము వ్యాధిభయము గురుద్వేషము స్థానభ్రష్టత్వము పితృవంశనము గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవాహ్యపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం తిలదానం ప్రకల్పయేత్॥

ద్వితీయసప్తమస్థానములయందు గురుడున్నయెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై తిలదానము చేసినయెడల సౌఖ్యము గలుగును.

కేతుదశలో శనిభుక్తి సం 1 మా 1 రో 9

శ్లో॥ కేతోరంతర్గతే మందేతృతీయే షష్ఠలాభగే
దేవభూసురభక్తించ సుతదారవివర్ధనం
వస్త్రవాహనసౌఖ్యంచ పుత్రస్త్రీధనసంపదః॥

శని తృతీయషష్ఠలాభములయందున్నయెడల దేవబ్రాహ్మణభక్తియు పుత్రులయొక్కయు భార్యలయొక్కయు సౌఖ్యము వస్త్రములు వాహనములు వీనియొక్క లాభము స్త్రీపుత్రధనసంపత్తులు యివిగలుగును.

శ్లో॥ కేతోరంతర్గతే మందేనీచేవాష్టమరిష్పగే
కేంద్రేవాకోణసంస్థేతు పాపగ్రహయుతేక్షితే
గుహ్యరోగం విషార్తించ జ్వరవహ్నినృపాద్భయం
అత్మాప్తబంధుమరణం ఉద్యోగస్య వినాశనం.
మనోదుఃఖం మహత్కష్టం స్థాననాశం ధనక్షయం॥

కేతుదశలో శనిభుక్తియందు శని నీచయందుగాని అష్ట

మమందుగాని వ్యయమందుగాని కేంద్రకోణములయందుగాని పాపగ్రహములతో గలిసియున్నయెడల మూలరోగము విషమువలన బాధ జ్వరమువల్లను అగ్నివల్లను రాజులవలనను భయము. మిక్కిలి ఆప్తుడగు బంధువునియొక్క మరణము ఉద్యోగభ్రష్టత్వము దుఃఖము గొప్పకష్టము స్థాననష్టము ధనవ్యయమును గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే పితృబంధునాశనం
ఉద్యోగనాశనంచైవ ద్రవ్యనాశం మహద్భయం
శశినాసంయుతేదృష్టే మాతృవంశ వినాశనం
శిరోరోగాది బాధాచ సంతాపం కలహంతథా॥

రవియొక్క సంబంధవీక్షణములవలన పితృనష్టము బంధునాశనము ఉద్యోగనాశనము ధననష్టము విశేషభయమున్ను గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మాతృవంశనాశనము శిరోరోగము బాధ సంతాపము కలహమున్ను గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే భ్రాతృవంశ వినాశనం
యుద్ధేశత్రుభయంచైవ అగ్నిబాధా మనోవ్యథా
బుధేనసంయుతేదృష్టే బాంధవక్షయమావిశేత్
స్వస్థానాశనంచైవ మిత్రబంధు విరోధకృత్॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన సోదరవంశనాశము యుద్ధమందు శత్రుభయము అగ్నిబాధ మనోవ్యాకులతయు గలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన బంధుక్షయము స్వస్థానభ్రష్టత్వము మిత్రులయొక్క బంధువులయొక్కయు విరోధమున్ను గలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే పుత్రనాశం వినిర్దిశేత్
గురుద్వేషం ద్రవ్యనాశం నానాకార్య వినాశనం
శుక్రేణసంయుతేదృష్టే స్త్రీసౌఖ్యం బంధునిగ్రహం
పరదారాదిగమనం ద్రవ్యనష్టంచ జాయతే॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రనాశనము గురువిరోధము ద్రవ్యనష్టము తలపెట్టినకార్యము లన్నియు నశించుట గలుగును. శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన స్త్రీసౌఖ్యము బంధునష్టము పరస్త్రీగమనము ద్రవ్యనష్టము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్ర కోణేవాతృతీయే లాభగేపివా
శుభగ్రహాయుతేవాపి పశులాభం వినిర్దిశేత్
స్వస్త్రీసౌఖ్యం బంధువృద్ధింధనధాన్య వివృద్ధిదం
మిత్రప్రభువ శాత్సౌఖ్యం యుద్ధే శత్రువినాశనం
యత్నకార్య సుసిద్ధించ సర్వత్రారోగ్యమేవచ॥

దశానాథునిలగాయతు శని కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుతుడైయున్నయెడల పశులాభము స్త్రీసౌఖ్యము బంధువృద్ధి ధనధాన్య

వృద్ధి మిత్రప్రభువువల్ల నుంచి సౌఖ్యము యుద్ధమందు శత్రునష్టము యత్నకార్యసిద్ధియు సమస్తబంధువులయొక్క ఆరోగ్యమును గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ట రంధ్రే వావ్యయేవా పాపసంయుతే
వ్యాపారధననాశశ్చ సర్వధాన్యవ్యయోభవేత్
మిత్రప్రభు విరోధశ్చ స్వస్థాన చలనంభవేత్॥

దశానాథునిలగాయతు శని షష్ఠాష్టవ్యయములయందు పాపగ్రహసంబంధములు గలిగియున్నయెడల వ్యాపారమందు ధననష్టము ధాన్యనాశనము మిత్రప్రభువుయొక్క విరోధము స్థానచలనమును గలుగును.

కేతుదశలో బుధభుక్తి మా 11 రో 27

శ్లో॥ కేతోరంతర్గతే సౌమ్యే స్వోచ్చే వా కేంద్రకోణగే
ఆరోగ్య మతిసౌఖ్యంచ వాణిజ్యేన ధనాగమం
దారాపుత్రాది సౌఖ్యంచ పురాణశ్రవణాదికం॥

బుధుడు ఉచ్చయందుగాని కేంద్రకోణములయందుగాని యున్నయెడల ఆరోగ్యమున్ను విశేషసౌఖ్యమున్ను వర్తకవ్యాపారమువలన ధనలాభము దారాపుత్రాదిసౌ పురాణశ్రవణము గలుగును.

శ్లో॥ కేతోరంతర్గతే సౌమ్యే షష్ఠేవాష్టమరిష్ఫగే
విషార్తిం బంధువిద్వేషం కృషిగోభూమినాశనం
శత్రువృద్ధిర్విశేషంచ నిజాచార వివర్జితం॥

బుధుడు షష్ఠాష్టవ్యయములయందున్నయెడల విషము వలన భయము బంధువిరోధము వ్యవసాయనష్టము పశునష్టము భూనాశనము శత్రువృద్ధి ఆచారహీనమును గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే ఉద్యోగం లభతేధ్రువం
పుత్రమిత్రాదిసౌఖ్యంచ ధనధాన్యవివృద్ధిదం
శశినాసంయుతేదృష్టే మాతృబంధు వివృద్ధిదం
వస్త్రాభరణసంప్రాప్తి మాప్తబంధు ముఖాత్సుఖం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన ఉద్యోగసౌఖ్యము పుత్రమిత్రసౌఖ్యము ధనవృద్ధి ధాన్యవృద్ధి యివిగలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మాతృసౌఖ్యము బంధువృద్ధి వస్త్రములు భూషణములు వీనియొక్క సంపాదన ముఖ్యుడగు బంధువునిమూలముగా సౌఖ్యమునుగలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే యుద్ధే శత్రుభయంతథా
చోరాది విష బాధాచ చింతాశోకంతథైవచ
గురుణాసంయుతేదృష్టే సుతలాభోభవిష్యతి
ధనలాభం దేహసౌఖ్యం మిత్రబంధువివృద్ధిదం

కుజునియొక్క సంబంధవీక్షణములవలన యుద్ధమందు శత్రుభయము దొంగలవల్లనుంచిన్ని విషమువల్లనుంచిన్ని భయము చింతయు విచారమును గలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రలాభము ధనలాభము దేహసౌఖ్యము మిత్రసౌఖ్యము బంధువృద్ధి యివి గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే వాహనంభూషణాన్వితం
వివాహశుభకార్యాణి గృహభూమ్యాదిలాభవాన్
శనినాసంయుతేదృష్టే బంధునాశంధనక్షయం
స్వభృత్యకలహంచైవ పశుధాన్యవినాశనం

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన వాహనము భూషణములు వీనియొక్కలాభము వివాహశుభకార్యములు జరుగుటయు గృహములు భూమివీటియొక్కలాభము యివి గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా తృతీయేలాభగేపివా
శుభగ్రహయుతేవాపి విద్యాలాభంధనాధికం
బంధుమిత్రవివృద్ధించ క్షేత్రలాభంతథైవచ
విష్ణుపూజాదిభక్తించ యత్నకార్యార్థసిద్ధిదం

దశానాథుని లగాయతు బుధుడు కేంద్రకోణముల యందుగాని తృతీయలాభముల యందుగాని శుభగ్రహయుతుడైయున్నయెడల విద్యాలాభము ధనలాభము బంధువృద్ధి మిత్రవృద్ధి క్షేత్రలాభము విష్ణుపూజయు కార్యసిద్ధి యివి గలుగును.

శ్లో॥ దాయేశాష్టమరాశిస్థే వ్యయేవాషష్ఠరాశిగే
పాపగ్రహయుతేవాపి మిత్రాణాంతువిరోధతా
నానామూలాద్ద్రవ్యహానిః పశునాశస్తథైవచ
అకస్మాత్కలహప్రాప్తిః పుష్పిణీస్త్రీసుసంగమః

దశానాథుని లగాయతు బుధుడు అష్టమమందుగాని

షష్ఠమమందుగాని వ్యయమందుగానియున్న పాపగ్రహములతో గలిసినను మిత్రులతో విరోధము అనేకవిధములుగా ద్రవ్యనష్టము పశునాశనము అకస్మాత్తుగా కలహము రజస్వల స్త్రీతో సంభోగము యివి గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవాప్యప మృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం మృగదానేనశామ్యతి

ద్వితీయ సప్తమములయందు బుధుడున్నయెడల అపమృత్యుభయముగలుగును. అట్టిదోషము పోవుటకై మృగదానము చేసినయెడల శాంతిగలుగును.

శుక్రదశలో శుక్రభుక్తి సం3 మా4

శ్లో॥ శుక్రస్యాంతర్గతేశుక్రే స్వోచ్చేవా కేంద్రకోణగే
గజాశ్వాందోళికాలాభం ఛత్రచామరసంయుతం
సువర్ణరత్నాభరణంనృత్తగీతమహోత్సవం
సంగీతమపిసాహిత్యం కవిత్వంక్రీడనంతథా
ఉల్లాసారోగ్యభాగ్యానితాంబూలవనితాసుఖం

శుక్రుడుఉచ్చయందుగాని కేంద్రకోణముల యందుగాని యున్నయెడల యీశుక్రభుక్తియందు ఏనుగగుర్రము పల్లకీమొదలగు వాహనసౌఖ్యములున్నూ నాట్యముసంగీతము సాహిత్యము కవిత్వముతాంబూలము స్త్రీసౌఖ్యముమొదలగునవి గలుగును.

శ్లో॥ శుక్రస్యాంతర్గతేశుక్రే నీచేషష్ఠాష్టరిఫగే
అనారోగ్యమమర్యాదం దారాపుత్రాదిపీడనం

బంధుద్వేషంపితుర్నాశం స్వబంధుజననాశనం
ఉద్యోగభంగంక్లేశంచ ధర్మమూలాద్ధనవ్యయః

శుక్రదశలో శుక్రభుక్తియందు శుక్రుడు నీచయందుగాని షష్ఠాష్టవ్యయముల యందుగాని యున్నయెడల అనారోగ్యము అమర్యాద దారాపుత్రపీడ బంధువిరోధము పితృనష్టము బంధునాశనము ఉద్యోగభంగము దుఃఖము ధర్మమూలకముగా ధనవ్యయమును గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే నృపక్రోధాద్ధనక్షయం
సంచారంచశిరోరోగం పితృవర్గవినాశనం
చంద్రేణసంయుతేదృష్టే సుగంధంవసుభోజనం
శయ్యాసౌఖ్యం యానలాభం నటగాయకసంకులం

రవియొక్క సంబంధ వీక్షణములవలన రాజవిరోధము ధననష్టము సంచారమువలన శిరోబాధ పితృవర్గనాశనమును గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన సుగంధములు భోజనసౌఖ్యము శయ్యాసౌఖ్యము వాహనసౌఖ్యము నటగాయకసౌఖ్యమును గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే భ్రాతౄణాంకలహంతథా
యత్నకార్యవినాశంచస్వప్రభోర్ద్వేషమాప్నుయాత్
బుధేనసంయుతేదృష్టే వేదశాస్త్రాదిచింతనం
విద్యావినోదగోష్ఠించవణిగ్వృత్త్యాద్ధనాగమం॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన సోదరులతో

కలహమున్నూ కార్యనాశనము స్వప్రభువల్లనుంచి విరోధమును గలుగును.

బుధునియొక్క సంబంధమువలన వేదశాస్త్రవిచారణయు విద్యావినోదగోష్ఠి వైశ్యులమూలకముగా ధనలాభము గలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే స్వపుత్రస్యవివృద్ధిదం
దేహారోగ్యంధనప్రాప్తిం దేవబ్రాహ్మణపూజనం
శనినాసంయుతేదృష్టే శూద్రస్త్రీకలహంతథా
పశుక్షేత్రవినాశంచఆప్తవర్గవినాశనం॥

గురునియొక్క సంబంధవీక్షణమువలన పుత్రసంతానవృద్ధియు శరీరసౌఖ్యము ధనలాభము దేవబ్రాహ్మణపూజయు గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన శూద్రస్త్రీతో కలహము పశువులు భూమివీటియొక్కయు బంధువులయొక్కయు నాశనమును గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా దేహజాడ్యంమనోరుజం
తద్దోషపరిహారార్థంరుద్రజప్యంచకారయేత్
శ్వేతాంగాంమహిషీందద్యాచ్ఛాంతింకుర్యాద్యథావిధిః॥

ద్వితీయసప్తములయందు శుక్రుడున్నయెడల దేహజాడ్యము మనోరోగమును గలుగును. అట్టిదోషముపోవుటకై తెల్లనిగోవును గేదెను దానముచేసి యథావిధిగా శాంతిచేసుకున్నయెడల సౌఖ్యముగలుగును.

శుక్రదశలోరవిభుక్తి సం 1

శ్లో॥ శుక్రస్యాంతర్గతేభానౌతృతీయేషష్ఠలాభగే
కళత్రపుత్రసంపత్తింవాహనాంబరభూషణం
రాజమూలాద్ధనాప్తించకీర్తిమాచంద్రతారకం॥

శుక్రదశలో రవిభుక్తియందురవి తృతీయషష్ఠములయందున్నను లాభమందున్నను కళత్రసౌఖ్యము పుత్రసౌఖ్యము వాహనములు వస్త్రములు అలంకారములు రాజమూలకముగా ధనలాభము విశేషకీర్తియు గలుగును.

శ్లో॥ శుక్రస్యాంతర్గతేభానౌనీచేవాష్టమరిప్ఫగే
స్థానచ్యుతింప్రవాసంచనేత్రరోగంమహద్భయం
పితృనాశంమనోదుఃఖంనృపచోరారిపీడనం॥

యీరవి నీచయందున్నను అష్టమవ్యయములయందున్నను స్థానభ్రష్టత్వము ప్రవాసము నేత్రరోగము విశేషభము పితృనాశనము మనోదుఃఖము రాజులవల్లనుంచిన్ని అగ్నివల్లనుంచిన్ని దొంగలవల్లనుంచియున్ను బాధయున్ను గలుగును.

శ్లో॥ శశినాసంయుతేదృష్టేమాతృవంశవివృద్ధిదః
ధనధాన్యాంబరప్రాప్తిరిష్టసిద్ధేసుఖీభవేత్॥
కుజేనసంయుతేదృష్టేధాన్యక్షేత్రవినాశనం
పరస్త్రీకలహాప్రాప్తింజ్ఞాతీనాంకలహంతథా

చంద్రునియొక్క సంబంధవీక్షణములువలన మాతృవంశవృద్ధి ధనవృద్ధి వస్త్రములు ఇష్టకార్యసిద్ధి సౌఖ్యమును గలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణములవలన ధాన్యనాశనం భూనాశనము అన్యస్త్రీలతో కలహమును జ్ఞాతివిరోధము యివి గలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టేవిద్యాలాభంధనాగమం
బంధూనాముపకారత్వంగృహేకళ్యాణవృద్ధిదం
గురుణాసంయుతేదృష్టేపుత్రప్రాప్తిర్భవిష్యతి
చింతితార్థఫలప్రాప్తిసర్వకార్యసుసిద్ధిదః॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన విద్యాలాభము ధనలాభము బంధూపకారము గృహమందు శుభకార్యములు జరుగుటయు గలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములువలన పుత్రసంతానప్రాప్తియు కోరినవస్తువు లభించుటయు సమస్తకార్యములు నెరవేరుటయు గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టేవాహనక్షేత్రనాశనం
వస్త్రాభరణహానిశ్చస్వస్త్రీవ్యాధిర్భవిష్యతి॥
శనినాసంయుతేదృష్టేదాసీదాసాదిపీడనం
సమానజనశోకార్తింపితృవర్గవినాశనం॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన వాహనములు భూమియివి నష్టము గలుగుటయు వస్త్రములు ఆభరణములు వీనియొక్క నాశనమును కళత్రమునకు రోగముగలుగుటయుసంభవించును.

శనియొక్క సంబంధవీక్షణములవలన దాసదాసీజన ములయొక్క పీడయు సమానమనుజునికొరకు దుఃఖము పితృ వర్గనష్టమును గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాదుశ్చిక్యే లాభగేపివా
శుభగ్రహయుతేవాపిహ్యాధికారవివృద్ధిదం
అపూర్వవస్తు సంప్రాప్తిం స్వస్త్రీసుతసుసౌఖ్యదం।
కృషిధాన్యవివృద్ధించ పశువృద్ధింధనాగమం।
సర్వకార్యసుసిద్ధించ దాసీదాసాది సంగ్రహం॥

దశానాధుని లగాయతు రవి కేంద్రకోణములయందు గాని తృతీయలాభములయందుగాని శుభగ్రహసంబంధము గలిగియున్నయెడల ఉద్యోగప్రాప్తి అపూర్వవస్తుసంపాదన పుత్రపుత్రికాసౌఖ్యము వ్యవసాయమువలన ధాన్యవృద్ధియు పశువృద్ధి ధనలాభము సర్వకార్యసిద్ధి దాసీదాసజనవృద్ధి యివి గలుగును.

శ్లో॥ దాయే శాత్షష్ఠరంధ్రే వావ్యయేవా పాపసంయుతే।
స్వస్త్రీవియోగః కలహః ప్రాణహానిర్భవిష్యతి।
ఆప్తవర్గ విరోధశ్చ సమాన జననాశనం।
కలహోరాజ భీతిశ్చ శత్రుబాధాభవిష్యతి॥

దశానాధునిలగాయతు రవిషష్టాష్ట వ్యయములయందు పాప యుక్తుడైయున్నయెడల స్త్రీవియోగము కలహము ప్రాణ భయము ముఖ్యబంధువులతో విరోధము సమానమనుజుని యొక్కనష్టము యివిగలుగును.

శ్లో॥ ద్వితీయ సప్తమస్తే వాహ్యాపమృత్యుర్భవిష్యతి।
తద్దోషపరిహారార్థం భాస్కరప్రార్థనం చరేత్।
ఛాయాదానం ప్రకుర్వీతశాంతి మాప్నోత్య సంశయః॥

ద్వితీయసప్తమ స్థానములయందు రవియున్నయెడల అపమృత్యు భయముగలుగును. అట్టిదోషము పోవుటకై సూర్యనారాయణ ప్రార్థనయు ఛాయాప్రతిమాదానమును జేసి నయెడల సౌఖ్యముగలుగును.

శుక్రదశలో చంద్రభుక్తి సం 1 మా 8

శ్లో॥ శుక్రస్యాంతర్గతే చంద్రే కేంద్రలాభత్రికోణగే।
స్త్రీభూమి విద్యాలాభంచ వస్త్రవాహన వైభవం।
దారాసౌఖ్యాభి వృద్ధించ కృషివాణిజ్య వర్ధనం॥

శుక్రదశలో చంద్రభుక్తియందుచంద్రుడు కేంద్రకోణముల యందున్నను లాభమందున్నను స్త్రీసౌఖ్యము భూలాభము వస్త్రలాభము వాహనసౌఖ్యముగలుగును. మరియును కళత్ర సౌఖ్యము వ్యవసాయవృద్ధి వర్తకలాభము యివిగలుగును.

శ్లో॥ శుక్రస్యాంతర్గతే చంద్రే నీచే షష్ఠాష్టరిష్ఫగే।
ధర్మకర్మ వినాశశ్చ సర్వద్రవ్యవినాశనం।
దేశాటనందుర్గతిర్వా పౌరోహిత్యంచసేవనం।
అజ్ఞాతవాస మాప్నోతిదుఃఖంనానావి ధంతథా॥

యీచంద్రుడు నీచయందుగాని షష్ఠాష్టవ్యయముల యందుగాని యున్నయెడల ధర్మకార్య వినాశనమును సర్వ

ద్రవ్యనాశనమున్ను దేశాటనమున్ను దుర్గతియున్ను పౌరోహిత్యము సేవకావృత్తియున్ను అజ్ఞాతవాసమున్ను నానావిధ దుఃఖములున్ను గలుగును.

శ్లో॥ రవిణాసంయుతే దృష్టే నృపప్రీతిస్సుఖీ భవేత్ ।
వనదుర్గప్రచారశ్చ నేత్రరోగాద్భయంతథా ।
కుజేనసంయుతే దృష్టే శత్రుచోరాదిపీడనం ।
యుద్ధేఖడ్గభయప్రాప్తిః జ్ఞాతీనాంకలహస్తదా ॥

రవియొక్క సంభంధవీక్షణములవలన రాజులవల్లనుంచి సౌఖ్యమును వనములయందును పర్వతములయందును సంచరించుటయు నేత్రవ్యాధివలన భయమును గలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణములవలన శత్రువులవల్లనుంచి దొంగలవల్లనుంచి భయమున్ను యుద్ధమందు ఖడ్గముచే భయము గలుగుటయు జ్ఞాతులతో విరోధమున్ను గలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే విద్యాలాభోధనాగమం
బంధుకళ్యాణవృద్ధించ చింతితార్థస్యసాధనం
గురుణాసంయుతేదృష్టే సుతలాభంధనాగమం
విప్రప్రభువశాత్సౌఖ్యం ధనధాన్యవివృద్ధిదం

బుధునియొక్క సంబంధవీక్షణములవలన విద్యాలాభము ధనలాభము బంధుకళ్యాణము ప్రయత్నము చేయబడిన వస్తుసంప్రాప్తి యివిగలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రలాభము

ధనలాభము విప్రప్రభువువల్లనుంచి సౌఖ్యమును ధనధాన్యాభివృద్ధియు గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే స్వస్యకళ్యాణశోభనం
యానవాహనసంప్రాప్తిం పుత్రస్త్రీసౌఖ్యమేవచ
శనినాసంయుతేదృష్టే దాసీదాససుతక్షయం
క్షేత్రధాన్యవినాశంచ శూద్రాణాంకలహంతథా

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన తనయొక్క వివాహాది కల్యాణమహోత్సవములును పల్లకీవాహనము మొదలగువాని సంప్రాప్తియు పుత్రస్త్రీసౌఖ్యమును గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన దాసీదాస జననష్టము సంతాననష్టము భూనష్టము ధాన్యనాశనము శూద్రులతో కలహమును గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవా తృతీయేలాభగేపివా
శుభగ్రహయుతేవాపి ధాన్యవృద్ధింధనాగమం
వివాహశుభసంప్రాప్తిం మిత్రస్త్రీసౌఖ్యవృద్ధిదం
మిత్రప్రభువశాత్సౌఖ్యం రాజ్యప్రాప్తింయశోదయం
యుద్ధేశత్రువినాశస్స్యాత్స్వవారేరాజదర్శనం

దశానాధుని లగాయతు చంద్రుడు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుతుడై యున్న యెడల ధాన్యలాభము వివాహాది శుభకార్యములు జరుగుటయు మిత్రులయొక్కయు కళత్రముయొక్క సౌఖ్యము మిత్రప్రభువువల్లనుంచిసౌఖ్యము రాజ్యప్రాప్తి శుభము యుద్ధ

మందు శత్రునాశనము గలుగుటయు సోమవారమునాడు రాజ దర్శనమును గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవా వ్యయేవాపాపసంయుతే
ధననాశంమనస్తాపం బంధుమిత్రాది విగ్రహం
అపకీర్తి భయంచైవ పరస్త్రీకలహంతథా

దశానాథుని లగాయతు చంద్రుడు షష్ఠాష్టవ్యయముల యందున్నయెడల ధననాశనము మనస్తాపము బంధుపీడమిత్ర నష్టము అపకీర్తి భయము పరస్త్రీలతో కలహము అకాలభోజనము సమస్తజనులతో కలహమున్ను గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవా హ్యపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం దుర్గాదేవీజపంచరేత్
మృగదానంప్రకుర్వీతరోగశాంతిం ప్రయచ్ఛతి

ద్వితీయసప్తమ స్థానములయందు చంద్రుడున్నయెడల అపమృత్యు భయముగలుగును. అట్టిదోషముపోవుటకై మృగ దానమును చేసినయెడల సౌఖ్యము గలుగును.

శుక్రమహాదశలో కుజభుక్తి సం 1 మా 2

శ్లో॥ శుక్రస్యాంతర్గతే భౌమే తృతీయే షష్ఠలాభగే
స్వోచ్ఛేవా శుభరాసిస్థే శుభగ్రహయుతేక్షితే
స్ఫోటకం వ్రణభీతిశ్చ శీఘ్రమేవనివారణం
భూలాభం ధనలాభం చ రాజమూలాద్విశేషతః॥

శుక్రదశలో కుజభుక్తియందు కుజుడు తృతీయషష్ఠము ములయందుగాని లాభమందుగాని ఉచ్ఛయందుగాని శుభగ్ర

హసంబంధములు గలిగియున్నయెడల స్ఫోటకమున్ను వ్రణ మున్ను గలిగి తత్క్షణము నివారించుటయు భూలాభము ధనలా భము రాజమూలకముగా ధనలాభమును గలుగును.

శ్లో॥ శుక్రస్యాంతర్గతే భౌమేనీచేవాష్టమరిష్ఫగే
కళత్రపుత్రహానిశ్చ పాపమూలాద్ధనవ్యయం
శత్రువృద్ధిర్విశేషంచ పితార్జితధనవ్యయం
స్థానచ్యుతిం ప్రవాసంచ గృహక్షేత్ర వినాశనం॥

కుజుడు నీచయందుగాని అష్టమవ్యయములయందుగాని యున్నయెడల కళత్రనష్టము పుత్రనష్టము పాపమూలకముగా ధనవ్యయము శత్రువృద్ధి పితార్జితధనము వ్యయమగుటయు స్థానభ్రష్టత్వము ప్రవాసశిక్షయు గృహక్షేత్ర వినాశనమును గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే స్ఫోటకజ్వరపీడనం
అతిసారాదిరోగంచ బుద్ధిభ్రంశంధనవ్యయం
చంద్రేణసంయుతేదృష్టే క్షీరాన్నాది సుభోజనం
అశ్వవాహనసంప్రాప్తి యత్నకార్యార్థసిద్ధిదం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన స్ఫోటకము జ్వర బాధ అతిసారమువలన రోగము బుద్ధిమాంద్యము ధనవ్యయ మును గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన క్షీరాన్న భోజనము అశ్వవాహన సంప్రాప్తియు యత్నకార్యసిద్ధియు గలుగును.

శ్లో॥ బుధేనసంయుతేదృష్టే బాంధవానాం విరోధతః
వ్యాపారే ధనహానిస్స్యాన్మాతులాది వినాశనం
గురుణాసంయుతేదృష్టే దేహసౌఖ్యం ధనాగమం
స్వాధికార వివృద్ధించ హ్యపూర్వ ప్రియదర్శనం॥

బుధునియొక్క సంబంధవీక్షణములవలన బంధువులతో విరోధము వ్యాపారమందు ధననష్టము మేనమామలయొక్క నష్టమున్ను గలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన శరీరసౌఖ్యము ధనలాభము ఉద్యోగప్రాప్తి అపూర్వ ప్రియదర్శనమును గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే గృహేకళ్యాణశోభనం
యానవాహనసంప్రాప్తి మధికారవివృద్ధిదం
శనినాసంయుతేదృష్టే దాసీదాసవిరోధకృత్
వాతరోగాది బాధాచ సర్వత్ర కలహస్తథా॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన గృహమందు కళ్యాణవైభవములున్ను వాహనము పల్లకీమొదలగువాని సౌఖ్యమును ఉద్యోగప్రాప్తియు గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన దాసీదాసజనములతో విరోధము వాతరోగమువలన బాధయు సమస్తజనులతో కలహమున్ను గలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్ర కోణే వాతృతీయే లాభగేపివా
లాభేవాషష్ఠరాశిస్థే శుభగ్రహయుతేపివా

వివాహంసుతసౌభాగ్యం దారాసౌఖ్యం తథైవచ
పశువాహనవృద్ధించ ధాన్యసంగ్రహణం తథా
యుద్ధేషు జయమాప్నోతి గృహారామాదివర్ధనం
విచిత్రవస్తుసంప్రాప్తిం సర్వకార్యసుసిద్ధిదం॥

దశానాథునిలగాయతు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని షష్ఠమమందుగాని శుభగ్రహ సంబంధవీక్షణములు గలిగియున్నయెడల వివాహము పుత్రసౌఖ్యము సౌభాగ్యము కళత్రసౌఖ్యము పశువులు వాహనములయొక్కవృద్ధి ధాన్యలాభము యుద్ధమందు జయము గృహములు వనములు మొదలగువానియొక్కవృద్ధి విచిత్రమైన వస్తువులు సంపాదించుటయు సర్వకార్యసిద్ధియు గలుగును.

శ్లో॥ దాయేశాద్వ్యయగేరాశౌ హ్యష్టమేపాపసంయుతే
భ్రాతృభిః కలహశ్చైవశత్రువృద్ధిర్భవిష్యతి
వ్రణశస్త్రాది బాధాచ జ్వరరోగాది పీడనం॥
సమాన జనశోకార్తిం స్థాననాశం నృపాద్భయం॥

దశానాథునిలగాయతు అష్టమవ్యయములయందు కుజుడు పాపులతో గలిసియున్నయెడల సోదరులతో విరోధము శత్రువృద్ధి వ్రణమువల్లనుంచిగాని శస్త్రమువల్లనుంచిగాని భయము జ్వరరోగమువల్లనుంచి బాధయున్ను సమానమనుజునియొక్క కష్టము స్థానభ్రష్టత్వము రాజులవలన భయమున్ను గలుగును.

శ్లో॥ ద్వితీయద్యూనరాశిస్థే హ్యపమృత్యుర్భయంతథా
తద్దోషపరిహారార్థం స్కందపూజాం సమాచరేత్
అనడ్వాహం ప్రకుర్వీత శాంతిమాప్నోత్య సంశయః

ద్వితీయసప్తమస్థానములయందు కుజుడున్న యెడల మరణభయము గలుగును. అట్టిదోషము పోవుటకై స్కందపూజయు యెద్దుదానమును చేసినయెడల శాంతిగలుగును.

శుక్రమహాదశలో రాహుభుక్తి సం 3

శ్లో॥ శుక్రస్యాంతర్గతేరాహౌ తృతీయే షష్టలాభగే
ఉద్యోగలాభం సౌఖ్యంచ ధనధాన్యాభివర్ధనం
విదేశయానలాభంచ ధనవాణిజ్య వర్ధనం॥

రాహువు తృతీయమందుగాని షష్ఠలాభములయందుగాని ఉన్నయెడల ఉద్యోగలాభము సౌఖ్యము ధనధాన్యాభివృద్ధి విదేశప్రయాణమువలన ధనలాభము వర్తకవ్యాపారాభివృద్ధియును గలుగును.

శ్లో॥ శుక్రస్యాంతర్గతే రాహౌవ్యయేవాష్టమసంయుతే
కేంద్రే వాకోణసంస్థేచ పాపగ్రహయుతేక్షితే
ఉద్యోగభంగం దేహార్తిం మాతృపితృ వినాశనం
దారాపుత్రాది పీడాచ ఋణశత్రువివర్ధనం॥

శుక్రునిలో రాహువు అష్టమవ్యయములయందుగాని కేంద్రకోణములయందుగాని పాపగ్రహయుక్తుడై యున్నయెడల ఉద్యోగభంగము దేహపీడ మాతృపితృవినాశనము భార్యాపుత్రులయొక్క పీడయు ఋణము శత్రువృద్ధి యివిగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే శిరోవ్యాధి భయంతథా
చిత్తవైకల్యబుద్ధించ నృపాలాద్ధననాశనం
చంద్రేణసంయుతేదృష్టే మాతృవంశ వినాశనం
అకాలభోజనప్రాప్తిం స్వభార్యాయాం విరోధతా

రవియొక్క సంబంధవీక్షణములవలన శిరోవ్యాధి భయము బుద్ధిచాంచల్యత రాజులవల్లనుంచి ధననష్టమును గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన మాతృవంశనాశనము అకాలభోజనము స్వభార్యతో కలహము గలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే సోదరక్షేత్ర నాశనం
వివాదయుద్ధే తిభయం శిరోరోగమతిభ్రమం
బుధేనసంయుతేదృష్టే బాంధవాది భయంభవేత్
స్వజాతికలహాద్బాధాం ధనం సర్వంవినాశనం॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన సోదరులయొక్కయు భూమియొక్కయు నాశనమును వివాదము యుద్ధమందు భయము శిరోరోగము మతిచాంచల్యమును గలుగును.

శ్లో॥ గురుణాసంయుతేదృష్టే దారాపుత్రాదినాశనం
స్వమానజనశోకార్తి మానభంగం మతిభ్రమః
శుక్రేణసంయుతేదృష్టే హ్యశ్వేభ్యః పతనంభవేత్
వస్త్రభూషణహానించ బంధుమిత్ర విరోధకృత్॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన భార్యాపుత్రులయొక్క నష్టము సమానమనుజునియొక్క శోకము మానభంగము మతిభ్రమణము గలుగును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన అశ్వములు మొదలగువాని నష్టము వస్త్రములు భూషణములు వీనియొక్క నష్టము బంధుమిత్రులతో విరోధము యివిగలుగును.

శ్లో॥ శనినాసంయుతేదృష్టే వాతరోగాదిపీడనం
సమానజనశోకార్తిం పుత్రదారాది నిగ్రహం॥

శనియొక్క సంబంధవీక్షణములవలన వాతరోగమువలన పీడయు సమానమనుజునియొక్క శోకము దారాపుత్రపీడ యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్ర గేరాహౌ త్రికోణే షష్టలాభగే
అయత్నకార్య సిద్ధిశ్చ సర్వశత్రువినాశనం
కృషిధాన్యాదివృద్ధిశ్చ సుతలాభోభవిష్యతి
స్వప్రభోస్తు మహత్సౌఖ్యం స్వస్థాన ప్రాప్తిరుచ్యతే
అపూర్వవస్తుసం ప్రాప్తి బాంధవ ప్రియదర్శనం
యత్నకార్యార్థసిద్ధిశ్చ హ్యారోగ్యం నృపపూజ్యతా

దశానాథుని మొదలు రాహువు కేంద్రకోణములయందుగాని షష్ఠలాభములయందుగాని వున్నయెడల ప్రయత్నము

లేకుండ కార్యసిద్ధియు సమస్తశత్రువులయొక్కయు నష్టము వ్యవసాయవృద్ధి ధాన్యలాభము పుత్రలాభము స్వప్రభువువల్ల నుంచి సౌఖ్యము స్వస్థానప్రాప్తి యివిమొదలగు సౌఖ్యములు అపూర్వవస్తుసంపాదనయు బంధువులదర్శనము కార్యసిద్ధి ఆరోగ్యము రాజపూజ్యత యివిగలుగును.

శ్లో॥ దాయేశాద్వ్యయగేవాపి హ్యష్టమేపాపసంయుతే
తద్భుక్తౌ మానభంగంచ మిత్రబంధు విరోధతా
అశుభంలభతేకర్మ పితృమాతృ వినాశనం॥

దశానాథుని లగాయతు అష్టమవ్యయముల యందు పాపగ్రహసంబంధము రాహువునకు గలిగియున్నయెడల ఆభుక్తి యందు మానభంగము మిత్రులతోను బంధువులతోను విరోధము అశుభకర్మచేయుటయు పితృమాతృ వినాశనమును గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవాహ్యపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం దుర్గాదేవీ జపంచరేత్
మహాకూష్మాండ దానేనశాంతి మాప్నోత్యసంశయః॥

ద్వితీయసప్తమస్థానములయందు రాహువున్నయెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై దు

గ్గా దేవీజపమును పెద్దగుమ్మిడికాయదానమును చేసినయెడల శాంతిగలిగి సౌఖ్యమును బొందును.

శుక్రదశలో గురుభుక్తి సం 2 మా 8

శ్లో॥ శుక్రస్యాంతర్గతే జీవేస్వోచ్చేవా కేంద్రకోణగే
ధనేవాలాభరాశిస్థే శుభగ్రహయుతేక్షితే
వాహనంబంధుసన్మానంయజ్ఞం వైవాహికం శుభం
దారాపుత్రాదిసౌఖ్యంచ కుటుంబస్యాభివర్ధనం

గురుడు ఉచ్చయందుగాని కేంద్రకోణములయందు గాని ధనలాభములయందుగాని శుభగ్రహయుక్తుడై యున్న యెడల వాహనము బంధుసన్మానము యజ్ఞము వివాహాది శుభకార్యములు భార్యాపుత్రులయొక్క సౌఖ్యము కుటుంబవృద్ధి యివిగలుగును.

శ్లో॥ శుక్రస్యాంతర్గతే జీవే నీచేవాష్టమరిఫ్ఫగే
కృషిగోభూమినాశంచ విరోధంబంధుభిస్సహ
స్వకులాగారహీనంచ పరదారాభిమర్శనం
భూమివాదం మనోదుఃఖంధర్మమూలాద్ధనవ్యయం॥

శుక్రదశలో గురుడు నీచయందుగాని షష్ఠాష్టవ్యయము లయందుగాని ఉన్నయెడల వ్యవసాయనష్టము భూనాశనము

బంధువిరోధము స్వకులాచారహీనుడును పరదారాసక్తుడును భూసంబంధమగు వ్యాపారచిక్కులున్ను మనోదుఃఖమున్ను ధర్మమూలకముగా ధనవ్యయమును గలుగును.

శ్లో॥ రవిణాసంయుతే దృష్టే నృపమూలాత్సుఖీభవేత్
స్వస్వగ్రామాధిపత్యంచ తీర్థస్నానాదిలాభవాన్
చంద్రేణ సంయుతేదృష్టే వాహనాదివివృద్ధిదం
భూషణాంబర సంప్రాప్తిం స్త్రీమూలాద్ద్రవ్యలాభకృత్॥

రవియొక్క సంబంధవీక్షణములవలన రాజులవలన ధనలాభము గ్రామాధికారము తీర్థయాత్రలు మొదలగువానిల భముగలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన వాహనయోగము అలంకారములు వస్త్రములు స్త్రీమూలముగాధనలాభముకలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టేభూమిలాభంచధాన్యవాన్
భూషణాదికలాభాంశ్చవాహనాంబరలాభకృత్
బుధేనసంయుతేదృష్టేబంధుసన్మానమేవచ
దారాపుత్రాదిసౌఖ్యంచవాణిజ్యేధనలాభవాన్॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన భూలాభము

ధనలాభము అలంకారలాభము వాహనము వస్త్రలాభము మొదలగునవికలుగును.

బుధునియొక్క సంబంధ వీక్షణములవలన బంధుసన్మానము దారాపుత్రాదులవలన సౌఖ్యము వర్తకమున ధనలాభము గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే స్త్రీమూలాద్ధనలాభవాన్
తీర్థస్నానాదిలాభంచ స్వప్రభోశ్చసుఖీభవేత్
శనినాసంయుతేదృష్టే దారాపుత్రాదినాశనం
బంధుహానిశ్చకష్టంచ సమానజననాశనం

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన స్త్రీమూలకముగా ధనలాభము తీర్థస్నానలాభము స్వప్రభువులవలన సుఖమును గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలన దారాపుత్రాదులకు నాశనము బంధుహాని కష్టములు సమానజనుని నాశనము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రగేలాభేత్రికోణేవాతృతీయగే
శుభగ్రహాయుతేవాపిహ్యర్థలాభముదీరయేత్ ॥
యుద్ధేశత్రువినాశశ్చఋణద్రవ్యాయతిస్తథా
స్వప్రభోస్తుమహత్సౌఖ్యంశివపూజాదితత్పరః

వ్యవసాయాభివృద్ధిశ్చనానామూలాద్ధనాగమః
ఆప్తప్రభువశాత్సౌఖ్యంవిద్యావృద్ధిర్భవిష్యతి॥

దశానాథునిలగాయతు గురుడు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుతుడై యున్నయెడల అర్థలాభము యుద్ధమందు శత్రునాశనము ఋణద్రవ్యము లభించుటయు స్వప్రభువుల్లనుంచి సౌఖ్యమును శివపూజచేయుటయు వ్యవసాయవృద్ధి అనేకవైపుల నుంచి ధనలాభము గలుగుటయు యిష్టప్రభుమూలముగాసౌఖ్యము విద్యాభివృద్ధియు గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠరంధ్రేవావ్యయేవాపాపసంయుతే
గురుద్వేషంకార్యహానిసమానజననాశనం
దేశాద్దేశాంతరేభీతింకలహంసముపేష్యతి
యత్నకార్యవినాశంచబంధుమిత్రాదిపీడనం॥

దశానాథుని లగాయతు గురుడు షష్ఠాష్టవ్యయముల యందున్నయెడలను పాపులతో గలిసినను గురుద్వేషముకార్యభంగము సమానజననాశనము విదేశములయందు భయము గలుగుట కలహము కార్యనాశనము బంధుమిత్రాదిపీడయివి గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవాహ్యపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థంరుద్రజప్యంవినిర్దిశేత్
స్వర్ణగర్భితకూష్మాండదానేనారోగ్యమావిశేత్

ద్వితీయసప్తమములయందు గురువున్నయెడల మృత్యుభయముగలుగును. అట్టిదోషముపోవుటకై రుద్రజపము బంగారమునుంచబడిన పెద్దగుమ్మడికాయ దానమును చేయవలెను.

శుక్రదశలో శనిభుక్తి సంవత్సరాలు 3 మాసాలు 2

శ్లో॥ శుక్రస్యాంతర్గతే మందే తృతీయేష్టలాభగే
శత్రునాశం మనోత్సాహం ధనధాన్యవివర్ధనం
స్వబంధుదారపుత్రాణామారోగ్యం భూషణాదికం
భృత్యమిత్రార్థసంపత్తిర్లభతే కర్మసంగ్రహం

శుక్రదశలో శనితృతీయషష్ఠలాభముల యందున్నయెడల శత్రునాశనము మనోత్సాహము ధనధాన్యాభివృద్ధియు బంధువులయొక్కయు భార్యాపుత్రులయొక్కయు ఆరోగ్యము అలంకారప్రాప్తి మిత్రదాసీదాసజన వృద్ధియు శుభకర్మయు మొదలగుమంచిఫలములు గలుగును.

శ్లో॥ శుక్రస్యాంతర్గతే మందే నీచేవాష్టమరిష్ఫగే
కేంద్రేవాకోణసంస్థేచ పాపగ్రహయుతేక్షితే
పరప్రేష్యం మనోదుఃఖం గుల్మశూలాదిపీడనం
స్థానచ్యుతిం ప్రవాసంచ నీచమూలాద్ధనవ్యయం

శుక్రదశలో శనినీచయందుగాని అష్టమమందుగాని వ్యయమందుగాని యున్నను కేంద్రకోణముల యందున్నను పాపగ్రహములతో గలిసినను పాపగ్రహములచే చూడబడినను

త్రము సంతానము బంధువులు వీరియొక్క నాశనము కర్మ నాశనము సేవకావృత్తి మనోదుఃఖము గుల్మశూలాలవలన బాధయు స్థానభ్రష్టత్వము పరదేశనివాసము పాపమూలకముగా ధనవ్యయమును గలుగును.

శ్లో॥ రవిణాసంయుతే దృష్టే పదభ్రంశం ధనక్షయం
యుద్ధే శత్రుభయంచైవ సర్వత్రకలహంతథా
శనినాసంయుతే దృష్టే మాతృవంశవినాశనం
స్త్రీమూలాద్ధననాశస్స్యాత్ స్థాననాశస్తథైవచ

రవియొక్క సంబంధవీక్షణములవలన పదభ్రష్టత్వము ధననాశనము యుద్ధమందు శత్రుభయము సకలజనులతోకలహమును గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలనమాతృవంశనాశనము స్త్రీమూలకముగా ధననష్టముస్థాననాశనమునుగలుగును.

శ్లో॥ కుజేనసంయుతే దృష్టే భ్రాతృభిః కలహంతథా
క్షేత్రధాన్యవినాశంచ ఋణశస్త్రాదిపీడనం॥
బుధేనబుద్ధిహీనశ్చ పాపచింతాం తథాభవేత్
మిత్రబంధువిరోధస్స్యాదకస్మాద్భయమావిశేత్॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన సోదరులతోకలహముభూనాశనముధాన్యనాశనము ఋణముశస్త్రపీడగలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలనబుద్ధిహీనతపాపచింతబంధుమిత్రవిరోధము అకస్మాత్తుగా కలహమునుగలుగును.

శ్లో॥ గురుణాసంయుతే దృష్టే గురుద్వేషస్తథైవచ
పరాపవాదనిందాచ కలహశ్చభవిష్యతి॥

శుక్రేణసంయుతేదృష్టే స్వస్త్రీవ్యాధిర్భవిష్యతి
నీచారిజనసంసర్గః వాహనాదిపశుక్షయః॥

గురునియొక్క సంబంధవీక్షణములవలన గురుద్వేషము పరాపవాదము నిందకలహము గలుగును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన భార్యకురోగముగలుగుటనీచులతోస్నేహము వాహననష్టమునుగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణేవాతృతీయేలాభగేపివా
శుభగ్రహాయుతేవాపివిత్తలాభముదీరయేత్
ధాన్యార్థపశువృద్ధిస్స్యాద్భృత్యమూలాత్సుఖీభవేత్
అపూర్వవస్తుసంప్రాప్తింభాంధవప్రియమాపిశేత్

దశానాధునిలగాయతు శని కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహాయుతుడై యున్నయెడల ధనలాభము ధాన్యలాభము పశులాభము భృత్యమూలకముగా సౌఖ్యమును గలుగును.

శ్లో॥ దాయేశాత్షష్ఠ రంధ్రేవాన్యయేవా నీచరాశిగే
కలహం ధాన్యనాశంచ స్వాధికార వినాశనం
సర్వత్ర జనవిద్వేషః శూద్రాణాం కలహంతధా॥

దశానాధుని లగాయతు శని షష్ఠాష్టవ్యయములయందు పాపగ్రహసంబంధములు గలిగియున్నను నీచయందున్నను కలహము ధాన్యనాశనము ఉద్యోగనష్టము సమస్తజనులతో ద్వేషము శూద్రులతో కలహము యివిగలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవాహ్యపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం మహిషీ దానమాచరేత్॥

ద్వితీయసప్తమములయందు శనియున్నయెడల అపమృ

త్యుదోషము గలుగును. అట్టిదోషము పోవుటకై గేదెదానమును చేసిన సౌఖ్యము గలుగును.

శుక్రదశలో బుధభుక్తి సం 2 మా 10

శ్లో॥ శుక్రస్యాంతర్గతే సౌమ్యే కేంద్రలాభత్రికోణగే
రాజపూజ్యం యశోవృద్ధిం వాణిజ్యేన ధనాగమం
విద్యాజయం నృపాత్ప్రీతిం పురాణ శ్రవణాదికం॥

శుక్రదశలో బుధభుక్తియందు బుధుడు కేంద్రకోణములయందుగాని లాభమందుగాని బలవంతుడై యున్నయెడల రాజ్యపూజ్యతయశస్సువర్ధకమునందు ధనలాభమువిద్యయందు జయము రాజసన్మానము పురాణకాలక్షేపన యివిగలుగును.

శ్లో॥ శుక్రస్యాంతర్గతే సౌమ్యే నీచేవాష్టమరిష్ఫగే
శతృవృద్ధిర్విశేషంచ జ్ఞాతిమూలాద్ధనవ్యయం
పదభ్రష్టంమహాద్వేషం వ్యాపారేణ ధనవ్యయం॥

శుక్రదశలో బుధుడు నీచయందుగాని షష్ఠాష్టవ్యయములయందుగాని యున్నయెడల శతృవృద్ధి జ్ఞాతిమూలకముగా ధనవ్యయము పదభ్రష్ఠత్వము విశేషద్వేషము వ్యాపారమందు ధనవ్యయమును గలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే పైత్యరోగం భయంతథా
జ్వరాతిసారకష్టాది పితృవర్గ వినాశనం
చంద్రేణసంయుతేదృష్టే. అశ్వాద్యారోహణంతథా
సమానబంధు సన్మానం మణివస్త్రాది సంగ్రహం॥

రవియొక్క సంబంధవీక్షణములవలన పైత్యరోగము భయము జ్వరాతిసారముకష్టము పితృవర్గనాశనమును గలుగును.

చంద్రునియొక్క సంబంధవీక్షణములవలన అశ్వమును

యొక్క సంచరించుటయు సమానబంధుసన్మానము మణులు వస్త్రములు వీటియొక్క లాభము యివిగలుగును.

శ్లో॥ కుజేనసంయుతేదృష్టే రుణరోగాది పీడనం
సహోదరాదినాశంచ స్వస్త్రీ గర్భవినాశనం
గురుణాసంయుతేదృష్టే సుతలాభం ధనాగమం
దేహారోగ్యం కీర్తిలాభం గురుదేవద్విజార్చనం॥

కుజునియొక్క సంబంధవీక్షణములవలన రోగభయము సోదరనష్టము భార్యకు గర్భస్రావరోగము యివి గలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రలాభము ధనలాభము దేహారోగ్యము కీర్తి దేవబ్రాహ్మణ గురువులయొక్క పూజయు గలుగును.

శ్లో॥ శుక్రేణసంయుతేదృష్టే కావ్యాలంకార సంగ్రహం
గానవిద్యారతోనిత్యం గృహే కళ్యాణవైభవం
శనినాసంయుతేదృష్టే చతుష్పాజ్జీవనాశనం
సమానజనశోకంచ మానహానిం తథైవచ॥

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన కావ్యాలంకార సంగ్రహము గానవిద్య గృహమందు కళ్యాణవైభవము గలుగును.

శనియొక్క సంబంధవీక్షణములవలనపశునష్టము సమానమనుజునియొక్క శోకము మానభంగము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణే వాతృతీయే లాభగేపివా
శుభగ్రహయుతేవాపి ధనలాభము దీరయేత్
వాహనం భూమిలాభంచ యత్న కార్యార్థ సిద్ధిదం
వివాహాది శుభప్రాప్తిం దూరాదాహ్వాన పత్రికా

ధాన్యసంగ్రహణంచైవ ఋణద్రవ్యాయతింతథా
కృషిమూలాద్ద్రవ్యలాభం మిత్రప్రభువ శాత్సుఖం॥

దశానాథునిలగాయతు బుధుడు కేంద్రకోణములయందుగాని తృతీయలాభములయందుగాని శుభగ్రహయుక్తుడైయున్నయెడల ధనలాభము వాహనలాభము భూలాభము యత్నకార్యసిద్ధి వివాహాది శుభప్రాప్తి దూరదేశమునుంచి అహ్వానపత్రిక వచ్చుటయుధాన్యలాభము ఋణద్రవ్యము తిరిగివచ్చుటయు వ్యవసాయమూలకముగా ధనలాభము మిత్రప్రభువులనుంచి సౌఖ్యము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్షష్టగే రంధ్రేవ్యయేవా పాపసంయుతే
కలహం రాజకోపంచ బంధుద్వేషం మనోవ్యథాం
ఆప్తబంధు వినాశంచ ఋణరోగాదిపీడనం
పుత్రవర్గాదికలహం సర్వకార్య వినాశనం॥

దశానాథునిలగాయతు బుధుడు షష్ఠాష్టవ్యయవయందు పాపగ్రహసంబంధములు గలిగియున్నయెడల కలహము రాజవిరోధము బంధువిరోధము మనోవ్యాకులత ముఖ్యబంధువునియొక్క మరణము ఋణరోగము వీనివలన బాధ పుత్రులతో కలహము సర్వకార్యనాశనమును గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థేవాహ్యపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం విష్ణుపూజాం సమాచరేత్
లక్ష్మీనారాయణందానం కుర్యాత్తద్దోషశాంతయే॥

ద్వితీయ సప్తమస్థానములందుండు బుధుడున్నయెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషము పోవుటకై విష్ణుపూజ చేయుటయు లక్ష్మీనారాయణ ప్రతిమదానమును చేయు

లరయు వీనివలన శాంతిగలుగును.

శుక్రదశలో కేతుభుక్తి సం 1 మా 2

శ్లో॥ శుక్రస్యాంతర్గతే కేతౌ తృతీయే షష్టలాభగే.
వాహనం భూమిలాభంచ స్వబంధుజనపూజ్యతాం
పరోపకారం సర్వేషాం ధర్మచింతాభివర్ధనం॥

కేతువు తృతీయషష్టలాభములయందున్నయెడల వాహనము భూమి బంధుపూజ్యత యివిగలుగుటయు పరోపకారము ధర్మకార్యములు చేయుటయందిచ్ఛ యివిగలుగును.

శ్లో॥ శుక్రస్యాంతర్గతే కేతౌ వ్యయేవాష్టమసంస్థితే
పుత్రమిత్రాదిపీడాచ దుస్సంగం ప్రాప్నుయాత్క్వచిత్
ఉద్యోగభంగం దుఃఖంచ ఋణశత్రు వివర్ధనం॥

శుక్రదశలో కేతువు వ్యయమందుగాని అష్టమమందుగాని వున్నయెడల పుత్రులయొక్కయు మిత్రులయొక్కయు పీడగలుగుట దుస్సంగతిగలుగుట ఉద్యోగభంగము ఋణశత్రు వృద్ధి యివిగలుగును.

శ్లో॥ రవిణాసంయుతేదృష్టే కలహం దేహతాపకృత్
చంద్రేణసంయుతేదృష్టే మాతులాదివినాశనం
వస్త్రభూషణహానించ వ్యవహారేధనక్షయం
కుజేనసంయుతేదృష్టే కలహంచోరాద్భయంతథా
సమానజనశోకంచవిత్తనాశం నృపాద్భయం
బుధేనసంయుతేదృష్టే బంధుభిఃకలహంతథా
ఋణద్రవ్యంమానహానిః స్థానవిచ్యుతిమేవచ
గురుణాసంయుతేదృష్టే పుత్రదారాదినిగ్రహం
దేహతాపంమహత్కష్టం దుష్కర్మఫలసిద్ధిదం

శుక్రేణసంయుతేదృష్టే స్వస్త్రీగర్భవినాశనం
స్త్రీమూలోద్ధననాశంచ శయ్యాసౌఖ్యాదినాశనం
శనినాసంయుతేదృష్టే స్వభృత్యకలహంతథా
నీచసేవామహత్కష్టం సమానజననాశనం॥

రవియొక్క సంబంధమువలన కలహమున్ను దేహతాపమున్ను గలుగును.

చంద్రునియొక్క సంబంధ వీక్షణములవలన మేనమామలయొక్క నష్టము వస్త్రములు భూషణములు వీనియొక్క నష్టము వ్యవహారమందు ధననష్టమును గలుగును.

కుజునియొక్క సంబంధవీక్షణములవలన కలహముదొంగలవలనభయము సమానమనుజుని గురించి విచారము ధననష్టము రాజులవలన భయమునుగలుగును.

బుధునియొక్క సంబంధవీక్షణములవలన బంధువులతో కలహము ఋణము మానభంగము స్థానభ్రష్టత్వము గలుగును.

గురునియొక్క సంబంధవీక్షణములవలన పుత్రులు భార్యవీరలయొక్క నష్టము శరీరతాపము విశేషకష్టము దుష్కర్మలు చేయుటయు యివిగలుగును.

శుక్రునియొక్క సంబంధవీక్షణములవలన భార్యయొక్క ప్రాణదోషము స్త్రీమూలకముగా ధనవ్యయము శయ్యాసౌఖ్యము లేకపోవుట యివిగలుగును.

శనియొక్క సంబంధమువలనభృత్యులలో కలహమునీచసేవ విశేషకష్టము సమానమనుజునియొక్క నష్టము యివిగలుగును.

శ్లో॥ దాయేశాత్కేంద్రకోణే షాదుశ్చిక్యే లాభగేపివా
షష్టేవాశుభసంయుక్తే ధనలాభముదీరయేత్

స్త్రీసౌఖ్యంపుత్రవృద్ధించ యత్నకార్యసుసిద్ధిదం
గృహేకళ్యాణవృద్ధించ చతుష్పాజ్జీవలాభకృత్॥

దశానాథుని లగాయతు కేతువు కేంద్రకోణముల యందుగాని తృతీయలాభములయందుగాని షష్ఠమమందుగాని శుభగ్రహయుక్తుడై యున్న యెడల ధనలాభము కళత్రసౌఖ్యము పుత్రవృద్ధి యత్నకార్యసిద్ధి గృహమందు కళ్యాణము పశులాభము యివిగలుగును.

శ్లో॥ దాయేశాష్టమరాశౌవావ్యయేవా పాపసంయుతే
స్త్రీవివాదందారనాశం మానభంగంతథైవచ
అపమృత్యుభయం ప్రాప్తిం స్థాననాశంతథైవచ॥

దశానాథుని లగాయతు కేతువు అష్టమవ్యయముల యందు పాపయుక్తుడై యుండిన యెడల స్త్రీలతో వైరము కళత్రవియోగము మానభంగమున్ను అపమృత్యుభయమున్ను స్థానచలనము గలుగును.

శ్లో॥ ద్వితీయసప్తమస్థే వాహ్యపమృత్యుర్భవిష్యతి
తద్దోషపరిహారార్థం మృత్యుంజయజపంచరేత్
ఛాగదానంప్రకుర్వీత సర్వసంపత్ప్రదాయకం॥

ద్వితీయసప్తమస్థానములయందు కేతువున్న యెడల అపమృత్యుభయము గలుగును. అట్టిదోషముపోవుటకై మృత్యుంజయజపమును మేకదానమును జేసినయెడల సౌఖ్యముగలుగును.

రాజన్ ప్రెస్, రాజమండ్రి — 1928.

END OF
TITLE